జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
www. prajapalana.com
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
readwhere/prajapalana https://www.facebook.com/prajapalana https://twitter.com/prajapalana1
సంపుటి :3 సంచిక :106 | హైదరాబాద్,జనవరి 28 మంగళవారం 2020 | 12 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాలు,రెవెన్యూ డివిజన్ కేంద్రాలు,మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 4
వివరాలకు..సం:99487 25373,8886022523

# మండలికి మంగళం

- ఏపీ కౌన్సిల్ రద్దు..అసెంబ్లీలో ఆమోదం
- కేంద్రం కోర్టులో...మండలి బంతి
- కేంద్రం ఆమోదిస్తే,రాష్ట్రపతి సంతకంతో రద్దు
- ఈ ప్రక్రియకు కనీసం 3 నుండి ఏడాది వ్యవధి
- మండలి రద్దు చేసినందుకు గర్విస్తున్నానన్న సీఎం జగన్
- మండలి రద్దు అప్రజాస్వామ్యమన్న మాజీ సీఎం చంద్రబాబు


2

**అమరావతి-ప్రజాపాలన:** శాసనమండలి రద్దుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మండలి రద్దు తీర్మానానికి 133 మంది సభ్యులు మద్దతు పలికారు. వ్యతిరేక, తటస్థ ఓట్లు లేకుండా మండలి రద్దు తీర్మానానికి ఆమోదం వచ్చింది. మండలి రద్దు తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ కేంద్రానికి పంపనుంది. పార్లమెంట్ ఆమోదం... రాష్ట్రపతి సంతకం తర్వాత ఏపీ శాసనమండలి రద్దు కానుంది. మొదటగా రద్దు బిల్లును కేంద్ర హోం శాఖకు పంపుతారు. ఆ తర్వాత పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్‌తో పాటు రాజ్యసభ కూడా ఆమోదించాల్సి ఉంటుంది. ఉభయ సభల నిర్ణయాన్ని బిల్లు రూపంలో రాష్ట్రపతికి పంపుతారు. ఇక్కడ రాష్ట్రపతి నిర్ణయం కీలకం కానుంది. ఆయన కూడా బిల్లుపై సంతకం చేస్తే అప్పుడు శాసనమండలి రద్దు అవుతుంది. అయితే ఈ పక్రియ అంతా అనుకున్నట్లు జరిగితే కనీసం మూడు నెలలు లేదా ఏడాది సమయం పడుతుందని న్యాయనిపుణులు చెబుతున్నారు.

మరోవైపు అమరావతి నుంచి రాజధానిని తరలించడాన్ని బీజేపీ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఏపీలో బలమైన పార్టీగా ఎదగాలని చూస్తోంది. ఈ క్రమంలో రాజధాని తరలింపు బీజేపీకి మంచి అవకాశం కల్పించింది. రాజధానిని తరలించడాన్ని జనసేన కూడా తీవ్రంగా తప్పుబడుతోంది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు సంయుక్తంగా రాజధానిని తరలించడంపై వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాయి. ఈ తరుణంలో శాసనమండలి రద్దుకు కేంద్రం సమ్మతి తెలుపుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కొంతకాలం క్రితం వరకు వైసీపీ, బీజేపీ మధ్య సఖ్యత ఉన్నా.. ప్రస్తుతం అలాంటి పరిస్థితుల్లేవు. ఈ నేపథ్యంలో జగన్ ఒత్తిడి మోదీపై పనిచేయకపోవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దీంతో ఏపీ శాసనమండలి రద్దుపై కేంద్రం వైఖరి అత్యంత కీలకంగా మారింది. వీటన్నింటినీ గమనిస్తే జగన్ నిర్ణయం నల్లేరు మీద నడకలాంటిది కాదనే వాదన వినిపిస్తోంది.

**మండలి రద్దు చేస్తున్నామని చెప్పడానికి గర్విస్తున్నాం: జగన్**

అమరావతి: మండలి రద్దు చేస్తున్నామని చెప్పడానికి గర్విస్తున్నానని అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ ప్రకటించారు. గతంలో ఒక మనిషి కోసం మండలిని రద్దు చేశారని చెప్పారు. ఇప్పుడు కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కోసం చేస్తుంటే.. రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుతగులుతున్నారని మండిపడ్డారు. మండలిని కొనసాగిస్తే ఏడాదిలో తమకు మెజార్టీ వస్తుందని తెలిసినా.. ప్రజల కోసం రద్దు చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. పార్టీ అవసరాల కంటే ప్రజా ప్రయోజనాలే తమకు ముఖ్యమని జగన్ చెప్పారు.

ఓటుకు కోట్లు ఇస్తూ చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు. మా ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి.. రాజ్యాంగానికి తూట్లు పొడిచినప్పుడు ఎవరూ మాట్లాడలేదు. టీడీపీ అధినేత చంద్రబాబులా నేను ఆలోచిస్తే.. ఆయనకు ప్రతిపక్షనాయకుడి హోదా ఉండదని గతంలోనే చెప్పాను. దిక్కుమాలిన రాజకీయాలు చేయడానికి మేం చట్టసభలకు రాలేదు. రాజకీయాలను మార్చడానికే అధికారంలోకి వచ్చాం. మండలి రద్దు కోసమే సభ పెడుతున్నామని గురువారమే చెప్పాం. మేం ఎమ్మెల్సీలకు రూ.5 కోట్లు ఆఫర్ చేశామని ప్రచారం చేశారు" అని జగన్ చెప్పారు.

**ఓటింగ్‌కు దూరంగా 18 మంది వైసీపీ ఎమ్మెల్యేలు**

అమరావతి: శాసనమండలి రద్దు తీర్మానంపై అసెంబ్లీలో ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు తప్పుకున్నారు. ఓటింగ్ కంటే ముందే వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అసెంబ్లీ నుంచి

## పోలీసుల అదుపులో భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్

- ఆదివాసీ ప్రొగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రేతిబౌలి సభకు వచ్చిన ఆజాద్
- చివరి క్షణాల్లో సభకు అనుమతి రద్దు
- మల్లేపల్లిలోని స్నేహితుని ఇంట్లో అరెస్ట్
- ఆజాద్,అతని లాయర్ మహమూద్‌ను రహస్య ప్రాంతానికి తరలింపు



**హైదరాబాద్-ప్రజాపాలన:** పోలీసుల ఉరుకులు, పరుగులు, నిరసనకారుల అరెస్టుల మధ్య భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ రావణ్ హైదరాబాద్ పర్యటన ఉద్రిక్తంగా మారింది. సీఏఏ, ఎన్ఆర్సీకి వ్యతిరేకంగా దళిత, ముస్లిం, ఆదివాసీ ప్రొగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆదివారం రేతిబౌలిలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. సభకు చివరి క్షణాల్లో న్యాయస్థానం అనుమతి లభించలేదు. దీంతో పోలీసులు చంద్రశేఖర్‌ను విమానాశ్రయం వద్దే అడ్డుకునేందుకు యత్నించారు. అయితే, అది విఫలమై చంద్రశేఖర్ నగరంలోకి వచ్చారు. మల్లేపల్లిలోని స్నేహితుడి వద్ద ఉండగా చంద్రశేఖర్, ఆయన లాయర్ మహమూద్‌ను హబీబ్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రహస్య ప్రాంతానికి తరలించారు. తొలుత వీరిని స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడినుంచి మరో ప్రాంతానికి తరలిస్తుండగా జై భీమ్ ఆర్మీ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని బోయిన్‌పల్లి వరకు వెంటాడారు. భీమ్ ఆర్మీ తెలంగాణ అధ్యక్షుడు సుజిత్ రావణ్, ఇద్దరు ప్రతినిధులను గోల్కొండ హోటల్‌లో అరెస్టు చేశారు. మరోవైపు రేతిబౌలిలో సమావేశానికి వస్తున్నవారిని పోలీసులు తిరిగి పంపించేశారు.

## మోదీకి తగ్గని ఆదరణ

### ప్రధానిగా ఆయనకే ప్రజల మద్దతు: ఐఏఎన్ఎస్-సీ ఓటర్ సర్వే



**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రజల్లో ఆదరణ తగ్గలేదని ఐఏఎన్ఎస-సీ ఓటర్ సర్వే తేల్చింది. సీఏఏ, ఎన్నార్సీపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నా బీజేపీ, మోదీ పట్ల ఆదరణ ఇప్పటికీ పదిలంగా ఉందని పేర్కొంది. బీజేపీ ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంటున్నా మోదీ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొంది. దేశవ్యాప్తంగా జరిగిన ఈ సర్వేలో మోదీ పాలనపై 56.4% చాలా సంతృప్తి వ్యక్తం చేశారు. మోదీనే ప్రధానిగా మోదీనే ఉండాలని 62.3% అభిప్రాయపడ్డారు. ప్రధానిగా మోదీకే ఓటేస్తామని 70% స్పష్టం చేశారు.

మోదీ పాలనపై 19.8% అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి 330సీట్లు వస్తాయని ఏబీపీన్యూస-సీ ఓటర్ సర్వే తేల్చింది.

## ఆఫ్ఘన్‌లో ఘోర విమాన ప్రమాదం

- 83 మంది ప్రయాణికుల దుర్మరణం?
- ఘజ్నీ ప్రావిన్స్‌లో కుప్పకూలిన విమానం
- విమానం కూలిన ప్రాంతంలో తాలిబాన్ల ప్రాబల్యం
- విమాన ప్రమాదంపై సందేహాలు

2




**కరాచీ-ప్రజాపాలన:** ఇటీవల ఇరాన్ లో విమానం కుప్పకూలిన ఘటన మరువక ముందే ఆఫ్ఘనిస్థాన్ మరో విమాన ప్రమాదం జరిగింది. ఈ విమానంలో 83 మంది ప్రయాణికులుండడంతో వారు ప్రాణాలతో ఉంటారన్న దానిపై ఎలాంటి ఆశలు కనిపించడంలేదు. అరియానా ఆఫ్ఘాన్ ఎయిర్ లైన్స్ కు చెందిన ఈ బోయింగ్ విమానం ఘజ్నీ ప్రావిన్స్ లోని సదో ఖేల్ ప్రాంతంలో కుప్పకూలినట్టు గుర్తించారు. ఈ ప్రాంతంలో తాలిబాన్ల ప్రాబల్యం ఎక్కువగా ఉండడంతో విమాన ప్రమాదంపై సందేహాలు

## మేనమామ కోరిక తీర్చరూ..!

**మేనమామ కోరిక స్ఫూర్తిగా**

**కదిలిన స్నేహ,ప్రజాపాలన**

**సర్కారు పాఠశాలల టాయిలెట్ల ప్రక్షాళనకు ప్రతిన**

తమ వంతు బాధ్యతగా స్నేహ టీవీ,స్నేహ క్లబ్,అంబేడ్కర్ టీవీ,ప్రజాపాలన తెలుగు దినపత్రికల తరఫున రూ.లక్ష రూపాయల విరాళంతో స్నేహ స్వచ్ఛ బడి నిధి ఏర్పాటు

దాతల సాయాన్ని సీఎంకు అందజేసే బాధ్యత 'స్నేహ' స్వీకరణ

ఒక సాయం.. పది మందిని నిలబెడుతుంది
ఒక సాయం పది కుటుంబాలకు
ఆసరాగా నిలుస్తుంది
ఒక సాయం చీకటి బతుకుల్లో
చిరుదివ్వె అవుతుంది
ఒక సాయం లక్షలాది మందికి
స్ఫూర్తిగా నిలుస్తోంది

కదిలి రండి
కదలిక తెండి
కలిసి వెళ్దాం
సుకార్యానికి బాటలు వేద్దాం..

### స్వచ్ఛబడి నిధికి విరాళాలు ప్రకటించిన దాతలు

| | |
|---|---|
| 1. స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్ | రూ.1,00,000/- |
| 2. దేవరపల్లి దేవదాస్,డైరెక్టర్-అంబేద్కర్‌టీవీ | రూ. 10,000/- |
| 3. ఎల్వీ కృష్ణారెడ్డి,డిప్యూటీ డైరెక్టర్,అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, హైదరాబాద్ | రూ. 5,000/- |
| 4. ఆనందరాజు,గుంటూరు జిల్లా. | రూ. 1,000/- |
| 5. వెంకటేశ్వర్లు,గుంటూరు జిల్లా. | రూ. 1,000/- |
| 6. రవి, చింతలపూడి | రూ. 1,000/- |
| 7. నవీన చెరుకుపల్లి,గుంటూరు జిల్లా | రూ. 1,000/- |
| 8. హర్ష, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా | రూ. 1,000/- |
| 9. వంశీ,గుంటూరు జిల్లా | రూ. 1,000/- |
| 10. రాంబాబు,చెరుకుపల్లి,గుంటూర | రూ. 1,000/- |

మిగతా 2లో

దాతలు సంప్రదించాల్సిన నంబర్లు:
040-23323474,040-23323479
మొబైల్: 7036355544



అంబేద్కర్ టీవీ ఛానల్ ప్రధాన కార్యాలయంలో న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన బీసీ కమిషన్ ఛైర్మన్,కవి,విమర్శకులు బిఎస్ రాములు,రైల్వే అధికారి(ఐఆర్‌టీఎస్) ఎ. భరత్ భూషణ్. టీవీ ఛానల్ ఛైర్మన్ డాక్టర్ కె. శివభాగ్యారావు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జేబీరాజు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ టీవీ ఛానల్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిత్రంలో ఛానల్ డైరెక్టర్ ఇనుగాల భీమ్‌రావు, స్నేహ ఆర్గనైజేషన్ ఫైనాన్స్ మేనేజర్ రామారావు ప్రభృతులు పాల్గొన్నారు.

www.readwhere.com

# మరో హామీ నిలబెట్టుకున్న సీఎం జగన్

**అమరావతి-ప్రజాపాలన:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నారు. వీఆర్‌ఏలకు వీఆర్‌ఓలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాసంకల్పయాత్ర సందర్భంగా జగన్‌ను కలిసిన వీఆర్‌ఏలు తమకు పదోన్నతి కల్పించాలని పలుమార్లు కోరిన విషయం తెలిసిందే. వారి వినతిపై స్పందించిన జగన్.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రమోషన్లు కల్పిస్తామని అప్పట్లోనే వారికి హామీని ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎంగా ?ప్రమాణం చేసిన ఎనిమిది నెలల్లోనే వీఆర్‌ఏలకు వీఆర్‌ఓలుగా పదోన్నతి కల్పించారు.

దీని ద్వారా వీఆర్‌ఏలకు ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా వీఆర్‌ఏలు ఎదురుచూస్తున్న పదోన్నతిని సీఎం చేసి చూపించారు. నాలుగు వేల మంది గ్రామ సహాయకుల జీవితాల్లో సీఎం వెలుగులు నింపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు కె. వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..సీఎం జగన్‌ను గ్రామ సహాయకులు దేవుడిలా భావిస్తున్నారని, సీఎం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు.

# అక్రమాస్తుల కేసులో హైకోర్టును ఆశ్రయించిన సీఎం జగన్

**అమరావతి-ప్రజాపాలన:** అక్రమాస్తుల కేసులో సీఎం జగన్ సుదీర్ఘకాలంగా సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. సీఎం అయ్యాక వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా, సీబీఐ న్యాయస్థానంలో ఆయనకు చుక్కెదురైంది. దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ కేసుల్లో కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. సీఎంగా పాలనా విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత ఉందని తన పిటిషన్ లో పేర్కొన్నారు.

# ఇక ఎయిర్ ఇండియా ప్రైవేటు సంస్థే.. బిడ్లు ఆహ్వానిస్తూ కేంద్రం ప్రకటన

**అమరావతి-ప్రజాపాలన:**ప్రభుత్వ రంగంలో కొనసాగుతోన్న ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ వందశాతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటన చేసింది. ఎయిర్ ఇండియాకు చెందిన పూర్తి వాటాలను విక్రయించనున్నట్లు ప్రకటిస్తూ.. ఆసక్తి కలవారు ముందుకు రావచ్చని అధికార ప్రకటన విడుదల చేసింది. ఇందుకు మార్చి 17లోగా తమ ఆసక్తిని తెలపాల్సి ఉంటుందని సూచించింది.అయితే.. కొనుగోలుదారులు సంస్థ ఆస్తులతో పాటు ఎయిర్ ఇండియాకు చెందిన 3.26 బిలియన్ డాలర్ల రుణాలను కూడా స్వీకరించాల్సి ఉంటుందని పేర్కొంది. దేశ,విదేశాలకు విమానయాన సేవలను అందిస్తున్న ఎయిర్ ఇండియా 20 వేలకు పైగా ఉద్యోగులను కలిగివుంది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో సంస్థకు 18.6 శాతం వాటా వుంది. 2018లో తన వాటాల్లో మెజారిటీ వాటాలను సింగిల్ బిడ్లో అమ్మడానికి ప్రయత్నం చేసి విఫలమైంది.

# తెలంగాణలో జనసేనతో కలిసి ముందుకు సాగుతాం: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్

**హైదరాబాద్-ప్రజాపాలన:**తెలంగాణలో జనసేనతో కలిసి పనిచేయడానికి బీజేపీ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ ఓ ప్రకటన చేశారు. ఈ రోజు మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఈ విషయంలో తాము జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో భేటీ కానున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కు మెజారిటీ రాని స్థానాల్లో కూడా ఆ పార్టీ దొడ్డి దారిన ఛైర్మన్ పదవులను దక్కించుకోవాలనుకుంటోందని ఆరోపించారు. ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్ల పట్ల టీఆర్ఎస్ వైఖరి ఆక్షేపణీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేకేను తెలంగాణలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎలా పేర్కొంటారని ప్రశ్నించారు.

# పేరుకే ఢిల్లీ పార్టీలు కానీ, చేసేవన్నీ... చెబితే బాగుండదిక!: కేటీఆర్

**హైదరాబాద్-ప్రజాపాలన:**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. తమ పట్ల ప్రగాఢ విశ్వాసం చూపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో విపక్షాలు అనేక తిప్పలు పడ్డాయని, కొన్నిచోట్ల కుమ్మక్కయ్యాయని ఆరోపించారు.

“మక్తల్ మున్సిపాలిటీలో బీజేపీ ఛైర్మన్ పదవి చేజిక్కించుకుంటే, కాంగ్రెస్ మద్దతిచ్చింది.... మణికొండలో కాంగ్రెస్ కు ఛైర్మన్ పదవి, బీజేపీకి ఉపాధ్యక్ష పదవి వచ్చింది.... తుర్కయాంజాల్ లో కూడా ఇదే ఫలితాలు వచ్చాయి. పేరుకే ఇవి ఢిల్లీ పార్టీలు. చేసే పనులన్నీ.... చెబితే బాగుండదిక! చాలా సిల్లీ పనులవి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ప్రాంతీయ పార్టీ అయిన టీఆర్ఎస్ ను ఎదుర్కోలేక చివరికి పొత్తు పెట్టుకునే పరిస్థితులు వచ్చాయి. ఇదొక అపవిత్రమైన అవగాహన అని ముందే చెప్పాం. ఇప్పుడది బయటికొచ్చింది. నిస్సిగ్గుగా, అన్నింటికి వారు తిలోదకాలిచ్చినప్పటికీ సంపూర్ణమైన ఆధిక్యాన్ని ప్రదర్శించాం. కేవలం 8 మున్సిపాలిటీలు ప్రత్యర్థులకు కోల్పోయి, 112 మున్సిపాలిటీలు గెలుచుకున్నాం. పదింటికి పది కార్పొరేషన్లు గెలుచుకున్నాం. ఇదేమీ మామూలు విషయం కాదు. ఇది కలలో కూడా ఊహించనంత గొప్ప విజయం” అని పేర్కొన్నారు.

# చనిపోయింది నేను కాదు.. మరో సెజల్ శర్మ: టీవీ నటి సెజల్ శర్మ

**దిల్లీ-ప్రజాపాలన:**ఇటీవల సెజల్ శర్మ అనే బుల్లితెర నటి ఆత్మహత్య చేసుకుందన్న విషయం మీడియాలో ప్రముఖంగా దర్శనమిచ్చింది. ఆ యువనటి ఫొటోలతో సహా మీడియాలో కథనాలు వచ్చాయి. ఇప్పుడా వ్యవహారం ఆసక్తికరమైన మలుపు తిరిగింది. చనిపోయింది మరో సెజల్ శర్మ అని, తన ఫొటో పెట్టి ఎందుకు రాశారంటూ ఇంకో సెజల్ శర్మ తెరపైకి వచ్చింది. నేను చచ్చిపోలేదు, బతికే ఉన్నాను అంటూ సెజల్ ఇన్ స్టాగ్రామ్ లో వెల్లడించడంతో అభిమానులు దిగ్భ్రమకు గురయ్యారు. సెజల్ శర్మ అనే పేరున్న మరో నటి మరణిస్తే, తాను చనిపోయినట్టు ప్రచారం చేశారని, తాను క్షేమంగా ఉన్నానని వివరించింది. మీడియా వాళ్లను చూస్తుంటే పిచ్చి పడుతోంది. వాస్తవాలు తెలుసుకోవద్దా! నా ఫొటోతో ఎలా ప్రసారం చేస్తారు? అంటూ మండిపడింది.

# పద్మశ్రీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ అభ్యంతరాలపై బదులిచ్చిన అద్నాన్

**దిల్లీ-ప్రజాపాలన:**పాకిస్థాన్ కు చెందిన అద్నాన్ సమీ భారత్ లో ఉంటూ ఇక్కడి ప్రభుత్వాన్ని కాకా పట్టడం వల్లే పద్మశ్రీ ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ వర్గాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. సమీ ఓ పాకిస్థాన్ వాయుసేన అధికారి కుమారుడని, అతనికి ఎలా పద్మ అవార్డు ఇస్తారని కాంగ్రెస్ నేత జైవీర్ షేర్ గిల్ ప్రశ్నించారు.దీనిపై అద్నాన్ సమీ ఘాటుగా బదులిచ్చారు. “ఓయ్ బాబూ, మీ బుద్ధిని క్లియరెన్స్ సేల్ లో చవకగా కొనుక్కుని వచ్చారా? లేక ఎక్కడైనా సెకండ్ హ్యాండ్ దుకాణం నుంచి తెచ్చుకున్నారా? తల్లిదండ్రుల పేరుచెప్పి పిల్లల్ని బాధిస్తారా ఎక్కడైనా? మీరో లాయర్, మీకు లా కాలేజీలో ఇదే నేర్పారా?” అంటూ స్పందించారు.పాకిస్థాన్ కు చెందిన అద్నాన్ సమీ ప్రఖ్యాత గాయకుడు. సమీ గాత్ర మాధుర్యానికి దేశాల ఎల్లలు కూడా చెరిగిపోయాయి. ఆయన తెలుగులోనూ అనేక హిట్ గీతాలు పాడి ఇక్కడి ప్రేక్షకులకు కూడా అభిమాన పాత్రుడయ్యారు. అద్నాన్ సమీని కేంద్రం మహారాష్ట్ర వాసిగా పరిగణనలోకి తీసుకుని పద్మశ్రీ ప్రకటించినట్టు తెలుస్తోంది. ఆయన ముంబయిలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

# రాజారెడ్డి లాంటి ఉత్తమోత్తమ వ్యక్తిని చంద్రబాబు విమర్శిస్తారా?: భూమన ఫైర్

**అమరావతి-ప్రజాపాలన:**ఏపీ అసెంబ్లీ సమావేశంలో వైసీపీ సభ్యుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ఆయన తాత రాజారెడ్డి గురించి ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావిస్తున్నారని మండిపడ్డారు. ‘రాజారెడ్డి లాంటి ఉత్తమోత్తమమైన వ్యక్తి చాలా అరుదుగా రాజకీయాల్లో ఉంటారు. ఆయనతో ఇరవై మూడు సంవత్సరాలు ఏ ఒక్కరూ లేనంత సన్నిహితంగా మెలిగిన వ్యక్తిగా చెబుతున్నాను. కమ్యూనిస్టు నాయకుడు, నిజాయతీగా నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచిన ఎద్దుల ఈశ్వరరెడ్డి గారికి పులివెందుల నుంచి ఏజెంట్ గా 1977 వరకు రాజారెడ్డి ఉన్నారు.

# మండలికి మంగళం

(1వ పేజీ తరువాయి)బయటకు వెళ్లిపోయారు. ఓటింగ్ సమయంలో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అసెంబ్లీ లాబీల్లోనే ఉండిపోయారు. ఓటింగ్ సమయంలో ఎమ్మెల్యే మద్దాలగిరి అసెంబ్లీలో లేరు. మంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవిలు ఎమ్మెల్సీలు కావడంతో వారికి ఓటు హక్కులేదు. శాసనమండలి రద్దు తీర్మానంపై 133 మంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఓటు వేశారు. జనసేన ఎమ్మెల్యే రాపాక కూడా ఈ తీర్మానానికి మద్దతిచ్చారు. దీంతో శాసనమండలి రద్దు తీర్మానాన్ని ఏకగ్రీవంగా అసెంబ్లీ ఆమోదిస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని ప్రకటించారు. అనంతరం శాసనసభను నిరవధిక వాయిదా వేశారు. అయితే వైసీపీ ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉండటంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

**ఆ అక్కసుతోనే మండలి రద్దు తీర్మానం ఆమోదించారు: చంద్రబాబు**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో శాసనమండలి రద్దు తీర్మానం చేయడం విచారకరమని, దీనిని ఖండిస్తున్నానని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజధానిపై ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలను పున:సమీక్షించాలని, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో 3 రాజధానుల అంశాన్ని మండలి ఛైర్మన్ సెలక్ట్ కమిటీకి పంపారనే అక్కసుతో మండలి రద్దుపై తీర్మానం చేశారని ఆరోపించారు. ఉన్నత ఆశయాలతో ఏర్పడిన మండలిని రద్దు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ రూపకర్తలు ఎంతో ముందుచూపుతో...రెండు సభల ఏర్పాటుకు అవకాశం కల్పించారని చంద్రబాబు పేర్కొన్నారు.

మండలిని రద్దు చేసే అధికారం అసెంబ్లీకి లేదని చంద్రబాబు అన్నారు. అసెంబ్లీకి తీర్మానం చేసే అధికారం మాత్రమే ఉందని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా ఓ నేరస్థుల ముఠా అని ఆయన విమర్శించారు. 86మంది వైసీపీ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులున్నాయని, నేరస్థుల ముఠాను మేధావులతో పోల్చుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

మండలికి జగన్ ప్రభుత్వం రాజకీయాలు ఆపాదించిందని, మండలిలో టీడీపీ చేసిన తప్పేంటని చంద్రబాబు ప్రశ్నించారు. అసెంబ్లీలో డ్రామాలు ఆడి తీర్మానం చేశారని, మొదట సభలో సభ్యులను లెక్కించి 121మంది ఉన్నారని స్పీకర్ అన్నారని, తర్వాత 133మంది అన్నారన్నారు. మండలికి ఏడాదికి రూ.60 కోట్లు ఖర్చుస్తున్నామన్న జగన్... కోర్టులకు వెళ్లేందుకు రూ.30కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని చంద్రబాబు ప్రశ్నించారు.

మండలి రద్దు తీర్మానానికి కేబినెట్ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిని రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకువచ్చిన పలు కీలక బిల్లులకు అడ్డు తగులుతున్న శాసన మండలి రద్దే సరైందని మంత్రివర్గం భావించింది. ఈ మేరకు మండలి రద్దుకు సంబంధించి శాసన సభలో సోమవారం ప్రవేశపెట్టే తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతోపాటు కేబినెట్ భేటీలో భోగాపురం ఎయిర్‌పోర్ట్, మచిలీపట్నం పోర్టులపై మంత్రివర్గం చర్చించినట్టు తెలిసింది. మరికాసేపట్లో ఏపీ అసెంబ్లీ సమావేశం కానుంది. శాసన మండలి రద్దు తీర్మానాన్ని ప్రభుత్వం కేంద్రం ఆమోదానికి పంపనుంది. (చదవండి : ప్రజలకు మేలు చేయని మండలి అవసరమా?)

ఏపీలో మండలి రద్దు కావడం ఇది రెండోసారి

శాసన మండలిని మే 31, 1985న రద్దు చేసిన నాటి సీఎం ఎన్టీఆర్

మార్చి 30, 2007న తిరిగి మండలి పునరుద్దరణ

2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి విడిగా శాసన మండలి

మండలి రద్దుపై తీర్మానం చేయనున్న శాసన సభ

అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్న ప్రభుత్వం

ఆర్టికల్ 169 ద్వారా ఏ రాష్ట్ర మండలినైనా రద్దు చేసే అధికారం

పార్లమెంట్ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో రద్దు కానున్న మండలి

ఇప్పటికే చాలాచోట్ల మండలిని పక్కనపెట్టిన రాష్ట్రాలు

దేశవ్యాప్తంగా కేవలం 6 రాష్ట్రాల్లోనే శాసన మండలి

తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, బిహార్, యూపీలోనే పెద్దల సభ

మండలిని పునరుద్దరించాలంటూ 5 రాష్ట్రాల్లో వినతులు

అసోం, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, బెంగాల్‌లో మండలి కోసం వినతులు

మండలి పునరుద్దరించాలన్న ఐదు రాష్ట్రాల వినతుల పట్ల కేంద్రం విముఖత

# మండలి వల్ల ప్రయోజనమేంటీ!?

**అమరావతి-ప్రజాపాలన:**అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను రాజకీయకోణంతో తాత్కాలికంగా అడ్డుకోవడానికే మండలి పనిచేస్తోందని, అలాంటప్పుడు మండలి ఉండి ఏం లాభమని సీఎం జగన్ ప్రశ్నించారు. మండలి రద్దు అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రయోజనం లేని మండలిపై డబ్బు ఖర్చు చేయడం దండగన్నారు. మండలి నిర్వహణ కోసం ఏడాదికి రూ.60 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం చదువు చెబుతామంటే అడ్డుకున్నారని జగన్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ బిల్లులకు కూడా మండలి అడ్డుతగిలిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం బాగుపడాలని, వికేంద్రీకరణ బిల్లు పెడితే దాన్ని కూడా మండలి అడ్డుకుందని చెప్పారు. బిల్లులను ఎలా అడ్డుకోవాలనే దిక్కుమాలిన ఆలోచన చేసే ఇలాంటి సభలు మనకు అవసరమా అని సీఎం జగన్ ప్రశ్నించారు.

**మండలి ఉండాలని రాజ్యాంగంలో లేదు: జగన్**

మండలి కచ్చితంగా ఉండాలని రాజ్యాంగంలో లేదని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. శాసనమండలి కచ్చితంగా అవసరం అనుకుంటే.. రద్దు చేయడానికి వీల్లేకుండా ఏర్పాటు చేసేవాళ్లని చెప్పారు.

ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలా? వద్దా అన్నదే మన ముందున్న ప్రశ్న అని చెప్పారు. ఇది మండలి భవిష్యత్‌కు సంబంధించిన అంశం కాదన్నారు. మండలి రద్దు అధికారం రాష్ట్ర అసెంబ్లీకే ఉందని తెలిపారు. కేవలం 6 రాష్ట్రాల్లో మాత్రమే శాసనమండలి ఉందని జగన్ గుర్తుచేశారు. అసోం, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, బెంగాల్‌లో మండలి వ్యవస్థ వద్దని ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. శాసనసభ చేసిన ఏ బిల్లు అయినా మండలికి ఎందుకు వెళ్లాలన్న ప్రశ్నకు సమాధానం లేదని జగన్ చెప్పారు.

# శాసన మండలి వద్దంటూ అప్పట్లో చంద్రబాబు ప్రసంగాన్ని అసెంబ్లీలో చూపిన ప్రభుత్వం

**నాటి చంద్రబాబు వ్యాఖ్యలను వినిపించి విమర్శలు గుప్పించిన పేర్ని నాని**

**ప్రతి విషయంలోనూ చంద్రబాబు అడ్డుతగులుతున్నారు**

**జగన్ తీసుకుంటోన్న నిర్ణయాలను అడ్డుకోవడం సరికాదు**

**అమరావతి-ప్రజాపాలన:**శాసన మండలి వద్దంటూ అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రసంగించిన వీడియోను ఈ రోజు అసెంబ్లీలో ఏపీ ప్రభుత్వం ప్రదర్శించింది. వైఎస్సార్ హయాంలో శాసన మండలిని ఏర్పాటు చేస్తూ 2004, జులై8న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దాన్ని వ్యతిరేకించారు. మండలి వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి లాభాలూ లేవని ఆయన చెప్పారు.

ఇందుకు సంబంధించిన వీడియోను ప్రదర్శించిన అనంతరం మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ... ప్రతి విషయంలోనూ ప్రభుత్వానికి చంద్రబాబు అడ్డుతగులుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ తీసుకుంటోన్న నిర్ణయాలను అడ్డుకోవడం సరికాదని చెప్పారు. చంద్రబాబు రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా టీడీపీ నేతలు ప్రవర్తిస్తున్నారని ఆయన చెప్పారు. జగన్ ఆశయాలను చంద్రబాబు, లోకేశ్ అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడడం చంద్రబాబుకు అలవాటు లేదని అన్నారు.

# 2024 నాటికి రైల్వే మొత్తాన్ని విద్యుదీకరిస్తాం: పీయుష్ గోయెల్

**దిల్లీ-ప్రజాపాలన:**వచ్చే నాలుగేళ్లలో భారతీయ రైల్వేన పూర్తిగా విద్యుదీకరిస్తామని కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్ అన్నారు. అప్పటి వరకు ప్రపంచంలోనే పూర్తిగా విద్యుదీకరించబడిన మొట్ట మొదటి రైల్వేగా భారత్ అవతరిస్తుందని ఆయన అన్నారు. ఇండియా-బ్రెజిల్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

“భారత రైల్వే నెట్‌వర్క్‌ను 100 శాతం విద్యుదీకరిస్తాం. 2024 వరకు ఈ పని పూర్తి చేస్తాం. మరో నాలుగేళ్ల తర్వాత భారత రైల్వేలోని రైళ్లన్నీ విద్యుత్ ఆధారంగానే నడుస్తాయి. ఇలా పూర్తి స్థాయిలో విద్యుదీకరించిన రైల్వేగా ప్రపంచ దేశాల్లో భారత్ సగర్వంగా నిలబడుతుంది. దీనికోసం క్లీన్ ఎనర్జీని ఉపయోగిస్తాం” అని పీయుష్ గోయెల్ అన్నారు.

ఇక బ్రెజిల్‌తో భారత్‌కు ఉన్న అనుబంధం గురించి పీయూష్ గోయెల్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నాయని, బ్రెజిల్‌తో స్నేహాన్ని తాము ప్రేమిస్తామని అన్నారు.

## తెలంగాణలో నూతన సచివాలయం డిజైన్లకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్


**హైదరాబాద్-ప్రజాపాలన:**తెలంగాణలో నూతన సచివాలయం డిజైన్ల ప్రణాళికకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై సోమవారం విచారణ జరిగింది. సచివాలయం నిర్మాణానికి సంబంధించిన డిజైన్లు, ప్లాన్, బడ్జెట్‌పై తుది నిర్ణయం తీసుకోవచ్చునని హైకోర్టు పేర్కొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఫిబ్రవరి 12వతేదీ లోపు హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వానికి అదేశిస్తూ.. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది,

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి అరెస్టు

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం**

**ఇరు పార్టీల కౌన్సిలర్లు చొక్కాలు పట్టుకుని దాడి**

**కేసీఆర్‌పై మండిపడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



తెలంగాణలోని మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. చౌటుప్పల్ మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోన్న నేపథ్యంలో సీపీఎం కార్యకర్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇక్కడ టీఆర్ఎస్, సీపీఎం మధ్య పొత్తు కుదిరినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో వారిని ఆయన అడ్డుకున్నారు. అలాగే, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుని, ఇరు పార్టీల కౌన్సిలర్లు చొక్కాలు పట్టుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డి ప్రమాణ పత్రాలను చించేశారు. దీంతో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. పోలీసులపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారు. దీంతో లాఠీచార్జ్ జరిగింది.

# మేనమామ కోరిక తీర్చరూ..!

## స్వచ్ఛబడి నిధికి విరాళాలు ప్రకటించిన దాతలు

| | |
|---|---|
| 11.సత్తిబాబు, మండపేట తూ.గో.జి. | రూ.1,000/- |
| 12.మహేశ్,బాపట్ల | రూ.1,000/- |
| 13.లక్ష్మీ, మండపేట,తూ.గో.జి. | రూ.1,000/- |
| 14.సుబ్రహ్మణ్య, హైదరాబాద్ | రూ.1,000/- |
| 15.ఆనందరాజ్,గుంటూరు జిల్లా | రూ.1,000/- |
| 16.వెంకటేశ్వర్లు,గుంటూరు జిల్లా | రూ.1,000/- |
| 17,వంశీ, గుంటూరు జిల్లా | రూ.1,000/- |
| 18.నవీన,చెరుకుపల్లి,గుంటూరు జిల్లా. | రూ.1,000/- |
| 19, హర్ష, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా. | రూ.1,000/- |
| 20.రాంబాబు చెరుకుపల్లి, గుంటూరు జిల్లా. | రూ.1,000/- |
| 21.గురజాల శ్రీనివాసరావు,టీచర్,బాపట్ల | రూ.1,000/- |
| 22.అమిరిశెట్టి రమాదేవి, టీచర్, చేబ్రోలు | రూ.1,000/- |
| 23.ఎన్. కైలాసపతి, ఆంధ్ర వర్సిటీ, విశాఖ | రూ.1,000/- |

దాతలు సంప్రదించాల్సిన నంబర్లు:
040-23323474,040-23323479
మొబైల్: 7036355544

## కరోనా వైరస్, ఇరాక్ లో దాడులతో డీలా పడిన భారత స్టాక్ మార్కెట్

డౌన్ ట్రెండ్ లో భారత సూచీలు

**నేటి ట్రేడింగ్ లో ఆరంభం నుంచే నష్టాలు**

**మహీంద్రా అండ్ మహీంద్రా, సిప్లా షేర్లకు లాభాలు**

**నష్టాలు తప్పించుకోలేకపోయిన టాటా స్టీల్, జేఎస్ డబ్ల్యూ స్టీల్**

**ముంబై-ప్రజాపాలన:**చైనాను కుదిపేస్తూ, క్రమంగా ఇతర దేశాలకు విస్తరిస్తున్న కరోనా వైరస్ ఓవైపు, ఇరాక్ లో అమెరికా ఎంబసీపై దాడులు మరోవైపు భారత స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ఆరంభం నుంచే సూచీలు డౌన్ ట్రెండ్ లో పయనించాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, సిప్లా, అల్ట్రాటెక్ సిమెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు ఆశాజనకంగా ట్రేడయ్యాయి. అదే సమయంలో, జేఎస్ డబ్ల్యూ స్టీల్, వేదాంత, టాటా స్టీల్, హిండాల్కో షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇక, బీఎస్ఈ సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసేసరికి 458 పాయింట్ల నష్టంతో 41,155 వద్ద క్లోజయింది. నిఫ్టీ కూడా నష్టాలను తప్పించుకోలేకపోయింది. 129 పాయింట్ల నష్టంతో 12,119 వద్ద స్థిరపడింది.

## తన కుమారుడి పెళ్లికి రావాల్సిందిగా సీఎం జగన్ ను ఆహ్వానించిన సీఎం రమేశ్!

**అమరావతి-ప్రజాపాలన:**బీజేపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ కుటుంబంలో పెళ్లి సందడి నెలకొంది. సీఎం రమేశ్ తనయుడు రిత్విక్ వివాహం ప్రముఖ పారిశ్రామికవేత్త తాళ్లూరి రాజా కుమార్తె పూజతో ఫిబ్రవరి 7న జరగనుంది. ఇటీవలే దుబాయ్ లో వీరి నిశ్చితార్థం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో కొన్నిరోజుల నుంచి సీఎం రమేశ్ ప్రముఖులకు శుభలేఖలు అందిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన ఏపీ సీఎం వైఎస్ జగన్ ను కలిశారు. తన కుమారుడు రిత్విక్ పెళ్లికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. సీఎం రమేశ్ ఆహ్వానానికి జగన్ నుంచి సానుకూల స్పందన వ్యక్తమైనట్టు తెలుస్తోంది. అటు, టీడీపీ అధినేత చంద్రబాబును కూడా సీఎం రమేశ్ ఈ పెళ్లికి ఆహ్వానించనున్నారు.

## హోదా సాధించే దమ్ము లేక మండలి రద్దు ప్రతిపాదన తీసుకువచ్చారు: సీపీఐ

**రాష్ట్ర పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిగా మారిందన్న రామకృష్ణ**

**అభివృద్ధికి మండలి అడ్డంకిగా మారిందనడం సరికాదని వ్యాఖ్యలు**

**ఏపీ పరిపాలన చూసి ఇతర రాష్ట్రాలు నవ్వుకుంటున్నాయని విమర్శలు**

**అమరావతి-ప్రజాపాలన:**రాష్ట్ర ప్రస్తుత పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిగా మారిందని సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. విభజన హామీల అమలుకు మండలి అడ్డొచ్చిందా? అంటూ ప్రశ్నించారు. అభివృద్ధికి మండలి అడ్డంకిగా మారిందని సీఎం చెప్పడం సరికాదని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధించే దమ్ములేక సీఎం జగన్ మండలి రద్దు నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. ఏపీలో ప్రభుత్వ పాలన చూసి ఇతర రాష్ట్రాల వాళ్లు నవ్వుకుంటున్నారని విమర్శించారు. చివరికి సీఎం సైతం బయటికి రాలేని పరిస్థితి కనిపిస్తోందని రామకృష్ణ పేర్కొన్నారు.

# మంగళగిరిలో ‘జనసేన’ నేతల సమావేశం

**అమరావతి-ప్రజాపాలన:**గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో తమ నేతలతో ‘జనసేన’ అధినేత పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో విజయవాడకు చెందిన ‘జనసేన’ నేతలు పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చిస్తున్నట్టు సమాచారం.

కాగా గతంలో సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై నిర్మాత బండ్ల గణేశ్ ఎంతగా పొగడ్తల వర్షం కురిపించేవారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అయితే, ఆయన గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ క్రమంలో జనసేనలో చేరకుండా కాంగ్రెస్‌లో ఎందుకు చేరాడని విమర్శలు కూడా వచ్చాయి. ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో మళ్లీ రాజకీయాల జోలికి వెళ్లనని ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా, ఆయన చేసిన ట్వీట్లు చర్చకు దారి తీస్తున్నాయి.

www.readwhere.com

## శాసనమండలిని తండ్రి తెస్తే.. కొడుకు రద్దు చేస్తున్నారు: ఎమ్మెల్సీ మాధవ్

**అమరావతి-ప్రజాపాలన:** ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి రద్దు తీర్మానం ప్రవేశపెట్టడంపై అటు టీడీపీ, ఇటు బీజేపీ పార్టీల నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తండ్రి శాసనమండలిని ఏర్పాటుచేస్తే.. కుమారుడు జగన్ దాన్ని రద్దు చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ వ్యాఖ్యానించారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన మండలిని తనయుడు జగన్ రద్దు చేయడం దురదృష్టకరమన్నారు. శాసన మండలి రద్దు విషయంలో.. వైసీపీ, టీడీపీ పార్టీలు దోషులేనని ఆయన వ్యాఖ్యానించారు. రద్దు విషయంలో కేంద్రం జోక్యం చేసుకునే అవకాశం లేదన్నారు. మండలి రద్దుకు కొంచెం సమయం పట్టచ్చన్నారు. దీనిపై న్యాయపోరాటం చేసే అవకాశముందని, రాష్ట్రపతి ఆర్డర్ వచ్చే వరకూ మండలి కొనసాగుతుందని అన్నారు.

## శాసనమండలి రద్దు వల్ల వైసీపీకే నష్టం: కేఈ ప్రభాకర్

**అమరావతి-ప్రజాపాలన:** శాసనమండలి రద్దు వల్ల వైసీపీకే నష్టమని కేఈ ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీ శాసనమండలి రద్దుపై స్పందించిన ఆయన మాట్లాడుతూ మండలి రద్దుపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ఏపీలో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం స్పందిస్తుందని కేఈ ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బాలికను వేధించిన యువకులపై పోక్సో కేసు

**గద్వాల-ప్రజాపాలన:** గద్వాల మునిసిపాలిటీ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలికను వేధించిన వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం బాలిక గ్రామానికి వె ళుతుండగా మోహన్, శేఖర్, దిలీప్ అనే యువకులు ఆమెను వేధించారు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## మోడల్‌స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**హైదరాబాద్-ప్రజాపాలన:** తెలంగాణలోని మోడల్‌స్కూళ్లలో 2020-21 విద్యాసంవత్సరానికిగాను ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈమేరకు మోడల్‌స్కూళ్లలో 6వ తరగతితోపాటు, 7 నుంచి 10వ తరగతుల్లో ఖాళీలను భర్తీచేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తూ స్కూల్‌ఎడ్యుకేషన్ కమిషనర్ ప్రకటన జారీ చేసింది. 6వ తరగతిలో ప్రవేశానికి, 7 నుంచి 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్లభర్తీకి ఏప్రిల్ 12న పరీక్ష నిర్వహించనున్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది.

అలాగే 7 నుంచి 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలు అన్నిజిల్లాల్లో జిల్లాహెడ్‌క్వార్టర్స్‌లో జరుగుతాయి. అడ్మిషన్లకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఈనెల 28న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 6వ తరగతికి సంబంధించి ఫిబ్రవరి 3 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌పేమెంట్ చేయాల్సి ఉంటుంది. అలాగే 7 నుంచి 10 తరగతికి ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మార్చి2వ తేదీ వరకు ఆన్‌లైన్‌పేమెంట్ స్వీకరిస్తారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 12న పరీక్ష నిర్వహిస్తారు.

# భూప్రకంపనలతో భీతిల్లుతున్న ప్రజలు

**కృష్ణానది పరివాహక ప్రాంతంలోనే పదుల సంఖ్యలో ప్రకంపనలు**

**కంచికచర్ల-ప్రజాపాలన :** కృష్ణానది పరివాహక ప్రాంతంలో తరుచుగా భూ ప్రకంపనలు వస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పులిచింతల ప్రాజెక్టు సమీప గ్రామాల్లో ఈ రెండు నెలల కాలంలో పదుల సంఖ్యలో భూప్రకంపనలు వచ్చాయి. జగ్గయ్యపేట మండలం ముక్త్యాలకు ఎగువన గుంటూరు జిల్లా, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మధ్య పులిచింతల ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 45 టీఎంసీలు. ఈ ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రకంపనలు వస్తున్నాయి. ప్రాజెక్టు పరిసరాలు గట్టు ప్రాంతం ఎక్కువ. సమీప ప్రాంతాల్లోని భూమిలో సున్నపు రాయి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. పలు సిమెంట్ కార్మాగారాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ ప్రాజెక్టు సమీప గ్రామాల్లో భూప్రకంపనలు వస్తున్నాయి. చింతలపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఈ రెండు నెలల కాలంలోనే చాలా సార్లు ప్రకంపనలు వచ్చాయి. ఈ విషయం అక్కడి పాలనా యంత్రాంగం దృష్టికి కూడా వెళ్లింది. భూగర్భంలో ఉన్న సున్నపురాయి వల్లనే తరుచుగా ప్రకంపనలు వస్తున్నాయన్న ప్రచారం సాగుతుంది. కృష్ణానది పరివాహక ప్రాంతంలోనే ఎక్కువగా భూ ప్రకంపనలు వస్తున్నాయి. జగ్గయ్యపేట ప్రాంతంలో భూగర్భంలో ఉన్న సున్నపు రాయిని సిమెంట్ కార్మాగారాలు భారీగా వెలికితీస్తున్నాయి. ఈ క్వారీలతో పాటుగా గ్రానైట్, కంకర క్వారీలు కూడా ఉన్నాయి. ఇక నదిలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. యంత్రాలతో నదీ గర్భాన్ని కొల్లగొడుతున్నారు. వాల్టా చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వుతున్నారు. కంచికచర్ల మండలం పరిటాల, ఇబ్రహీంపట్నం మండలం దొనబండ ప్రాంతాల్లో రాతి క్వారీలు ఉన్నాయి. ఇక్కడ జరిగే బ్లాస్టింగ్ ఒక్కోసారి భూ ప్రకంపనలను తలపిస్తాయి.

శనివారం అర్ధరాత్రి జిల్లాలో జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు, పెనుగంచిప్రోలు, గుంటూరు జిల్లా అచ్చంపేట, బెల్లంకొండ, పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో భూప్రకంపనలు వచ్చాయని ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారులు నివేదించారు. భూకంపం రిక్టర్ స్కేల్‌పై 4.7గా నమోదైందని అధికారులు పేర్కొన్నారు.

# భావితరాలకు చరిత్రను అందించేందుకే టీవీఛానల్



**బాపట్ల ప్రజాపాలన:** బాపట్ల సమగ్ర యోగశిక్షణ కేంద్రం నందు అంబేద్కర్ టివి ఛానెల్ అవగాహన సదస్సు, యోగ గురువు శ్రీమతి డి.శైలజ అధ్యక్షతన జరిగినది. తల్లిదండ్రులు మనకు జన్మ ఇస్తే అంబేద్కర్, పూలే లు మన జీవితాలను గొప్పగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని ఇచ్చారని అంబేద్కర్ టివి ఛానెల్ డైరెక్టర్ గురజాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ టివి ఛానెల్ డైరెక్టరు శ్రీ గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం మన పూర్వీకులు, మూల పురుషులు, తాత ముత్తాతల చరిత్రను రాసుకోక పోవడం వల్ల, తెలుసుకోక పోవడం వల్ల సావిత్రి బాయి పూలే, జిలకరీబాయి, భీమా కోరేగాం, షేక్ ఫాతిమా ల చరిత్ర ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగిందని చెప్పారు. అయితే అలాంటి పరిస్థితి భావి తరాలకు తలెత్తకుండా ఇకమీదటనైనా మన తల్లిదండ్రుల తాత ముత్తాతల చరిత్రలు మనం మన తర్వాత తరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ టివి ఛైర్మన్ కటికల శివభాగ్యారావు ఎంతో ఔన్నత్యంతో ఆలోచన చేసి ఈ కార్యక్రమానికి స్వీకారం చుట్టారని వివరించారు. మరొక డైరెక్టర్ శ్రీమతి అమిరిశెట్టి రమాదేవి మాట్లాడుతూ మనం ఎన్నో కష్టాలు పడి ఈ స్థానానికి రావడానికి కారణమైన మన తల్లిదండ్రుల తాతముత్తాతల చరిత్రను వారి మీద ఉన్న ప్రేమను కృతజ్ఞత భావంతో వారి చరిత్రను ప్రపంచానికి చాటే ఒక చక్కటి అవకాశాన్ని అంబేద్కర్ టివి ఛానెల్ ఇస్తోందని తెలిపారు. అంబేద్కర్ టీవీ లో రూ . ఒక లక్ష నుండి 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన మద్దతు దారుల తల్లిదండ్రులను, సంరక్షకుల ,వారి ఫోటోలతో కూడిన 2 రకాల ఆర్థిక సంవత్సర అంబేద్కర్ క్యాలెండర్ లను సంస్థ తీసుకువస్తుందని చెప్పారు. ఇందులో మొత్తం ఐదు కేటగిరీల క్యాలండర్ లు ఉన్నాయని...అవి1. రోల్ మోడల్స్ క్యాలెండర్ ( తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేసిన జీవించి ఉన్న తల్లిదండ్రులు/ సంరక్షకుల ఫోటోలతో ముద్రించడం జరుగుతుంది.) 2. స్టార్స్ క్యాలెండర్ ( వారి వారి పిల్లలు సంతోషంగా జీవించడానికి వారిని ప్రయోజకులుగా చేయడానికి తమ జీవితాలను త్యాగం చేసిన తల్లిదండ్రుల / సంరక్షకుల ఫోటోలతో కూడినది.) అలాగే 3. ఆయా కుటుంబాల తల్లిదండ్రుల ఫోటో ను సంబంధిత క్యాలెండర్ లో ముద్రణ, 4. ఆయా కుటుంబం స్టోరీ వివరాలను ప్రజాపాలన దిన పత్రికలో ప్రచురించడం, 5. ఆయా కుటుంబం స్టోరీ వివరాలను టీవీ ఛానల్ లో ప్రసారం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మనం అంబేద్కర్ టివి కొరకు పెట్టిన పెట్టుబడికి గ్యారంటీని 6 సంవత్సరాలకు రెండింతలు సొమ్మును ఏక మొత్తం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు జి. శ్రీనివాసరావు, డైరెక్టర్: 9441503772 లను సంప్రదించవచ్చాన్నారు.

# దుండిగల్‌లో గెలిచిన అభ్యర్థుల ప్రమాణస్వీకారోత్సవం





**కుత్బుల్లాపూర్ ( ప్రజాపాలన )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ సమావేశ మందిరంలోని గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థిలతో ప్రమాణ స్వీకారం చేసిన డిఆర్‌డి ఏ జ్యోతి . దుండిగల్ మున్సిపల్ చర్మన్ సుంకరి కృష్ణవేణి నియమితుల అయ్యారు వైస్ చైర్మన్ గా పద్మారావు నియమితులయ్యారు కొంపల్లి మున్సిపల్ చైర్మన్ గా సన్నాశ్రీశైలం యాదవ్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేయర్ గా కొలను నీలా గోపాల్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా శని గల ధనరాజ్ యాదవ్ లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి పాటుపడుతూ ఆయా ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామ అధిష్టానం ఇంత నమ్మకంతో మాపై ఇంత బరువుబాధ్యతలు ఉంచినందుకు గ్వరవ ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్‌కు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు ఎమ్మెల్యే కే. పి. వివేకానంద్. మనసుపూర్తిగా ధన్యవాదములు తెలియచేస్తున్నామని అన్నారు.

### చంద్రబాబుతో ముగిసిన సీపీఐ నేతల భేటీ

**అమరావతి-ప్రజాపాలన:** టీడీపీ అధినేత చంద్రబాబుతో సీపీఐ నేతల భేటీ ముగిసింది. సమావేశ ముగిసిన తర్వాత సీపీఐ నేత రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. అమరావతిపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.



## బాల్యం నుండే పుస్తక పఠనంతో
# చిన్నారులలో చురుకుదనం

**ఎపి గవర్నర్ బిస్వ భూషణ్ హరిచందన్**

**విజయవాడ-ప్రజాపాలన:** బాల్యం నుండే మంచి అలవాట్లు ప్రారంభం కావాలని, పుస్తక పఠనం కూడా వాటిలో ఒకటని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మానసీయ బిశ్వ భూషణ్ హరిచందన్ అన్నారు. పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని, చిన్నారుల విద్యార్జనకు ఇది పరోక్షంగా సహాయపడుతుందన్నారు. విజయవాడ రాజ్ భవన్ లో సోమవారం ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ "బాలా సాహితి సూచి" పేరిట రూపొందించిన పిల్లల పుస్తకాల సమాచార దర్శినిని గవర్నర్ ఆవిష్కరించారు. 1963 నుండి 2019 వరకు తెలుగులో విడుదల అయిన 6150 పిల్లల పుస్తకాలకు సంబంధించిన ప్రాధమిక సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిస్వ భూషణ్ హరిచందన్ మాట్లాడుతూ పిల్లలను పుస్తక పఠనానికి అలవాటు చేయటం అత్యావశ్యకమని, అది వారిని మరింత తెలివైన వారిగా తీర్చిదిద్దుతుందన్నారు.

పుస్తకపఠనం చిన్నారులను పరిశోధనాత్మకులుగా తయారు చేయటమే కాక, వారిని ఆలోచనపరులుగా మారుస్తుందని గవర్నర్ అన్నారు. 1929 లో శ్రీ కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు ప్రచురించిన మొట్టమొదటి గ్రంథ పట్టికతో తెలుగులో గ్రంథ పట్టికలను ప్రచురించిన చరిత్రను ప్రారంభమైందని భావించవచ్చని గవర్నర్ అన్నారు. పుస్తకానికి అవసరమైన సమాచార సేకరణ, కూర్పును అందించిన డాక్టర్ రవి శారదతో పాటు ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ సభ్యులను బిశ్వ భూషణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, శాసన సభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షమే నిలుస్తాం

**హైదరాబాద్-ప్రజాపాలన:** "కళ కళ కోసం కాదు, సమాజ హితం కోసం" అన్నారు మహాకవి శ్రీశ్రీ. అక్షరాలా ఆ మహాకవి మాటల స్ఫూర్తితో తెలుగునాట ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక "రాజ్యాంగం - పౌరసత్వ హక్కులు" అంశంపై సదస్సును ఆదివారం నిర్వహించింది. సమాజంలో నెలకొన్న సంక్లిష్టతలను తొలగించేందుకు ఆ సదస్సు ఒక వేదికగా నిలిచింది. మేధావులు, పౌరసంఘం ప్రతినిధులు, హక్కుల కార్యకర్తలు, సామాజికవేత్తలు, థర్డ్‌జెండర్ యాక్టివిస్టులు తదితరులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చారు. భిన్న దృక్పథాలు, విభిన్న అభిప్రాయాల మధ్య విద్వేషం కాదు, ప్రజాస్వామిక విలువలతో కూడిన సంభాషణ అవసరమనే సందేశాన్ని అందించింది. ఓ వ్యక్తి విమర్శలో శృతిమించినా, వ్యక్తిగత దూషణకు దిగినా... నిర్వాహకులు మాత్రం ఆయన పట్ల సామరస్యంతో మెలగడం, స్నేహపూర్వకంగా భోజనానికి ఆహ్వానించడం... నేటి సమాజానికి అత్యవసరమైన ఒక స్ఫూర్తి పాఠం.

ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ఒకరోజంతా జరిగిన సదస్సులో "పౌరసత్వ హక్కులు- అవగాహన" అంశంపై భండారు విజయ అధ్యక్షతన కనీజ్ ఫాతిమా, హెచ్‌సీయూ విద్యార్థి నాయకుడు శ్రీచరణ్, సినీ విమర్శకుడు కత్తి మహేశ్, డైలాగ్ నిర్వాహకురాలు స్వేచ్ఛాజ్యోతి, ట్రాన్స్‌జెండర్ యాక్టివిస్టు రచన ముద్రబోయిన, వైజయంతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం "పౌరసత్వ అర్హతలు - వివక్ష" అంశంపై రచయిత్రి తిరునగరి దేవకీదేవి అధ్యక్షతన ఆచార్య పద్మజా షా, కావ్య నరుకుర్తి, భూమిక నిర్వాహకురాలు కొండవీటి సత్యవతి, రమ, సామాజిక విశ్లేషకురాలు ఉషా సీతాలక్ష్మి, ఆచార్య పద్మజా షా తదితరులు మాట్లాడారు. "పౌరసత్వ హక్కుల అమలులో సాఫల్య వైఫల్యాలు", "పౌరసత్వ హక్కులు - వర్తమాన సంక్షోభాలు" అంశాలపై రచయిత్రి నల్లూరి రుక్మిణి, స్త్రీల హక్కుల ఉద్యమకారిణి అంకురం సుమిత్ర, సజయ, హక్కుల సంఘం నేత జీవన్‌కుమార్, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత పసునూరి రవీందర్, రచయిత్రి మానస ఎండ్లూరి, లతీఫ్ మొహమ్మద్ ఖాన్, పీఓడబ్ల్యూ సంధ్య, చందు తులసి తదితరులు సంభాషించారు. సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కాత్యాయినీ విద్మహే అధ్యక్షతన జరిగిన సదస్సు ముగింపు సభలో ప్రముఖ కవి వాహెద్, షెహనాజ్ ఇజాజ్, ఎస్ కాత్యాయినీ, సీనియర్ జర్నలిస్టు సతీశ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

**సీఏఏ, ఎన్‌ఆర్సీతో ట్రాన్స్‌జెండర్ల పౌరసత్వం ప్రశ్నార్థకం**

2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ఐదు లక్షల మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. సీఏఏ, ఎన్‌ఆర్సీ, ఎన్‌ఆర్పీ లలో ట్రాన్స్‌జెండర్స్‌ను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. వాళ్లందరినీ అనర్హులుగా గుర్తిస్తారా? అనేది మా ప్రశ్న. నాజీ పరిపాలనలో హిట్లర్ స్వలింగ సంపర్కులందరినీ ఊచకోత కోయించాడు. అందుకు కారణం ఆయన దృష్టిలో వారంతా అసహజమైన వ్యక్తులు కనుక. ప్రస్తుత దేశ పరిస్థితులు చూస్తుంటే, మళ్లీ నాజీలనాటి పరిస్థితులు పునరావృతమవుతాయనే భయం కలుగుతోంది. వైద్యుల ధ్రువీకరణ ద్వారా మాత్రమే ట్రాన్స్‌జెండర్లను గుర్తిస్తామనే నిబంధనను తీసుకొచ్చారు. అసలు పరీక్షించేందుకు వైద్యులకు ఎంతవరకు అవగాహన ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2010లోనే థర్డ్‌జెండర్ అనేది ఒక వ్యాధికాదు, మానసిక సంబంధిత సమస్య అసలే కాదు అనితేల్చింది. అసోంలో ఎన్‌ఆర్సీ అమలువల్ల రెండు వేలమంది ట్రాన్స్‌జెండర్ల పౌరసత్వం ప్రశ్నార్థకంగా మారింది. వాళ్ల పేర్లను రికార్డుల నుంచి తొలగించారు. సీఏఏకు వ్యతిరేకంగా ఒక సుదీర్ఘ ఉద్యమం రావాల్సిన అవసరం ఉంది.

**రచన ముద్రబోయిన, ట్రాన్స్‌జెండర్ యాక్టివిస్టు**

**రచయితలూ.. మౌనం వీడాలి**

మత ప్రాతిపదికన చేసే ఏ విభజన అయినా అప్రజాస్వామికం. అలాంటి చర్యలను ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక తీవ్రంతా వ్యతిరేకిస్తుంది. ప్రస్తుతం రాజ్యాంగంపై చర్చ జరగాల్సిన అత్యవసర స్థితి ఉన్న నేపథ్యంలో మేం ఈ సదస్సును నిర్వహించాం. పౌరసత్వంపై చర్చ జరగాలనేది మా సదస్సు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి. రాజకీయ లెక్కలప్రకారం మాత్రమే సీఏఏ, ఎన్‌ఆర్సీ, ఎన్‌ఆర్‌పీలను కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థిస్తున్నాయి. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహిస్తున్నాయి. ఇంకొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అలాంటి వారి వ్యాఖ్యలు నమ్మశక్యం మాత్రం కాదు. కనుక ప్రజలే ఆలోచించాలి. ఇది కేవలం ముస్లింల సమస్య కాదు, మనందరి సమస్య. పౌరసత్వానికి సంబంధించి రాజ్యాంగంలో ఒక స్పష్టత ఉంది. దానిపై అధ్యయనం, చర్చ, సంభాషణను కొనసాగించడమే మా సదస్సు లక్ష్యం. రచయితలు మౌనం వీడాలి. నిర్భయంగా ప్రజల పక్షాన గొంతుకగా నిలిచేందుకు ముందుకు రావాలి. **కేఎన్ మల్లీశ్వరి, జాతీయ కార్యదర్శి,**

ప్రజాపాలన
ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక

**బహుజనులను పత్రికాధిపతులను చేయాలన్నదే మా ఆకాంక్ష**

తెలుగు మీడియాలో మీ అభిప్రాయాలను స్వతంత్రంగా వెలుబుచ్చడమే కాకుండా ప్రకటనల సేకరణ ద్వారా వందకు వంద శాతం ఆదాయాన్ని పొందడం కోసమే 'ప్రజాపాలన' వినూత్న యత్నం చేస్తోంది. అలాగే కేలండర్ ద్వారా ఆదాయం కూడా వందకు వందశాతాన్ని సొంతం చేసుకోవచ్చు.

దీనికి దళిత బహుజనులు చేయాల్సింది.. ముందు 'ప్రజాపాలన' భాగస్వామ్యంలో మీరూ చేరడమే. మీమీ ప్రాంతాల్లో ఫ్రాంచీజ్ హెూల్డర్‌గా చేరి సంవత్సరానికి 4 నుండి 6 లక్షల రూపాయల వరకూ ఆదాయాన్ని ఆర్జించవచ్చు.

మీరు ఫ్రాంచీజ్ హెూల్డర్‌గా చేరాలంటే సంవత్సరానికి లక్ష రూపాయల చొప్పున సంస్థకు ఇవ్వాల్సి ఉంటుంది. యజమానులకు మేమిచ్చేది ఏమిటంటే ప్రతిరోజు 10 కాపీల చొప్పున 365రోజులు క్రమం తప్పకుండా ప్రజాపాలన దినపత్రికను అందుకోవచ్చు. మీమీ ప్రాంతాల్లో మీరు మీడియా ప్రతినిధిగా, ఫ్రాంచీజ్ హెూల్డర్‌గా తదిగన గౌరవాన్ని అందుకోవచ్చు.

**బహుజనులకు ఇదే మా ఆహ్వానం**

బహుజనులను పత్రికాధిపతులుగా చూడాలన్నదే మా ఆశయం
బహుజన మీడియాలో మీ స్వరాన్ని బలంగా వినిపించాలన్నదే మా ధ్యేయం

మన సమస్యల్ని పరిష్కరించుకుంటూ..మన కష్టాలను తీర్చుకుంటూ నలుగురికి ఉపయోగపడుతూ,బహుజనుల హక్కులను కాపాడేందుకే మన బహుజన మీడియాలో చేరిపోదాం.. నలుగురిని చేర్పిద్దాం. నాలుగు చెరుగులా బహుజన మీడియాను విస్తరిస్తాం.

సంప్రదించండి: మార్కెటింగ్ మేనేజర్: 99487 25373

www.readwhere.com

ప్రజాపాలన

సంపాదకీయం మంగళవారం 28 జనవరి,2020

నేటి బాలలే రేపటి పౌరులు. వేరే మాటల్లో, వారే దేశ భావి నిర్ణేతలు. జాతి సంపదగా సంరక్షించుకోవాల్సిన పసివారిని వేధించి హింసించే క్రౌర్యం ఇండియాలో పెచ్చరిల్లుతోందంటూ యునిసెఫ్-'ప్రయాస్' అధ్యయనం వెల్లడించిన వివరాలు పదేళ్లక్రితం గగ్గోలు పుట్టించాయి. 53 శాతం పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నది అప్పట్లో ఆ సంయుక్త సర్వే చెప్పిన లెక్క. దశాబ్దం తరవాతా బాలభారతానికి వేధింపుల చెర వీడలేదన్న కఠోర యథార్థాన్ని 'ప్రథమ్' తాజా అధ్యయన నివేదికాంశాలు కళ్లకు కడుతున్నాయి. భారత్‌లోని పలు నగరాల్లో బాలల భద్రతపై చిన్నారుల అభిప్రాయాల క్రోడీకరణ- ఏడు నుంచి పదేళ్ల లోపువారూ వేధింపుల బారిన పడుతున్నట్లు తెలియజెబుతోంది. పాఠశాలకు వెళ్ళి వచ్చే మార్గంలో, విద్యాలయ ప్రాంగణాల్లో సూటిపోటి మాటలు, వెకిలి చేష్టలకు లేత మనసులెన్నో విలవిల్లాడుతున్నాయంటున్న 'ప్రథమ్' నివేదిక మరో కీలక పార్శ్వాన్నీ ఆవిష్కరించింది. బస్తీల్లో తాగుడుకు బానిసలైనవారిని చూసి 70 శాతానికిపైగా పిల్లలు భయభ్రాంతులవుతున్నారన్నది తీవ్రంగా కలచివేసే వాస్తవం. పోలీసులు లంచాలు మేస్తారని, సక్రమంగా విధులు నిర్వర్తించరని, వేధింపుల బాధితులకు వారినుంచి దక్కే రక్షణ అంతంత మాత్రమేనని అత్యధికులు తలపోస్తుండటం- అవ్యవస్థకు నిలువుటద్దం. నాలుగైదు నిమిషాలకో పసికందుపై ఘోరం నమోదవుతున్నట్లు నేరగణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులనేముంది- సన్నిహితులు, కుటుంబ సభ్యులనుంచీ లేతమొగ్గలకు రక్షణ, భరోసా కొరవడుతున్నట్లు కేంద్ర సర్కారు నిర్వహింపజేసిన జాతీయ నమూనా సేకరణ నివేదికే స్పష్టీకరించింది. వెరసి, ఇది పసితనంపై పైశాచికత్వం. ఒక్కముక్కలో, అభద్ర బాలభారతం!

దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ను సర్వోన్నత న్యాయస్థానం పదహారేళ్ల క్రితమే నిషేధించింది. ర్యాగింగ్‌కు పాల్పడ్డవాళ్లపై క్రిమినల్ కేసుల నమోదుకు 2007లోనే పిలుపిచ్చింది. వాస్తవంలో పేరు, ప్రాంతం, సందర్భాలతో నిమిత్తం లేకుండా పాఠశాల స్థాయికీ వేధింపుల జాడ్యం విస్తరించి బాల్యాన్నే కుంగదీసేంతగా విజృంభిస్తోంది. ప్రాథమిక తరగతుల విద్యార్థులూ పోకిరి బెడదను తప్పించుకోలేని దుస్థితి, బాలల భద్రత ఎండమావేనని నిరూపిస్తోంది. లైంగిక దాడుల నుంచి పిల్లల్ని కాపాడేందుకంటూ 2012లో 'పోక్సో' పేరిట 'కఠిన చట్టం' తెచ్చారు. పిల్లలపై నేరాలూ ఘోరాల్లో మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళ లాంటివి పోటీపడుతున్నాయంటున్న బాలల హక్కుల పరిరక్షణ జాతీయ సంఘం గణాంకాలు- ఆ చట్టం ఆచరణలో చట్టుబండలైందనేందుకు రుజువులు. పిల్లలపై


## పసితనంపై పైశాచికత్వం

వేధింపులు, అఘాయిత్యాలు జోరందుకుంటున్నా శిక్షల రేటు మూడుశాతం లోపే కావడం నిశ్చేష్టపరుస్తోంది. కొందరు ఉపాధ్యాయుల అతి పోకడలు రచ్చకెక్కిన నేపథ్యంలో పాశవిక పాఠశాలలపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఇటీవల కొరడా ఝుళిపించింది. చిన్నారులపై శారీరక, మానసిక వేధింపుల్ని ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. ఎన్నో స్వచ్ఛంద సంస్థలూ బాధితులకు ఆసరాగా నిలుస్తామంటున్నా, ప్రభుత్వపరంగానూ 'భరోసా' కల్పిస్తామంటున్నా- నికరంగా సాయం దక్కుతున్నది వేళ్లపై లెక్కించగల సందర్భాల్లోనే. కేవలం 35 శాతం పిల్లలకే 'హెల్ప్‌లైన్' నంబర్లు తెలుసునంటున్న 'ప్రథమ్' అధ్యయనం- విస్తృత జనచేతన కార్యక్రమాల ఆవశ్యకతను ఉద్బోధిస్తోంది. బిహార్, మహారాష్ట్ర లాంటిచోట్ల ఉపాధ్యాయులే విద్యార్థినులపై అత్యాచారానికి తెగబడిన దుర్ఘటనలు, తెలుగు రాష్ట్రాల్లోనూ వేధింపుల ఉద్ధృతి- బాలల వికాసం, రక్షణలన్నవి ఎంతగా ఛిద్రమవుతున్నాయో తేటపరుస్తున్నాయి!

పిల్లలపై నేరాల రేటులో ఏకాయెకి 26 శాతం వృద్ధి నమోదైనట్లు జాతీయ నేర గణాంకాల సంస్థ చెబుతోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్‌ల లోనే ఏడాది వ్యవధిలో నమోదైన కేసులు 38 వేలకు మించిపోయాయి. వెలుగులోకి రాని ఉదంతాలెన్నో ఎవరికెరుక? బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, సిక్కిం, ఝార్ఖండ్, పశ్చిమ్ బంగ ప్రభృత రాష్ట్రాల్లో చిలవలు పలవలు వేసుకుపోతున్న పిల్లల అక్రమ రవాణా- బాల్యాన్ని కర్కశంగా చిదిమేయడంలో ముఖ్య ప్రతినాయక పాత్ర పోషిస్తోంది. పసిపిల్లల లైంగిక వేధింపులు, అక్రమ రవాణాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 11 నుంచి అక్టోబరు 16 దాకా 'భారత యాత్ర' తలపెట్టిన నోబెల్ పురస్కార గ్రహీత కైలాస్ సత్యార్థి- తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితి దారుణంగా ఉందంటున్నారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగా- పిల్లలతో నిత్యం మెలిగే ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్లు, ఆయాలు తదితరులందరికీ ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నది ఆయన సిఫార్సు. అంతర్జాల విప్లవం పుణ్యమా అని దేశంలోని 8-16 ఏళ్ల పిల్లల్లో అత్యధికులు సామాజిక ప్రసార మాధ్యమాలకు అలవాటు పడగా, వారిలో అయిదో వంతు బాలల్లో విపరీత ధోరణులు చోటుచేసుకుంటున్నాయన్న 'ఇంటెల్ సెక్యూరిటీ' అధ్యయనం మరింత ప్రమాదకర కోణాన్ని ఆవిష్కరించింది. మాదక ద్రవ్యాల వాడకం, బ్లూవేల్ తరహా ప్రకోపాలకు అక్కడే బీజాలు పడుతున్నాయి! నార్వే వంటి దేశాలు పిల్లలపై ఎటువంటి నేరాలకైనా కఠిన శిక్షలు అమలుపరుస్తున్నాయి. అమెరికా, ఇంగ్లాండ్ వంటివి కచ్చితమైన విధినిషేధాలతో బాలల సంరక్షణకు గొడుగు పడుతున్నాయి. స్వేచ్ఛ, రక్షణ, విశ్వాసంతో కూడిన బాల్యదశను పొందడం పిల్లల హక్కు. ఐరాస బాలల హక్కుల ప్రకటనపై మూడున్నర దశాబ్దాల నాడు సంతకం చేసిన భారత్ స్వీయబాధ్యతా నిర్వహణలో ఇక ఎంత మాత్రం అలసత్వం వహించకూడదు.

పిల్లలకు భద్రమైన బాల్యాన్ని ఇవ్వగలిగితేనే ఏ దేశానికైనా ఉజ్జ్వల భవిష్యత్తు!

## ఆకాశం..కవిత



ఊహల కందని ...
అనంత ఆశల పల్లకిని నేను,
కనుచూపుమేరలో కూడా...
అంచలు అందని శూన్యం నేను,

నవగ్రహాలు ప్రదక్షిణలు...
చేయుచుండును నాలో,
నక్షత్రాలు,పాలపుంతలు...
విహరించుచుండును నాలో,

పగలు కు రాజు భాస్కరుడు...
రాజ్యమేలును నింగిలో,
రాత్రి కి రాజు చందురుడు...
వెన్నెల పరుచును నింగిలో,



రక,రకాల పక్షి జాతులు...
విన్యాసాలుచేస్తుంటాయి నాలో
నల్లని,తెల్లని మేఘాలు ఎన్నో...
విహరిస్తుంటాయి నాలో,

చిన్న పాటి స్వాతి చినుకులు...
నా నుండి రాలిన క్షణమున,
ఏడు రంగుల ఇంద్రధనస్సు...
వారది కట్టును అంబుది లోన,

ఎన్నో రకాల ప్రయోగాలు...
విస్ఫోటనలుజరుగుతుంటాయి
విమానాలరాకపోకలు ...
రాకెట్లప్రయోగాలుజరుగుతుంటాయి,

నక్షత్రాల మిణుకు,మిణుకులు..
పాలపుంతల తెల్లని గుంపులు,
తోకచుక్కలు రాలిపోవుటాలు..
చుక్కలు కలిగిన ఎన్నో కథలు..

మబ్బులమాటున...
దాగుడుమూతలు ,
అంబుదిన పిండి వెన్నెల...
పరుచు జాబిల్లి వెలుగులు,

ఎన్నో వింతలు... సందడిచేయును...
నిషా రాత్రులందు...
"గగన " తలమున,

శాస్త్రజ్ఞుల పరిజ్ఞానాన...
పరిశీలనలో...దుర్లభం...
చేరిన ప్రయోగాలుఎన్నో...
వింతలువింతలుచూపుమిన్ను,

ఎన్ని వింతలు,విశేషాలు...
జరుగుతుంటాయి నాలోన,
విస్ఫోటనలు,విధ్వాంసులు...
ఎన్నో జరుగుతుంటాయినాలో,

అయినా ఆత్మస్థైర్యం....
కోల్పోకుండా..నిబ్బరంగా ఉంటాను,
నీలంగా,నిర్మలంగా..
ప్రశాంతంగా ఉంటాను నేను,.

**రచన:యం. తారాసింగ్.**

# దళిత మహిళలపై లైంగిక దాడులు

## ఆధునిక నాగరికతకు చెరపలేని పెనుమచ్చ

(VIOLENCE AGAINST WOMEN IS A BLACK SPOT IN MODERN CIVILIZATION)

అమ్మ తల్లి నాగరికత వారసులు, వెయ్యి ఏనుగుల బలం కలిగిన తాటకి సంతతికి, హిడింబి, శూర్పణక లాంటి ప్రతిఘటన పోరాటం చేయలేకపోయినా మహిళలకు, ఝల్కారీబాయి వారసులైన ఆధునిక భారతి సంతతికి జై భీమ్! జై మూలనివాసి!! జై భారత్!!!

దళిత మహిళలు కేవలం అంటరాని వారు మాత్రమే కాదు, కనీస ప్రాథమిక హక్కులు నిరాకరించబడిన వారు. కాని బ్రాహ్మణీయ సమాజంలో ఒక్క లైంగిక దాడిలో మాత్రం అంటరానితనాన్ని గురికాబడకుండ ఉండేవారు. వీరు చేసే పనులన్నీ (%అఎజూబతీవ ఙశీతీం%) అపరిశుభ్ర పనులు చేస్తూ ఉంటారు. రోడ్లు ఊడవడం, మరుగుదొడ్లు కడగడం, మురుగు ఎత్తివేయడం, చాలా మంది స్త్రీలు వ్యభిచారము, లైంగిక దాడికి గురికాబడడం. 2010 %చీజ=% సర్వే ప్రకారం ప్రతి 18 నిమిషాలకు ఒక దళిత మహిళా వ్యభిచార వృత్తిలోకి లాగబడుతున్నారు. దళిత స్త్రీలను గుడులలోకి రానివ్వరు, మంచినీళ్లు తెచ్చుకోనివ్వరు, విద్య పొందనివ్వరు, పాలనలోకి ప్రవేశించే అవకాశం లేదు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ ప్రకారం, ప్రతిరోజు నలుగురు దళిత స్త్రీలు లైంగిక దాడికి గురి అవుతున్నారు.

బీహార్, యుపి, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ఆధిపత్య కులాలు వాళ్ళు తమకు నచ్చిన యువతులను, బాలికలను కిడ్నాప్ చేసి సామూహిక లైంగిక దాడి చేస్తారు. తమకు ఇష్టం ఉన్న రోజులు ఆ యువతులపై లైంగిక దాడి చేసి, ఆ తదుపరి, ఆ బాదితులు ఎవరికైనా చెబితే బాధితురాలి తల్లిదండ్రులను చంపడం సర్వ సాధారణం.

రాజస్థాన్లో లైంగిక దాడికి గురైన స్త్రీల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొనకుండ తిరిగి వారిపై కేసులు పెడతారు. ప్రతివారం 21 మంది దళిత స్త్రీలు లైంగిక దాడికి గురి అవుతున్నారు. 13 మందిని చంపడం జరుగుతుంది. ఇలాంటి కేసులలో శిక్ష పడింది 5.3% మాత్రమే.

2018లో మైనర్లపై నేరాలు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలలకు నరకం చూపించిన సంవత్సరం. చంద్రబాబు సర్కారు హయాంలో మైనర్లపై నేరాలు పెరిగినది. అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మైనర్లపై అకృత్యాలు పెరిగిపోయాయి.

జాతీయ నేర గణాంక సంస్థ(ఎన్‌సీఆర్‌బీ)%--%2018 నివేదిక వెల్లడించిన వాస్తవమిది. ఆ నివేదిక ప్రకారం: 2016, 2017, 2018 సంవత్సరాల్లో 18 ఏళ్ల లోపు బాల బాలికలపై నేరాలు పెరుగుతూనే వచ్చాయి. 2017తో పోలిస్తే 2018లో నేరాలు ఏకంగా 33.5 శాతం పెరిగాయని ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేసింది.

మైనర్లపై నేరాలకు సంబంధించి 2016లో 1,847 కేసులు, 2017లో 2,397, 2018లో 2,672 కేసులు నమోదయ్యాయి. 2018లో 2,672 ఘోరాల్లో 2,804 మంది మైనర్లు బాధితులుగా ఉన్నారు.

**ఎన్‌సీఆర్‌బీ-2018 నివేదికలోని ముఖ్యమైన అంశాలు**

- ఏపీలో 2018లో 40 ఘటనల్లో 52 మంది బాలలు హత్యకు గురికాగా, ఒక బాలిక అత్యాచారం అనంతరం హత్యకు గురైంది. 14 మంది బాలలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బాల కార్మిక నిరోధక చట్టం కింద 143 కేసులు నమోదయ్యాయి. బాలలపై వేధింపులకు పాల్పడుతున్న ఘటనలో ఒక సైబర్ కేసు నమోదైంది.
- వ్యభిచారం రొంపిలో దించేందుకు 22 మంది బాలికలను అక్రమ రవాణా చేస్తున్న వారిపై ప్రాస్టిట్యూషన్ అండర్ ఇమ్మోరల్ ట్రాఫిక్(ప్రివెన్షన్) యాక్ట్-1956 కింద 14 కేసులు నమోదు చేశారు.
- 19 మంది బాలికలకు వివాహాలు చేయడంపై బాల్య వివాహాల నిరోధక చట్టం కింద బాధ్యులపై కేసులు నమోదయ్యాయి.
- జువైనల్ జస్టిస్(కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ కింద కేసుల నమోదు పెరిగింది. 49 ఘటనల్లో 50 మంది బాధిత బాలికలున్నారు.
- ఏపీలో బాలికలపై లైంగిక వేధింపులు, అత్యాచార నిరోధక చట్టం(పోక్సో యాక్ట్) కింద 261 కేసులు నమోదు కాగా, 366 మంది బాధితులుగాఉన్నారు.
- 2018లో బాలలపై జరిగిన నేరాల్లో ఏపీ పోలీసులు 81.06 శాతం కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేశారు.
- చిన్నారులపై నేరాలకు సంబంధించిన కేసుల్లో నింధితులుగా ఉన్న 2,805 మంది పురుషులు, 136 మంది మహిళలను పోలీసులు అరెస్టు చేశారు.

**నేరస్తులపై కఠిన చర్యలు చేపట్టాలి**

"బాలలపై నేరాల సంఖ్య పెరుగుతుండడం ఆందోళనకరం. ఈ తరహా కేసుల్లో ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. కేసులు నమోదు చేయడంతోనే సరిపెట్టకుండా తగిన సాక్ష్యాధారాలతో నేరాన్ని నిరూపించి, కోర్టులో నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా ప్రభుత్వం, పోలీసులు శ్రద్ధ చూపాలి. నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయనే భయం, నైతిక విలువలను పెంపొందించడం ద్వారా సమాజంలో నేర ప్రవృత్తిని తగ్గించవచ్చు'

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఎన్సీఆర్బీ 2016 ప్రకారం, యూపీలో 1065 కేసులు నమోదుకాగా, అందులో 557 ఎస్సీ మహిళలపై జరిగినవి. రాజస్థాన్లో మొత్తము 5134 కేసులు నమోదు కాగా, అందులో 641 దళిత స్త్రీలపై జరిగినవి. అందులో అచ్ఛంగా 327 రేప్ కేసులు ఉన్నవి. మధ్యప్రదేశ్లో 1833 కేసులు నమోదు కాగా, అందులో 439 రేప్ కేసులు నమోదు అయినవి. ఆంధ్రప్రదేశ్లో 748 కేసులు నమోదు కాగా అందులో ఎస్సీ మహిళలపై 90 రేప్ కేసులు నమోదు అయినవి.

లైంగిక దాడులకు గురవుతున్న రాష్ట్రాల్లో గోవా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉన్నవి. ప్రతి లక్ష మంది స్త్రీల జనాభాలో, లైంగిక దాడులకు గురి అయిన స్త్రీలు. అందులో టాప్ ఫైవ్ స్టేట్స్‌బీ ఉత్తరప్రదేశ్ 8075, రాజస్థాన్ 8028, బీహార్ 7893, మధ్యప్రదేశ్ 4151, ఆంధ్రప్రదేశ్ 4114.

**మావి ప్రాణాలు కావుమావి మానాలు కావు?**

కర్నూలు నగర శివారులోని లక్ష్మీగార్డెన్‌లో ఉంటున్న ఎస్.రాజు నాయక్, ఎస్.పార్వతిదేవి దంపతుల కుమార్తె సుగాలి ప్రీతి (14) ఒక రాజకీయ నాయకుడికి చెందిన కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్‌లో పదో తరగతి చదివేది. 2017 ఆగస్టు 19న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయినట్లు స్కూల్ యాజమాన్యం పెర్కొంది. తమ కుమార్తె ఉరి వేసుకుని చనిపోలేదని, స్కూల్ యజమాని కొడుకులు బలవంతంగా రేప్ చేసి చంపేశారని తల్లిదండ్రులు ఆరోపించారు.కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం చేసిన డాక్టర్ శంకర్.. 20 ఆగస్టు 2017న ఇచ్చిన ప్రాథమిక రిపోర్ట్‌లో సైతం అమ్మాయిని రేప్ చేసినట్లు నిర్ధారించారు. పెథాలజీ హెచ్ఓడీ డాక్టర్ జి.బాలేశ్వరి సైతం ఇదే విషయాన్ని నిర్ధారిస్తూ 21 ఆగస్టు 2017న నివేదిక ఇచ్చారని ప్రీతి తల్లిదండ్రులు తెలిపారు. తమ దగ్గరున్న ఆధారాలతో బాధితురాలి తల్లిదండ్రులు తాలూకా పోలీసు స్టేషన్‌లో కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ యజమానితో పాటు.. అతడి కుమారులపై ఫిర్యాదు చేశారు. నిందితులపై పోలీసులు ఫోక్సో సెక్షన్ 302, 201, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ హత్య సంఘటనపై విచారణకు ముందుగా త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్.. తర్వాత ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. విద్యార్థినిపై లైంగిక దాడి చేసి.. హత్య చేశారని ఈ కమిటీ నివేదిక ఇచ్చింది. అమ్మాయి శరీరంపై ఉన్న గాయాలను, అక్కడి దృశ్యాల పట్ల అనుమానం వ్యక్తం చేసింది.

సాక్ష్యాలు బలంగా ఉండటంతో నిందితులను అరెస్టు చేశారు. కానీ 23 రోజులకే వారికి బెయిల్ వచ్చింది. దీంతో తమ బిడ్డను రేప్ చేసి చంపిన వారిని శిక్షించాలంటూ బాలిక తల్లిదండ్రులు కలెక్టరేట్ ముందు ఆందోళనకు దిగారు. ఆధారాలు పక్కాగా ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదు.

తెలంగాణ వచ్చినప్పటి నుండి ఎస్సీ ఎస్టీ బీసీ కులాల మహిళలు దాదాపు 13 మంది నిర్భయ కంటే ప్రియాంక రెడ్డి కంటే ఘోరంగా మూకుమ్మడి అత్యాచారానికి గురై, చంపబడ్డా కానీ దోషుల మీద ఎటువంటి చర్యలు లేవు ...అరెస్టులు లేవు ఎన్కౌంటర్ లు అసలే లేవు .ఎక్కడో ఒకటి రెండు కేసులు పెట్టినా తూతూ మంత్రంగా చేసారు. ఎందుకంటే వీరంతా స్సీ ఎస్టీ బీసీ కులాల మహిళలు కాబట్టి ..దీన్ని బట్టి చెప్పండ్రా అబ్బాయిలు దేశమంటే మట్టి కాదు మనుషులు కాదు కులమేనని.

1) వరంగల్-మానస బీసీ యాదవ్ 27.11.2019న రేప్ చేసి హత్య.
2) టేకు లక్ష్మి- యస్సీ బుడగజంగం 24.11.219- గ్యాంగ్ రేప్ అతికిరాతంగా హత్య.
3) జడ్చర్ల హర్షిణి బీసీ జగం -27.08.2019రేప్ మరియు బండరాయి తో మోది హత్య.
4) సంగారెడ్డి - మందారిక యస్సీ-మల 01.05.2019 పెట్రోల్ పోసి హత్య అనంతరం బావిలో పూడ్చడం.
5) హాజీపూర్ శ్రావణి బీసీ ముదిరాజ్ 25.04.2019 హత్యాచారం హత్య అనంతరం బావిలో పూడ్చడం.
6)హాజీపూర్ మనీష బీసీ ముదిరాజ్ 15.03.2019 హత్యాచారం హత్య.అనంతరం బావిలో పూడ్చడం.
7) కరీంనగర్ రసజ్ఞి యస్సీ మాదిగ 07.06.2018 కత్తితో గొంతు కోసి హత్య.
8)మూసాపేట జానకి బీసీ. 09.01.2018 కత్తితో నరికి హత్య.
9) లాలాపేట సంధ్యా రాణి యస్సీ మాల 21.21.2017 కిరోసిన్ పోసి మంట పెట్టి హత్య.
10) నల్లగొండ చుండూరు సునంద యస్సీ మాదిగ 21.10.2017 లైంగికంగా దాడి అనంతరం హత్య.
11) వరంగల్ ప్రియాంక, భూమిక యస్టీ లంబాడి 11.11.2015 హత్యాచారం ఆపై నరికి హత్య
12)హాజీపూర్ కల్పన బీసీ యాదవ్ 22.04.2015 రేప్ చేసి చంపి బావిలో పూడ్చడం.
13) రామకృష్ణా పూర్ శైలజ యస్సీ మాల 22.09.2015 గ్యాంగ్ రేప్ హత్యా.
14) మహిళలకు భారత రాజ్యాంగం రక్షణ కవచం ఇస్తే, హిందువులు ఆచరించే మనుస్మృతి స్త్రీల గౌరవాన్ని బొంద పెట్టింది.
15)భారత రాజ్యాంగం 1950లో సమానత్వపు హక్కు (రైట్ టు ఈక్వాలిటీ) ఆర్టికల్స్ 14 నుండి 18 వరకు ఉంచింది. రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు చట్టం ముందు సమానమే అని స్పష్టం చేసింది.
16) ఆర్టికల్ 15 (2) ప్రకారము బహిరంగ ప్రదేశాలలో కులం, లింగం, ప్రాంతం, పుట్టుక ఆధారంగా తారతమ్యం **(discrimination)** చూపించరాదు.
17)ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించింది. **(మిగతా రేపు)**

**బేతాళ సుదర్శనం**
ఆలిండియా దళిత రైట్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ విభాగానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు 9491556706

# గీసుగొండలో వైన్స్‌లే బార్లు..పట్టింపు లేని ఎక్సైజ్ శాఖ..!!





వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలంలో వైన్ షాపులు బార్లు గా నిర్వహించబడుతున్నాయి. ఇందుకు మండలంలోని ధర్మారం ప్రధాన రహదారి లో ఉన్న వైన్ షాపు,అదే దారిలోని మెయిన్ రోడ్డులోని వైన్ షాపులే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నిబంధనలను అతిక్రమిస్తూ యధేచ్ఛగా వైన్స్ షాపులు బార్లను తలపించేలా నిర్వహించబడుతుంటే చర్యలు చేపట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారలు నిద్రమత్తులో ఉంటున్నారు. అయితే ప్రధాన రహదిరిలో ఉన్న ధర్మారం లోని వైన్ షాపుతో పాటు కొనాయిమాకులు, ఇదే దారిలోని వైన్ షాపులు తమను అడిగే నాధుడే లేరన్నట్లుగా,ఎక్సైజ్ శాఖ తమ జేబులో ఉన్నట్లుగా వ్యవహరించటం బహిరంగ రహస్యం గా మారిందనటంలో అతియోశక్తి లేదు. వైన్ షాపుల్లో బార్లను తలపించే విధంగా సిట్టింగ్ లు, ప్రత్యేకమైన ఆవరణ సిట్టింగ్ ఉండటం, క్యాంటీన్ నిర్వహించటమే వైన్స్ ఇష్టారాజ్యంగా నిర్వహించబడుతున్నాయనటాని సాక్ష్యం. ఈ చర్యలన్నీ ఎక్సైజ్ శాఖ చూస్తూ ఊరుకుంటుందంటే వైన్ షాపుల యాజమాన్యానికి ఎక్సైజ్ శాఖకు మధ్య ఎలాంటి సమన్వయం, ఒప్పంధం ఉంతో తెలుపుతుంది. ప్రధాన రహదారిపై ఉండే వైన్ షోపులు ఎంత దూరంలో ఉండాలో, ఎలాంటి నిబంధనలు పాటించాలో ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియదనుకుంటే పొరపాటే అవుతుంది. ఎందుకంటే ఇంతటి బహిరంగంగా వైన్ షాపులు బార్లు గా నిర్వహిస్తుంటే కనీసం చర్యలు చేపట్టకపోవటాన్ని ఏమనుకోవాలి..? ఇవన్నీ ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే ఉన్నాయనుకోవాలా..? లేక ముడుపుల మత్తులో ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారనుకోవాలో అధికారులే చెప్పాలి. అయితే ఇది ఈ ఒక్క గీసుగొండ మండలం వరకే పరిమితం కాలేదు. వరంగల్ రూరల్ జిల్లా వ్యాప్తంగా ఇదే స్థితి కొనసాగుతుందంటే ఎక్సైజ్ శాఖ అధికారుల పరిస్థితి ఎలా,వారి పని తీరు, పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవాలి. వైన్ షాపుల నిర్వకులు అధికారుల " లవ్" జర్నీ ఎలా సాగుతుందో అర్థం చేసుకోవాలి. ఏదిఏమైనప్పటికీ అటు ఎక్సైజ్ శాఖ అధికారులు,ఇటు వైన్ షాపుల నిర్వకుల సమన్వయం ఫలితంగా వైన్ షాపులు బార్లుగా మారి వర్థిల్లుతుందనటంలో సందేహం లేదు. ఉన్నతధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలి. వైన్ షాపుల నిర్వహన తీరుపై పర్యవేక్షణ చేయాలి. బార్లను తలపించేలా వైన్ షాపులను నిర్వహించే వైన్ షాపులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

**నమిండ్ల ప్రమోద్**
జర్నలిస్ట్ - వరంగల్- సెల్ : 6305638569

www.readwhere.com

# అంతర్జాతీయ వార్తలు

## విచిత్రం చూశారా? ఎముకల గూడుతో ప్రయాణం



**వాషింగ్టన్-ప్రజాపాలన:** ట్రాఫిక్ నిబంధనలు పాటించడం పక్కన పెడితే... వాటిని ఎలా తప్పించుకోవాలన్నదానిపైనే ఆసక్తి చూపిస్తారు చాలామంది. అయితే ఇక్కడ చెప్పుకునే వ్యక్తి ఈ రెండింట్లో ఏ కోవకు చెందుతాడనేది అంతు చిక్కకుండా ఉందంటూ నెటిజన్లు తలలు పట్టుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అమెరికాలోని అరిజోనాకు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి కారు నడుపుకుంటూ వెళుతున్నాడు. అలా అతను కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉండే హెచ్ఓవీ ప్రదేశానికి వచ్చాడు. అయితే ఆ ప్రదేశంలోకి ఎంటర్ అవాలంటే వాహనం నడిపే వ్యక్తితో పాటు మరొకరు ఉండాల్సిందే. ఒక్కరు ఉంటే మాత్రం ఆ రోడ్డు గుండా వెళ్లడానికి ఆ వాహనాలను అనుమతించరు.దీంతో అతను తనతోపాటు మనిషిని వెంట తీసుకెళ్లకుండా ఓ అస్థిపంజరాన్ని పట్టుకెళ్లాడు. దాన్ని కారులో ముందు సీటులో కూర్చోబెట్టి సీట్‌బెల్ట్‌కు బదులు తాడు కట్టి, తలకు.. కాదుకాదు.. పుర్రెకు టోపీ పెట్టి ఎంచక్కా వెళ్లాడు. ఇది అక్కడి అధికారుల కంట పడింది. అంతే.. అతని వాహనాన్ని అడ్డుకున్నారు. ఇక అస్థిపంజరాన్ని చూసి నోరెళ్లబెట్టిన అధికారులు దాన్ని ఫొటోతో సహా ట్విటర్‌లో షేర్ చేసి ఈ విషయాన్నంతా పూసగుచ్చినట్లుగా చెప్పారు. కాగా ప్రయాణికుడిలా కారులో దర్జాగా కూర్చొన్న అస్థిపంజరం ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు ఎవరికి తోచినట్లుగా వారు కామెంట్లు పెడుతున్నారు.

## ట్రంప్ ట్వీట్‌పై నెటిజన్ల మండిపాటు

**వాషింగ్టన్-ప్రజాపాలన:**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అమెరికా లెజండరీ బాస్కెట్‌బాల్ ప్లేయర్, కోచ్ కోబ్ బ్రియాంట్, అతని కుమార్తె గియానా హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. బ్రియాంట్, గియానా మ ృతిపై ప్రపంచంలోని పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పిస్తున్నారు. ఓ దిగ్గజ ఆటగాడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్రియాంట్ మ ృతి పట్ల ట్రంప్‌తోపాటు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అయితే ఈ క్రమంలో బ్రియాంట్‌కు నివాళులర్పిస్తూ.. ట్రంప్ చేసిన ట్వీట్‌పై కొందరు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 'గొప్ప బాస్కెట్‌బాల్ ఆటగాళ్లలో బ్రియాంట్ ఒక్కరిగా నిలిచిపోతారు. బ్రియాంట్‌కు కుటుంబం అంటే చాలా ఇష్టం. భవిష్యత్తుపై అతనికి బలమైన నమ్మకం, ప్రేమ ఉండేది. బ్రియాంట్‌తో పాటు అతని కుమార్తె గియానా కూడా ఈ ప్రమాదంలో మరణించడం మరింత బాధను పెంచింది. మెలానియాతో పాటు నేను.. బ్రియాంట్ భార్య వెనెస్సాకు, అతని కుటుంబానికి సంతాపం తెలుపుతున్నాం. దేవుడు వారితో ఉండాలని ఆశిస్తున్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతకుముందే ట్వీట్ చేసిన ఒబామా బ్రియాంట్ మ ృతికి నివాళులర్పిస్తూ ట్వీట్ చేశారు. అలాగే తన భార్య మిషెల్‌తోపాటు తన తరఫున వెనెస్సాతోపాటు బ్రియాంట్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అయతే ట్రంప్ ట్వీట్ చేసిన కొద్దిసేపటికే నెటిజన్లు.. ఒబామా, ట్రంప్ ట్వీట్‌ల మధ్య సారూప్యత ఉందని కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. కొద్దిపాటి మార్పులతో ఒబామా ట్వీట్‌ను ట్రంప్ కాపీ చేశారని ఆరోపిస్తున్నారు. ఒబామా చేసిన ట్వీట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్‌లను షేర్ చేస్తూ ట్రంప్‌పై విమర్శలు చేస్తున్నారు. 'మీరు ఎప్పటికీ ఒబామా కాలేరు.. ఇలాంటివి ఆపేయండి' అని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు.


## బైక్‌పై స్నానం.. తిక్క కుదిరింది

**వాషింగ్టన్-ప్రజాపాలన:**సోషల్ మీడియాలో పాపులర్ అవడం కోసం కొందరు ఎంతకైనా బరితెగిస్తారు అనేదానికి ఈ వీడియో ఒక చక్కటి నిదర్శనం. మనం ఏం చేస్తున్నాం, మనం చేసే పనులతో తోటి వారికి ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అనే వాటి గురించి ఏ మాత్రం ఆలోచించకుండా చేసిన ఆ ఇద్దరిపై సభ్య సమాజం చీవాట్లు పెట్టింది. అంతేకాకుండా చట్ట పరంగా శిక్షకు గురయ్యారు. ఇంతకీ అసలేం జరిగిందంటే.. దక్షిణ వియత్నాంలో ఓ ఇద్దరు వ్యక్తులు బైక్‌పై హెల్మెట్ లేకుండా అర్థనగ్నంగా ప్రయాణించారు. అదేవిధంగా తమతో తెచ్చుకున్న బకెట్ వాటర్‌తో బైక్‌పైనే స్నానం చేశారు. అంతేకాకుండా వారు చేసిన ఘనకార్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే ఇది కాస్త నెట్టింట్లో వైరల్ అయింది. దీంతో వారిద్దరూ సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురవుతున్నారు. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన వారిపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. పాపులారిటీ కోసం పరితపించే వారిని శిక్షించాలని కొందరు నెటిజన్లు కోరారు. ఇక వీరిద్దరు చేసిన పనికి దక్షిణ వియత్నాం పోలీసులకు కూడా చిర్రెత్తుకొచ్చింది. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా వారిపై భారీ జరిమానా విధించింది. అంతేకాకుండా ఇలాంటివి మరోసారి పునరావ ృతం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో ఆ బైక్ రైడర్ల తిక్క కుదిరిందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## 10 రోజుల్లోనే 1000 పడకల ఆస్పత్రి నిర్మాణం


**బీజింగ్-ప్రజాపాలన:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అందించే చికిత్స ఏమాత్రం వేగంగా ఉంటుందో అక్కడికి వెళ్లివచ్చిన వారిని ఎవరిని అడిగినా వెంటనే చెప్పేస్తారు. ప్రభుత్వ ఆస్పత్రుల తీరుపై ఎప్పుడూ ఏదో ఒక విషయం మనం నిత్యం వింటూనే ఉంటాం. అలానే ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం కూడా ఏళ్లు గడిచినా పూర్తి కాకుండా నిర్లక్ష్యంగా సాగుతూ ఉంటాయి. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంటుంది. కానీ.. చైనాలో మాత్రం 1000 పడకల గదిని ఏకంగా 10 రోజుల్లోనే నిర్మించాలని నిర్ణయించారు. ఇంత పెద్ద ఆస్పత్రిని కేవలం ఇంత తక్కువ సమయంలో పూర్తి చేయడం అంటే సాహసమనే చెప్పాలి. దీని కోసం ఆ దేశం అందుబాటులో ఉన్న టెక్నాలజీని వాడుకోవడం విశేషం.

## 'దాన్ని చూడగానే ప్రేమలో పడ్డాను'



**బెర్లిన్-ప్రజాపాలన:** ప్రేమకు హద్దులు ఉండవంటారు. ఇక ఓ అమ్మాయి ప్రేమలో పడిందంటే ఏ హ్యాండ్సమ్ కుర్రాడో, లేక చిన్ననాటి మిత్రుడు అయ్యుంటాడులే అనుకుంటారు. అయితే ఇక్కడ వింతగా జర్మనీకి చెందిన ఓ మహిళా విమానంతో ప్రేమలో పడిందంట. అంతేకాదు ఆ విమానాన్ని త్వరలో పెళ్లి కూడా చేసుకోనున్నట్లు ప్రకటించి ప్రేమకు హద్దులు లేవని నిరూపించింది. వివరాల్లోకి వెళితే.. బెర్లిన్‌కు చెందిన మైకేల్ కోబ్కే(30) ఆరేళ్లుగా ప్రాణపదంగా ప్రేమిస్తున్న తన కలల జెట్ బోయింగ్ 737 ఈ ఏడాది మార్చిలో నెదార్లాండ్‌లో పెళ్లాడుతున్నట్లు వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ.. '2014లో బెర్లిన్ టెగెల్ ఎయిర్‌పోర్టులో ఈ జెట్ విమానాన్ని మొదటిసారి చుశాను. చూడగానే ప్రేమలో పడ్డాను. దీనికి 'స్కాట్జ్ (డార్లింగ్)' అనే ముద్దు పేరును కూడా పెట్టుకున్నాను' అని చెప్పుకొచ్చింది.'గత ఆరేళ్లుగా ఈ విమానంతో డేటింగ్ చేస్తున్నా. దీన్ని చూసిన మొదటి చూపులోనే ప్రేమలో పడ్డాను. 2014లో టెగెల్ ఎయిర్‌పోర్టు ఈ జెట్ బోయింగ్ విగ్స్, వింగ్లెట్స్, థ్రస్టర్‌లు చూడగానే ఆకర్షితురాలినయ్యాను. ఎయిర్‌పోర్టులో ఎప్పుడూ ఈ జెట్‌ను కేవలం కిటికి దగ్గరి నుంచే కలుసుకునే దాన్ని. అలా ఆరేళ్లుగా ఈ విమానంతో ప్రేమలో ఉన్నాను' అని మైకేల్ పేర్కొంది. 2019 సెప్టెంబర్‌లో ఈ 40 టన్నుల జెట్‌ను మొదటిసారిగా ముద్దు పెట్టుకున్నానని కూడా వెల్లడించింది. అంతేగాక 'దీనితో ఉన్నంత సేపు నాకు సమయం తెలీదు. ఈ విమానం వింగ్‌పై నిలబడి దాన్ని ముద్దాడిన క్షణాన్ని చాలా ఆనందించాను. నా జీవితంతో అదో అందమైన క్షణం?' అని విమానంతో తనకున్నా బంధాన్నిచెప్పుకొచ్చింది. ఇక మెకేల్ నిర్ణయాన్ని ఆమె తల్లిదండ్రులు, స్నేహితులు కూడా స్వాగతించినట్లు సమాచారం.

# బోడోలతో కేంద్రం ఒప్పందం




**అసోం-ప్రజాపాలన:** : ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న తీవ్రవాద గ్రూపులైన నేషనల్ డెమోక్రెటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడో ల్యాండ్, ఆల్ బోడో స్టూడెంట్స యూనియన్ తో కేంద్రం సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. బోడో తెగ వారికి ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించడం కోసం ఉద్దేశించిన ఈ ఒప్పందంపై బోడో ప్రతినిధులతో పాటు కేంద్ర హొంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి శర్వానంద్ సోనవాలా తదితరులు దీనిపై సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హొంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అనుకున్న సమయం ప్రకారమే బోడో ప్రతినిధులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

"ఈరోజు అస్సాం ప్రభుత్వం, బోడో ప్రతినిధులు ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేశారు. అస్సాం రాష్ట్రానికి, బోడో ప్రతినిధులకు ఈ ఒప్పందంతో బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఈ ఒప్పందం బోడోల రాజకీయ, ఆర్థిక డిమాండ్లను నెరవేర్చుతుంది. భాషా, సంస్క ృతులను కూడా కాపాడుతుంది" అని అమిత్‌షా స్పష్టం చేశారు. జనవరి 30 నాటికి దాదాపు 1,550 మంది తీవ్రవాదులు లొంగిపోయారని, వారికిచ్చిన హామీలను ముందుగా పేర్కొన్న కాలపరిమితిలోనే నెరవేరుస్తామని అమిత్‌షా హామీ ఇచ్చారు. ఈ అంగికారం మొత్తం కూడా కేంద్ర హొంమంత్రి అమిత్‌షా సమక్షంలోనే జరిగింది.

### రొమ్ము కేన్సర్ ముప్పును తగ్గించే 'పెరుగు'

**లండన్-ప్రజాపాలన:** రోజూ పెరుగు తింటే.. మహిళల్లో రొమ్ము కేన్సర్ ముప్పు తగ్గుతుందని బ్రిటన్‌లోని ల్యాన్‌కాస్టర్ వర్సిటీ శాస్త్రవేత్తలు అంటున్నారు. పాలలోని ల్యాక్టోజ్‌ను పులియబెట్టే బ్యాక్టీరియా బాలింత మహిళల రొమ్ము నాళాల్లో పేరుకుపోయి దీర్ఘకాలంలో కేన్సర్‌కు దారి తీస్తుందని హెచ్చరించారు.

ఈ పరిస్థితి తలెత్తకూడదంటే రోజూ పెరుగు తినాలని సూచించారు. పెరుగులోనూ ల్యాక్టోజ్‌ను పులియబెట్టే తరహా బ్యాక్టీరియానే ఉంటుందని.. అది రొమ్ము నాళాల్లోని హానికారక బ్యాక్టీరియాను తొలగించి దాని స్థానాన్ని భర్తీ చేస్తుందన్నారు. ఫలితంగా కేన్సర్ ముప్పు తప్పుతుందని వివరించారు.

## మా అంతర్గత వ్యవహారంపై మీ తీర్మానం ఏమిటి?: ఈయూ తీరుపై మండిపడిన భారత్

**సీఏఏ చట్టంపై చర్చించాలనుకోవడాన్ని తప్పుబట్టిన ఇండియా**

**చట్టబద్ధమైన అంశంపై ఇది తప్పుడు నిర్ణయం**

**చట్టంపై చర్చించాలన్నవారు ముందు భారత్ తో సంప్రదించాల్సింది**

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:**యూరోపియన్ యూనియన్ తీరుపై భారత్ మండిపడింది. పౌరసత్వ సవరణ చట్టంపై ఐరోపా సమాఖ్యలో చర్చించాలన్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. 'ఇది మా అంతర్గత వ్యవహారం. పైగా ప్రజాప్రాతినిధ్య సభలు మెజార్టీ నిర్ణయంతో ఆమోదించి చేసిన చట్టం ఇది. అటువంటి చట్టంపై మీ సభలో చర్చించాలనుకోవడం ఏం తీరు?' అంటూ ప్రశ్నించింది.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ యూరోపియన్ యూనియన్లోని కొందరు సభ్యులు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాలపై బుధవారం చర్చించాలని సభ నిర్ణయంచింది. తర్వాత రోజు ఈ తీర్మానాలపై ఓటింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.

'సీఏఏ చట్టం వివక్షాపూరితంగా ఉంది. దీనిపై ఆందోళన చేస్తున్న వారితో ప్రభుత్వం చర్చలు జరపాలి' అంటూ సభ్యులు ఆ తీర్మానాల్లో పేర్కొన్నారు. దీన్ని తప్పుపడుతూ తన అసంత ృప్తిని భారత్ యూరోపియన్ యూనియన్‌కు తెలియజేసింది.

తీర్మానాలు ప్రవేశ పెట్టిన సభ్యులు ముందు భారత్ తో సంప్రదింపులు జరపాలని హితవు పలికింది. ఇది ఏ వర్గం పైనా వివక్ష చూపదని, సీఏఏ చట్టం వల్ల ఏ ఒక్కరి పౌరసత్వం రద్దుకాదని భారత ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినా దేశంలో ఆందోళనలు ఆగడం లేదు.

# ఇంతకూ ఎన్ఆర్‌సీకి చట్టబద్ధత ఉందా !?

**న్యూఢిల్లీ-ప్రజాపాలన**: దేశవ్యాప్తంగా నేటికీ ఎన్ఆర్‌సీ (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్‌జాతీయ పౌరుల పట్టిక)కి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఎన్ఆర్‌సీ పట్ల ప్రజలు అపోహలు పెట్టుకొని అనవసరంగా ఆందోళనలు చేస్తున్నారని ప్రభుత్వ పెద్దలు సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. నిజంగా చెప్పాలంటే ఎన్ఆర్‌సీ అంటే ఏమిటో, అది ఎందుకో అటు ఆందోళనలు చేస్తున్న ప్రజలకుగానీ, వారికి సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ పెద్దలకుగానీ సరైన అవగాహన ఉన్నట్లు కనిపించడం లేదు.

మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఆర్‌సీగా వ్యవహరిస్తున్న జాతీయ జనాభా లెక్కలను గతంలో ఎన్‌పీఆర్ (నేషనల్ పాపులేషనల్ ఆఫ్ రిజిస్టర్-జాతీయ జనాభా పట్టిక) అని వ్యవహరించేవారు. దేశ జనాభాను లెక్కించడంతోపాటు దేశంలోని పలు సామాజిక వర్గాల అభ్యున్నతిని అంచనా వేసేందుకు పదేళ్లకోసారి ఈ జనగణను నిర్వహిస్తారు. క్రితం సారి 2011లో నిర్వహించిన జన గణనకు 2010లోనే కసరత్తు ప్రారంభం కాగా, 2021లో నిర్వహించేందుకు 2019, డిసెంబర్‌లోనే మోదీ ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది.

**ఎన్ఆర్‌సీకి ఎన్‌పీఆర్‌కి తేడా ఏమిటీ?**

ఎన్‌పీఆర్‌లోలేని ఎనిమిది కొత్త అంశాలను ఎన్ఆర్‌సీలో చేర్చారు. అందులో ఒకటి తల్లిదండ్రులు పుట్టిన స్థలం, పుట్టిన తేదీ%--%సంవత్సరం, ఆధార్ నెంబర్, పాస్‌పోర్ట్ నెంబర్, మొబైల్ నెంబర్, ఓటరు ఐడీ కార్డు నెంబర్, డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్, పౌరుడి మాత ృ భాష. ఓ మతాన్ని లక్ష్యంగా పెట్టుకొనే ఈ వివరాలన్నీ సేకరిస్తున్నారని, రేషన్ కార్డుకు లింకైన ఆధార్ కార్డు బయోమెట్రిక్ డేటాను ఉపయోగించి ముందుగా ఓ మతస్తులకు రేషన్ రద్దు చేస్తారని, ఆ తర్వాత శాశ్వతంగా వారిని దేశం నుంచి బహిష్కరిస్తారన్నది ఆందోళనకారుల వాదన.

**పరస్పర విరుద్ధ ప్రకటనలు**

ఎన్ఆర్‌సీకి సంబంధించి పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తుండటం కూడా ఓ వర్గం ప్రజల ఆందోళనలను పెంచింది. 'ఆధార్ నెంబర్ చెప్పడం, చెప్పక పోవడం పౌరుడి చిత్తం (ఐచ్ఛికం)' అని డిసెంబర్ 24వ తేదీన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఎన్ఆర్‌సీలోని అన్ని అంశాలు స్వచ్ఛందంగా వెల్లడించాల్సినవేనని అదే రోజు హొం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇక 'ఆధార్, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ వెల్లడించడం తప్పనిసరని పేరు బహిర్గతం చేయడానికి ఇష్టపడని కేంద్ర హొం శాఖ ఉన్నతాధికారి ఒకరు జనవరి 16వ తేదీన మీడియాకు స్పష్టం చేశారు.

తల్లిదండ్రులు పుట్టిన స్థలం వెల్లడించడం పౌరుడి ఐచ్ఛికమంటూ జనవరి17వ తేదీన అదే శాఖకు చెందిన మరో అధికారి పేర్కొన్నారు. అవును, అది నిజమేనంటూ జనవరి 22వ తేదీన కేంద్ర మంత్రి ప్రకాష్ జవడేకర్ ప్రకటించారు. ఒక్క ఆధార్ నెంబర్ మినహా మిగతా అన్ని వివరాలను వెల్లడించడం పౌరులకే శ్రేయస్కరమన్న విషయాన్ని ఎన్యూమరేటర్లు వారితో ఒప్పించాలంటూ 'ఎన్ఆర్‌సీ ట్రైనింగ్ మాన్యువల్' తెలియజేస్తోంది. ప్రభుత్వంలోనే ఇంత గందరగోళం ఉందంటే ఇంక ప్రజల్లో ఎంత గందరగోళం ఉంటుంది?

**అసలు చట్టబద్ధతే లేదు**

అసలు ఎన్ఆర్‌సీలో కొత్తగా చేర్చిన ఎనిమిది అంశాలకు సంబంధించి ఎలాంటి చట్టబద్ధత ఇప్పటి వరకు లేదంటే ఆశ్చర్యం వేస్తోంది. ఎన్‌పీఆర్‌కు సంబంధించి 2003లో అప్పటి అటల్ బిహారి వాజపేయ్ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం 'పౌరసత్వ నిబంధనలు' తీసుకొచ్చింది. కుటుంబ సభ్యుల సంఖ్య, పేర్లు, ఇతర వివరాలు వెల్లడించడం ప్రతిపౌరుడి బాధ్యతని, తప్పుడు వివరాలను వెల్లడించినట్లయితే అందుకు కుటుంబం పెద్ద బాధ్యత వహించాల్సి ఉంటుందని, దానికి జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని ఆ చట్టం తెలియజేస్తోంది. ఐచ్ఛికం అన్న పదం అందులో ఎక్కడా లేదు. ఆ చట్టం ప్రకారం పౌరుడి పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, లింగం, పుట్టిన తేదీ, పుట్టిన స్థలం, శాశ్వత, ప్రస్తుత చిరునామా, పుట్టుమచ్చ, పౌరసత్వ నమోదు తేదీ, సీరియల్ నెంబర్, జాతీయ గుర్తింపు నెంబర్‌ను కోరారు. కొత్త అంశాలకు కూడా చట్టబద్ధత రావాలంటే '2003 పౌరసత్వ చట్టం'ను సవరించక తప్పదు.




# జాతీయ వార్తలు

## కేరళలో విచ్చలవిడిగా 'లవ్ జిహాద్' : రేఖా శర్మ

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:**కేరళలో యువతులను బలవంతంగా మతమార్పిడులు చేస్తూ.. 'లవ్ జిహాద్' పేర పలుదేశాలకు తీసుకుపోయి వారిని సెక్స్ వస్తువులుగా ఉపయోగిస్తున్నారని జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రేఖాశర్మ ఆరోపించారు. దీన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలంటూ ఆమె కేరళ ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళలను బలవంతంగా మత మార్పిడిలు చేస్తున్నారని చెప్పారు.'బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాద్, దేశాన్ని వీడుతున్న మహిళల అంశాలపై నేను పూర్తి విచారణ నిర్వహించాను. ఇతర మతాలకు చెందిన వ్యక్తులను పెళ్లి చేసుకోవడం సమస్య కాదు. బలవంతంగా మతమార్పిడులు చేయడమే ఒక సమస్య. ఇది కేరళలో విచ్చలవిడిగా జరుగుతోంది. బలవంతంగా మహిళలను లవ్ జిహాద్ పేర పలు దేశాల్లోకి తీసుకుపోతున్నారు. అక్కడ వారిని సెక్స్ వస్తువులుగా ఉపయోగిస్తున్నారు. కేరళ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలి. ఇది కొన్ని కమ్యూనిటీలకు చెందిన సమస్య కాదు..దేశానికి చెందిన సమస్య' అని ఆమె అన్నారు.

## సీఏఏపై మమత కీలక నిర్ణయం

**కోల్‌కత్తా-ప్రజాపాలన** : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఏఏకు వ్యతిరేకంగా బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సభ దానిని ఆమోదించింది. బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి మమత తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగానే అసెంబ్లీలో ద్వారా సీఏఏకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. వివాదాస్పద చట్టానికి వ్యతిరేకంగా తీర్మానించిన నాలుగో రాష్ట్రంగా బెంగాల్ నిలిచింది. తొలుత కేరళ, రాజస్తాన్, పంజాబ్ రాష్ట్రాలు సీఏఏకు వ్యతిరేకంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించాయి. అయితే.. ఇదే విషయంపై కేరళ ప్రభుత్వం ఇప్పటికే సుప్రీం కోర్టుకు వెళ్లగా సీఏఏపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే.

## సీఏఏ వ్యతిరేక తీర్మానాన్ని ఆమోదించిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ

**కోల్‌కత్తా-ప్రజాపాలన:** కేంద్రం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, మానవత్వానికి వ్యతిరేకమని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ఈ నిరసన కేవలం మైనారిటీల కోసమే కాదు, అందరి కోసం. ముందు వరుసలో ఉండి హిందువులు కూడా మద్దతిచ్చినందుకు వారికి ధన్యవాదాలు. సీఏఏను, ఎన్‌పీఆర్‌పను, ఎన్నార్సీని బెంగాల్‌లో అనుమతించం. శాంతియుతంగానే వీటికి వ్యతిరేకంగా పోరాడుతాం" అని సీఎం ప్రకటించారు. సీఏఏతో పాటు జాతీయ జనాభా పట్టికను కూడా వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.పౌరసత్వ సవరణ చట్టం, జనాభా పట్టికను వ్యతిరేకిస్తూ సోమవారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అసెంబ్లీ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అయితే ఈ తీర్మానానికి ప్రతిపక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు కూడా మద్దతిచ్చాయి. సీఏఏను వ్యతిరేకిస్తూ ఇప్పటికే కేరళ, రాజస్థాన్, పంజాబ్ అసెంబ్లీలు తీర్మానాన్ని ఆమోదించాయి. అయితే ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న సమయంలో ప్రధాని మోదీకి, హొంమంత్రి షాకు వ్యతిరేకంగా సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఏఏను వ్యతిరేకించిన రాష్ట్రాల జాబితాలోకి పశ్చిమ బెంగాల్ కూడా చేరినట్లయింది. అయితే బీజేపీ సభ్యులు మాత్రం ఈ తీర్మానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోడోలతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర ప్రభుత్వం

**అసోం-ప్రజాపాలన:** ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న తీవ్రవాద గ్రూపులైన నేషనల్ డెమోక్రెటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడో ల్యాండ్, ఆల్ బోడో స్టూడెంట్స యూనియన్ తో కేంద్రం సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. బోడో తెగ వారికి ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించడం కోసం ఉద్దేశించిన ఈ ఒప్పందంపై బోడో ప్రతినిధులతో పాటు కేంద్ర హొంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి శర్వానంద్ సోనవాలా తదితరులు దీనిపై సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హొంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అనుకున్న సమయం ప్రకారమే బోడో ప్రతినిధులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు."ఈరోజు అస్సాం ప్రభుత్వం, బోడో ప్రతినిధులు ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేశారు. అస్సాం రాష్ట్రానికి, బోడో ప్రతినిధులకు ఈ ఒప్పందంతో బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఈ ఒప్పందం బోడోల రాజకీయ, ఆర్థిక డిమాండ్లను నెరవేర్చుతుంది. భాషా, సంస్క ృతులను కూడా కాపాడుతుంది" అని అమిత్‌షా స్పష్టం చేశారు. జనవరి 30 నాటికి దాదాపు 1,550 మంది తీవ్రవాదులు లొంగిపోయారని, వారికిచ్చిన హామీలను ముందుగా పేర్కొన్న కాలపరిమితిలోనే నెరవేరుస్తామని అమిత్‌షా హామీ ఇచ్చారు. ఈ అంగీకారం మొత్తం కూడా కేంద్ర హొంమంత్రి అమిత్‌షా సమక్షంలోనే జరిగింది.

## జేడీఎస్ సీనియర్ నేత కన్నుమూత

**మంగళూరు-ప్రజాపాలన:** కర్ణాటక మాజీ మంత్రి, జేడీఎస్ సీనియర్ నేత అమర్‌నాథ్ షెట్టి సోమవారం తెల్లవారుజామున కన్నుమూసారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. ఇటీవల ఆరోగ్య సంబంధిత సమస్యల కారణంగా మంగళూరులోని ప్రైవెటు ఆసుపత్రిలో చేరారు. ఇవాళ వైద్యచికిత్సకు ఆయన శరీరం సహకరించకపోవడంతో ఆయన తుదిశ్వాస వీడినట్టు వైద్యులు ప్రకటించారు.

## అక్కాచెల్లెళ్లను అరెస్టు చేసి.. అడవిలోకి లాక్కెళ్లిన పోలీసులు?

**లఖ్‌నవూ-ప్రజాపాలన:** 'మీ కుటుంబం దొంగ సారా అమ్ముతోందని సమాచారం అందింది. అందుకే రైడింగ్ చేస్తున్నాం' అంటూ కొందరు పోలీసు కానిస్టేబుళ్లు ఆ ఇంటిపై పడ్డారు. దీంతో భయపడిపోయిన ఆ కుటుంబ సభ్యులను బెదిరించి, వారి ఇద్దరు కూతుళ్లను స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. తమ కూతుళ్లను తీసుకెళ్తోంది పోలీసులు కావడంతో ఆ కుటుంబం మిన్నకుండిపోయింది. తాము వచ్చిన వాహనంలోనే ఆ అక్కచెల్లెళ్లను ఎక్కించుకొన్నారా కానిస్టేబుళ్లు. కొంత దూరం వెళ్లగానే కారును పక్కకు తిప్పి దగ్గరలోని ఓ అటవీప్రాంతంలో ఆపారు. కారులోంచి ఆ అక్కాచెల్లెళ్లను బలవంతంగా బయటకు లాగారు. ఒకరి తర్వాత ఒకరుగా వారిద్దరిపై కానిస్టేబుళ్లందరూ అత్యాచారాలకు పాల్పడ్డారు. ఈ అమానుష ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బెహజోయ్ ప్రాంతంలో జరిగింది. యువతులపై అత్యాచారం చేసిన తర్వాత వారిని అక్కడే వదిలేసి ఆ కానిస్టేబుళ్లు పరారయ్యారు. అక్కడి నుంచి ఎలాగో కష్టపడి ఇంటికి చేరుకున్న సదరు యువతులు తల్లిదండ్రులకు విషయం చెప్పారు. దీంతో వెంటనే బెహజోయ్ ప్రాంత పోలీస్ స్టేషన్‌కు వెళ్లారా కుటుంబసభ్యులు. అక్కడ వారికి పెద్ద షాకే తగిలింది. తాము ఏ కానిస్టేబుల్‌నూ వారి ఇంటికి పంపించలేదని పోలీసు అధికారులు స్పష్టంచేశారు. దీంతో తమ ఇంటికి వచ్చిన వారు నకిలీ పోలీసులని, తమ బిడ్డలపై అత్యాచారం చేయడానికే వారు వచ్చారని ఆ తల్లిదండ్రులు గ్రహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## షహీన్‌బాగ్‌ను రాజకీయం చేస్తారా?: బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** పౌరసత్వ సవరణ చట్టం వ్యతిరేక నిరసనలకు వేదకగా మారిన షహీన్‌బాగ్‌పై ఢిల్లీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధం పెరుగుతోంది. నెలరోజులుగా షహీన్‌బాగ్‌లో శాంతియుత నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నిరసనల వెనుక 'టుకడే టుకడే' గ్యాంగ్ ఉందని, వీరికి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బాసటగా నిలుస్తారని బీజేపీ ఆరోపిస్తోంది.

www.readwhere.com



## 7లక్షల మందికి దారి చూపారు!

అనుకోని పరిస్థితుల్లో కొందరు చదువు మధ్యలో ఆపేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు కూలీనాలీ చేసి బతుకుతుంటారు. అలా కాకుండా మంచి ఉద్యోగంలో స్థిరపడేలా చేస్తున్నారు ముంబైకి చెందిన ఈ దంపతులు. ప్రతీ సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. మనం పట్టుదలగా ముందడుగు వేస్తే విజయం వరిస్తుంది. ఇలా ఒక్కొక్కరినీ చైతన్య పరిచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా చేస్తున్నారు.. ముంబైకి చెందిన కిషోర్ కేర్, మ ృణాళిని. ఈ దంపతులు గ్రామాల్లో, స్లమ్ ఏరియాల్లో తిరిగే అమ్మాయిలను/ అబ్బాయిలను ఒకచోట చేరి ఒకేషనల్ కోర్సుల్లో జాయిన్ చేస్తారు. దాంతో పాటు జీవిత పాఠాలు కూడా నేర్పిస్తారు. మురికివాడల్లో నుంచి పడిన అడుగులు వ్యాపార ప్రపంచంలో ఎలా ఎదుగాలో చెప్పేలా వీరు వాళ్లని ట్రయిన్ చేస్తారు. వలంటీర్ల ద్వారా ఈ పనులు చేయిస్తున్నారు. 1946లో కేర్ స్నేహితుడితో కలిపి చాందేవాలా కే వాడీ పేరుతో ఒక ఎన్జీవో మొదలు పెట్టారు. ఆ తర్వాత దాన్ని తానే స్వయంగా కేర్‌వాడీగా పేరు మార్చి సేవా పనులు చేసేవారు. కానీ 90వ దశకం వచ్చేసరికి ఆ పనులను మరింత విస్తరించాలనుకున్నారు. దానికి భార్య మ ృణాళిని ఆలోచనలూ తోడయ్యాయి. ఆమె చెప్పిన ప్రకారం.. పేద మహిళలకు కుట్లు, అల్లికల పనులు, పేద విద్యార్థులకు మొబైల్ రిపేరింగ్, ఇతర పనులూ నేర్పించేలా ప్రణాళికలు రూపొందించారు. కొన్ని హోటల్స్ కూడా ఇండస్ట్రీ పార్ట్‌నర్‌లుగా చేరి వీరికి సహాయం అందించడం మొదలుపెట్టాయి. దీంతో 18 రాష్ట్రాల్లో 70 సెంటర్లను ప్రారంభించారు. సంవత్సరానికి దాదాపు లక్షమంది వరకూ ఆయా వ ృత్తుల్లో నిష్ణాతులై బయటకి వస్తున్నారు. ఇప్పటిదాకా వీరి వల్ల ఉపాధి పొందిన వారిలో దాదాపు 7లక్షల మంది ఉన్నారు. వాళ్లందరూ ఈ దంపతులకు రుణపడి ఉన్నామని ముక్తకంఠంతో చెబుతున్నారు.

## జిడ్డుగారే జుట్టుకు..



జుట్టు కుదుళ్ల నుంచి నూనె కారడం మామూలే. ఈ ఎండాకాలంలో జిడ్డు మరి ఎక్కువగా కారుతుంది. అందుకే సరైన రీతిలో జుట్టు సంరక్షణ చేయకపోతే జుట్టు ఊడిపోతుంది.

తరుచుగా తలంటుకోమని ఎవరూ చెప్పరు. కానీ జిడ్డు ఎక్కువగా ఉన్న జుట్టు ఉంటే మాత్రం రోజు విడిచి రోజు తలస్నానం చేయాలి. ఇలా చేస్తే అదనంగా కారే జిడ్డు తగ్గిపోతుంది. అయితే మైల్డ్ షాంపూలతో మాత్రమే తలస్నానం చేయాల్సి ఉంటుంది.

జిడ్డు కారుతున్నప్పుడు తలస్నానం చేసే సమయం లేకపోతే.. జుట్టు పైన బేబీ పౌడర్ చల్లుకోండి. ఓ రెండు నిమిషాల తర్వాత జుట్టును చక్కగా దువ్వుకోవాలి. ఇలా చేయడం వల్ల జిడ్డు తొలిగిపోవడమే కాదు.. జుట్టు నుంచి మంచి వాసన కూడా వస్తుంది.

రెండు నిమ్మకాయల రసాన్ని రెండు కప్పుల నీటితో కలిపి నిల్వ చేయండి. ప్రతీసారి తలంటుకున్నప్పుడు జుట్టును ఆరబెట్టాక ఈ రసంతో మసాజ్ చేసి కాసేపటి తర్వాత మామూలు నీటితో కడిగేయాలి.

గుడ్డులోని తెల్లసొనలో, టీ ట్రీ ఆయిల్ లేదా ఆలివ్ నూనె కలిపి పొడి జుట్టుకి పట్టించాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ చిట్కాను వారానికోసారి ప్రయత్నిస్తే మంచి ఫలితం ఉంటుంది.

## రాజ్మా, చిక్కుడు గింజల సూప్



కావల్సినవి: రాజ్మా - కప్పు, చిక్కుడు గింజలు - కప్పు, టొమాటోలు- రెండు, ఎండుమిర్చి - రెండు, ఉల్లిపాయ- ఒకటి, నిమ్మరసం - రెండు చెంచాలు, వేయించిన జీలకర్ర పొడి - చెంచా, కొత్తిమీర తరుగు - రెండు చెంచాలు, నూనె- రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

తయారీ: రాజ్మా గింజల్ని పన్నెండు గంటలపాటు నానబెట్టుకోవాలి. తరవాత ఉప్పు వేసి కుక్కర్‌లో చిక్కుడు గింజలతో సహా ఐదారు కూతలు వచ్చేవరకూ ఉడికించుకుని తీసుకోవాలి. చల్లారాక ఆ రెండింటినీ ముద్దలా చేసుకోవాలి. అడుగు మందంగా ఉన్న గిన్నెను పొయ్యిమీద పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక ఎండుమిర్చీ, ఉల్లిపాయ, టొమాటో ముక్కలు వేసి వేయించాలి. అన్నీ బాగా వేగాక రాజ్మా ముద్ద, రెండు కప్పుల నీళ్లు పోసి చిక్కగా అయ్యేవరకూ ఉడికించుకోవాలి. తరవాత జీలకర్రపొడీ, నిమ్మరసం, మరికొంచెం ఉప్పు వేయాలి. ఇది కాస్త చిక్కగా అవుతున్నప్పుడు కొత్తిమీర తరుగు వేసి దింపేయాలి.

## మంచినీళ్లు తాగడం లేదా?




ఎండలు పెరుగుతుంటే... మనం తీసుకోవాల్సిన నీటి పరిమాణం కూడా పెంచాల్సిందే. అవసరమైనన్ని నీళ్లు తాగకపోతే డీహ్రైడ్రేషన్ సమస్యా సహజమే. ఈ రోజు నుంచి ఎక్కువ నీళ్లు తాగాలనుకుంటాం... కానీ పనిలో పడి ఆ విషయమే మర్చిపోతాం. అలాకాకుండా ఉండాలంటే వాటర్ డ్రింక్ రిమైండర్, హైడ్రో కోచ్ లాంటి యాప్‌లను ప్రయత్నించి చూడండి. వీటిలో రోజుకు ఎన్ని నీళ్లు తాగాలనుకున్నామో నమోదు చేసుకుంటే సమయమైనప్పుడల్లా ఒక అలారం మోగిస్తుంది. బరువు తగ్గించడంలోనూ నీళ్ల పాత్ర కీలకమైందే. అందుకే వీటిలో మన బరువును ఎప్పటికప్పుడు బేరీజు వేసుకునే వెసులుబాటు కూడా ఉంది. మన బరువు చెబితే ఎన్ని నీళ్లు తాగాలో కూడా ఆ యాప్‌లు చెప్పేస్తాయి. మనం తీసుకున్న నీళ్లూ, బరువు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటే ఒక గ్రాఫ్ కూడా తయారు చేస్తాయీ యాప్‌లు.

# ఇప్పుడు వాళ్లే అప్పులిస్తున్నారు..!

స్నేహ





తెలుగు రాష్ట్రాల్లోని అన్ని గ్రామాల పరిస్థితే అక్కడ కూడా! ఎక్కువగా మధ్య, దిగువ తరగతి కుటుంబాలే. వ్యవసాయంపై ఆధారపడ్డవాళ్లే. ఏటా పంటకోసమే కాకుండా.. పిల్లల చదువులూ, అనారోగ్యాలూ, అవసరమైతే పెళ్లిళ్లు వంటివాటికి భారీగానే అప్పులు చేస్తుండేవారు. వందకి పది రూపాయల వంతున అప్పులు తెచ్చుకునేవారు. ఇందుకోసం కుదువపెట్టిన ఒంటిపై నగలూ, భూమి పత్రాలూ అన్నీ కోల్పోయేవారు. కేవలం ఐదేళ్లలో ఆ పరిస్థితి తలకిందులైంది! ఇప్పుడు దేశ, విదేశీ సంస్థలకి పొదుపూ, పెట్టుబడులపై పాఠాలు చెప్పగలుగుతున్నారు. ఒకప్పుడు అప్పులతో ఇబ్బందిపడ్డ మహిళలు ఇప్పుడు వ్యాపారస్తులయ్యారు. ఇదంతా ఎలా సాధ్యమైంది!

పొదుపు.. ఇదొక్కటే ఆ మహిళల జీవితాన్నీ, ఆలోచనాధోరణిని మార్చేసిందని చెప్పాలి! సమష్టి ఆర్థిక క్రమశిక్షణతో సాధించిన పొదుపు.. సమైక్యంగా చేసిన పెట్టుబడులే వాళ్లని ఇప్పుడు ఈస్థాయికి తీసుకొచ్చాయి. వరంగల్ పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది ఎలుకుర్తి గ్రామం. 2013లో ఈ గ్రామంలోని మహిళలకి ఓ వరంలా అందివచ్చింది స్వయం సహాయక సంఘం ఏర్పాటు! ముందుగా వీరిని అనంతపురం జిల్లాకు పంపించి అక్కడ సంఘాల పని తీరుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఆ చైతన్యంతో మొదట్లో వీరు కష్టపడి సంపాదించిన దాంట్లో ఖర్చులన్నీపోనూ నెలకు రూ.50 చొప్పున పొదుపుచేయడం ప్రారంభించారు. అందరూ కలిసి వేలాది రూపాయలు పొదుపుచేశాక.. ఆ సొమ్ముని చిరువ్యాపారాల కోసం వినియోగించడం మొదలుపెట్టారు. దీనికితోడు ఐకేపీ, లింకు రుణాలు, బ్యాంకుల ద్వారా రుణాలు, స్త్రీనిధి వంటివి వాళ్లకెంతో ఉపయోగపడ్డాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఏదోక వ్యాపారం చేసుకుంటున్న మహిళలే కనిపిస్తారు. కిరాణా, వస్త్రాలూ, బేకరీ, గాజులు, ఫోటోస్టూడియో ఇలా ఏదోక వ్యాపారంతో తమ కాళ్లపై తాము నిలబడ్డారు. తమలాంటి మరికొంత మందికి ఆసరాగా నిలుస్తున్నారు. వీరి ఉత్పత్తులను వరంగల్, మహబూబాబాద్, కాజీపేట, హైదరాబాదు తదితర మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. అప్పులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ పిల్లలకు మంచి భవిష్యత్తునిస్తున్నారు. ఇప్పుడు గ్రామంలో సుమారు 98 గ్రామ సహాయక సంఘాలుండగా.. ప్రస్తుతం ఒక్కో సంఘం వద్ద పొదుపు చేసిన మొత్తం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నిల్వ ఉంది. ఫలితంగా వారు అప్పులు తీసుకోవాల్సిన అవసరం తగ్గడంతో పాటు అప్పులిచ్చే స్థాయికి చేరుకున్నారు!

**ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా...**

రుణాలు సకాలంలో చెల్లించడంలో ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు. నగదురికార్డులను పక్కాగా నిర్వహిస్తున్నారు. అందుకే ఈ సంఘాల పనితీరును అధ్యయనం చేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 39 స్వచ్ఛంద సంస్థలు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు వచ్చారు. గతేడాది కేంద్ర గ్రామీణాభివ ృద్ధిసంస్థ నుంచి లక్షరూపాయల అవార్డూ, ప్రశంసాపత్రం అందుకున్నారు. అంతేకాకుండా, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ ద్వారా జాతీయ ఉత్తమ స్వయం సహాయక పురస్కారం కూడా అందుకున్నారు.

**- మహమ్మద్ అతహర్**

# అభాగ్య పిల్లలే... ఆమెకు అతిథులు


ఇరవై సంవత్సరాల కిందట ఏదో పనిమీద హైదరాబాద్ వచ్చిన సుజాతకు ఎప్పటికీ మరిచిపోలేని దుర్ఘటన ఎదురైంది. అప్పటివరకు ఆడిస్తున్న ఏడాదిన్నర వయసున్న కూతురు ఒక్కసారిగా తన కళ్లముందు నుంచి మాయమైంది. అది కూడా రద్దీగా ఉన్న రైల్వేస్టేషన్లో. ఎంత వెతికినా కనిపించలేదు. ఆ తరువాత బిడ్డ కోసం వెతికిన ఊర్లకు లెక్కలేదు. చివరిసారిగా చూసిన ఆ చిన్నారి నవ్వే ఆమె మదిలో మెదిలి కలవరపెట్టేది. ఇప్పుడా చిన్నారి నవ్వే యాభై మంది దివ్యాంగుల జీవితాల్లో నవ్వులు పూయించడానికి కారణమైంది. ఏళ్లు గడుస్తూనే ఉన్నా బిడ్డ ఆచూకీ దొరకలేదు. దాంతో ఆదరణా, అవసరం ఉన్న చిన్నారులూ, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు సేవ చేసి వారి చిరునవ్వుల్లోనే తన చిట్టితల్లిని చూసుకోవాలని నిర్ణయించుకుంది సుజాత. ఆ ఆలోచనకు రూపమే 2008లో ప్రారంభించిన 'అతిథి మానసిక వికలాంగుల కేంద్రం'. వరంగల్ జిల్లా హన్మకొండలో ఉందిది. అయిదుగురితో మొదలుపెట్టిన ఆ కేంద్రంలో ఇప్పుడు యాభై మందికి పైగా పిల్లలున్నారు. అక్కడుండే చిన్నారులెవ్వరూ సొంతంగా పనులు చేసుకోలేరు. ఎవరో ఒకరి సాయం కావాల్సిందే. కనీసం వారికున్న అవసరమేంటో చెప్పగలిగేలా చెయ్యాలనుకుంది. వేరే శిక్షకులతో కాకుండా ఆ పని తనే చేస్తే సంత ృప్తి దొరుకుతుందనిపించి వాళ్లకు శిక్షణిచ్చేలా అవసరమైన కోర్సులూ పూర్తిచేసింది. ఇప్పుడు స్పష్టంగా మాట్లాడలేని పిల్లలకు నెమ్మదిగా కొన్ని మాటలు పలికేలా తనే శిక్షణ ఇవ్వగలుగుతోంది. ఆశ్రమంలో ఉన్నవాళ్లకే కాదు... ఇతర పిల్లలకు కూడా చేయూతగా నిలుస్తోంది. ఇప్పుడు 'మా మాటలు వినని పిల్లలు కూడా సుజాత చెప్తే వెంటనే ఏమైనా నేర్చుకుంటారు' అంటారు పిల్లల తల్లిదండ్రులు. ఆ ఆశ్రమం నిర్వహణ మొదట్లో కాస్త ఖర్చుతోనే పూర్తయిపోయేది. ఇప్పుడా వ్యయం పెరగడంతో ఇద్దరు కూతుళ్లూ, భర్త సంపాదన కూడా దాని కోసమే వెచ్చించడం ఆదర్శనీయం.



**ఉపాధి కూడా!**

పదిహేను సంవత్సరాలు పైబడిన పిల్లలను సొంతంగా ఉపాధి సంపాదించుకునేలా కుట్లూ, అల్లికలూ, కొవ్వొత్తులు తయారు చేయడంలో అక్కడే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అక్కడిచ్చే తర్ఫీదూ, మనోధైర్యంతో మిమిక్రీ, న ృత్యం, క్రీడల్లోనూ ఆ పిల్లలు ప్రతిభ కనబరుస్తున్నారు. దివ్యాంగుల కోసం నిర్వహించే పోటీల్లో పాల్గొంటూ అనేక పతకాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లో 11 బంగారు, 17 వెండి, 12 కాంస్య పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సేవల్ని గుర్తించిన కేంద్రప్రభుత్వం అతిథి సంస్థను పురస్కరించింది. 2016లో సావిత్రీబాయి పూలే ఫెల్లోషిప్ జాతీయ అవార్డుకు కూడా సుజాత ఎంపికయ్యారు.

# నూనె పదార్థాలు ఎందుకు?



వేసవి వచ్చేసింది. ఈ కాలంలో తీసుకునే ఆహారం శరీరానికి చల్లదనాన్ని ఇవ్వాలి. అదే సమయంలో మనం ఏది తీసుకున్నా తేలిగ్గా జీర్ణం కావాలి. ముఖ్యంగా నూనె పదార్థాలను తగ్గిస్తూనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే...

లి వేసవిలో మంచినీటికి మించిన ఔషధం లేదు. ఎండవేడి వల్ల చెమట రూపంలో శరీరంలోని నీరంతా బయటకు పోతుంది. దాంతో డీహైడ్రేషన్ సమస్య ఎదురవుతుంది. అందుకే దాహం వేసినా, వేయకున్నా ప్రతి గంటకోసారి నీళ్లు తాగుతుండాలి.

లి ఈ కాలంలో చాలామంది చేసే పని శీతలపానీయాలు ఎక్కువగా తీసుకోవడం. కానీ వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. వాటిల్లోని రసాయనాల వల్ల బరువు పెరగడంతోపాటూ జీర్ణ సంబంధ సమస్యలూ ఎదురుకావచ్చు.

లి నీటిశాతం ఎక్కువగా ఉండే కూరగాయలు తింటే మంచిది. ఆకుకూరలూ, బీట్‌రూట్, బీరకాయ, సొరకాయ, టొమాటో, దోసకాయ... ఎక్కువగా తీసుకోవాలి. అలాగే పుచ్చకాయ, ద్రాక్ష, పైనాపిల్, తర్బూజా వంటివి బాగా తినాలి. ఇంట్లో తయారుచేసుకునే ప్రతీ పానీయంలోనూ సబ్జా గింజలను నానబెట్టి వాడితే మంచిది. శరీరానికి చల్లదనం అందుతుంది.

– నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ, పుదీనా రసం, పల్చని మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకుంటే శరీరానికి తేమ అందుతుంది. డీహైడ్రేషన్ సమస్య కూడా ఎదురుకాదు.

లి నూనెలో వేయించి తీసే గారెలూ, సమోసాలూ, చిప్స్, బజ్జీలు వంటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండటమే కాదు, కుదిరితే ఈ కాలంలో పూర్తిగా మానేయడం మంచిది. కడుపు ఉబ్బరం సమస్యకు దారితీస్తాయివి.

www.readwhere.com

# కార్నివాల్ ఉత్పత్తి షురూ



**ఆలస్యమవుతున్న ఎలక్ట్రిక్ కార్ల తయారీ యూనిట్**

**అనంతపురం-ప్రజాపాలన:** కియా ప్లాంట్ విస్తరణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క ృషితో ఏపీలోని అనంతపురం జిల్లా పెనుకొండ మండలంలో ఏర్పాటైన కంపెనీ యూనిట్‌లో కార్ల తయారీ అంచనా మేరకు సాగుతున్నా ఎలక్ట్రిక్ కార్ల యూనిట్ ఊసే లేకపోవడంతో పరిశ్రమ విస్తరణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సందర్భంలో ఏయూఆర్ఐసీ (ఔరంగాబాద్ ఇండస్ట్రియల్ సిటీ) ఢిల్లీ-ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాంతంలో కియా ఉత్పత్తులను ప్రారంభించే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అనంతపురం పరిశ్రమలో ఎలక్ట్రిక్ కార్ల తయారీ ప్లాంట్ ఆలస్యంకావడం సందేహాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. కార్ల ఉత్పత్తి చేపట్టి ఏడాది గడిచినా ఎగుమతికి సంబంధించిన ప్రా?థమిక పనుల్లో జాప్యం జరుగుతోందని సమాచారం. ప్రస్తుతం కంపెనీ యూనిట్‌లో రెండు షిఫ్టులు 16 గంటల పాటు పనిచేస్తుండగా గంటకు 450 కార్ల ఉత్పత్తి జరుగుతోంది. మరో షిఫ్టును ప్రారంభించి ఏడాదికి మూడు లక్షల కార్లను తయారు చేయాలని కంపెనీ యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ సెల్టోస్ కారును మార్కెట్లో విక్రయిస్తోంది. మరో మోడల్ కార్నివాల్‌ను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని బుకింగ్స్ ప్రారంభించింది. ఇక కియాకు అనుబంధంగా భవిష్యత్తులో ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వాహనాల ఉత్పత్తి చేసేందుకు గత ఏడాదే ప్లాంటులో అనువుగా కెఎంఐ కేంద్రంలో ప్రొడక్షన్ లైన్లన్లు డిజైనింగ్ చేశారు.ఇందుకోసం 650 ఎకరాలకుపైగా భూమి అవసరమని కియా.. ఏపీఐఐసీని కోరింది. గత ప్రభుత్వం అవసరమైన భూమిని ఇచ్చేందుకు ఎర్రమంచి, అమ్మవారుపల్లి, చిన్నపరెడ్డిపల్లి, మునిమడుగు గ్రామాల పరిధిలో వేయి ఎకరాల వరకు భూములను గుర్తించింది. కియా ప్రధాన ప్లాంటు వెనకే ఎలక్ట్రికల్ కార్ల యూనిట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఏపీఐఐసీ భూమిని సిద్ధంగా ఉంచింది. ఇటీవల కాలంలో కియా విస్తరణకు తగినంత సహకారం లభించడం లేదనే విమర్శలున్నాయి. భారత్‌కు కియా వస్తున్న నేపథ్యంలో అప్పట్లో పోటీపడిన ఔరంగాబాద్ ఇండస్ట్రియల్ సిటీ కియా ఉత్పత్తుల కోసం ఆరాటపడుతున్నట్టు సమాచారం. ఎలక్ట్రికల్ కార్ల ఉత్పత్తికి అవసర మైన భూముల సేకరణ పూర్తయినా పనులు ప్రారం భం కాకపోవడంతో ఆ ప్లాంటు ఏర్పాటవుతుందా లేక తరలిపోతుందా అన్న చర్చ జరుగుతోంది.


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | |
|---|---|---|---|
| విజయవాడ | అప్పాజీ | 9000621111 | విజయవాడ (సెంట్రల్) |
| పొన్నూరు | సువర్ణరాజు | 8639813580 | పొన్నూరు అసెంబ్లీ |
| నందిగామ | రత్నరాజు | 7207707727 | నందిగామ అసెంబ్లీ |
| బాపట్ల | సిహెచ్ సురేష్ | 9849129115 | బాపట్ల అసెంబ్లీ |
| నల్లగొండ | రామకృష్ణ | 9849751515 | మిర్యాలగూడ అసెంబ్లీ |
| ఒంగోలు | అప్పాజీ | 9000621111 | ఒంగోలు అసెంబ్లీ |
| చేవెళ్ల | నారాయణదాసు | 9849526878 | చేవెళ్ల అసెంబ్లీ |
| కూకట్‌పల్లి | కళ్యాణ్ సి.ఎం | 7842672389 | కూకట్‌పల్లి అసెంబ్లీ |
| మేడ్చల్ జిల్లా | ఒరుసు లింగస్వామి | 9640000892 | మేడ్చల్ అసెంబ్లీ |
| తెల్లాపూర్ | డి.ప్రసాదరావు | 9553999990 | పటన్ చెరు అసెంబ్లీ |
| మచిలీపట్నం | సూర్యరాజేశ్వరరావు | 7660807089 | మచిలీపట్నం అసెంబ్లీ |
| శేరి లింగంపల్లి | జి. సాయి శైలజ | 8919627871 | శేరిలింగంపల్లి అసెంబ్లీ |
| కుత్బుల్లాపూర్(ని) | షేక్ అన్వర్ భాష | 7993047109 | కుత్బుల్లాపూర్ అసెంబ్లీ |
| కడప | కల్లూరు మనోహర్‌రెడ్డి | 9866135188 | కడప అసెంబ్లీ |
| రామగుండం | ఎ. భారత్ | 8500881891 | రామగుండం అసెంబ్లీ |
| ఉప్పల్ | కె. నరోత్తమ్‌రెడ్డి | 9346970159 | ఉప్పల్ అసెంబ్లీ |



# 'స్నేహ' మ్యారేజ్‌బ్యూరో

## వరుడు కావలెను

1.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 29 ఎత్తు 5 .4 ఎంఎ చదివిన ప్రైవేట్ టీచర్ వధువు కి వరుడు కావలెను (0894 )

2.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 29 ఎత్తు 5 .0 ఎం .టెక్ చేసి సివిల్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వధువు కి వరుడు కావలెను (1020 )

3.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 28 ఎత్తు 5 .2 బి టెక్ చదివిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వధువుకి వరుడు కావలెను (అ0846 )

4.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 27 ఎత్తు 5 .3 ఎం సి ఏ చేసిన వధువు కి వరుడు కావలెను (0871 )

5.ఎస్సి మాదిగ హిందూ(33) ఎత్తు 5 .6 బిఎస్‌సి నర్సింగ్ -నర్సుగా వర్క్‌గా చేస్తున్న వధువుకి వరుడు కావలెను (0986 )

6.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 34 ఎత్తు 5 .4 ఎంబి.బి.ఎస్ చేసిన వధువుకి వరుడు కావలెను (0737 )

7.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 36 ఎత్తు 5.6 ఎం.బి ఏ చదివినఅసోసియేట్ గా వర్క్ చేస్తున్న వధువుకి వరుడు కావలెను (0799)

8.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 27 ఎత్తు 5 .5 బి టెక్ చదివిన వధువుకి వరుడు కావలెను (అ0963 )

## వధువు కావలెను

1.ఎస్సి మాల హిందూ వయస్సు 33 ఎత్తు 5 .7 ఎం టెక్ చేసిన ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వరుడు కి వధువు కావలెను (0710)

2.ఎస్సి మాల హిందూ వయస్సు 31 ఎత్తు 5 .5 బి టెక్ చేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను

3.ఎస్సి మాల హిందూ (30) ఎత్తు 5 .8 బిటెక్ చేసిన ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను(0929 )

4.ఎస్సి మాదిగ క్రిష్టియన్ (36) ఎత్తు 5.6 10 చదివిన కార్పెంటర్‌గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను (1033 )

5.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 29 ఎత్తు 5 .6 ఎం కాం చేసిన ప్రైవేట్ జాబ్ చేస్తున్న వరుడు కి వధువు కావలెను (1036 )

6.ఎస్సి మాల హిందూ వయస్సు 30 ఎత్తు 5 .8 బి టెక్ చదివిన ప్రైవేట్ జాబ్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను (0958 )

7.ఎస్సి మాదిగ హిందూ (33) ఎత్తు 5 .6 ఎంబిబియస్ చదివిన డాక్టర్ గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను(0547 )

8.ఎస్సి మాల హిందూ వయస్సు 27 ఎత్తు 5 .9 బి టెక్ చదివిన పంచాయతీ సెక్రెటరీ గా గవర్నమెంట్ జాబ్ చేస్తున్న వరుడు కి వధువు కావలెను (0872 )

**వివరాలకై సంప్రదించండి: హైదరాబాద్:7660027684,9133312134, గుంటూరు : 7660027672 వైజాగ్ : 7660027665**


www.readwhere.com

# కొత్త ఫీచర్లతో పోకో ఎక్స్2 స్మార్ట్‌ఫోన్..

**న్యూదిల్లీ-ప్రజాపాలన:** చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమి తమ వినియోగదారులకు శుభవార్త చెప్పింది. భారత మార్కెట్‌లో పోకో ఎక్స్2 స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ పేర్కొంది. ఫిబ్రవరి నెల 4వ తేదీన పోకో ఎక్స్2 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పోకో ఫోన్ ఫీచర్స్ ఇలా ఉన్నాయి. స్నాప్‌డ్రాగన్ 730జీ, ఆండ్రాయిడ్ 10, యూఎస్‌బీ టైప్-సీ పోర్టు, 3.5ఎంఎం హెడ్‌ఫోన్ జాక్ ఉంటుంది. ఫోన్ ధర ఎంత ఉంటుందనేది కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు.

# ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే సర్వే..!



**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** దేశంలో వినియోగదారుల డిమాండ్ ఏమాత్రం తగ్గలేదని ఐహెచ్‌డీఎస్ సర్వే తెలిపింది. ఇటీవల కాలంలో భారత్‌లో వినియోగదారల డిమాండ్ క్షీణించిందని జాతీయ నమూనా సర్వే (ఎన్ఎస్ఎస్) వివరాల ఆధారంగా పలు సర్వేలు వెల్లడించినప్పటికీ.. తాజా సర్వే ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే అంశమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐహెచ్‌డీఎస్ నేత ృత్వంలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సిఎఇఆర్), మేరీల్యాండ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వినియోగదారుల డిమాండ్‌పై అధ్యయనం చేశారు. రాజస్థాన్‌లో 2,706 , బీహార్‌లో 1,643, ఉత్తరాఖండ్ 479 కుటుంబాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేశామని ఐహెచ్‌డీఎస్ సర్వే తెలిపింది.ఎన్ఎస్ఎస్ సర్వేకు భిన్నంగా 2011-17 మధ్య కాలంలో ప్రజల వినియోగం పెరిగిందని సర్వే అభిప్రాయపడింది. మరోవైపు తలసరి ఆదాయంలో వ ృద్ధి 2004-05, 2011-12 మధ్యకాలంలో గణనీయంగా తగ్గిందని తెలిపింది. 2011-17 మధ్య కాలంలో తలసరి ఆదాయం, తలసరి వినియోగం వరుసగా 3.5, 2.7 శాతం పెరిగిందని సర్వే పేర్కొంది. 2004-05, 2011-12 సంవత్సరాలలో కుటుంబాలకు చెందిన తలసరి ఆదాయ వ ృద్ధి 7.2 శాతంగా ఉండగా, తలసరి వినియోగ వ ృద్ధి 4 శాతంగా నమోదైనట్టు సర్వే తెలిపింది.2004-05, 2011-12 మధ్య కాలంలో వాహనాల కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో జరిగాయని, కార్లు, మోటారు వాహనాల కొనుగోళ్లు 22 శాతానికి పెరిగాయని, 2017 నాటికి మరో పది పాయింట్లు పెరిగినట్లు సర్వే ప్రకటించింది. ఆర్థిక విధానాల రూపకల్పనలో వినియోగ డిమాండ్ కీలక పాత్ర పోషిస్తుందని ఎన్ఎస్ఎస్ పేర్కొన్న విషయం తెలిసిందే. స్పష్టమైన డాటా లేకపోవడం వల్లే ఆర్థిక విధానాలను రూపకల్పన చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# ఎయిర్‌ఇండియా దక్కేది వీరికే..?

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:**నష్టాలతో సతమతమవుతున్న ఎయిర్‌ఇండియాలో నూరు శాతం వాటా విక్రయానికి ఇన్వెస్టర్ల నుంచి ప్రభుత్వం సోమవారం ప్రిలిమినరీ బిడ్లను ఆహ్వానిస్తుండటంతో ఎయిర్‌లైన్‌ను ఎవరు దక్కించుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఎయిర్‌ఇండియాను కొనుగోలుకు మొగ్గుచూపే బయ్యర్లు ఈ ఏడాది మార్చి 17 నాటికి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)కు స్పందించాల్సి ఉంటుంది. ఎయిర్‌ఇండియాను చేజిక్కించుకునేందుకు టాటా గ్రూప్, హిందూజాలు, ఇండిగో, స్పైస్‌జెట్ సహా కొన్ని ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు పోటీ పడవచ్చని భావిస్తున్నారు. మరోవైపు దేశీ విమానయాన సంస్థలతో కలిసి కొన్ని విదేశీ ఎయిర్‌లైన్స్ కూడా సంయుక్త బిడ్ల ద్వారా బిడ్డింగ్ ప్రక్రియలో పాలుపంచుకునే అవకాశం ఉంది.ఎయిర్‌ఇండియా పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోవడంతో పాటు ఆర్థిక మందగమనం వంటి ప్రతికూల పరిస్థితులున్నా ఎయిర్‌ఇండియాకు విస్త ృతంగా ఉన్న దేశీ, విదేశీ నెట్‌వర్క్..లండన్, దుబాయ్ వంటి కీలక విదేశీ విమానాశ్రయాల్లో ట్రాఫిక్ రైట్స్, స్లాట్‌లు, సాంకేతిక సిబ్బంది కలిగి ఉండటం, పెద్ద సంఖ్యలో విమానాలు ఉండటంతో కొనుగోలుదారులు టేకోవర్‌కు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎయిర్‌లైన్ వ్యాపారం నుంచి పూర్తిగా తప్పుకోవాలని భావిస్తుండటంతో కొనుగోలుదారులు లేవనెత్తే డిమాండ్లను అంగీకరించి విక్రయ ప్రక్రియను పూర్తిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలు పంపుతోందని ఖతార్ ఎయిర్‌వేస్ ఇండియా మాజీ చీఫ్ రాజన్ మెహ్రా పేర్కొన్నారు. కాగా ఎయిర్‌ఇండియా ప్రస్తుతం రోజుకు సగటును రూ 20-25 కోట్ల నష్టంతో నడుస్తోంది.

# ఎయిర్ ఇండియా విక్రయంపై కోర్టుకెళ్తా'

ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ ఎయిర్‌లైనర్ ఎయిర్ ఇండియా విక్రయంపై విపక్షాలకు తోడు బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సైతం మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఎయిర్ ఇండియాలో నూరు శాతం వాటా విక్రయానికి పూనుకుంటే తాను న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి హెచ్చరించారు. ఎయిర్ ఇండియా అమ్మకం ప్రక్రియపై స్వామి స్పందిస్తూ ఇది జాతి వ్యతిరేక నిర్ణయమని ట్వీట్ చేశారు. మరోవైపు ఈ నిర్ణయంపై విపక్ష కాంగ్రెస్ మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడింది. (ఎయిర్ ఇండియా దక్కేది వీరికే..?) 'ప్రభుత్వం వద్ద డబ్బు లేకుంటేనే ఇలాంటివి చేస్తుంటారు..భారత ప్రభుత్వం దగ్గర డబ్బులేవ్..వ ృద్ధి 5 శాతానికి దిగజారింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ కోట్లు బకాయిలు పేరుకుపోయాయి..ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఆస్తులన్నీ అమ్మకానికి పెట్టా'రని కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ఎద్దేవా చేశారు. కాగా నష్టాల్లో కూరుకుపోయిన ఎయిర్‌ఇండియా అమ్మకానికి సంబంధించి ప్రభుత్వం సోమవారం ప్రిలిమనరీ బిడ్లను ఆహ్వానించింది. మార్చి 17లోగా ఆసక్తి వ్యక్తీకరణను తెలపాలని ఈ ప్రకటనలో ప్రభుత్వం బిడ్డర్లను కోరింది.




# రూ. 3 లక్షల కోట్లతో 22 ఎక్స్‌ప్రెస్‌వేలు

**వచ్చే మూడేళ్లలో మూడు పూర్తి: గడ్కరీ**

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** దేశవ్యాప్తంగా నిర్మించ తలపెట్టిన 22 ఎక్స్‌ప్రెస్‌వేలలో ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే, ట్రాన్స్-రాజస్థాన్, ట్రాన్స్-హరియాణా మూడింటిని వచ్చే మూడేళ్లలో పూర్తి చేస్తామని రహదారుల శాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. సుమారు 7,500 కిలోమీటర్ల పొడవు కలిగిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెసవేలు, కారిడార్లను 2025కల్లా రూ.3.10 లక్షల కోట్ల వ్యయంతో పూర్తి చేయనున్నామని వెల్లడించారు. 1320 కిలోమీటర్ల పొడవుతో దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెసవేగా నిలవనున్న ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ హైవే పని ఇప్పటికే మొదలైందని గడ్కరీ గుర్తుచేశారు.దీని నిర్మాణం కారణంగా రెండు నగరాల మధ్య ప్రయాణ దూరం 24 గంటల నుంచి 13 గంటలకు తగ్గుతుందని పేర్కొన్నారు. మొత్తం ప్రాజెక్టుల్లో ఆరు ఎక్స్‌ప్రెసవేలకే రూ.1.45 లక్షల కోట్ల వ్యయం అవుతుండగా, మిగిలిన 16 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లకు రూ.1.65 లక్షల కోట్లు ఖర్చుపెట్టనున్నట్లు వెల్లడించారు. అత్యంత కీలకమైన ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెసవేను 51 ప్యాకేజీల్లో నిర్మిస్తామని.. భూ సమీకరణతోనే రూ.16 వేల కోట్లను ఆదా చేశామని తెలిపారు.

# రిలయన్స్ 'ఇంధన' వ్యాపారానికి ఢోకా లేదు.. కేజీ బేసిన్ నుంచి మరింత గ్యాస్

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఇంధన వ్యాపార రంగానికి స్వస్థి చెప్పి డిజిటల్ టెక్నాలజీలపై ద ృష్టి పెట్టే అవకాశం ఉందన్న వార్తల్ని మార్కెట్ విశ్లేషకులు తోసిపుచ్చుతున్నారు. 'బెర్న్‌స్టీన్' అనే మార్కెట్ విశ్లేషణ సంస్థ అయితే అసలు ఆ అవకాశమే లేదని పేర్కొంది. ఆంధ్ర ప్రదేశ్ తీరంలోని కేజీ బేసిన్ కొత్త బావుల నుంచి రిలయన్స్ ఈ సంవత్సరం గ్యాస్ ఉత్పత్తి ప్రారంభించే అవకాశం ఉందని కూడా తెలిపింది. పెట్రో రసాయనాల వ్యాపారంలో సౌది ఆరామ్‌కో కంపెనీకి 20 శాతం వాటా అమ్మేందుకు రిలయన్స్ ఇప్పటికే సంప్రదింపులు జరుపుతోంది.ఈ చర్చలు ఈ ఏడాది మార్చికల్లా పూర్తవుతాయని, గత ఏడాది ఆగస్టులో చైర్మన్ ముకేశ్ అంబానీ ప్రకటించారు. దీనికి తోడు పెట్రోల్, డీజిల్ రిటైల్ మార్కెట్‌లో ప్రవేశించేందుకు బ్రిటిష్ పెట్రోలియం (బీపీ) కంపెనీతో కలిసి రిలయన్స్ ఒక జాయింట్ వెంచర్ (జేవీ) కంపెనీని ఏర్పాటు చేసింది. ఈ జేవీ ఈక్విటీలో రిలయన్స్‌కు 51 శాతం, బీపీకి 49 శాతం వాటా ఉంటాయి. దీంతో ఆర్ఐఎల్ ఇంధన వ్యాపారం నుంచి తప్పుకుంటున్నట్టు మార్కెట్‌లో వార్తలు వినిపిస్తున్నాయి.

**వృద్ధికి మరింత అవకాశం..**ఈ రెండు చర్యలను రిలయన్స్ ఇంధన వ్యాపారానికి మరింత ఊతం ఇచ్చే చర్యలుగా చూడాలే తప్ప ఆ రంగం నుంచి రిలయన్స్ తప్పుకునేవిగా చూడకూడదని 'బెర్న్‌స్టీన్' పేర్కొంది. ఇందులో అరామ్కోతో ఒప్పందం ఖరారైతే జామ్‌నగర్‌లోని రిలయన్స్ రిఫైనరీకి రోజూ అవసరమైన 12.4 లక్షల పీపాల ముడి చమురులో 40 శాతం (5 లక్షల పీపాలు) ముడి చమురు, రాయితీ ధరతో లభిస్తుందని అంచనా వేసింది. బీపీతో ఒప్పందంతో, ఆ కంపెనీకి పెట్రోల్, డీజిల్ రిటైల్ మార్కెటింగ్‌లో ఉన్న నైపుణ్యాలు రిలయన్స్‌కు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది.

# విదేశాల్లో భారత కంపెనీల లిస్టింగ్

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** విదేశీ మార్కెట్లలో భారత కంపెనీలు తమ ఈక్విటీ షేర్లను నమోదు చేయడానికి ప్రభుత్వం అనుమతించే ఆలోచన చేస్తోంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖతోపాటు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కూడా భారత కంపెనీలు విదేశాల్లో తమ ఈక్విటీ షేర్లను నమోదు చేయడానికి అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది.

# గిడ్డంగుల భారీ విస్తరణ

**ఈ ఏడాది కొత్తగా 4 కోట్ల చదరపు అడుగుల స్థలం: సవిల్స్ కన్సల్టెన్సీ**

**ముంబై-ప్రజాపాలన:** పెరుగుతున్న సాంకేతికత, ప్రభుత్వం అనుసరిస్తున్న సంస్కరణ విధానాల కారణంగా గిడ్డంగుల రంగానికి (వేర్‌హౌసింగ్) మరింతగా డిమాండ్ పెరుగుతోందని, ఈ ఏడాది దాదాపు 4 కోట్ల చదరపు అడుగుల స్థలం వేర్‌హౌసింగ్ రంగంలోకి కొత్తగా రాబోతోందని సవిల్స్ కన్సల్టెన్సీ చేసిన అధ్యయనంలో తేలింది. ఈ మేరకు.. ముంబై, పుణె, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, ఢిల్లీ, కొల్‌కతా నగరాల్లో గిడ్డంగుల రంగం విస్తరించనుందంటూ సవిల్స్ ఒక నివేదికను విడుదల చేసింది. 2019లో గిడ్డంగులకు సుమారు 3.8 కోట్ల చదరపు అడుగుల చోటు అందుబాటులో ఉండగా.. దీనిలో 3.3 కోట్ల చదరపు అడుగుల స్థలం ఉపయోగంలో ఉంది. ఈ వినియోగ స్థలం ఈ ఏడాది చివరికి 3.5 కోట్లకు చేరనుందని ఆ నివేదిక అంచనా వేసింది.

# బ్యాంకింగ్, ఆటోలకు కష్టకాలం: అభిజిత్ బెనర్జీ



**జైపూర్-ప్రజాపాలన:** దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. కార్లు, బైకులకు డిమాండ్ తగ్గడాన్ని ఆయన ప్రస్తావించారు. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందనేందుకు ఇది ఉదాహరణ అన్నారు. బ్యాంకింగ్ రంగం మరిన్ని కష్టాల్లో ఉందన్నారు. ప్రభుత్వం కూడా ఈ రంగాన్ని కష్టాల నుంచి బయట పడేయలేదన్నారు. జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు వచ్చిన బెనర్జీ... విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలు చెప్పారు. 'ప్రస్తుతం ఆర్థిక రంగమే అత్యంత ఆందోళన కలిగించే అంశం. బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒత్తిడిలో ఉంది. ప్రభుత్వం కూడా ఈ రంగాన్ని ఆదుకునే స్థితిలో లేదు' అన్నారు.

**పేదరికంపై పోరుకూ దెబ్బే..**జీడీపీ వ ృద్ధి రేటు మందగించడంపైనా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పేదరిక నిర్మూలన ప్రయత్నాలనూ దెబ్బతీస్తుందన్నారు. పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయన్నారు. ఆర్థిక మందగమనంతో పట్టణాల్లో తక్కువ నైపుణ్యాలు ఉన్న పనుల్లో పని చేసే గ్రామీణ ప్రజలు ఇళ్లకు పంపే నిధులు బాగా పడిపోతాయన్నారు. దీని ప్రభావం గ్రామీణ పేదరిక నిర్మూలనపైనా కనిపిస్తుందన్నారు.


**డేటా విశ్వసనీయతా ముఖ్యమే..**ప్రభుత్వ ఆర్థిక గణాంకాలపై నమ్మకంపోతే ఆర్థిక వి?ధానాలు పని చేయడమూ కష్టమవుతుందని బెనర్జీ చెప్పారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఆందోళన చెందాలన్నారు. విశ్వసనీయ గణాంకాలు లేకపోతే విదేశీ పెట్టుబడిదారులూ వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# వేతన జీవులకు తాయిలాలు డౌటే!

**పన్ను వసూళ్లలో తగ్గుదల ప్రభావం**

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** కేంద్ర బడ్జెట్ సమీపిస్తోంది. దీంతో వచ్చే బడ్జెట్‌లో మాకేంటి? అని వేతన జీవులు, ముఖ్యంగా వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) చెల్లింపుదారులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరి ఆశలకు తగ్గట్టే కార్పొరేట్ టాక్స్ తగ్గించినట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు తగ్గించడమో లేదా పన్ను మినహాయింపులు పెంచడమో చేస్తారని నిన్న మొన్నటి వరకు జోరుగా వార్తలు వినిపించాయి. అయితే ఆర్థిక మందగమనంతో ఈ ఆర్థిక సంవత్సరం పన్ను వసూళ్లు రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.2.5 లక్షల కోట్ల వరకు తగ్గే అవకాశం ఉందని అధికారవర్గాల అంచనా. గత ఏడాది సెప్టెంబరులో ప్రకటించిన కార్పొరేట్ టాక్స్ తగ్గింపుతో ప్రభుత్వ ఖజానాకు రూ.1.5 లక్షల కోట్ల వరకు గండి పడనుంది. జీఎస‌టీ వసూళ్లు మందగించడంతో మరో రూ.50,000 కోట్లకు ప్రభావం పడుతుందని అంచనా. దీంతో వచ్చే బడ్జెట్‌పై వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు పెద్దగా ఆశలు పెట్టుకోకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**మందగమన దెబ్బ**



ఆర్థిక మందగమనం దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఏ రంగం చూసినా డిమాండ్ లేక ఉసూరుమంటోంది. కంపెనీల ఉత్పాదక సామర్థ్య వినియోగం 70 శాతానికి మించి లేదు. వినియోగదారుల పొదుపుతో ఉత్పత్తి అయిన సరుకులూ అమ్ముడుపోవడం లేదు. దీంతో కీలకమైన ప్రైవేట్ పెట్టుబడులూ అడుగంటాయి. ఈ కష్టాల నుంచి గట్టెక్కేందుకు ఆర్థిక మంత్రి సీతారామన్ గత ఏడాది సెప్టెంబరులో కార్పొరేట్ టాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. గత ఏడాది అక్టోబరు తర్వాత నమోదై 2023 మార్చిలోపు ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలపై పన్ను భారాన్ని మరింత తగ్గించి 15 శాతంగా ఫిక్స్ చేశారు. అయినా ఆర్థిక వ్యవస్థ ఇంకా ఆపసోపాలు పడుతోంది. ఈ పరిస్థితుల్లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు తగ్గించేందుకు ఆర్థిక మంత్రి సీతారామన్ పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చన్నది మార్కెట్‌వర్గాల అంచనా.

**ఆటో ఎల్‌పీజీపై పన్ను పోటు తగ్గించాలి**

వచ్చే బడ్జెట్‌లో తమపైనా పన్నుల భారం తగ్గించాలని ఇండియన్ ఆటో ఎల్‌పీజీ కొయిలిషన్ (ఐఏసీ) ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం ఆటో ఎల్‌పీజీపై 18 శాతం, ఎల్‌పీజీ/సీఎన్‌జీ కన్వర్షన్ కిట్లపై 28 శాతం చొప్పున జీఎస‌టీ విధిస్తున్నారు. పర్యావరణకు ఏ మాత్రం హాని చేయని ఆటో ఎల్‌పీజీపై ఈ స్థాయిలో పన్ను భారం మోపడం ఏ మాత్రం సమర్థనీయంకాదని పరిశ్రమ పేర్కొంది. 'ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు పర్యావరణానికి హాని చేయని ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నాయి. మన దేశంలో మాత్రం ఇందుకు దోహదం చేసే ఆటో ఎల్‌పీజీ/సీఎన్‌జీపై 18 శాతం, కన్వర్షన్ కిట్లపై 28 శాతం చొప్పున జీఎస‌టీ విధిస్తున్నారు. దీనిపై ద ృష్టి పెట్టాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరుతున్నాం' అని ఐఏసీ డైరెక్టర్ జనరల్ సుయాష్ గుప్తా కోరారు.



# రేటు పెంచేసిన ఇస్మార్ట్ లేడీ!

హీరోలు రేటు విషయంలో స్లోగా వెళ్లినా నష్టం లేదు. ఎందుకంటే, హీరోయిన్స్ తో పోలిస్తే వారి కెరీర్ ఎక్కువ కాలం కొనసాగుతుంది. కానీ, అందగత్తెల ఆర్భాటం అంతా సునామీలా ఉంటుంది. అమాంతం తెర మీదకొస్తారు. అంతే వేగంగా వెనుదిరుగుతుంటారు. కాబట్టే, నభా నటేశ్ లాంటి ఇంటలిజెంట్ బేబ్స్ తమ డిమాండ్ పొంగుతోన్నప్పుడే ఛార్జీలు కూడా చకచకా పెంచేస్తారు. 'డిస్కోరాజా' సినిమాలో జనాల్ని అలరిస్తోంది నభా నటేశ్. అయితే, ఈమె తెలుగులో ఇప్పటి దాకా చేసింది మూడు సినిమాలే. 'నన్నుదోచుకుందువటే' మూవీతో ఎంట్రీ ఇవ్వగా, తరువాత 'ఇస్మార్ట్ శంకర్'తో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పుడు 'డిస్కోరాజా' సరసన తళుక్కుమంది. కానీ, ఒకే ఒక్క సూపర్ హిట్ ఖాతాలో ఉన్న మన యంగ్ లేడీ ఫీజు మాత్రం నిర్మాతలకి ఫీవర్ వచ్చేసేలా పెంచేసిందట. పాతికేళ్లు నిండని ఈ శాండల్ వుడ్ పాప కన్నడంలోనూ మంచి గుర్తింపునే పొందింది. అయితే, తెలుగులో హాట్ లుక్స్ తో ఆకట్టుకోవటంతో యూత్ లో క్రేజ్ అయితే వచ్చింది. కానీ, నభా ఇప్పుడు ఏకంగా 80 లక్షలు అడుగుతుండటంతో కొందరు దర్శకనిర్మాతలు వెనక్కు తగ్గుతున్నారట. అంతే కాదు, నభా యంగ్ హీరోస్ కంటే స్టార్ హీరోల సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కూడా టాక్ వినిపిస్తోంది. ఇవన్నీ ఎంత వరకూ నిజమో కానీ... ప్రస్తుతానికి సాయితేజ్ తో ఒక మూవీ, బెల్లంకొండ సాయితో మరో మూవీ చేస్తోంది నభా. అవి కూడా హిట్టైతే ఈ బెంగుళూరు బ్యూటీ వన్ క్రోర్ మార్క్ ను కూడా తొందరగానే దాటేయవచ్చు.

## రజనీ కొత్త మూవీ టైటిల్ 'అన్నాత్త'



ఒక వైపున తమిళనాట 'దర్బార్' వసూళ్ల జోరును కొనసాగిస్తూ ఉండగానే, మరో వైపున తదుపరి సినిమాకి సంబంధించిన పనులతో రజనీ బిజీగా వున్నారు. ఆయన 168వ సినిమాకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. అజిత్ కి వరుస విజయాలు ఇచ్చిన శివపై రజనీ అభిమానులు గట్టి నమ్మకాన్నే పెట్టుకున్నారు. ఈ సినిమాకి 'అన్నాత్త' అనే టైటిల్ ను ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది. అధికారికంగా ఈ విషయాన్ని ధ్రువీకరించవలసి వుంది. రజనీకాంత్ సరసన ఖుష్బూ .. మీనా నటిస్తుండగా, ఒక కీలకమైన పాత్రలో కీర్తి సురేశ్ కనిపించనుందని అంటున్నారు. సన్ పిక్చర్స్ వారు నిర్మిస్తున్న ఈ సినిమాలో రజనీకాంత్ డిఫరెంట్ లుక్ తో కనిపించనున్నారనీ, కెరియర్లో చెప్పుకోదగిన పాత్రల్లో ఒకటి ఆయన ఈ సినిమాలో చేస్తున్నారని అంటున్నారు.

## భారీగా అంచనాలు పెంచేస్తున్న 'మరక్కర్' టీజర్



మోహన్ లాల్ .. ప్రియదర్శన్ కాంబినేషన్ అనగానే 'కాలాపాని' సినిమా గుర్తుకు వస్తుంది. ఆంగ్లేయుల అరాచకాలు .. భారతీయుల దేశభక్తిని ఆ సినిమా కళ్లకు కట్టింది. అలాంటి దేశభక్తి చిత్రమే ఈ కాంబినేషన్లో మరోసారి రూపొందుతోంది .. ఆ సినిమా పేరే 'మరక్కర్'. నిన్న విడుదల చేసిన ఈ సినిమా టీజర్ కి అనూహ్యమైన రెస్పాన్స్ వస్తోంది

పోర్చుగీసు వారు కేరళ వైపుకు వచ్చినప్పుడు, వాళ్లను ధైర్యంగా ఎదుర్కున్న యోధుడే 'మరక్కర్' అని కేరళ చరిత్ర చెబుతోంది. పోర్చుగీసువారితో పోరాడిన నావికాదళానికి మరక్కర్ నాయకత్వం వహించాడని అంటారు. ఆయన జీవితచరిత్ర ఆధారంగానే ఈ సినిమా నిర్మితమవుతోంది. భారీ బడ్జెట్ తో రూపొందుతోన్న ఈ సినిమాను మార్చి 26వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ విడుదల తేదీ కోసం మోహన్ లాల్ అభిమానులంతా వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## సీటీమార్' అంటున్న గోపీచంద్

గోపీచంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కబడ్డీ ఆట నేపథ్యంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. తమన్నా, దిగంగనా సూర్యవంశీ కథానాయికలుగా నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుటున్న ఈ చిత్ర టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్ చిత్ర బృందం కాసేపటి క్రితం విడుదల చేసింది. ముందుగా సోషల్‌మీడియాలో లీకువీరులు చెప్పినట్టుగానే ఈ సినిమాకు 'సీటీమార్'అనే టైటిల్‌నే ఫిక్స్ చేశారు. ఇక ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడా ఆకట్టుకునే విధంగా ఉంది. ఈ చిత్రంతో కోచ్ అవతారం ఎత్తనున్న గోపిచంద్ అందుకు తగ్గట్టు మారారు. నెత్తిన టోపీ ధరించి, విజిల్ చేత పట్టుకొని ఆటగాళ్లను కూతకు సిద్ధం చేస్తున్నట్లుగా పోస్టర్‌లో గోపిచంద్ కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది.తన 28వ సినిమాలో గోపీచంద్ ఆంధ్రాజట్టు కబడ్డీ టీమ్ కోచ్‌గా కనిపించనున్నారు. అంతేకాకుండా మిల్క్‌బ్యూటీ తమన్నా తెలంగాణ జట్టు కబడ్డీ టీమ్ కోచ్‌గా కనిపిస్తారని తెలుస్తోంది. ఇక వరుస ఫెయిల్యూర్‌తో సతమతమవుతున్న గోపిచంద్ ఈ సినిమాపై భారీ అంచనాలే పెట్టుకున్నాడు. అయితే 'గౌతమ్‌నంద'తో తనకు ఫెయిల్యూర్ ఇచ్చిన డైరెక్టర్ సంపత్ నందిపై మరోసారి నమ్మకంతో ఈ ప్రాజెక్ట్‌కు ఒప్పుకున్నాడు. దీంతో సంపత్ నంది గోపిచంద్‌కు హిట్టు అందిస్తాడో లేదో చూడాలి. భూమిక, రావురమేష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాను ఈ వేసవిలో విడుదల చేయాలనుకుంటున్నారు.

## అవి లేకుండా ఇంటికి రావొద్దు.. రణ్వీర్‌కు దీపిక వార్నింగ్

బాలీవుడ్ స్టార్స్ రణ్వీర్ సింగ్, దీపిక పదుకొనె రీల్‌పైనే రియల్ లైఫ్‌లోనూ భార్యభర్తలుగా మారిన సంగతి తెలిసిందే. భర్త రణ్వీర్‌కు దీపికా పదుకొనె వార్నింగ్ ఇచ్చింది. ఇంతకు ఆమె వార్నింగ్ ఎందుకు ఇచ్చిందనే వివరాల్లోకెళ్తే.. రణ్వీర్, దీపిక పెళ్లి అయిన తర్వాత వీరిద్దరూ 83 చిత్రంలో తొలిసారి దంపతులుగా కనపడుతున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 10న విడుదలవుతుంది. సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. అందులో భాగంగా రణ్వీర్ చెన్నై చేరుకుని తన సినిమాకు సంబంధించిన ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. దానికి దీపిక స్పందిస్తూ ..వచ్చేటప్పుడు కిలో మైసూర్‌పాక్.. అరకిలో ఆలు చిప్స్ పట్టుకురండి.. ఇవి లేకుండా మాత్రం ఇంటికి రావొద్దు అంటూ సరదాగా ఓ షాపింగ్ లిస్టును ఇచ్చింది. దీపిక ఇన్‌స్టాలోనే భర్తకు ఆర్డర్ వేయడం చూసిన డైరెక్టర్ కబీర్‌ఖాన్ భార్య కూడా దీపిక చెప్పిన లిస్టులోని వస్తువులనే ఇంటికి తీసుకు రమ్మంటూ ఆర్డర్ వేసింది. ఇప్పుడు వీరిద్దరి మెసేజ్‌లు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

## ఇండియన్ 2లో నాని హీరోయిన్!

సంచలన దర్శకుడు శంకర్, గ్రేట్ యాక్టర్ కమల్ హాసన్ ల కాంబినేషన్ లో 1996లో వచ్చిన 'ఇండియన్' చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాకి సీక్వెల్ గా 'ఇండియన్ 2' మూవీ తెరకెక్కుతోంది. 'ఇండియన్ 2' చిత్రం పై పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన బజ్ ఉంది. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో 'గ్యాంగ్ లీడర్' బ్యూటీ ప్రియాంకా అరుళ్ అవకాశాన్ని దక్కించుకున్నట్టు తెలుస్తోంది. నిజానికి 'ఇండియన్ 2' మూవీ ప్రీ ప్రొడక్షన్ దశలోనే కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంది. దీనితో ఈ చిత్రం షూటింగ్ కొంత వరకు ఆలస్యం అయ్యింది. అయితే ఈ కారణంగానే టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్ ఇప్పుడు 'ఇండియన్ 2' మూవీ నుండి తప్పుకుందట. నిజానికి ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్ ది కీలక పాత్ర. అందుకే ఆమె స్థానంలో మరో టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంకా అరుళ్ మోహన్ ని చిత్ర యూనిట్ ఎంపిక చేసుకున్నట్టు సమాచారం.%కొంతకాలంగా శంకర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా కొడుతున్నాయి. దీనితో డైరెక్టర్ గా శంకర్ రేసులో బాగా వెనుకపడిపోయాడు. ఈ కారణంగానే 'ఇండియన్ 2' విజయం సంచలన దర్శకుడికి కీలకంగా మారింది. ఇక ఈ సీక్వెల్ లో కమల్ తో పాటు కాజల్ ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో 'చందమామ' బ్యూటీ 85 ఏళ్ల భామ పాత్రలో కనిపించబోతోంది. మరి ఇంత మందికి కీలకంగా మారిన 'ఇండియన్ 2' ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## ఎన్టీఆర్‌తో మహేశ్ హీరోయిన్..?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో ఆర్ఆర్ఆర్ సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ సినిమా ఎవరితో చేయబోతున్నారనే దానిపై పలు వార్తలు వినపడుతున్నాయి. అయితే ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో సినిమా ఉండబోతుందట. ఈ సినిమాలో హీరోయిన్‌గా రష్మిక మందన్న నటిస్తుందట. సరిలేరు నీకెవ్వరుతో సక్సెస్ అందుకున్న రష్మిక.. బన్నీ,సుకుమార్ సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తుంది. అంతా ఓకే అయితే ఎన్టీఆర్ జోడిగానూ నటించనుంది. ఈ కాంబినేషన్‌లో మూవీ ఓకే అయితే అరవింద సమేత వీరరాఘవ తర్వాత ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కే చిత్రమిదే అవుతుంది.








Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989

www.readwhere.com

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
www. prajapalana.com
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
readwhere/prajapalana https://www.facebook.com/prajapalana https://twitter.com/prajapalana1
సంపుటి :11 సంచిక :140 | విశాఖపట్నం,జనవరి 28 మంగళవారం 2020 | 12 పేజీలు | వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లా కేంద్రాలు,రెవెన్యూ డివిజన్ కేంద్రాలు,మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 4
వివరాలకు..సం:99487 25373,8886022523


# మండలికి మంగళం

- ఏపీ కౌన్సిల్ రద్దు..అసెంబ్లీలో ఆమోదం
- కేంద్రం కోర్టులో...మండలి బంతి
- కేంద్రం ఆమోదిస్తే,రాష్ట్రపతి సంతకంతో రద్దు
- ఈ ప్రక్రియకు కనీసం 3 నుండి ఏడాది వ్యవధి
- మండలి రద్దు చేసినందుకు గర్విస్తున్నానన్న సీఎం జగన్
- మండలి రద్దు అప్రజాస్వామ్యమన్న మాజీ సీఎం చంద్రబాబు



2

**అమరావతి-ప్రజాపాలన:** శాసనమండలి రద్దుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మండలి రద్దు తీర్మానానికి 133 మంది సభ్యులు మద్దతు పలికారు. వ్యతిరేక, తటస్థ ఓట్లు లేకుండా మండలి రద్దు తీర్మానానికి ఆమోదం వచ్చింది. మండలి రద్దు తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ కేంద్రానికి పంపనుంది. పార్లమెంట్ ఆమోదం... రాష్ట్రపతి సంతకం తర్వాత ఏపీ శాసనమండలి రద్దు కానుంది. మొదటగా రద్దు బిల్లును కేంద్ర హోం శాఖకు పంపుతారు. ఆ తర్వాత పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్‌తో పాటు రాజ్యసభ కూడా ఆమోదించాల్సి ఉంటుంది. ఉభయ సభల నిర్ణయాన్ని బిల్లు రూపంలో రాష్ట్రపతికి పంపుతారు. ఇక్కడ రాష్ట్రపతి నిర్ణయం కీలకం కానుంది. ఆయన కూడా బిల్లుపై సంతకం చేస్తే అప్పుడు శాసనమండలి రద్దు అవుతుంది. అయితే ఈ పక్రియ అంతా అనుకున్నట్లు జరిగితే కనీసం మూడు నెలలు లేదా ఏడాది సమయం పడుతుందని న్యాయనిపుణులు చెబుతున్నారు.

మరోవైపు అమరావతి నుంచి రాజధానిని తరలించడాన్ని బీజేపీ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఏపీలో బలమైన పార్టీగా ఎదగాలని చూస్తోంది. ఈ క్రమంలో రాజధాని తరలింపు బీజేపీకి మంచి అవకాశం కల్పించింది. రాజధానిని తరలించడాన్ని జనసేన కూడా తీవ్రంగా తప్పుబడుతోంది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు సంయుక్తంగా రాజధానిని తరలించడంపై వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాయి. ఈ తరుణంలో శాసనమండలి రద్దుకు కేంద్రం సమ్మతి తెలుపుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కొంతకాలం క్రితం వరకు వైసీపీ, బీజేపీ మధ్య సఖ్యత ఉన్నా.. ప్రస్తుతం అలాంటి పరిస్థితుల్లేవు. ఈ నేపథ్యంలో జగన్ ఒత్తిడి మోదీపై పనిచేయకపోవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. దీంతో ఏపీ శాసనమండలి రద్దుపై కేంద్రం వైఖరి అత్యంత కీలకంగా మారింది. వీటన్నింటినీ గమనిస్తే జగన్ నిర్ణయం నల్లేరు మీద నడకలాంటిది కాదనే వాదన వినిపిస్తోంది.

**మండలి రద్దు చేస్తున్నామని చెప్పడానికి గర్విస్తున్నాం: జగన్**

అమరావతి: మండలి రద్దు చేస్తున్నామని చెప్పడానికి గర్విస్తున్నానని అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ ప్రకటించారు. గతంలో ఒక మనిషి కోసం మండలిని రద్దు చేశారని చెప్పారు. ఇప్పుడు కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కోసం చేస్తుంటే.. రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుతగులుతున్నారని మండిపడ్డారు. మండలిని కొనసాగిస్తే ఏడాదిలో తమకు మెజార్టీ వస్తుందని తెలిసినా.. ప్రజల కోసం రద్దు చేయాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. పార్టీ అవసరాల కంటే ప్రజా ప్రయోజనాలే తమకు ముఖ్యమని జగన్ చెప్పారు.

ఓటుకు కోట్లు ఇస్తూ చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు. మా ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి.. రాజ్యాంగానికి తూట్లు పొడిచినప్పుడు ఎవరూ మాట్లాడలేదు. టీడీపీ అధినేత చంద్రబాబులా నేను ఆలోచిస్తే.. ఆయనకు ప్రతిపక్షనాయకుడి హోదా ఉండదని గతంలోనే చెప్పాను. దిక్కుమాలిన రాజకీయాలు చేయడానికి మేం చట్టసభలకు రాలేదు. రాజకీయాలను మార్చడానికే అధికారంలోకి వచ్చాం. మండలి రద్దు కోసమే సభ పెడుతున్నామని గురువారమే చెప్పాం. మేం ఎమ్మెల్సీలకు రూ.5 కోట్లు ఆఫర్ చేశామని ప్రచారం చేశారు" అని జగన్ చెప్పారు.

**ఓటింగ్‌కు దూరంగా 18 మంది వైసీపీ ఎమ్మెల్యేలు**

అమరావతి: శాసనమండలి రద్దు తీర్మానంపై అసెంబ్లీలో ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు తప్పుకున్నారు. ఓటింగ్ కంటే ముందే వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అసెంబ్లీ నుంచి

## పోలీసుల అదుపులో భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్

- ఆదివాసీ ప్రొగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రేతిబౌలి సభకు వచ్చిన ఆజాద్
- చివరి క్షణాల్లో సభకు అనుమతి రద్దు
- మల్లేపల్లిలోని స్నేహితుని ఇంట్లో అరెస్ట్
- ఆజాద్,అతని లాయర్ మహమూద్‌ను రహస్య ప్రాంతానికి తరలింపు



**హైదరాబాద్-ప్రజాపాలన:** పోలీసుల ఉరుకులు, పరుగులు, నిరసనకారుల అరెస్టుల మధ్య భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ రావణ్ హైదరాబాద్ పర్యటన ఉద్రిక్తంగా మారింది. సీఏఏ, ఎన్ఆర్సీకి వ్యతిరేకంగా దళిత, ముస్లిం, ఆదివాసీ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆదివారం రేతిబౌలిలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. సభకు చివరి క్షణాల్లో న్యాయస్థానం అనుమతి లభించలేదు. దీంతో పోలీసులు చంద్రశేఖర్‌ను విమానాశ్రయం వద్దే అడ్డుకునేందుకు యత్నించారు. అయితే, అది విఫలమై చంద్రశేఖర్ నగరంలోకి వచ్చారు. మల్లేపల్లిలోని స్నేహితుడి వద్ద ఉండగా చంద్రశేఖర్, ఆయన లాయర్ మహమూద్‌ను హబీబ్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రహస్య ప్రాంతానికి తరలించారు. తొలుత వీరిని స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడినుంచి మరో ప్రాంతానికి తరలిస్తుండగా జై భీమ్ ఆర్మీ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని బోయిన్‌పల్లి వరకు వెంటాడారు. భీమ్ ఆర్మీ తెలంగాణ అధ్యక్షుడు సుజిత్ రావణ్, ఇద్దరు ప్రతినిధులను గోల్కొండ హోటల్‌లో అరెస్టు చేశారు. మరోవైపు రేతిబౌలిలో సమావేశానికి వస్తున్నవారిని పోలీసులు తిరిగి పంపించేశారు.

## మోదీకి తగ్గని ఆదరణ

**ప్రధానిగా ఆయనకే ప్రజల మద్దతు: ఐఏఎన్ఎస్-సీ ఓటర్ సర్వే**



**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రజల్లో ఆదరణ తగ్గలేదని ఐఏఎన్ఎస-సీ ఓటర్ సర్వే తేల్చింది. సీఏఏ, ఎన్నార్సీపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నా బీజేపీ, మోదీ పట్ల ఆదరణ ఇప్పటికీ పదిలంగా ఉందని పేర్కొంది. బీజేపీ ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంటున్నా మోదీ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొంది. దేశవ్యాప్తంగా జరిగిన ఈ సర్వేలో మోదీ పాలనపై 56.4% చాలా సంతృప్తి వ్యక్తం చేశారు. మోదీనే ప్రధానిగా మోదీనే ఉండాలని 62.3% అభిప్రాయపడ్డారు. ప్రధానిగా మోదీకే ఓటేస్తామని 70% స్పష్టం చేశారు.

మోదీ పాలనపై 19.8% అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి 330సీట్లు వస్తాయని ఏబీపీన్యూస-సీ ఓటర్ సర్వే తేల్చింది.

## ఆఫ్ఘన్‌లో ఘోర విమాన ప్రమాదం

- 83 మంది ప్రయాణికుల దుర్మరణం?
- ఘజ్నీ ప్రావిన్స్‌లో కుప్పకూలిన విమానం
- విమానం కూలిన ప్రాంతంలో తాలిబాన్ల ప్రాబల్యం
- విమాన ప్రమాదంపై సందేహాలు

2



**కరాచీ-ప్రజాపాలన:** ఇటీవల ఇరాన్ లో విమానం కుప్పకూలిన ఘటన మరువక ముందే ఆఫ్ఘనిస్థాన్ మరో విమాన ప్రమాదం జరిగింది. ఈ విమానంలో 83 మంది ప్రయాణికులుండడంతో వారు ప్రాణాలతో ఉంటారన్న దానిపై ఎలాంటి ఆశలు కనిపించడంలేదు. అరియానా ఆఫ్ఘాన్ ఎయిర్ లైన్స్ కు చెందిన ఈ బోయింగ్ విమానం ఘజ్నీ ప్రావిన్స్ లోని సదో ఖేల్ ప్రాంతంలో కుప్పకూలినట్టు గుర్తించారు. ఈ ప్రాంతంలో తాలిబాన్ల ప్రాబల్యం ఎక్కువగా ఉండడంతో విమాన ప్రమాదంపై సందేహాలు

## మేనమామ కోరిక తీర్చరూ..!

మేనమామ కోరిక స్ఫూర్తిగా

**కదిలిన స్నేహ,ప్రజాపాలన**

**సర్కారు పాఠశాలల టాయిలెట్ల ప్రక్షాళనకు ప్రతిన**

తమ వంతు బాధ్యతగా స్నేహ టీవీ,స్నేహ క్లబ్,అంబేడ్కర్ టీవీ,ప్రజాపాలన తెలుగు దినపత్రికల తరపున రూ.లక్ష రూపాయల విరాళంతో స్నేహ స్వచ్ఛ బడి నిధి ఏర్పాటు

దాతల సాయాన్ని సీఎంకు అందజేసే బాధ్యత 'స్నేహ' స్వీకరణ

ఒక సాయం.. పది మందిని నిలబెడుతుంది
ఒక సాయం పది కుటుంబాలకు
ఆసరాగా నిలుస్తుంది
ఒక సాయం చీకటి బతుకుల్లో
చిరుదివ్వె అవుతుంది
ఒక సాయం లక్షలాది మందికి
స్ఫూర్తిగా నిలుస్తోంది

కదిలి రండి
కదలిక తెండి
కలిసి వెళ్దాం
సుకార్యానికి బాటలు వేద్దాం..

**స్వచ్ఛబడి నిధికి విరాళాలు ప్రకటించిన దాతలు**

| | |
|---|---|
| 1. స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్ | రూ.1,00,000/- |
| 2. దేవరపల్లి దేవదాస్,డైరెక్టర్-అంబేడ్కర్‌టీవీ | రూ. 10,000/- |
| 3. ఎల్వీ కృష్ణారెడ్డి,డిప్యూటీ డైరెక్టర్,అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ, హైదరాబాద్ | రూ. 5,000/- |
| 4. ఆనందరాజు,గుంటూరు జిల్లా. | రూ. 1,000/- |
| 5. వెంకటేశ్వర్లు,గుంటూరు జిల్లా. | రూ. 1,000/- |
| 6. రవి, చింతలపూడి | రూ. 1,000/- |
| 7. నవీన చెరుకుపల్లి,గుంటూరు జిల్లా | రూ. 1,000/- |
| 8. హర్ష, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా | రూ. 1,000/- |
| 9. వంశీ,గుంటూరు జిల్లా | రూ. 1,000/- |
| 10.రాంబాబు,చెరుకుపల్లి,గుంటూర | రూ. 1,000/- |

మిగతా 2లో

**దాతలు సంప్రదించాల్సిన నంబర్లు: 040-23323474,040-23323479 మొబైల్: 7036355544**



అంబేడ్కర్ టీవీ ఛానల్ ప్రధాన కార్యాలయంలో న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన బీసీ కమిషన్ ఛైర్మన్,కవి,విమర్శకులు బిఎస్ రాములు,రైల్వే అధికారి(ఐఆర్‌టీఎస్) ఎ. భరత్ భూషణ్. టీవీ ఛానల్ ఛైర్మన్ డాక్టర్ కె. శివభాగ్యారావు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జేబీరాజు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ టీవీ ఛానల్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిత్రంలో ఛానల్ డైరెక్టర్ ఇనుగాల భీమ్‌రావు, స్నేహ ఆర్గనైజేషన్ ఫైనాన్స్ మేనేజర్ రామారావు ప్రభృతులు పాల్గొన్నారు.

www.readwhere.com

# మరో హామీ నిలబెట్టుకున్న సీఎం జగన్

**అమరావతి-ప్రజాపాలన:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నారు. వీఆర్‌ఏలకు వీఆర్‌ఓలుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాసంకల్పయాత్ర సందర్భంగా జగన్‌ను కలిసిన వీఆర్‌ఏలు తమకు పదోన్నతి కల్పించాలని పలుమార్లు కోరిన విషయం తెలిసిందే. వారి వినతిపై స్పందించిన జగన్.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రమోషన్లు కల్పిస్తామని అప్పట్లోనే వారికి హామీని ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎంగా ?ప్రమాణం చేసిన ఎనిమిది నెలల్లోనే వీఆర్‌ఏలకు వీఆర్‌ఓలుగా పదోన్నతి కల్పించారు.

దీని ద్వారా వీఆర్‌ఏలకు ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా వీఆర్‌ఏలు ఎదురుచూస్తున్న పదోన్నతిని సీఎం చేసి చూపించారు. నాలుగు వేల మంది గ్రామ సహాయకుల జీవితాల్లో సీఎం వెలుగులు నింపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు కె. వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..సీఎం జగన్‌ను గ్రామ సహాయకులు దేవుడిలా భావిస్తున్నారని, సీఎం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు.

# అక్రమాస్తుల కేసులో హైకోర్టును ఆశ్రయించిన సీఎం జగన్

**అమరావతి-ప్రజాపాలన:** అక్రమాస్తుల కేసులో సీఎం జగన్ సుదీర్ఘకాలంగా సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. సీఎం అయ్యాక వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా, సీబీఐ న్యాయస్థానంలో ఆయనకు చుక్కెదురైంది. దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. సీబీఐ కేసుల్లో కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. సీఎంగా పాలనా విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత ఉందని తన పిటిషన్ లో పేర్కొన్నారు.

# ఇక ఎయిర్ ఇండియా ప్రైవేటు సంస్థే.. బిడ్లు ఆహ్వానిస్తూ కేంద్రం ప్రకటన

**అమరావతి-ప్రజాపాలన:**ప్రభుత్వ రంగంలో కొనసాగుతోన్న ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ వందశాతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటన చేసింది. ఎయిర్ ఇండియాకు చెందిన పూర్తి వాటాలను విక్రయించనున్నట్లు ప్రకటిస్తూ.. ఆసక్తి కలవారు ముందుకు రావచ్చని అధికార ప్రకటన విడుదల చేసింది. ఇందుకు మార్చి 17లోగా తమ ఆసక్తిని తెలపాల్సి ఉంటుందని సూచించింది.అయితే.. కొనుగోలుదారులు సంస్థ ఆస్తులతో పాటు ఎయిర్ ఇండియాకు చెందిన 3.26 బిలియన్ డాలర్ల రుణాలను కూడా స్వీకరించాల్సి ఉంటుందని పేర్కొంది. దేశ,విదేశాలకు విమానయాన సేవలను అందిస్తున్న ఎయిర్ ఇండియా 20 వేలకు పైగా ఉద్యోగులను కలిగివుంది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో సంస్థకు 18.6 శాతం వాటా వుంది. 2018లో తన వాటాల్లో మెజారిటీ వాటాలను సింగిల్ బిడ్లో అమ్మడానికి ప్రయత్నం చేసి విఫలమైంది.

# తెలంగాణలో జనసేనతో కలిసి ముందుకు సాగుతాం: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్

**హైదరాబాద్-ప్రజాపాలన:**తెలంగాణలో జనసేనతో కలిసి పనిచేయడానికి బీజేపీ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ ఓ ప్రకటన చేశారు. ఈ రోజు మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఈ విషయంలో తాము జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో భేటీ కానున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కు మెజారిటీ రాని స్థానాల్లో కూడా ఆ పార్టీ దొడ్డి దారిన ఛైర్మన్ పదవులను దక్కించుకోవాలనుకుంటోందని ఆరోపించారు. ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్ల పట్ల టీఆర్ఎస్ వైఖరి ఆక్షేపణీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేకేను తెలంగాణలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎలా పేర్కొంటారని ప్రశ్నించారు.

# పేరుకే ఢిల్లీ పార్టీలు కానీ, చేసేవన్నీ... చెబితే బాగుండదిక!: కేటీఆర్

**హైదరాబాద్-ప్రజాపాలన:**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. తమ పట్ల ప్రగాఢ విశ్వాసం చూపిన ప్రజలకు క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో విపక్షాలు అనేక తిప్పలు పడ్డాయని, కొన్నిచోట్ల కుమ్మక్కయ్యాయని ఆరోపించారు.

"మక్తల్ మున్సిపాలిటీలో బీజేపీ ఛైర్మన్ పదవి చేజిక్కించుకుంటే, కాంగ్రెస్ మద్దతిచ్చింది.... మణికొండలో కాంగ్రెస్ కు ఛైర్మన్ పదవి, బీజేపీకి ఉపాధ్యక్ష పదవి వచ్చింది.... తుర్కయాంజాల్ లో కూడా ఇదే ఫలితాలు వచ్చాయి. పేరుకే ఇవి ఢిల్లీ పార్టీలు. చేసే పనులన్నీ.... చెబితే బాగుండదిక! చాలా సిల్లీ పనులవి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ప్రాంతీయ పార్టీ అయిన టీఆర్ఎస్ ను ఎదుర్కోలేక చివరికి పొత్తు పెట్టుకునే పరిస్థితులు వచ్చాయి. ఇదొక అపవిత్రమైన అవగాహన అని ముందే చెప్పాం. ఇప్పుడది బయటికొచ్చింది. నిస్సిగ్గుగా, అన్నింటికి వారు తిలోదకాలిచ్చినప్పటికీ సంపూర్ణమైన ఆధిక్యాన్ని ప్రదర్శించాం. కేవలం 8 మున్సిపాలిటీలు ప్రత్యర్థులకు కోల్పోయి, 112 మున్సిపాలిటీలు గెలుచుకున్నాం. పదింటికి పది కార్పొరేషన్లు గెలుచుకున్నాం. ఇదేమీ మామూలు విషయం కాదు. ఇది కలలో కూడా ఊహించనంత గొప్ప విజయం" అని పేర్కొన్నారు.

# చనిపోయింది నేను కాదు.. మరో సెజల్ శర్మ: టీవీ నటి సెజల్ శర్మ

**ఢిల్లీ-ప్రజాపాలన:**ఇటీవల సెజల్ శర్మ అనే బుల్లితెర నటి ఆత్మహత్య చేసుకుందన్న విషయం మీడియాలో ప్రముఖంగా దర్శనమిచ్చింది. ఆ యువనటి ఫొటోలతో సహా మీడియాలో కథనాలు వచ్చాయి. ఇప్పుడా వ్యవహారం ఆసక్తికరమైన మలుపు తిరిగింది. చనిపోయింది మరో సెజల్ శర్మ అని, తన ఫొటో పెట్టి ఎందుకు రాశారంటూ ఇంకో సెజల్ శర్మ తెరపైకి వచ్చింది. నేను చచ్చిపోలేదు, బతికే ఉన్నాను అంటూ సెజల్ ఇన్ స్టాగ్రామ్ లో వెల్లడించడంతో అభిమానులు దిగ్భ్రమకు గురయ్యారు. సెజల్ శర్మ అనే పేరున్న మరో నటి మరణిస్తే, తాను చనిపోయినట్టు ప్రచారం చేశారని, తాను క్షేమంగా ఉన్నానని వివరించింది. మీడియా వాళ్లను చూస్తుంటే పిచ్చి పడుతోంది. వాస్తవాలు తెలుసుకోవద్దా! నా ఫొటోతో ఎలా ప్రసారం చేస్తారు? అంటూ మండిపడింది.

# పద్మశ్రీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ అభ్యంతరాలపై బదులిచ్చిన అద్నాన్

**ఢిల్లీ-ప్రజాపాలన:**పాకిస్థాన్ కు చెందిన అద్నాన్ సమీ భారత్ లో ఉంటూ ఇక్కడి ప్రభుత్వాన్ని కాకా పట్టడం వల్లే పద్మశ్రీ ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ వర్గాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. సమీ ఓ పాకిస్థాన్ వాయుసేన అధికారి కుమారుడని, అతనికి ఎలా పద్మ అవార్డు ఇస్తారని కాంగ్రెస్ నేత జైవీర్ షేర్ గిల్ ప్రశ్నించారు.దీనిపై అద్నాన్ సమీ ఘాటుగా బదులిచ్చారు. "ఓయ్ బాబూ, మీ బుద్ధిని క్లియరెన్స్ సేల్ లో చవకగా కొనుక్కుని వచ్చారా? లేక ఎక్కడైనా సెకండ్ హ్యాండ్ దుకాణం నుంచి తెచ్చుకున్నారా? తల్లిదండ్రుల పేరుచెప్పి పిల్లల్ని బాధిస్తారా ఎక్కడైనా? మీరో లాయర్, మీకు లా కాలేజీలో ఇదే నేర్పారా?" అంటూ స్పందించారు.పాకిస్థాన్ కు చెందిన అద్నాన్ సమీ ప్రఖ్యాత గాయకుడు. సమీ గాత్ర మాధుర్యానికి దేశాల ఎల్లలు కూడా చెరిగిపోయాయి. ఆయన తెలుగులోనూ అనేక హిట్ గీతాలు పాడి ఇక్కడి ప్రేక్షకులకు కూడా అభిమాన పాత్రుడయ్యారు. అద్నాన్ సమీని కేంద్రం మహారాష్ట్ర వాసిగా పరిగణనలోకి తీసుకుని పద్మశ్రీ ప్రకటించినట్టు తెలుస్తోంది. ఆయన ముంబయిలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

# రాజారెడ్డి లాంటి ఉత్తమోత్తమ వ్యక్తిని చంద్రబాబు విమర్శిస్తారా?: భూమన ఫైర్

**అమరావతి-ప్రజాపాలన:**ఏపీ అసెంబ్లీ సమావేశంలో వైసీపీ సభ్యుడు భూమన కరుణాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ఆయన తాత రాజారెడ్డి గురించి ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావిస్తున్నారని మండిపడ్డారు. 'రాజారెడ్డి లాంటి ఉత్తమోత్తమమైన వ్యక్తి చాలా అరుదుగా రాజకీయాల్లో ఉంటారు. ఆయనతో ఇరవై మూడు సంవత్సరాలు ఏ ఒక్కరూ లేనంత సన్నిహితంగా మెలిగిన వ్యక్తిగా చెబుతున్నాను. కమ్యూనిస్టు నాయకుడు, నిజాయతీగా నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచిన ఎద్దుల ఈశ్వరరెడ్డి గారికి పులివెందుల నుంచి ఏజెంట్ గా 1977 వరకు రాజారెడ్డి ఉన్నారు.

# మండలికి మంగళం

(1వ పేజీ తరువాయి)బయటకు వెళ్లిపోయారు. ఓటింగ్ సమయంలో గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అసెంబ్లీ లాబీల్లోనే ఉండిపోయారు. ఓటింగ్ సమయంలో ఎమ్మెల్యే మద్దాలగిరి అసెంబ్లీలో లేరు. మంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవిలు ఎమ్మెల్సీలు కావడంతో వారికి ఓటు హక్కులేదు. శాసనమండలి రద్దు తీర్మానంపై 133 మంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఓటు వేశారు. జనసేన ఎమ్మెల్యే రాపాక కూడా ఈ తీర్మానానికి మద్దతిచ్చారు. దీంతో శాసనమండలి రద్దు తీర్మానాన్ని ఏకగ్రీవంగా అసెంబ్లీ ఆమోదిస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని ప్రకటించారు. అనంతరం శాసనసభను నిరవధిక వాయిదా వేశారు. అయితే వైసీపీ ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉండటంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

**ఆ అక్కసుతోనే మండలి రద్దు తీర్మానం ఆమోదించారు: చంద్రబాబు**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో శాసనమండలి రద్దు తీర్మానం చేయడం విచారకరమని, దీనిని ఖండిస్తున్నానని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజధానిపై ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలను పున:సమీక్షించాలని, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో 3 రాజధానుల అంశాన్ని మండలి ఛైర్మన్ సెలక్ట్ కమిటీకి పంపారనే అక్కసుతో మండలి రద్దుపై తీర్మానం చేశారని ఆరోపించారు. ఉన్నత ఆశయాలతో ఏర్పడిన మండలిని రద్దు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ రూపకర్తలు ఎంతో ముందుచూపుతో...రెండు సభల ఏర్పాటుకు అవకాశం కల్పించారని చంద్రబాబు పేర్కొన్నారు.

మండలిని రద్దు చేసే అధికారం అసెంబ్లీకి లేదని చంద్రబాబు అన్నారు. అసెంబ్లీకి తీర్మానం చేసే అధికారం మాత్రమే ఉందని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా ఓ నేరస్థుల ముఠా అని ఆయన విమర్శించారు. 86మంది వైసీపీ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులున్నాయని, నేరస్థుల ముఠాను మేధావులతో పోల్చుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

మండలికి జగన్ ప్రభుత్వం రాజకీయాలు ఆపాదించిందని, మండలిలో టీడీపీ చేసిన తప్పేంటని చంద్రబాబు ప్రశ్నించారు. అసెంబ్లీలో డ్రామాలు ఆడి తీర్మానం చేశారని, మొదట సభలో సభ్యులను లెక్కించి 121మంది ఉన్నారని స్పీకర్ అన్నారని, తర్వాత 133మంది అన్నారన్నారు. మండలికి ఏడాదికి రూ.60 కోట్లు ఖర్చుస్తున్నామన్న జగన్... కోర్టులకు వెళ్లేందుకు రూ.30కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని చంద్రబాబు ప్రశ్నించారు.

మండలి రద్దు తీర్మానానికి కేబినెట్ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిని రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకువచ్చిన పలు కీలక బిల్లులకు అడ్డు తగులుతున్న శాసన మండలి రద్దే సరైందని మంత్రివర్గం భావించింది. ఈ మేరకు మండలి రద్దుకు సంబంధించి శాసన సభలో సోమవారం ప్రవేశపెట్టే తీర్మానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతోపాటు కేబినెట్ భేటీలో భోగాపురం ఎయిర్‌పోర్ట్, మచిలీపట్నం పోర్టులపై మంత్రివర్గం చర్చించినట్టు తెలిసింది. మరికాసేపట్లో ఏపీ అసెంబ్లీ సమావేశం కానుంది. శాసన మండలి రద్దు తీర్మానాన్ని ప్రభుత్వం కేంద్రం ఆమోదానికి పంపనుంది. (చదవండి : ప్రజలకు మేలు చేయని మండలి అవసరమా?)

ఏపీలో మండలి రద్దు కావడం ఇది రెండోసారి

శాసన మండలిని మే 31, 1985న రద్దు చేసిన నాటి సీఎం ఎన్టీఆర్

మార్చి 30, 2007న తిరిగి మండలి పునరుద్ధరణ

2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి విడిగా శాసన మండలి

మండలి రద్దుపై తీర్మానం చేయనున్న శాసన సభ

అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్న ప్రభుత్వం

ఆర్టికల్ 169 ద్వారా ఏ రాష్ట్ర మండలినైనా రద్దు చేసే అధికారం

పార్లమెంట్ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో రద్దు కానున్న మండలి

ఇప్పటికే చాలాచోట్ల మండలిని పక్కనపెట్టిన రాష్ట్రాలు

దేశవ్యాప్తంగా కేవలం 6 రాష్ట్రాల్లోనే శాసన మండలి

తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, బిహార్, యూపీలోనే పెద్దల సభ

మండలిని పునరుద్ధరించాలంటూ 5 రాష్ట్రాల్లో వినతులు

అసోం, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, బెంగాల్‌లో మండలి కోసం వినతులు

మండలి పునరుద్ధరించాలన్న ఐదు రాష్ట్రాల వినతుల పట్ల కేంద్రం విముఖత

# మండలి వల్ల ప్రయోజనమేంటీ!?

**అమరావతి-ప్రజాపాలన:**అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను రాజకీయకోణంతో తాత్కాలికంగా అడ్డుకోవడానికే మండలి పనిచేస్తోందని, అలాంటప్పుడు మండలి ఉండి ఏం లాభమని సీఎం జగన్ ప్రశ్నించారు. మండలి రద్దు అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రయోజనం లేని మండలిపై డబ్బు ఖర్చు చేయడం దండగన్నారు. మండలి నిర్వహణ కోసం ఏడాదికి రూ.60 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం చదువు చెబుతామంటే అడ్డుకున్నారని జగన్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ బిల్లులకు కూడా మండలి అడ్డుతగిలిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం బాగుపడాలని, వికేంద్రీకరణ బిల్లు పెడితే దాన్ని కూడా మండలి అడ్డుకుందని చెప్పారు. బిల్లులను ఎలా అడ్డుకోవాలనే దిక్కుమాలిన ఆలోచన చేసే ఇలాంటి సభలు మనకు అవసరమా అని సీఎం జగన్ ప్రశ్నించారు.

**మండలి ఉండాలని రాజ్యాంగంలో లేదు: జగన్**

మండలి కచ్చితంగా ఉండాలని రాజ్యాంగంలో లేదని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. శాసనమండలి కచ్చితంగా అవసరం అనుకుంటే.. రద్దు చేయడానికి వీల్లేకుండా ఏర్పాటు చేసేవాళ్లని చెప్పారు.

ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలా? వద్దా అన్నదే మన ముందున్న ప్రశ్న అని చెప్పారు. ఇది మండలి భవిష్యత్‌కు సంబంధించిన అంశం కాదన్నారు. మండలి రద్దు అధికారం రాష్ట్ర అసెంబ్లీకే ఉందని తెలిపారు. కేవలం 6 రాష్ట్రాల్లో మాత్రమే శాసనమండలి ఉందని జగన్ గుర్తుచేశారు. అసోం, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, బెంగాల్‌లో మండలి వ్యవస్థ వద్దని ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. శాసనసభ చేసిన ఏ బిల్లు అయినా మండలికి ఎందుకు వెళ్లాలన్న ప్రశ్నకు సమాధానం లేదని జగన్ చెప్పారు.

# శాసన మండలి వద్దంటూ అప్పట్లో చంద్రబాబు ప్రసంగాన్ని అసెంబ్లీలో చూపిన ప్రభుత్వం

**నాటి చంద్రబాబు వ్యాఖ్యలను వినిపించి విమర్శలు గుప్పించిన పేర్ని నాని**

**ప్రతి విషయంలోనూ చంద్రబాబు అడ్డుతగులుతున్నారు**

**జగన్ తీసుకుంటోన్న నిర్ణయాలను అడ్డుకోవడం సరికాదు**

**అమరావతి-ప్రజాపాలన:**శాసన మండలి వద్దంటూ అప్పట్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రసంగించిన వీడియోను ఈ రోజు అసెంబ్లీలో ఏపీ ప్రభుత్వం ప్రదర్శించింది. వైఎస్సార్ హయాంలో శాసన మండలిని ఏర్పాటు చేస్తూ 2004, జులై8న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దాన్ని వ్యతిరేకించారు. మండలి వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి లాభాలూ లేవని ఆయన చెప్పారు.

ఇందుకు సంబంధించిన వీడియోను ప్రదర్శించిన అనంతరం మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ... ప్రతి విషయంలోనూ ప్రభుత్వానికి చంద్రబాబు అడ్డుతగులుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ తీసుకుంటోన్న నిర్ణయాలను అడ్డుకోవడం సరికాదని చెప్పారు. చంద్రబాబు రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా టీడీపీ నేతలు ప్రవర్తిస్తున్నారని ఆయన చెప్పారు. జగన్ ఆశయాలను చంద్రబాబు, లోకేశ్ అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడడం చంద్రబాబుకు అలవాటు లేదని అన్నారు.

# 2024 నాటికి రైల్వే మొత్తాన్ని విద్యుదీకరిస్తాం: పీయూష్ గోయెల్

**ఢిల్లీ-ప్రజాపాలన:**వచ్చే నాలుగేళ్లలో భారతీయ రైల్వేన పూర్తిగా విద్యుదీకరిస్తామని కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్ అన్నారు. అప్పటి వరకు ప్రపంచంలోనే పూర్తిగా విద్యుదీకరించబడిన మొట్ట మొదటి రైల్వేగా భారత్ అవతరిస్తుందని ఆయన అన్నారు. ఇండియా-బ్రెజిల్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"భారత రైల్వే నెట్‌వర్క్‌ను 100 శాతం విద్యుదీకరిస్తాం. 2024 వరకు ఈ పని పూర్తి చేస్తాం. మరో నాలుగేళ్ల తర్వాత భారత రైల్వేలోని రైళ్లన్నీ విద్యుత్ ఆధారంగానే నడుస్తాయి. ఇలా పూర్తి స్థాయిలో విద్యుదీకరించిన రైల్వేగా ప్రపంచ దేశాల్లో భారత్ సగర్వంగా నిలబడుతుంది. దీనికోసం క్లీన్ ఎనర్జీని ఉపయోగిస్తాం" అని పీయుష్ గోయెల్ అన్నారు.

ఇక బ్రెజిల్‌తో భారత్‌కు ఉన్న అనుబంధం గురించి పీయూష్ గోయెల్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నాయని, బ్రెజిల్‌తో స్నేహాన్ని తాము ప్రేమిస్తామని అన్నారు.

### తెలంగాణలో నూతన సచివాలయం డిజైన్లకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్


**హైదరాబాద్-ప్రజాపాలన:**తెలంగాణలో నూతన సచివాలయం డిజైన్ల ప్రణాళికకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై సోమవారం విచారణ జరిగింది. సచివాలయం నిర్మాణానికి సంబంధించిన డిజైన్లు, ప్లాన్, బడ్జెట్‌పై తుది నిర్ణయం తీసుకోవచ్చునని హైకోర్టు పేర్కొంది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఫిబ్రవరి 12వతేదీ లోపు హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వానికి అదేశిస్తూ.. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది,

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి అరెస్టు

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం**

**ఇరు పార్టీల కౌన్సిలర్లు చొక్కాలు పట్టుకుని దాడి**

**కేసీఆర్‌పై మండిపడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



తెలంగాణలోని మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. చౌటుప్పల్ మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోన్న నేపథ్యంలో సీపీఎం కార్యకర్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇక్కడ టీఆర్ఎస్, సీపీఎం మధ్య పొత్తు కుదిరినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో వారిని ఆయన అడ్డుకున్నారు. అలాగే, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుని, ఇరు పార్టీల కౌన్సిలర్లు చొక్కాలు పట్టుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డి ప్రమాణ పత్రాలను చించేశారు. దీంతో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. పోలీసులపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారు. దీంతో లాఠీచార్జ్ జరిగింది.

# మేనమామ కోరిక తీర్చరూ..!

## స్వచ్ఛబడి నిధికి విరాళాలు ప్రకటించిన దాతలు

| | |
|---|---|
| 11.సత్తిబాబు, మండపేట తూ.గో.జి. | రూ.1,000/- |
| 12.మహేశ్,బాపట్ల | రూ.1,000/- |
| 13.లక్ష్మీ, మండపేట,తూ.గో.జి. | రూ.1,000/- |
| 14.సుబ్రహ్మణ్య, హైదరాబాద్ | రూ.1,000/- |
| 15.ఆనందరాజ్,గుంటూరు జిల్లా | రూ.1,000/- |
| 16.వెంకటేశ్వర్లు,గుంటూరు జిల్లా | రూ.1,000/- |
| 17,వంశీ, గుంటూరు జిల్లా | రూ.1,000/- |
| 18.నవీన,చెరుకుపల్లి,గుంటూరు జిల్లా. | రూ.1,000/- |
| 19, హర్ష, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా. | రూ.1,000/- |
| 20.రాంబాబు చెరుకుపల్లి, గుంటూరు జిల్లా. | రూ.1,000/- |
| 21.గురజాల శ్రీనివాసరావు,టీచర్,బాపట్ల | రూ.1,000/- |
| 22.అమిరిశెట్టి రమాదేవి, టీచర్, చేబ్రోలు | రూ.1,000/- |
| 23.ఎన్. కైలాసపతి, ఆంధ్ర వర్సిటీ, విశాఖ | రూ.1,000/- |

దాతలు సంప్రదించాల్సిన నంబర్లు:
040-23323474,040-23323479
మొబైల్: 7036355544

### కరోనా వైరస్, ఇరాక్ లో దాడులతో డీలా పడిన భారత స్టాక్ మార్కెట్

డౌన్ ట్రెండ్ లో భారత సూచీలు

నేటి ట్రేడింగ్ లో ఆరంభం నుంచే నష్టాలు

మహీంద్రా అండ్ మహీంద్రా, సిప్లా షేర్లకు లాభాలు

నష్టాలు తప్పించుకోలేకపోయిన టాటా స్టీల్, జేఎస్ డబ్ల్యూ స్టీల్

**ముంబై-ప్రజాపాలన:**చైనాను కుదిపేస్తూ, క్రమంగా ఇతర దేశాలకు విస్తరిస్తున్న కరోనా వైరస్ ఓవైపు, ఇరాక్ లో అమెరికా ఎంబసీపై దాడులు మరోవైపు భారత స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ట్రేడింగ్ ఆరంభం నుంచే సూచీలు డౌన్ ట్రెండ్ లో పయనించాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, సిప్లా, అల్ట్రాటెక్ సిమెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు ఆశాజనకంగా ట్రేడయ్యాయి. అదే సమయంలో, జేఎస్ డబ్ల్యూ స్టీల్, వేదాంత, టాటా స్టీల్, హిండాల్కో షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇక, బీఎస్ఈ సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసేసరికి 458 పాయింట్ల నష్టంతో 41,155 వద్ద క్లోజయింది. నిఫ్టీ కూడా నష్టాలను తప్పించుకోలేకపోయింది. 129 పాయింట్ల నష్టంతో 12,119 వద్ద స్థిరపడింది.

### తన కుమారుడి పెళ్లికి రావాల్సిందిగా సీఎం జగన్ ను ఆహ్వానించిన సీఎం రమేశ్!

**అమరావతి-ప్రజాపాలన:**బీజేపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ కుటుంబంలో పెళ్లి సందడి నెలకొంది. సీఎం రమేశ్ తనయుడు రిత్విక్ వివాహం ప్రముఖ పారిశ్రామికవేత్త తాళ్లూరి రాజా కుమార్తె పూజతో ఫిబ్రవరి 7న జరగనుంది. ఇటీవలే దుబాయ్ లో వీరి నిశ్చితార్థం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో కొన్నిరోజుల నుంచి సీఎం రమేశ్ ప్రముఖులకు శుభలేఖలు అందిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన ఏపీ సీఎం వైఎస్ జగన్ ను కలిశారు. తన కుమారుడు రిత్విక్ పెళ్లికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. సీఎం రమేశ్ ఆహ్వానానికి జగన్ నుంచి సానుకూల స్పందన వ్యక్తమైనట్టు తెలుస్తోంది. అటు, టీడీపీ అధినేత చంద్రబాబును కూడా సీఎం రమేశ్ ఈ పెళ్లికి ఆహ్వానించనున్నారు.

### హోదా సాధించే దమ్ము లేక మండలి రద్దు ప్రతిపాదన తీసుకువచ్చారు: సీపీఐ

**రాష్ట్ర పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిగా మారిందన్న రామక ృష్ణ**

**అభివ ృద్ధికి మండలి అడ్డంకిగా మారిందనడం సరికాదని వ్యాఖ్యలు**

**ఏపీ పరిపాలన చూసి ఇతర రాష్ట్రాలు నవ్వుకుంటున్నాయని విమర్శలు**

**అమరావతి-ప్రజాపాలన:**రాష్ట్ర ప్రస్తుత పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిగా మారిందని సీపీఐ ఏపీ కార్యదర్శి రామక ృష్ణ పేర్కొన్నారు. విభజన హామీల అమలుకు మండలి అడ్డొచ్చిందా? అంటూ ప్రశ్నించారు. అభివ ృద్ధికి మండలి అడ్డంకిగా మారిందని సీఎం చెప్పడం సరికాదని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధించే దమ్ములేక సీఎం జగన్ మండలి రద్దు నిర్ణయం తీసుకున్నారని మండిపడ్డారు. ఏపీలో ప్రభుత్వ పాలన చూసి ఇతర రాష్ట్రాల వాళ్లు నవ్వుకుంటున్నారని విమర్శించారు. చివరికి సీఎం సైతం బయటికి రాలేని పరిస్థితి కనిపిస్తోందని రామక ృష్ణ పేర్కొన్నారు.

# మంగళగిరిలో 'జనసేన' నేతల సమావేశం

**అమరావతి-ప్రజాపాలన:**గుంటూరు జిల్లా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో తమ నేతలతో 'జనసేన' అధినేత పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో విజయవాడకు చెందిన 'జనసేన' నేతలు పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చిస్తున్నట్టు సమాచారం.

కాగా గతంలో సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై నిర్మాత బండ్ల గణేశ్ ఎంతగా పొగడ్తల వర్షం కురిపించేవారో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అయితే, ఆయన గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ క్రమంలో జనసేనలో చేరకుండా కాంగ్రెస్‌లో ఎందుకు చేరాడని విమర్శలు కూడా వచ్చాయి. ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో మళ్లీ రాజకీయాల జోలికి వెళ్లనని ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా, ఆయన చేసిన ట్వీట్లు చర్చకు దారి తీస్తున్నాయి.

www.readwhere.com

# శాసనమండలిని తండ్రి తెస్తే.. కొడుకు రద్దు చేస్తున్నారు: ఎమ్మెల్సీ మాధవ్

**అమరావతి–ప్రజాపాలన:** ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి రద్దు తీర్మానం ప్రవేశపెట్టడంపై అటు టీడీపీ, ఇటు బీజేపీ పార్టీల నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తండ్రి శాసనమండలిని ఏర్పాటుచేస్తే.. కుమారుడు జగన్ దాన్ని రద్దు చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ వ్యాఖ్యానించారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన మండలిని తనయుడు జగన్ రద్దు చేయడం దురదృష్టకరమన్నారు. శాసన మండలి రద్దు విషయంలో.. వైసీపీ, టీడీపీ పార్టీలు దోషులేనని ఆయన వ్యాఖ్యానించారు. రద్దు విషయంలో కేంద్రం జోక్యం చేసుకునే అవకాశం లేదన్నారు. మండలి రద్దుకు కొంచెం సమయం పట్టచ్చన్నారు. దీనిపై న్యాయపోరాటం చేసే అవకాశముందని, రాష్ట్రపతి ఆర్డర్ వచ్చే వరకూ మండలి కొనసాగుతుందని అన్నారు.

# శాసనమండలి రద్దు వల్ల వైసీపీకే నష్టం: కేఈ ప్రభాకర్

**అమరావతి–ప్రజాపాలన:** శాసనమండలి రద్దు వల్ల వైసీపీకే నష్టమని కేఈ ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీ శాసనమండలి రద్దుపై స్పందించిన ఆయన మాట్లాడుతూ మండలి రద్దుపై న్యాయపోరాటం చేస్తామన్నారు. ఏపీలో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం స్పందిస్తుందని కేఈ ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బాలికను వేధించిన యువకులపై పోక్సో కేసు

**గద్వాల–ప్రజాపాలన:** గద్వాల మునిసిపాలిటీ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలికను వేధించిన వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం బాలిక గ్రామానికి వె ళుతుండగా మోహన్, శేఖర్, దిలీప్ అనే యువకులు ఆమెను వేధించారు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# మోడల్‌స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**హైదరాబాద్–ప్రజాపాలన:** తెలంగాణలోని మోడల్‌స్కూళ్లలో 2020–21 విద్యాసంవత్సరానికిగాను ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈమేరకు మోడల్‌స్కూళ్లలో 6వ తరగతితోపాటు, 7 నుంచి 10వ తరగతుల్లో ఖాళీలను భర్తీచేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తూ స్కూల్‌ఎడ్యుకేషన్ కమిషనర్ ప్రకటన జారీ చేసింది. 6వ తరగతిలో ప్రవేశానికి, 7 నుంచి 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్లభర్తీకి ఏప్రిల్ 12న పరీక్ష నిర్వహించనున్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది.

అలాగే 7 నుంచి 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలు అన్నిజిల్లాల్లో జిల్లాహెడ్‌క్వార్టర్స్‌లో జరుగుతాయి. అడ్మిషన్లకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఈనెల 28న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 6వ తరగతికి సంబంధించి ఫిబ్రవరి 3 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌పేమెంట్ చేయాల్సి ఉంటుంది. అలాగే 7 నుంచి 10 తరగతికి ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మార్చి2వ తేదీ వరకు ఆన్‌లైన్‌పేమెంట్ స్వీకరిస్తారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 12న పరీక్ష నిర్వహిస్తారు.

# భూప్రకంపనలతో భీతిల్లుతున్న ప్రజలు

**కృష్ణానది పరివాహక ప్రాంతంలోనే పదుల సంఖ్యలో ప్రకంపనలు**

**కంచికచర్ల–ప్రజాపాలన :** కృష్ణానది పరివాహక ప్రాంతంలో తరుచుగా భూ ప్రకంపనలు వస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పులిచింతల ప్రాజెక్టు సమీప గ్రామాల్లో ఈ రెండు నెలల కాలంలో పదుల సంఖ్యలో భూప్రకంపనలు వచ్చాయి. జగ్గయ్యపేట మండలం ముక్త్యాలకు ఎగువన గుంటూరు జిల్లా, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మధ్య పులిచింతల ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 45 టీఎంసీలు. ఈ ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రకంపనలు వస్తున్నాయి. ప్రాజెక్టు పరిసరాలు గట్టు ప్రాంతం ఎక్కువ. సమీప ప్రాంతాల్లోని భూమిలో సున్నపు రాయి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. పలు సిమెంట్ కార్మాగారాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ ప్రాజెక్టు సమీప గ్రామాల్లో భూప్రకంపనలు వస్తున్నాయి. చింతలపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఈ రెండు నెలల కాలంలోనే చాలా సార్లు ప్రకంపనలు వచ్చాయి. ఈ విషయం అక్కడి పాలనా యంత్రాంగం దృష్టికి కూడా వెళ్లింది. భూగర్భంలో ఉన్న సున్నపురాయి వల్లనే తరుచుగా ప్రకంపనలు వస్తున్నాయన్న ప్రచారం సాగుతుంది. కృష్ణానది పరివాహక ప్రాంతంలోనే ఎక్కువగా భూ ప్రకంపనలు వస్తున్నాయి. జగ్గయ్యపేట ప్రాంతంలో భూగర్భంలో ఉన్న సున్నపు రాయిని సిమెంట్ కార్మాగారాలు భారీగా వెలికితీస్తున్నాయి. ఈ క్వారీలతో పాటుగా గ్రానెట్, కంకర క్వారీలు కూడా ఉన్నాయి. ఇక నదిలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. యంత్రాలతో నదీ గర్భాన్ని కొల్లగొడుతున్నారు. వాల్టా చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వుతున్నారు. కంచికచర్ల మండలం పరిటాల, ఇబ్రహీంపట్నం మండలం దొనబండ ప్రాంతాల్లో రాతి క్వారీలు ఉన్నాయి. ఇక్కడ జరిగే బ్లాస్టింగ్ ఒక్కోసారి భూ ప్రకంపనలను తలపిస్తాయి.

శనివారం అర్ధరాత్రి జిల్లాలో జగ్గయ్యపేట, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు, పెనుగంచిప్రోలు, గుంటూరు జిల్లా అచ్చంపేట, బెల్లంకొండ, పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో భూప్రకంపనలు వచ్చాయని ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారులు నివేదించారు. భూకంపం రిక్టర్ స్కేల్‌పై 4.7గా నమోదైందని అధికారులు పేర్కొన్నారు.

# భావితరాలకు చరిత్రను అందించేందుకే టీవీఛానల్



**బాపట్ల ప్రజాపాలన:** బాపట్ల సమగ్ర యోగశిక్షణ కేంద్రం నందు అంబేద్కర్ టివి ఛానెల్ అవగాహన సదస్సు, యోగ గురువు శ్రీమతి డి.శైలజ అధ్యక్షతన జరిగినది. తల్లిదండ్రులు మనకు జన్మ ఇస్తే అంబేద్కర్, పూలే లు మన జీవితాలను గొప్పగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని ఇచ్చారని అంబేద్కర్ టివి ఛానెల్ డైరెక్టర్ గురజాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ టివి ఛానెల్ డైరెక్టరు శ్రీ గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం మన పూర్వికులు, మూల పురుషులు, తాత ముత్తాతల చరిత్రను రాసుకోక పోవడం వల్ల, తెలుసుకోక పోవడం వల్ల సావిత్రి బాయి పూలే, జిలకరీబాయి, భీమా కోరేగాం, షేక్ ఫాతిమా ల చరిత్ర ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగిందని చెప్పారు. అయితే అలాంటి పరిస్థితి భావి తరాలకు తలెత్తకుండా ఇకమీదటనైనా మన తల్లిదండ్రుల తాత ముత్తాతల చరిత్రలు మనం మన తర్వాత తరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ టివి ఛైర్మన్ కటికల శివభాగ్యారావు ఎంతో ఔన్నత్యంతో ఆలోచన చేసి ఈ కార్యక్రమానికి స్వీకారం చుట్టారని వివరించారు. మరొక డైరెక్టర్ శ్రీమతి అమిరిశెట్టి రమాదేవి మాట్లాడుతూ మనం ఎన్నో కష్టాలు పడి ఈ స్థానానికి రావడానికి కారణమైన మన తల్లిదండ్రుల తాతముత్తాతల చరిత్రను వారి మీద ఉన్న ప్రేమను కృతజ్ఞత భావంతో వారి చరిత్రను ప్రపంచానికి చాటే ఒక చక్కటి అవకాశాన్ని అంబేద్కర్ టివి ఛానెల్ ఇస్తోందని తెలిపారు. అంబేద్కర్ టీవీ లో రూ . ఒక లక్ష నుండి 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన మద్దతు దారుల తల్లిదండ్రులను, సంరక్షకుల ,వారి ఫోటోలతో కూడిన 2 రకాల ఆర్థిక సంవత్సర అంబేద్కర్ క్యాలెండర్ లను సంస్థ తీసుకువస్తుందని చెప్పారు. ఇందులో మొత్తం ఐదు కేటగిరీల క్యాలండర్ లు ఉన్నాయని...అవి1. రోల్ మోడల్స్ క్యాలెండర్ ( తమ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేసిన జీవించి ఉన్న తల్లిదండ్రులు/ సంరక్షకుల ఫోటోలతో ముద్రించడం జరుగుతుంది.) 2. స్టార్స్ క్యాలెండర్ ( వారి వారి పిల్లలు సంతోషంగా జీవించడానికి వారిని ప్రయోజకులుగా చేయడానికి తమ జీవితాలను త్యాగం చేసిన తల్లిదండ్రుల / సంరక్షకుల ఫోటోలతో కూడినది.) అలాగే 3. ఆయా కుటుంబాల తల్లిదండ్రుల ఫోటో ను సంబంధిత క్యాలెండర్ లో ముద్రణ, 4. ఆయా కుటుంబం స్టోరీ వివరాలను ప్రజాపాలన దిన పత్రికలో ప్రచురించడం, 5. ఆయా కుటుంబం స్టోరీ వివరాలను టీవీ ఛానల్ లో ప్రసారం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మనం అంబేద్కర్ టివి కొరకు పెట్టిన పెట్టుబడికి గ్యారంటీని 6 సంవత్సరాలకు రెండింతలు సొమ్మును ఏక మొత్తం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు జి. శ్రీనివాసరావు, డైరెక్టర్: 9441503772 లను సంప్రదించవచ్చాన్నారు.

# దుండిగల్‌లో గెలిచిన అభ్యర్థుల ప్రమాణస్వీకారోత్సవం

**కుత్బుల్లాపూర్ ( ప్రజాపాలన )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ సమావేశ మందిరంలోని గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థిలతో ప్రమాణ స్వీకారం చేసిన డిఆర్‌డి ఏ జ్యోతి . దుండిగల్ మున్సిపల్ చర్మన్ సుంకరి కృష్ణవేణి నియమితుల అయ్యారు వైస్ చైర్మన్ గా పద్మారావు నియమితులయ్యారు కొంపల్లి మున్సిపల్ చైర్మన్ గా సన్నాశ్రీశైలం యాదవ్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేయర్ గా కొలను నీలా గోపాల్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా శని గల ధనరాజ్ యాదవ్ లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి పాటుపడుతూ ఆయా ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామ అధిష్టానం ఇంత నమ్మకంతో మాపై ఇంత బరువుబాథ్యతలు ఉంచినందుకు గ్వరవ ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్‌కు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు ఎమ్మెల్యే కే. పి. వివేకానంద్. మనసుపూర్తిగా ధన్యవాదములు తెలియచేస్తున్నా మని అన్నారు.





## చంద్రబాబుతో ముగిసిన సీపీఐ నేతల భేటీ

**అమరావతి–ప్రజాపాలన:** టీడీపీ అధినేత చంద్రబాబుతో సీపీఐ నేతల భేటీ ముగిసింది. సమావేశ ముగిసిన తర్వాత సీపీఐ నేత రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. అమరావతిపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.



## బాల్యం నుండే పుస్తక పఠనంతో

# చిన్నారులలో చురుకుదనం

**ఏపి గవర్నర్ బిస్వ భూషణ్ హరిచందన్**

**విజయవాడ–ప్రజాపాలన:** బాల్యం నుండే మంచి అలవాట్లు ప్రారంభం కావాలని, పుస్తక పఠనం కూడా వాటిలో ఒకటని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వ భూషణ్ హరిచందన్ అన్నారు. పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని, చిన్నారుల విద్యార్జనకు ఇది పరోక్షంగా సహాయపడుతుందనన్నారు. విజయవాడ రాజ్ భవన్ లో సోమవారం ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ "బాలా సాహితి సూచి" పేరిట రూపొందించిన పిల్లల పుస్తకాల సమాచార దర్శినిని గవర్నర్ ఆవిష్కరించారు. 1963 నుండి 2019 వరకు తెలుగులో విడుదల అయిన 6150 పిల్లల పుస్తకాలకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని ఇందులో పొందుపరిచారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిస్వ భూషణ్ హరిచందన్ మాట్లాడుతూ పిల్లలను పుస్తక పఠనానికి అలవాటు చేయటం అత్యావశ్యకమని, అది వారిని మరింత తెలివైన వారిగా తీర్చిదిద్దుతుందన్నారు.

పుస్తకపఠనం చిన్నారులను పరిశోధనాత్మకులుగా తయారు చేయటమే కాక, వారిని ఆలోచనపరులుగా మారుస్తుందని గవర్నర్ అన్నారు. 1929 లో శ్రీ కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు ప్రచురించిన మొట్టమొదటి గ్రంథ పట్టికతో తెలుగులో గ్రంథ పట్టికలను ప్రచురించిన చరిత్రను ప్రారంభమైందని భావించవచ్చని గవర్నర్ అన్నారు. పుస్తకానికి అవసరమైన సమాచార సేకరణ, కూర్పును అందించిన డాక్టర్ రవి శారదతో పాటు ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ సభ్యులను బిశ్వ భూషణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, శాసన సభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షమే నిలుస్తాం

**హైదరాబాద్–ప్రజాపాలన:** "కళ కళ కోసం కాదు, సమాజ హితం కోసం" అన్నారు మహాకవి శ్రీశ్రీ. అక్షరాలా ఆ మహాకవి మాటల స్ఫూర్తితో తెలుగునాట ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక "రాజ్యాంగం – పౌరసత్వ హక్కులు" అంశంపై సదస్సును ఆదివారం నిర్వహించింది. సమాజంలో నెలకొన్న సంక్షిష్టతలను తొలగించేందుకు ఆ సదస్సు ఒక వేదికగా నిలిచింది. మేధావులు, పౌరసంఘం ప్రతినిధులు, హక్కుల కార్యకర్తలు, సామాజికవేత్తలు, థర్డ్‌జెండర్ యాక్టివిస్టులు తదితరులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చారు. భిన్న దృక్పథాలు, విభిన్న అభిప్రాయాల మధ్య విద్వేషం కాదు, ప్రజాస్వామిక విలువలతో కూడిన సంభాషణ అవసరమనే సందేశాన్ని అందించింది. ఓ వ్యక్తి విమర్శలో శృతిమించినా, వ్యక్తిగత దూషణకు దిగినా... నిర్వాహకులు మాత్రం ఆయన పట్ల సామరస్యంతో మెలగడం, స్నేహపూర్వకంగా భోజనానికి ఆహ్వానించడం... నేటి సమాజానికి అత్యవసరమైన ఒక స్ఫూర్తి పాఠం.

ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ఒకరోజంతా జరిగిన సదస్సులో "పౌరసత్వ హక్కులు– అవగాహన" అంశంపై భండారు విజయ అధ్యక్షతన కనీజ్ ఫాతిమా, హెచ్‌సీయూ విద్యార్థి నాయకుడు శ్రీచరణ్, సినీ విమర్శకుడు కత్తి మహేశ్, డైలాగ్ నిర్వాహకురాలు స్వేచ్ఛాజ్యోతి, ట్రాన్స్‌జెండర్ యాక్టివిస్టు రచన ముద్రబోయిన, వైజయంతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం "పౌరసత్వ అర్హతలు – వివక్ష" అంశంపై రచయిత్రి తిరునగరి దేవకీదేవి అధ్యక్షతన ఆచార్య పద్మజా షా, కావ్య నరుకుర్తి, భూమిక నిర్వాహకురాలు కొండవీటి సత్యవతి, రమ, సామాజిక విశ్లేషకురాలు ఉషా సీతాలక్ష్మి, ఆచార్య పద్మజా షా తదితరులు మాట్లాడారు. "పౌరసత్వ హక్కుల అమలులో సాఫల్య వైఫల్యాలు", "పౌరసత్వ హక్కులు – వర్తమాన సంక్షోభాలు" అంశాలపై రచయిత్రి నల్లూరి రుక్మిణి, స్త్రీల హక్కుల ఉద్యమకారిణి అంకురం సుమిత్ర, సజయ, హక్కుల సంఘం నేత జీవన్‌కుమార్, కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత పసునూరి రవీందర్, రచయిత్రి మానస ఎండ్లూరి, లతీఫ్ మొహమ్మద్ ఖాన్, పీఓడబ్ల్యూ సంధ్య, చందు తులసి తదితరులు సంభాషించారు. సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కాత్యాయినీ విద్మహే అధ్యక్షతన జరిగిన సదస్సు ముగింపు సభలో ప్రముఖ కవి వాహెద్, షెహనాజ్ ఇజాజ్, ఎస్ కాత్యాయినీ, సీనియర్ జర్నలిస్టు సతీశ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

**సీఏఏ, ఎన్‌ఆర్సీతో ట్రాన్స్‌జెండర్ల పౌరసత్వం ప్రశ్నార్థకం**

2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ఐదు లక్షల మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. సీఏఏ, ఎన్‌ఆర్సీ, ఎన్‌ఆర్పీ లలో ట్రాన్స్‌జెండర్స్‌ను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు. వాళ్లందరినీ అనర్హులుగా గుర్తిస్తారా? అనేది మా ప్రశ్న. నాజీ పరిపాలనలో హిట్లర్ స్వలింగ సంపర్కులందరినీ ఊచకోత కోయించాడు. అందుకు కారణం ఆయన దృష్టిలో వారంతా అసహజమైన వ్యక్తులు కనుక. ప్రస్తుత దేశ పరిస్థితులు చూస్తుంటే, మళ్లీ నాజీలనాటి పరిస్థితులు పునరావృతమవుతాయనే భయం కలుగుతోంది. వైద్యుల ధ్రువీకరణ ద్వారా మాత్రమే ట్రాన్స్‌జెండర్లను గుర్తిస్తామనే నిబంధనను తీసుకొచ్చారు. అసలు పరీక్షించేందుకు వైద్యులకు ఎంతవరకు అవగాహన ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2010లోనే థర్డ్‌జెండర్ అనేది ఒక వ్యాధికాదు, మానసిక సంబంధిత సమస్య అసలే కాదు అనితేల్చింది. అసోంలో ఎన్‌ఆర్సీ అమలువల్ల రెండు వేలమంది ట్రాన్స్‌జెండర్ల పౌరసత్వం ప్రశ్నార్థకంగా మారింది. వాళ్ల పేర్లను రికార్డుల నుంచి తొలగించారు. సీఏఏకు వ్యతిరేకంగా ఒక సుదీర్ఘ ఉద్యమం రావాల్సిన అవసరం ఉంది.

**రచన ముద్రబోయిన, ట్రాన్స్‌జెండర్ యాక్టివిస్టు**

**రచయితలూ.. మౌనం వీడాలి**

మత ప్రాతిపదికన చేసే ఏ విభజన అయినా అప్రజాస్వామికం. అలాంటి చర్యలను ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక తీవ్రంతా వ్యతిరేకిస్తుంది. ప్రస్తుతం రాజ్యాంగంపై చర్చ జరగాల్సిన అత్యవసర స్థితి ఉన్న నేపథ్యంలో మేం ఈ సదస్సును నిర్వహించాం. పౌరసత్వంపై చర్చ జరగాలనేది మా సదస్సు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి. రాజకీయ లెక్కలప్రకారం మాత్రమే సీఏఏ, ఎన్‌ఆర్సీ, ఎన్‌ఆర్‌పీలను కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థిస్తున్నాయి. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహిస్తున్నాయి. ఇంకొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అలాంటి వారి వ్యాఖ్యలు నమ్మశక్యం మాత్రం కాదు. కనుక ప్రజలే ఆలోచించాలి. ఇది కేవలం ముస్లింల సమస్య కాదు, మనందరి సమస్య. పౌరసత్వానికి సంబంధించి రాజ్యాంగంలో ఒక స్పష్టత ఉంది. దానిపై అధ్యయనం, చర్చ, సంభాషణను కొనసాగించడమే మా సదస్సు లక్ష్యం. రచయితలు మౌనం వీడాలి. నిర్భయంగా ప్రజల పక్షాన గొంతుకగా నిలిచేందుకు ముందుకు రావాలి. **కేఎన్ మల్లీశ్వరి, జాతీయ కార్యదర్శి,**

ప్రజాపాలన

ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక

బహుజనులను పత్రికాధిపతులను చేయాలన్నదే మా ఆకాంక్ష

తెలుగు మీడియాలో మీ అభిప్రాయాలను స్వతంత్రంగా వెలుబుచ్చడమే కాకుండా ప్రకటనల సేకరణ ద్వారా వందకు వంద శాతం ఆదాయాన్ని పొందడం కోసమే 'ప్రజాపాలన' వినూత్న యత్నం చేస్తోంది. అలాగే కేలండర్ ద్వారా ఆదాయం కూడా వందకు వందశాతాన్ని సొంతం చేసుకోవచ్చు.

దీనికి దళిత బహుజనులు చేయాల్సింది.. ముందు 'ప్రజాపాలన' భాగస్వామ్యంలో మీరూ చేరడమే. మీమీ ప్రాంతాల్లో ఫ్రాంచీజ్ హెూల్డర్‌గా చేరి సంవత్సరానికి 4 నుండి 6 లక్షల రూపాయల వరకూ ఆదాయాన్ని ఆర్జించవచ్చు.

మీరు ఫ్రాంచీజ్ హెూల్డర్‌గా చేరాలంటే సంవత్సరానికి లక్ష రూపాయల చొప్పున సంస్థకు ఇవ్వాల్సి ఉంటుంది. యజమానులకు మేమిచ్చేది ఏమిటంటే ప్రతిరోజు 10 కాపీల చొప్పున 365రోజులు క్రమం తప్పకుండా ప్రజాపాలన దినపత్రికను అందుకోవచ్చు. మీమీ ప్రాంతాల్లో మీరు మీడియా ప్రతినిధిగా, ఫ్రాంచీజ్ హెూల్డర్‌గా తదిగన గౌరవాన్ని అందుకోవచ్చు.

బహుజనులకు ఇదే మా ఆహ్వానం

బహుజనులను పత్రికాధిపతులుగా చూడాలన్నదే మా ఆశయం

బహుజన మీడియాలో మీ స్వరాన్ని బలంగా వినిపించాలన్నదే మా ధ్యేయం

మన సమస్యల్ని పరిష్కరించుకుంటూ..మన కష్టాలను తీర్చుకుంటూ నలుగురికి ఉపయోగపడుతూ,బహుజనుల హక్కులను కాపాడేందుకే మన బహుజన మీడియాలో చేరిపోదాం.. నలుగురిని చేర్పిద్దాం. నాలుగు చెరుగులా బహుజన మీడియాను విస్తరిస్తాం.

సంప్రదించండి: మార్కెటింగ్ మేనేజర్: 99487 25373

www.readwhere.com

ప్రజాపాలన

**సంపాదకీయం** మంగళవారం 28 జనవరి,2020

## పసితనంపై పైశాచికత్వం


నేటి బాలలే రేపటి పౌరులు. వేరే మాటల్లో, వారే దేశ భావి నిర్ణేతలు. జాతి సంపదగా సంరక్షించుకోవాల్సిన పసివారిని వేధించి హింసించే క్రౌర్యం ఇండియాలో పెచ్చరిల్లుతోందంటూ యునిసెఫ్-'ప్రయాస్' అధ్యయనం వెల్లడించిన వివరాలు పదేళ్లక్రితం గగ్గోలు పుట్టించాయి. 53 శాతం పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నది అప్పట్లో ఆ సంయుక్త సర్వే చెప్పిన లెక్క. దశాబ్దం తరవాతా బాలభారతానికి వేధింపుల చెర వీడలేదన్న కఠోర యథార్థాన్ని 'ప్రథమ్' తాజా అధ్యయన నివేదికాంశాలు కళ్లకు కడుతున్నాయి. భారత్‌లోని పలు నగరాల్లో బాలల భద్రతపై చిన్నారుల అభిప్రాయాల క్రోడీకరణ- ఏడు నుంచి పదేళ్ల లోపువారూ వేధింపుల బారిన పడుతున్నట్లు తెలియజెబుతోంది. పాఠశాలకు వెళ్ళి వచ్చే మార్గంలో, విద్యాలయ ప్రాంగణాల్లో సూటిపోటి మాటలు, వెకిలి చేష్టలకు లేత మనసులెన్నో విలవిల్లాడుతున్నాయంటున్న 'ప్రథమ్' నివేదిక మరో కీలక పార్శ్వాన్నీ ఆవిష్కరించింది. బస్తీల్లో తాగుడుకు బానిసలైనవారిని చూసి 70 శాతానికిపైగా పిల్లలు భయభ్రాంతులవుతున్నారన్నది తీవ్రంగా కలచివేసే వాస్తవం. పోలీసులు లంచాలు మేస్తారని, సక్రమంగా విధులు నిర్వర్తించరని, వేధింపుల బాధితులకు వారినుంచి దక్కే రక్షణ అంతంత మాత్రమేనని అత్యధికులు తలపోస్తుండటం- అవ్యవస్థకు నిలువుటద్దం. నాలుగైదు నిమిషాలకో పసికందుపై ఘోరం నమోదవుతున్నట్లు నేరగణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి. తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులనేముంది- సన్నిహితులు, కుటుంబ సభ్యులనుంచీ లేతమొగ్గలకు రక్షణ, భరోసా కొరవడుతున్నట్లు కేంద్ర సర్కారు నిర్వహింపజేసిన జాతీయ నమూనా సేకరణ నివేదికే స్పష్టీకరించింది. వెరసి, ఇది పసితనంపై పైశాచికత్వం. ఒక్కముక్కలో, అభద్ర బాలభారతం!

దేశవ్యాప్తంగా ర్యాగింగ్‌ను సర్వోన్నత న్యాయస్థానం పదహారేళ్ల క్రితమే నిషేధించింది. ర్యాగింగ్‌కు పాల్పడ్డవాళ్లపై క్రిమినల్ కేసుల నమోదుకు 2007లోనే పిలుపిచ్చింది. వాస్తవంలో పేరు, ప్రాంతం, సందర్భాలతో నిమిత్తం లేకుండా పాఠశాల స్థాయికీ వేధింపుల జాడ్యం విస్తరించి బాల్యాన్నే కుంగదీసేంతగా విజృంభిస్తోంది. ప్రాథమిక తరగతుల విద్యార్థులూ పోకిరి బెడదను తప్పించుకోలేని దుస్థితి, బాలల భద్రత ఎండమావేనని నిరూపిస్తోంది. లైంగిక దాడుల నుంచి పిల్లల్ని కాపాడేందుకంటూ 2012లో 'పోక్సో' పేరిట 'కఠిన చట్టం' తెచ్చారు. పిల్లలపై నేరాలూ ఘోరాల్లో మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళ లాంటివి పోటీపడుతున్నాయంటున్న బాలల హక్కుల పరిరక్షణ జాతీయ సంఘం గణాంకాలు- ఆ చట్టం ఆచరణలో చట్టుబండలైందనేందుకు రుజువులు. పిల్లలపై వేధింపులు, అఘాయిత్యాలు జోరందుకుంటున్నా శిక్షల రేటు మూడుశాతం లోపే కావడం నిశ్చేష్టపరుస్తోంది. కొందరు ఉపాధ్యాయుల అతి పోకడలు రచ్చకెక్కిన నేపథ్యంలో పాశవిక పాఠశాలలపై జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఇటీవల కొరడా ఝుళిపించింది. చిన్నారులపై శారీరక, మానసిక వేధింపుల్ని ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. ఎన్నో స్వచ్ఛంద సంస్థలూ బాధితులకు ఆసరాగా నిలుస్తామంటున్నా, ప్రభుత్వపరంగానూ 'భరోసా' కల్పిస్తామంటున్నా- నికరంగా సాయం దక్కుతున్నది వేళ్లపై లెక్కించగల సందర్భాల్లోనే. కేవలం 35 శాతం పిల్లలకే 'హెల్ప్‌లైన్' నంబర్లు తెలుసునంటున్న 'ప్రథమ్' అధ్యయనం- విస్తృత జనచేతన కార్యక్రమాల ఆవశ్యకతను ఉద్బోధిస్తోంది. బిహార్, మహారాష్ట్ర లాంటిచోట్ల ఉపాధ్యాయులే విద్యార్థినులపై అత్యాచారానికి తెగబడిన దుర్ఘటనలు, తెలుగు రాష్ట్రాల్లోనూ వేధింపుల ఉద్ధృతి- బాలల వికాసం, రక్షణలన్నవి ఎంతగా ఛిద్రమవుతున్నాయో తేటపరుస్తున్నాయి!

పిల్లలపై నేరాల రేటులో ఏకాయెకి 26 శాతం వృద్ధి నమోదైనట్లు జాతీయ నేర గణాంకాల సంస్థ చెబుతోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్‌ల లోనే ఏడాది వ్యవధిలో నమోదైన కేసులు 38 వేలకు మించిపోయాయి. వెలుగులోకి రాని ఉదంతాలెన్నో ఎవరికెరుక? బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, సిక్కిం, ఝార్ఖండ్, పశ్చిమ్ బంగ ప్రభృత రాష్ట్రాల్లో చిలవలు పలవలు వేసుకుపోతున్న పిల్లల అక్రమ రవాణా- బాల్యాన్ని కర్కశంగా చిదిమేయడంలో ముఖ్య ప్రతినాయక పాత్ర పోషిస్తోంది. పసిపిల్లల లైంగిక వేధింపులు, అక్రమ రవాణాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 11 నుంచి అక్టోబరు 16 దాకా 'భారత యాత్ర' తలపెట్టిన నోబెల్ పురస్కార గ్రహీత కైలాస్ సత్యార్థి- తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితి దారుణంగా ఉందంటున్నారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగా- పిల్లలతో నిత్యం మెలిగే ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్లు, ఆయాలు తదితరులందరికీ ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నది ఆయన సిఫార్సు. అంతర్జాల విప్లవం పుణ్యమా అని దేశంలోని 8-16 ఏళ్ల పిల్లల్లో అత్యధికులు సామాజిక ప్రసార మాధ్యమాలకు అలవాటు పడగా, వారిలో అయిదో వంతు బాలల్లో విపరీత ధోరణులు చోటుచేసుకుంటున్నాయన్న 'ఇంటెల్ సెక్యూరిటీ' అధ్యయనం మరింత ప్రమాదకర కోణాన్ని ఆవిష్కరించింది. మాదక ద్రవ్యాల వాడకం, బ్లూవేల్ తరహా ప్రకోపాలకు అక్కడే బీజాలు పడుతున్నాయి! నార్వే వంటి దేశాలు పిల్లలపై ఎటువంటి నేరాలకైనా కఠిన శిక్షలు అమలుపరుస్తున్నాయి. అమెరికా, ఇంగ్లాండ్ వంటివి కచ్చితమైన విధినిషేధాలతో బాలల సంరక్షణకు గొడుగు పడుతున్నాయి. స్వేచ్ఛ, రక్షణ, విశ్వాసంతో కూడిన బాల్యదశను పొందడం పిల్లల హక్కు. ఐరాస బాలల హక్కుల ప్రకటనపై మూడున్నర దశాబ్దాల నాడు సంతకం చేసిన భారత్ స్వీయబాధ్యతా నిర్వహణలో ఇక ఎంత మాత్రం అలసత్వం వహించకూడదు.

పిల్లలకు భద్రమైన బాల్యాన్ని ఇవ్వగలిగితేనే ఏ దేశానికైనా ఉజ్జ్వల భవిష్యత్తు!

## ఆకాశం..కవిత



ఊహల కందని ...
అనంత ఆశల పల్లకిని నేను,
కనుచూపుమేరలో కూడా...
అంచలు అందని శూన్యం నేను,

నవగ్రహాలు ప్రదక్షిణలు...
చేయుచుందును నాలో,
నక్షత్రాలు,పాలపుంతలు...
విహరించుచుందును నాలో,

పగలు కు రాజు భాస్కరుడు...
రాజ్యమేలును నింగిలో,
రాత్రి కి రాజు చందురుడు...
వెన్నెల పరుచును నింగిలో,



రక,రకాల పక్షి జాతులు...
విన్యాసాలుచేస్తుంటాయి నాలో
నల్లని,తెల్లని మేఘాలు ఎన్నో...
విహరిస్తుంటాయి నాలో,

చిన్న పాటి స్వాతి చినుకులు...
నా నుండి రాలిన క్షణమున,
ఏడు రంగుల ఇంద్రధనస్సు...
వారది కట్టును అంబుది లోన,

ఎన్నో రకాల ప్రయోగాలు...
విస్ఫోటనలుజరుగుతుంటాయి
విమానాలరాకపోకలు ...
రాకెట్లప్రయోగాలుజరుగుతుంటాయి,

నక్షత్రాల మిణుకు,మిణుకులు..
పాలపుంతల తెల్లని గుంపులు,
తోకచుక్కలు రాలిపోవుటాలు..
చుక్కలు కలిగిన ఎన్నో కథలు..

మబ్బులమాటున...
దాగుడుమూతలు ,
అంబుదిన పిండి వెన్నెల...
పరుచు జాబిల్లి వెలుగులు,

ఎన్నో వింతలు... సందడిచేయును...
నిషా రాత్రులందు...
“గగన “ తలమున,

శాస్త్రజ్ఞుల పరిజ్ఞానాన...
పరిశీలనలో...దుర్లభం...
చేరిన ప్రయోగాలుఎన్నో...
వింతలువింతలుచూపుమిన్ను,

ఎన్ని వింతలు,విశేషాలు...
జరుగుతుంటాయి నాలోన,
విస్ఫోటనలు,విద్వాంసులు...
ఎన్నో జరుగుతుంటాయినాలో,

అయినా ఆత్మస్థైర్యం....
కోల్పోకుండా..నిబ్బరంగా ఉంటాను,
నీలంగా,నిర్మలంగా..
ప్రశాంతంగా ఉంటాను నేను,.

రచన:యం. తారాసింగ్.

# దళిత మహిళలపై లైంగిక దాడులు

## ఆధునిక నాగరికతకు చెరపలేని పెనుమచ్చ

(VIOLENCE AGAINST WOMEN IS A BLACK SPOT IN MODERN CIVILIZATION)

అమ్మ తల్లి నాగరికత వారసులు, వెయ్యి ఏనుగుల బలం కలిగిన తాటకి సంతతికి, హిడింబి, శూర్పణక లాంటి ప్రతిఘటన పోరాటం చేయలేకపోయినా మహిళలకు, ఝల్కారీబాయి వారసులైన ఆధునిక భారతి సంతతికి జై భీమ్! జై మూలనివాసి!! జై భారత్!!!

దళిత మహిళలు కేవలం అంటరాని వారు మాత్రమే కాదు, కనీస ప్రాథమిక హక్కులు నిరాకరించబడిన వారు. కాని బ్రాహ్మణీయ సమాజంలో ఒక్క లైంగిక దాడిలో మాత్రం అంటరానితనాన్ని గురికాబడకుండ ఉండేవారు. వీరు చేసే పనులన్నీ (%అఎజూబతీవ షశీతీఎం%) అపరిశుభ్ర పనులు చేస్తూ ఉంటారు. రోడ్లు ఊడవడం, మరుగుదొడ్లు కడగడం, మురుగు ఎత్తివేయడం, చాలా మంది స్త్రీలు వ్యభిచారము, లైంగిక దాడికి గురికాబడడం. 2010 %చీజ=% సర్వే ప్రకారం ప్రతి 18 నిమిషాలకు ఒక దళిత మహిళా వ్యభిచార వృత్తిలోకి లాగబడుతున్నారు. దళిత స్త్రీలను గుడులలోకి రానివ్వరు, మంచినీళ్లు తెచ్చుకోనివ్వరు, విద్య పొందనివ్వరు, పాలనలోకి ప్రవేశించే అవకాశం లేదు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ ప్రకారం, ప్రతిరోజు నలుగురు దళిత స్త్రీలు లైంగిక దాడికి గురి అవుతున్నారు.

బీహార్, యుపి, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ఆధిపత్య కులాలు వాళ్ళు తమకు నచ్చిన యువతులను, బాలికలను కిడ్నాప్ చేసి సామూహిక లైంగిక దాడి చేస్తారు. తమకు ఇష్టం ఉన్న రోజులు ఆ యువతులపై లైంగిక దాడి చేసి, ఆ తదుపరి, ఆ బాదితులు ఎవరికైనా చెబితే బాధితురాలి తల్లిదండ్రులను చంపడం సర్వ సాధారణం.

రాజస్థాన్లో లైంగిక దాడికి గురైన స్త్రీల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొనకుండ తిరిగి వారిపై కేసులు పెడతారు. ప్రతివారం 21 మంది దళిత స్త్రీలు లైంగిక దాడికి గురి అవుతున్నారు. 13 మందిని చంపడం జరుగుతుంది. ఇలాంటి కేసులలో శిక్ష పడింది 5.3% మాత్రమే.

2018లో మైనర్లపై నేరాలు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలలకు నరకం చూపించిన సంవత్సరం. చంద్రబాబు సర్కారు హయాంలో మైనర్లపై నేరాలు పెరిగినది. అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మైనర్లపై అకృత్యాలు పెరిగిపోయాయి.

జాతీయ నేర గణాంక సంస్థ(ఎన్సీఆర్బీ)%--%2018 నివేదిక వెల్లడించిన వాస్తవమిది. ఆ నివేదిక ప్రకారం: 2016, 2017, 2018 సంవత్సరాల్లో 18 ఏళ్ల లోపు బాల బాలికలపై నేరాలు పెరుగుతూనే వచ్చాయి. 2017తో పోలిస్తే 2018లో నేరాలు ఏకంగా 33.5 శాతం పెరిగాయని ఎన్సీఆర్బీ నివేదిక స్పష్టం చేసింది.

మైనర్లపై నేరాలకు సంబంధించి 2016లో 1,847 కేసులు, 2017లో 2,397, 2018లో 2,672 కేసులు నమోదయ్యాయి. 2018లో 2,672 ఘోరాల్లో 2,804 మంది మైనర్లు బాధితులుగా ఉన్నారు.

**ఎన్సీఆర్బీ-2018 నివేదికలోని ముఖ్యమైన అంశాలు**

- ఏపీలో 2018లో 40 ఘటనల్లో 52 మంది బాలలు హత్యకు గురికాగా, ఒక బాలిక అత్యాచారం అనంతరం హత్యకు గురైంది. 14 మంది బాలలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బాల కార్మిక నిరోధక చట్టం కింద 143 కేసులు నమోదయ్యాయి. బాలలపై వేధింపులకు పాల్పడుతున్న ఘటనలో ఒక సైబర్ కేసు నమోదైంది.
- వ్యభిచారం రొంపిలో దించేందుకు 22 మంది బాలికలను అక్రమ రవాణా చేస్తున్న వారిపై ప్రాస్టిట్యూషన్ అండర్ ఇమ్మోరల్ ట్రాఫిక్(ప్రివెన్షన్) యాక్ట్-1956 కింద 14 కేసులు నమోదు చేశారు.
- 19 మంది బాలికలకు వివాహాలు చేయడంపై బాల్య వివాహాల నిరోధక చట్టం కింద బాధ్యులపై కేసులు నమోదయ్యాయి.
- జువైనల్ జస్టిస్(కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ కింద కేసుల నమోదు పెరిగింది. 49 ఘటనల్లో 50 మంది బాధిత బాలికలున్నారు.
- ఏపీలో బాలికలపై లైంగిక వేధింపులు, అత్యాచార నిరోధక చట్టం(పోక్సో యాక్ట్) కింద 261 కేసులు నమోదు కాగా, 366 మంది బాధితులుగాఉన్నారు.
- 2018లో బాలలపై జరిగిన నేరాల్లో ఏపీ పోలీసులు 81.06 శాతం కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేశారు.
- చిన్నారులపై నేరాలకు సంబంధించిన కేసుల్లో నింధితులుగా ఉన్న 2,805 మంది పురుషులు, 136 మంది మహిళలను పోలీసులు అరెస్టు చేశారు.

**నేరస్తులపై కఠిన చర్యలు చేపట్టాలి**

“బాలలపై నేరాల సంఖ్య పెరుగుతుండడం ఆందోళనకరం. ఈ తరహా కేసుల్లో ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. కేసులు నమోదు చేయడంతోనే సరిపెట్టకుండా తగిన సాక్ష్యాధారాలతో నేరాన్ని నిరూపించి, కోర్టులో నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా ప్రభుత్వం, పోలీసులు శ్రద్ధ చూపాలి. నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయనే భయం, నైతిక విలువలను పెంపొందించడం ద్వారా సమాజంలో నేర ప్రవృత్తిని తగ్గించవచ్చు'

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఎన్సీఆర్బీ 2016 ప్రకారం, యూపీలో 1065 కేసులు నమోదుకాగా, అందులో 557 ఎస్సీ మహిళలపై జరిగినవి. రాజస్థాన్లో మొత్తము 5134 కేసులు నమోదు కాగా, అందులో 641 దళిత స్త్రీలపై జరిగినవి. అందులో అచ్ఛంగా 327 రేప్ కేసులు ఉన్నవి. మధ్యప్రదేశ్లో 1833 కేసులు నమోదు కాగా, అందులో 439 రేప్ కేసులు నమోదు అయినవి. ఆంధ్రప్రదేశ్లో 748 కేసులు నమోదు కాగా అందులో ఎస్సీ మహిళలపై 90 రేప్ కేసులు నమోదు అయినవి.

లైంగిక దాడులకు గురవుతున్న రాష్ట్రాల్లో గోవా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉన్నవి. ప్రతి లక్ష మంది స్త్రీల జనాభాలో, లైంగిక దాడులకు గురి అయిన స్త్రీలు. అందులో టాప్ ఫైవ్ స్టేట్స్‌బీ ఉత్తరప్రదేశ్ 8075, రాజస్థాన్ 8028, బీహార్ 7893, మధ్యప్రదేశ్ 4151, ఆంధ్రప్రదేశ్ 4114.

**మావి ప్రాణాలు కావుమావి మానాలు కావు?**

కర్నూలు నగర శివారులోని లక్ష్మీగార్డెన్‌లో ఉంటున్న ఎస్.రాజు నాయక్, ఎస్.పార్వతిదేవి దంపతుల కుమార్తె సుగాలి ప్రీతి (14) ఒక రాజకీయ నాయకుడికి చెందిన కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ స్కూల్‌లో పదో తరగతి చదివేది. 2017 ఆగస్టు 19న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయినట్లు స్కూల్ యాజమాన్యం పేర్కొంది. తమ కుమార్తె ఉరి వేసుకుని చనిపోలేదని, స్కూల్ యజమాని కొడుకులు బలవంతంగా రేప్ చేసి చంపేశారని తల్లిదండ్రులు ఆరోపించారు.కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం చేసిన డాక్టర్ శంకర్.. 20 ఆగస్టు 2017న ఇచ్చిన ప్రాథమిక రిపోర్ట్‌లో సైతం అమ్మాయిని రేప్ చేసినట్లు నిర్ధారించారు. పెథాలజీ హెచ్ఓడీ డాక్టర్ జి.బాలేశ్వరి సైతం ఇదే విషయాన్ని నిర్ధారిస్తూ 21 ఆగస్టు 2017న నివేదిక ఇచ్చారని ప్రీతి తల్లిదండ్రులు తెలిపారు. తమ దగ్గరున్న ఆధారాలతో బాధితురాలి తల్లిదండ్రులు తాలూకా పోలీసు స్టేషన్‌లో కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్ యజమానితో పాటు.. అతడి కుమారులపై ఫిర్యాదు చేశారు. నిందితులపై పోలీసులు ఫోక్సో సెక్షన్ 302, 201, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ హత్య సంఘటనపై విచారణకు ముందుగా త్రి సభ్య కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్.. తర్వాత ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. విద్యార్థినిపై లైంగిక దాడి చేసి.. హత్య చేశారని ఈ కమిటీ నివేదిక ఇచ్చింది. అమ్మాయి శరీరంపై ఉన్న గాయాలను, అక్కడి దృశ్యాల పట్ల అనుమానం వ్యక్తం చేసింది.

సాక్ష్యాలు బలంగా ఉండటంతో నిందితులను అరెస్టు చేశారు. కానీ 23 రోజులకే వారికి బెయిల్ వచ్చింది. దీంతో తమ బిడ్డను రేప్ చేసి చంపిన వారిని శిక్షించాలంటూ బాలిక తల్లిదండ్రులు కలెక్టరేట్ ముందు ఆందోళనకు దిగారు. ఆధారాలు పక్కాగా ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదు.

తెలంగాణ వచ్చినప్పటి నుండి ఎస్సీ ఎస్టీ బీసీ కులాల మహిళలు దాదాపు 13 మంది నిర్భయ కంటే ప్రియాంక రెడ్డి కంటే ఘోరంగా మూకుమ్మడి అత్యాచారానికి గురై, చంపబడ్డా కానీ దోషుల మీద ఎటువంటి చర్యలు లేవు ...అరెస్టులు లేవు ఎన్కౌంటర్ లు అసలే లేవు .ఎక్కడో ఒకటి రెండు కేసులు పెట్టినా తూతూ మంత్రంగా చేసారు. ఎందుకంటే వీరంతా స్సీ ఎస్టీ బీసీ కులాల మహిళలు కాబట్టి ..దీన్ని బట్టి చెప్పండ్రా అబ్బాయిలు దేశమంటే మట్టి కాదు మనుషులు కాదు కులమేనని.

1) వరంగల్-మానస బీసీ యాదవ్ 27.11.2019న రేప్ చేసి హత్య.
2) టేకు లక్ష్మి- యస్సీ బుడగజంగం 24.11.219- గ్యాంగ్ రేప్ అతికిరాతంగా హత్య.
3) జడ్చర్ల హర్షిణి బీసీ జగం -27.08.2019రేప్ మరియు బండరాయి తో మోది హత్య.
4) సంగారెడ్డి - మందారిక యస్సీ-మల 01.05.2019 పెట్రోల్ పోసి హత్య అనంతరం బావిలో పూడ్చడం.
5) హాజీపూర్ శ్రావణి బీసీ ముదిరాజ్ 25.04.2019 హత్యాచారం హత్య అనంతరం బావిలో పూడ్చడం.
6)హాజీపూర్ మనీష బీసీ ముదిరాజ్ 15.03.2019 హత్యాచారం హత్య.అనంతరం బావిలో పూడ్చడం.
7) కరీంనగర్ రసజ్ఞ యస్సీ మాదిగ 07.06.2018 కత్తితో గొంతు కోసి హత్య.
8)మూసాపేట జానకి బీసీ. 09.01.2018 కత్తితో నరికి హత్య.
9) లాలాపేట సంధ్యా రాణి యస్సీ మాల 21.21.2017 కిరోసిన్ పోసి మంట పెట్టి హత్య.
10) నల్లగొండ చుండూరు సునంద యస్సీ మాదిగ 21.10.2017 లైంగికంగా దాడి అనంతరం హత్య.
11) వరంగల్ ప్రియాంక, భూమిక యస్టీ లంబాడి 11.11.2015 హత్యాచారం ఆపై నరికి హత్య
12)హాజీపూర్ కల్పన బీసీ యాదవ్ 22.04.2015 రేప్ చేసి చంపి బావిలో పూడ్చడం.
13) రామకృష్ణా పూర్ శైలజ యస్సీ మాల 22.09.2015 గ్యాంగ్ రేప్ హత్యా.
14) మహిళలకు భారత రాజ్యాంగం రక్షణ కవచం ఇస్తే, హిందువులు ఆచరించే మనుస్మృతి స్త్రీల గౌరవాన్ని బొంద పెట్టింది.
15)భారత రాజ్యాంగం 1950లో సమానత్వపు హక్కు (రైట్ టు ఈక్వాలిటీ) ఆర్టికల్స్ 14 నుండి 18 వరకు ఉంచింది. రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు చట్టం ముందు సమానమే అని స్పష్టం చేసింది.
16) ఆర్టికల్ 15 (2) ప్రకారము బహిరంగ ప్రదేశాలలో కులం, లింగం, ప్రాంతం, పుట్టుక ఆధారంగా తారతమ్యం (discrimination) చూపించరాదు.
17)ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించింది. (మిగతా రేపు)

**బేతాళ సుదర్శనం**
ఆలిండియా దళిత రైట్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ విభాగానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు 9491556706

# గీసుగొండలో వైన్సేలే బార్లు..పట్టింపు లేని ఎక్సైజ్ శాఖ..!!





వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలంలో వైన్ షాపులు బార్లు గా నిర్వహించబడుతున్నాయి. ఇందుకు మండలంలోని ధర్మారం ప్రధాన రహదారి లో ఉన్న వైన్ షాపు,అదే దారిలోని మెయిన్ రోడ్డులోని వైన్ షాపులే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నిబంధనలను అతిక్రమిస్తూ యధేచ్ఛగా వైన్స్ షాపులు బార్లను తలపించేలా నిర్వహించబడుతుంటే చర్యలు చేపట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారలు నిద్రమత్తులో ఉంటున్నారు. అయితే ప్రధాన రహదిరిలో ఉన్న ధర్మారం లోని వైన్ షాపుతో పాటు కొనాయిమాకులు, ఇదే దారిలోని వైన్ షాపులు తమను అడిగే నాధుడే లేరన్నట్లుగా,ఎక్సైజ్ శాఖ తమ జేబులో ఉన్నట్లుగా వ్యవహరించటం బహిరంగ రహస్యం గా మారిందనటంలో అతియోశక్తి లేదు. వైన్ షాపుల్లో బార్లను తలపించే విధంగా సిట్టింగ్ లు, ప్రత్యేకమైన ఆవరణ సిట్టింగ్ ఉండటం, క్యాంటీన్ నిర్వహించటమే వైన్స్ ఇష్టారాజ్యంగా నిర్వహించబడుతున్నాయనటాని సాక్ష్యం. ఈ చర్యలన్నీ ఎక్సైజ్ శాఖ చూస్తూ ఊరుకుంటుందంటే వైన్ షాపుల యాజమాన్యానికి ఎక్సైజ్ శాఖకు మధ్య ఎలాంటి సమన్వయం, ఒప్పంధం ఉంతో తెలుపుతుంది. ప్రధాన రహదారిపై ఉండే వైన్ షోపులు ఎంత దూరంలో ఉండాలో, ఎలాంటి నిబంధనలు పాటించాలో ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియదనుకుంటే పొరపాటే అవుతుంది. ఎందుకంటే ఇంతటి బహిరంగంగా వైన్ షాపులు బార్లు గా నిర్వహిస్తుంటే కనీసం చర్యలు చేపట్టకపోవటాన్ని ఏమనుకోవాలి..? ఇవన్నీ ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే ఉన్నాయనుకోవాలా..? లేక ముడుపుల మత్తులో ఊదాసీనతతో వ్యవహరిస్తున్నారనుకోవాలో అధికారులే చెప్పాలి. అయితే ఇది ఈ ఒక్క గీసుగొండ మండలం వరకే పరిమితం కాలేదు. వరంగల్ రూరల్ జిల్లా వ్యాప్తంగా ఇదే స్థితి కొనసాగుతుందంటే ఎక్సైజ్ శాఖ అధికారుల పరిస్థితి ఎలా,వారి పని తీరు, పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవాలి. వైన్ షాపుల నిర్వకులు అధికారుల “ లవ్” జర్నీ ఎలా సాగుతుందో అర్థం చేసుకోవాలి. ఏదిఏమైనప్పటికీ అటు ఎక్సైజ్ శాఖ అధికారులు,ఇటు వైన్ షాపుల నిర్వకుల సమన్వయం ఫలితంగా వైన్ షాపులు బార్లుగా మారి వర్ధిల్లుతుందనటంలో సందేహం లేదు. ఉన్నతధికారులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా నిర్ధిష్టమైన చర్యలు చేపట్టాలి. వైన్ షాపుల నిర్వహన తీరుపై పర్యవేక్షణ చేయాలి. బార్లను తలపించేలా వైన్ షాపులను నిర్వహించే వైన్ షాపులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

**నమిండ్ల ప్రమోద్**
జర్నలిస్ట్ - వరంగల్- సెల్ : 6305638569

www.readwhere.com

# అంతర్జాతీయ వార్తలు

## విచిత్రం చూశారా? ఎముకల గూడుతో ప్రయాణం



**వాషింగ్టన్-ప్రజాపాలన:** ట్రాఫిక్ నిబంధనలు పాటించడం పక్కన పెడితే... వాటిని ఎలా తప్పించుకోవాలన్నదానిపైనే ఆసక్తి చూపిస్తారు చాలామంది. అయితే ఇక్కడ చెప్పుకునే వ్యక్తి ఈ రెండింట్లో ఏ కోవకు చెందుతాడనేది అంతు చిక్కకుండా ఉందంటూ నెటిజన్లు తలలు పట్టుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అమెరికాలోని అరిజోనాకు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి కారు నడుపుకుంటూ వెళుతున్నాడు. అలా అతను కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉండే హెచ్ఓవీ ప్రదేశానికి వచ్చాడు. అయితే ఆ ప్రదేశంలోకి ఎంటర్ అవాలంటే వాహనం నడిపే వ్యక్తితో పాటు మరొకరు ఉండాల్సిందే. ఒక్కరు ఉంటే మాత్రం ఆ రోడ్డు గుండా వెళ్లడానికి ఆ వాహనాలను అనుమతించరు.దీంతో అతను తనతోపాటు మనిషిని వెంట తీసుకెళ్లకుండా ఓ అస్థిపంజరాన్ని పట్టుకెళ్లాడు. దాన్ని కారులో ముందు సీటులో కూర్చోబెట్టి సీట్‌బెల్ట్‌కు బదులు తాడు కట్టి, తలకు.. కాదుకాదు.. పుర్రెకు టోపీ పెట్టి ఎంచక్కా వెళ్లాడు. ఇది అక్కడి అధికారుల కంట పడింది. అంతే.. అతని వాహనాన్ని అడ్డుకున్నారు. ఇక అస్థిపంజరాన్ని చూసి నోరెళ్లబెట్టిన అధికారులు దాన్ని ఫొటోతో సహా ట్విటర్‌లో షేర్ చేసి ఈ విషయాన్నంతా పూసగుచ్చినట్లుగా చెప్పారు. కాగా ప్రయాణికుడిలా కారులో దర్జాగా కూర్చొన్న అస్థిపంజరం ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు ఎవరికి తోచినట్లుగా వారు కామెంట్లు పెడుతున్నారు.

## ట్రంప్ ట్వీట్‌పై నెటిజన్ల మండిపాటు

**వాషింగ్టన్-ప్రజాపాలన:**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అమెరికా లెజండరీ బాస్కెట్‌బాల్ ప్లేయర్, కోచ్ కోబ్ బ్రియాంట్, అతని కుమార్తె గియానా హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. బ్రియాంట్, గియానా మ ృతిపై ప్రపంచంలోని పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పిస్తున్నారు. ఓ దిగ్గజ ఆటగాడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్రియాంట్ మ ృతి పట్ల ట్రంప్‌తోపాటు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అయితే ఈ క్రమంలో బ్రియాంట్‌కు నివాళులర్పిస్తూ.. ట్రంప్ చేసిన ట్వీట్‌పై కొందరు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 'గొప్ప బాస్కెట్‌బాల్ ఆటగాళ్లలో బ్రియాంట్ ఒక్కరిగా నిలిచిపోతారు. బ్రియాంట్‌కు కుటుంబం అంటే చాలా ఇష్టం. భవిష్యత్తుపై అతనికి బలమైన నమ్మకం, ప్రేమ ఉండేది. బ్రియాంట్‌తో పాటు అతని కుమార్తె గియానా కూడా ఈ ప్రమాదంలో మరణించడం మరింత బాధను పెంచింది. మెలానియాతో పాటు నేను.. బ్రియాంట్ భార్య వెనెస్సాకు, అతని కుటుంబానికి సంతాపం తెలుపుతున్నాం. దేవుడు వారితో ఉండాలని ఆశిస్తున్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతకుముందే ట్వీట్ చేసిన ఒబామా బ్రియాంట్ మ ృతికి నివాళు లర్పిస్తూ ట్వీట్ చేశారు. అలాగే తన భార్య మిషెల్‌తోపాటు తన తరఫున వెనెస్సాతోపాటు బ్రియాంట్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
అయతే ట్రంప్ ట్వీట్ చేసిన కొద్దిసేపటికే నెటిజన్లు.. ఒబామా, ట్రంప్ ట్వీట్‌ల మధ్య సారూప్యత ఉందని కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. కొద్దిపాటి మార్పులతో ఒబామా ట్వీట్‌ను ట్రంప్ కాపీ చేశారని ఆరోపిస్తున్నారు. ఒబామా చేసిన ట్వీట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్‌లను షేర్ చేస్తూ ట్రంప్‌పై విమర్శలు చేస్తున్నారు. 'మీరు ఎప్పటికీ ఒబామా కాలేరు.. ఇలాంటివి ఆపేయండి' అని ఓ నెటిజన్ ట్వీట్ చేశారు.

## బైక్‌పై స్నానం.. తిక్క కుదిరింది

**వాషింగ్టన్-ప్రజాపాలన:**సోషల్ మీడియాలో పాపులర్ అవడం కోసం కొందరు ఎంతకైనా బరితెగిస్తారు అనేదానికి ఈ వీడియో ఒక చక్కటి నిదర్శనం. మనం ఏం చేస్తున్నాం, మనం చేసే పనులతో తోటి వారికి ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అనే వాటి గురించి ఏ మాత్రం ఆలోచించకుండా చేసిన ఆ ఇద్దరిపై సభ్య సమాజం చీవాట్లు పెట్టింది. అంతేకాకుండా చట్ట పరంగా శిక్షకు గురయ్యారు. ఇంతకీ అసలేం జరిగిందంటే.. దక్షిణ వియత్నాంలో ఓ ఇద్దరు వ్యక్తులు బైక్‌పై హెల్మెట్ లేకుండా అర్ధనగ్నంగా ప్రయాణించారు. అదేవిధంగా తమతో తెచ్చుకున్న బకెట్ వాటర్‌తో బైక్‌పైనే స్నానం చేశారు. అంతేకాకుండా వారు చేసిన ఘనకార్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే ఇది కాస్త నెట్టింట్లో వైరల్ అయింది. దీంతో వారిద్దరూ సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురవుతున్నారు. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన వారిపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. పాపులారిటీ కోసం పరితపించే వారిని శిక్షించాలని కొందరు నెటిజన్లు కోరారు. ఇక వీరిద్దరు చేసిన పనికి దక్షిణ వియత్నాం పోలీసులకు కూడా చిర్రెత్తుకొచ్చింది. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా వారిపై భారీ జరిమానా విధించింది. అంతేకాకుండా ఇలాంటివి మరోసారి పునరావ ృతం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో ఆ బైక్ రైడర్ల తిక్క కుదిరిందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## 10 రోజుల్లోనే 1000 పడకల ఆస్పత్రి నిర్మాణం


**బీజింగ్-ప్రజాపాలన:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు అందించే చికిత్స ఏమాత్రం వేగంగా ఉంటుందో అక్కడికి వెళ్లివచ్చిన వారిని ఎవరిని అడిగినా వెంటనే చెప్పేస్తారు. ప్రభుత్వ ఆస్పత్రుల తీరుపై ఎప్పుడూ ఏదో ఒక విషయం మనం నిత్యం వింటూనే ఉంటాం. అలానే ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణం కూడా ఏళ్లు గడిచినా పూర్తి కాకుండా నిర్లక్ష్యంగా సాగుతూ ఉంటాయి. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంటుంది. కానీ.. చైనాలో మాత్రం 1000 పడకల గదిని ఏకంగా 10 రోజుల్లోనే నిర్మించాలని నిర్ణయించారు. ఇంత పెద్ద ఆస్పత్రిని కేవలం ఇంత తక్కువ సమయంలో పూర్తి చేయడం అంటే సాహసమనే చెప్పాలి. దీని కోసం ఆ దేశం అందుబాటులో ఉన్న టెక్నాలజీని వాడుకోవడం విశేషం.

## 'దాన్ని చూడగానే ప్రేమలో పడ్డాను'



**బెర్లిన్-ప్రజాపాలన:** ప్రేమకు హద్దులు ఉండవంటారు. ఇక ఓ అమ్మాయి ప్రేమలో పడిందంటే ఏ హ్యాండ్సమ్ కుర్రాడో, లేక చిన్ననాటి మిత్రుడు అయ్యింటాడులే అనుకుంటారు. అయితే ఇక్కడ వింతగా జర్మనీకి చెందిన ఓ మహిళా విమానంతో ప్రేమలో పడిందంట. అంతేకాదు ఆ విమానాన్ని త్వరలో పెళ్లి కూడా చేసుకోనున్నట్లు ప్రకటించి ప్రేమకు హద్దులు లేవని నిరూపించింది. వివరాల్లోకి వెళితే.. బెర్లిన్‌కు చెందిన మైకేల్ కోబ్కే(30) ఆరేళ్లుగా ప్రాణపదంగా ప్రేమిస్తున్న తన కలల జెట్ బోయింగ్ 737 ఈ ఏడాది మార్చిలో నెదార్లాండ్‌లో పెళ్లాడుతున్నట్లు వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ.. '2014లో బెర్లిన్ టెగెల్ ఎయిర్‌పోర్టులో ఈ జెట్ విమానాన్ని మొదటిసారి చుశాను. చూడగానే ప్రేమలో పడ్డాను. దీనికి 'స్కాట్జ్ (డార్లింగ్)' అనే ముద్దు పేరును కూడా పెట్టుకున్నాను' అని చెప్పుకొచ్చింది.'గత ఆరేళ్లుగా ఈ విమానంతో డేటింగ్ చేస్తున్నా. దీన్ని చూసిన మొదటి చూపులోనే ప్రేమలో పడ్డాను. 2014లో టెగెల్ ఎయిర్‌పోర్టు ఈ జెట్ బోయింగ్ విగ్స్, వింగ్లేట్స్, థ్రస్టర్‌లు చూడగానే ఆకర్షితురాలినయ్యాను. ఎయిర్‌పోర్టులో ఎప్పుడూ ఈ జెట్‌ను కేవలం కిటికి దగ్గరి నుంచే కలుసుకునే దాన్ని. అలా ఆరేళ్లుగా ఈ విమానంతో ప్రేమలో ఉన్నాను' అని మైకేల్ పేర్కొంది. 2019 సెప్టెంబర్‌లో ఈ 40 టన్నుల జెట్‌ను మొదటిసారిగా ముద్దు పెట్టుకున్నానని కూడా వెల్లడించింది. అంతేగాక 'దీనితో ఉన్నంత సేపు నాకు సమయం తెలీదు. ఈ విమానం వింగ్‌పై నిలబడి దాన్ని ముద్దాడిన క్షణాన్ని చాలా ఆనందించాను. నా జీవితంతో అదో అందమైన క్షణం?' అని విమానంతో తనకున్నా బంధాన్నిచెప్పుకొచ్చింది. ఇక మెకేల్ నిర్ణయాన్ని ఆమె తల్లిదండ్రులు, స్నేహితులు కూడా స్వాగతించినట్లు సమాచారం.

# బోడోలతో కేంద్రం ఒప్పందం




**అసోం-ప్రజాపాలన:** : ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న తీవ్రవాద గ్రూపులైన నేషనల్ డెమోక్రెటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడో ల్యాండ్, ఆల్ బోడో స్టూడెంట్స యూనియన్ తో కేంద్రం సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. బోడో తెగ వారికి ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించడం కోసం ఉద్దేశించిన ఈ ఒప్పందంపై బోడో ప్రతినిధులతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి శర్వానంద్ సోనవాలా తదితరులు దీనిపై సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అనుకున్న సమయం ప్రకారమే బోడో ప్రతినిధులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

"ఈరోజు అస్సాం ప్రభుత్వం, బోడో ప్రతినిధులు ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేశారు. అస్సాం రాష్ట్రానికి, బోడో ప్రతినిధులకు ఈ ఒప్పందంతో బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఈ ఒప్పందం బోడోల రాజకీయ, ఆర్థిక డిమాండ్లను నెరవేర్చుతుంది. భాషా, సంస్క ృతులను కూడా కాపాడుతుంది" అని అమిత్‌షా స్పష్టం చేశారు. జనవరి 30 నాటికి దాదాపు 1,550 మంది తీవ్రవాదులు లొంగిపోయారని, వారికిచ్చిన హామీలను ముందుగా పేర్కొన్న కాలపరిమితిలోనే నెరవేరుస్తామని అమిత్‌షా హామీ ఇచ్చారు. ఈ అంగీకారం మొత్తం కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలోనే జరిగింది.

### రొమ్ము కేన్సర్ ముప్పును తగ్గించే 'పెరుగు'

**లండన్-ప్రజాపాలన:** రోజూ పెరుగు తింటే.. మహిళల్లో రొమ్ము కేన్సర్ ముప్పు తగ్గుతుందని బ్రిటన్‌లోని ల్యాన్‌కాస్టర్ వర్సిటీ శాస్త్రవేత్తలు అంటున్నారు. పాలలోని ల్యాక్టోజ్‌ను పులియబెట్టే బ్యాక్టీరియా బాలింత మహిళల రొమ్ము నాళాల్లో పేరుకుపోయి దీర్ఘకాలంలో కేన్సర్‌కు దారి తీస్తుందని హెచ్చరించారు.

ఈ పరిస్థితి తలెత్తకూడదంటే రోజూ పెరుగు తినాలని సూచించారు. పెరుగులోనూ ల్యాక్టోజ్‌ను పులియబెట్టే తరహా బ్యాక్టీరియానే ఉంటుందని.. అది రొమ్ము నాళాల్లోని హానికారక బ్యాక్టీరియాను తొలగించి దాని స్థానాన్ని భర్తీ చేస్తుందన్నారు. ఫలితంగా కేన్సర్ ముప్పు తప్పుతుందని వివరించారు.

## మా అంతర్గత వ్యవహారంపై మీ తీర్మానం ఏమిటి?: ఈయూ తీరుపై మండిపడిన భారత్

**సీఏఏ చట్టంపై చర్చించాలనుకోవడాన్ని తప్పుబట్టిన ఇండియా**
**చట్టబద్ధమైన అంశంపై ఇది తప్పుడు నిర్ణయం**
**చట్టంపై చర్చించాలన్నవారు ముందు భారత్ తో సంప్రదించాల్సింది**

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:**యూరోపియన్ యూనియన్ తీరుపై భారత్ మండిపడింది. పౌరసత్వ సవరణ చట్టంపై ఐరోపా సమాఖ్యలో చర్చించాలన్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. 'ఇది మా అంతర్గత వ్యవహారం. పైగా ప్రజాప్రాతినిధ్య సభలు మెజార్టీ నిర్ణయంతో ఆమోదించి చేసిన చట్టం ఇది. అటువంటి చట్టంపై మీ సభలో చర్చించాలనుకోవడం ఏం తీరు?' అంటూ ప్రశ్నించింది.
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ యూరోపియన్ యూనియన్లోని కొందరు సభ్యులు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాలపై బుధవారం చర్చించాలని సభ నిర్ణయంచింది. తర్వాత రోజు ఈ తీర్మానాలపై ఓటింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.
'సీఏఏ చట్టం వివక్షాపూరితంగా ఉంది. దీనిపై ఆందోళన చేస్తున్న వారితో ప్రభుత్వం చర్చలు జరపాలి' అంటూ సభ్యులు ఆ తీర్మానాల్లో పేర్కొన్నారు. దీన్ని తప్పుపడుతూ తన అసంత ృప్తిని భారత్ యూరోపియన్ యూనియన్‌కు తెలియజేసింది.
తీర్మానాలు ప్రవేశ పెట్టిన సభ్యులు ముందు భారత్ తో సంప్రదింపులు జరపాలని హితవు పలికింది. ఇది ఏ వర్గం పైనా వివక్ష చూపదని, సీఏఏ చట్టం వల్ల ఏ ఒక్కరి పౌరసత్వం రద్దుకాదని భారత ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినా దేశంలో ఆందోళనలు ఆగడం లేదు.

# ఇంతకూ ఎన్ఆర్‌సీకి చట్టబద్ధత ఉందా !?

**న్యూఢిల్లీ-ప్రజాపాలన**: దేశవ్యాప్తంగా నేటికీ ఎన్ఆర్‌సీ (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్‌జాతీయ పౌరుల పట్టిక)కి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఎన్ఆర్‌సీ పట్ల ప్రజలు అపోహలు పెట్టుకొని అనవసరంగా ఆందోళనలు చేస్తున్నారని ప్రభుత్వ పెద్దలు సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. నిజంగా చెప్పాలంటే ఎన్ఆర్‌సీ అంటే ఏమిటో, అది ఎందుకో అటు ఆందోళనలు చేస్తున్న ప్రజలకుగానీ, వారికి సర్ది చెప్పేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ పెద్దలకుగానీ సరైన అవగాహన ఉన్నట్లు కనిపించడం లేదు.
మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఆర్‌సీగా వ్యవహరిస్తున్న జాతీయ జనాభా లెక్కలను గతంలో ఎన్‌పీఆర్ (నేషనల్ పాపులేషనల్ ఆఫ్ రిజిస్టర్-జాతీయ జనాభా పట్టిక) అని వ్యవహరించేవారు. దేశ జనాభాను లెక్కించడంతోపాటు దేశంలోని పలు సామాజిక వర్గాల అభ్యున్నతిని అంచనా వేసేందుకు పదేళ్లకోసారి ఈ జనగణను నిర్వహిస్తారు. క్రితం సారి 2011లో నిర్వహించిన జన గణనకు 2010లోనే కసరత్తు ప్రారంభం కాగా, 2021లో నిర్వహించేందుకు 2019, డిసెంబర్‌లోనే మోదీ ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది.

**ఎన్ఆర్‌సీకి ఎన్‌పీఆర్‌కి తేడా ఏమిటీ?**

ఎన్‌పీఆర్‌లోలేని ఎనిమిది కొత్త అంశాలను ఎన్ఆర్‌సీలో చేర్చారు. అందులో ఒకటి తల్లిదండ్రులు పుట్టిన స్థలం, పుట్టిన తేదీ%--%సంవత్సరం, ఆధార్ నెంబర్, పాస్‌పోర్ట్ నెంబర్, మొబైల్ నెంబర్, ఓటరు ఐడీ కార్డు నెంబర్, డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్, పౌరుడి మాత ృ భాష. ఓ మతాన్ని లక్ష్యంగా పెట్టుకొనే ఈ వివరాలన్నీ సేకరిస్తున్నారని, రేషన్ కార్డుకు లింకైన ఆధార్ కార్డు బయోమెట్రిక్ డేటాను ఉపయోగించి ముందుగా ఓ మతస్తులకు రేషన్ రద్దు చేస్తారని, ఆ తర్వాత శాశ్వతంగా వారిని దేశం నుంచి బహిష్కరిస్తారన్నది ఆందోళనకారుల వాదన.

**పరస్పర విరుద్ధ ప్రకటనలు**

ఎన్ఆర్‌సీకి సంబంధించి పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తుండటం కూడా ఓ వర్గం ప్రజల ఆందోళనలను పెంచింది. 'ఆధార్ నెంబర్ చెప్పడం, చెప్పక పోవడం పౌరుడి చిత్తం (ఐచ్ఛికం)' అని డిసెంబర్ 24వ తేదీన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఎన్ఆర్‌సీలోని అన్ని అంశాలు స్వచ్ఛందంగా వెల్లడించాల్సినవేనని అదే రోజు హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇక 'ఆధార్, పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ వెల్లడించడం తప్పనిసరని పేరు బహిర్గతం చేయడానికి ఇష్టపడని కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారి ఒకరు జనవరి 16వ తేదీన మీడియాకు స్పష్టం చేశారు.
తల్లిదండ్రులు పుట్టిన స్థలం వెల్లడించడం పౌరుడి ఐచ్ఛికమంటూ జనవరి17వ తేదీన అదే శాఖకు చెందిన మరో అధికారి పేర్కొన్నారు. అవును, అది నిజమేనంటూ జనవరి 22వ తేదీన కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ ప్రకటించారు. ఒక్క ఆధార్ నెంబర్ మినహా మిగతా అన్ని వివరాలను వెల్లడించడం పౌరులకే శ్రేయస్కరమన్న విషయాన్ని ఎన్యూమరేటర్లు వారితో ఒప్పించాలంటూ 'ఎన్ఆర్‌సీ ట్రైనింగ్ మాన్యువల్' తెలియజేస్తోంది. ప్రభుత్వంలోనే ఇంత గందరగోళం ఉందంటే ఇంక ప్రజల్లో ఎంత గందరగోళం ఉంటుంది?

**అసలు చట్టబద్ధతే లేదు**

అసలు ఎన్ఆర్‌సీలో కొత్తగా చేర్చిన ఎనిమిది అంశాలకు సంబంధించి ఎలాంటి చట్టబద్ధత ఇప్పటి వరకు లేదంటే ఆశ్చర్యం వేస్తోంది. ఎన్‌పీఆర్‌కు సంబంధించి 2003లో అప్పటి అటల్ బిహారి వాజపేయ్ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం 'పౌరసత్వ నిబంధనలు' తీసుకొచ్చింది. కుటుంబ సభ్యుల సంఖ్య, పేర్లు, ఇతర వివరాలు వెల్లడించడం ప్రతిపౌరుడి బాధ్యతని, తప్పుడు వివరాలను వెల్లడించినట్లయితే అందుకు కుటుంబం పెద్ద బాధ్యత వహించాల్సి ఉంటుందని, దానికి జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని ఆ చట్టం తెలియజేస్తోంది. ఐచ్ఛికం అన్న పదం అందులో ఎక్కడా లేదు. ఆ చట్టం ప్రకారం పౌరుడి పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, లింగం, పుట్టిన తేదీ, పుట్టిన స్థలం, శాశ్వత, ప్రస్తుత చిరునామా, పుట్టుమచ్చ, పౌరసత్వ నమోదు తేదీ, సీరియల్ నెంబర్, జాతీయ గుర్తింపు నెంబర్‌ను కోరారు. కొత్త అంశాలకు కూడా చట్టబద్ధత రావాలంటే '2003 పౌరసత్వ చట్టం'ను సవరించక తప్పదు.




# జాతీయ వార్తలు

## కేరళలో విచ్చలవిడిగా 'లవ్ జిహాద్' : రేఖా శర్మ

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:**కేరళలో యువతులను బలవంతంగా మతమార్పిడులు చేస్తూ.. 'లవ్ జిహాద్' పేర పలుదేశాలకు తీసుకుపోయి వారిని సెక్స్ వస్తువులుగా ఉపయోగిస్తున్నారని జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రేఖాశర్మ ఆరోపించారు. దీన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలంటూ ఆమె కేరళ ప్రభుత్వాన్ని కోరారు. ఈ రోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళలను బలవంతంగా మత మార్పిడిలు చేస్తున్నారని చెప్పారు.'బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాద్, దేశాన్ని వీడుతున్న మహిళల అంశాలపై నేను పూర్తి విచారణ నిర్వహించాను. ఇతర మతాలకు చెందిన వ్యక్తులను పెళ్లి చేసుకోవడం సమస్య కాదు. బలవంతంగా మతమార్పిడులు చేయడమే ఒక సమస్య. ఇది కేరళలో విచ్చలవిడిగా జరుగుతోంది. బలవంతంగా మహిళలను లవ్ జిహాద్ పేర పలు దేశాల్లోకి తీసుకుపోతున్నారు. అక్కడ వారిని సెక్స్ వస్తువులుగా ఉపయోగిస్తున్నారు. కేరళ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలి. ఇది కొన్ని కమ్యూనిటీలకు చెందిన సమస్య కాదు..దేశానికి చెందిన సమస్య' అని ఆమె అన్నారు.

## సీఏఏపై మమత కీలక నిర్ణయం

**కోల్‌కత్తా-ప్రజాపాలన** : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఏఏకు వ్యతిరేకంగా బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సభ దానిని ఆమోదించింది. బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి మమత తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగానే అసెంబ్లీలో ద్వారా సీఏఏకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. వివాదాస్పద చట్టానికి వ్యతిరేకంగా తీర్మానించిన నాలుగో రాష్ట్రంగా బెంగాల్ నిలిచింది. తొలుత కేరళ, రాజస్తాన్, పంజాబ్ రాష్ట్రాలు సీఏఏకు వ్యతిరేకంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించాయి. అయితే.. ఇదే విషయంపై కేరళ ప్రభుత్వం ఇప్పటికే సుప్రీం కోర్టుకు వెళ్లగా సీఏఏపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే.

## సీఏఏ వ్యతిరేక తీర్మానాన్ని ఆమోదించిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ

**కోల్‌కత్తా-ప్రజాపాలన:** కేంద్రం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, మానవత్వానికి వ్యతిరేకమని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ఈ నిరసన కేవలం మైనారిటీల కోసమే కాదు, అందరి కోసం. ముందు వరుసలో ఉండి హిందువులు కూడా మద్దతిచ్చినందుకు వారికి ధన్యవాదాలు. సీఏఏను, ఎన్‌పీఆర్‌ను, ఎన్నార్సీని బెంగాల్‌లో అనుమతించం. శాంతియుతంగానే వీటికి వ్యతిరేకంగా పోరాడుతాం" అని సీఎం ప్రకటించారు. సీఏఏతో పాటు జాతీయ జనాభా పట్టికను కూడా వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.పౌరసత్వ సవరణ చట్టం, జనాభా పట్టికను వ్యతిరేకిస్తూ సోమవారం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అసెంబ్లీ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అయితే ఈ తీర్మానానికి ప్రతిపక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు కూడా మద్దతిచ్చాయి. సీఏఏను వ్యతిరేకిస్తూ ఇప్పటికే కేరళ, రాజస్థాన్, పంజాబ్ అసెంబ్లీలు తీర్మానాన్ని ఆమోదించాయి. అయితే ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న సమయంలో ప్రధాని మోదీకి, హోంమంత్రి షాకు వ్యతిరేకంగా సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీఏఏను వ్యతిరేకించిన రాష్ట్రాల జాబితాలోకి పశ్చిమ బెంగాల్ కూడా చేరినట్లయింది. అయితే బీజేపీ సభ్యులు మాత్రం ఈ తీర్మానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోడోలతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర ప్రభుత్వం

**అసోం-ప్రజాపాలన:** ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న తీవ్రవాద గ్రూపులైన నేషనల్ డెమోక్రెటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడో ల్యాండ్, ఆల్ బోడో స్టూడెంట్స యూనియన్ తో కేంద్రం సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. బోడో తెగ వారికి ఆర్థిక, రాజకీయ హక్కులు కల్పించడం కోసం ఉద్దేశించిన ఈ ఒప్పందంపై బోడో ప్రతినిధులతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అసోం ముఖ్యమంత్రి శర్వానంద్ సోనవాలా తదితరులు దీనిపై సంతకం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అనుకున్న సమయం ప్రకారమే బోడో ప్రతినిధులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు."ఈరోజు అస్సాం ప్రభుత్వం, బోడో ప్రతినిధులు ముఖ్యమైన పత్రాలపై సంతకాలు చేశారు. అస్సాం రాష్ట్రానికి, బోడో ప్రతినిధులకు ఈ ఒప్పందంతో బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఈ ఒప్పందం బోడోల రాజకీయ, ఆర్థిక డిమాండ్లను నెరవేర్చుతుంది. భాషా, సంస్క ృతులను కూడా కాపాడుతుంది" అని అమిత్‌షా స్పష్టం చేశారు. జనవరి 30 నాటికి దాదాపు 1,550 మంది తీవ్రవాదులు లొంగిపోయారని, వారికిచ్చిన హామీలను ముందుగా పేర్కొన్న కాలపరిమితిలోనే నెరవేరుస్తామని అమిత్‌షా హామీ ఇచ్చారు. ఈ అంగీకారం మొత్తం కూడా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలోనే జరిగింది.

## జేడీఎస్ సీనియర్ నేత కన్నుమూత

**మంగళూరు-ప్రజాపాలన:** కర్ణాటక మాజీ మంత్రి, జేడీఎస్ సీనియర్ నేత అమర్‌నాథ్ షెట్టి సోమవారం తెల్లవారుజామున కన్నుమూసారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. ఇటీవల ఆరోగ్య సంబంధిత సమస్యల కారణంగా మంగళూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. ఇవాళ వైద్యచికిత్సకు ఆయన శరీరం సహకరించకపోవడంతో ఆయన తుదిశ్వాస వీడినట్టు వైద్యులు ప్రకటించారు.

## అక్కాచెల్లెళ్లను అరెస్టు చేసి.. అడవిలోకి లాక్కెళ్లిన పోలీసులు?

**లఖ్‌నవూ-ప్రజాపాలన:** 'మీ కుటుంబం దొంగ సారా అమ్ముతోందని సమాచారం అందింది. అందుకే రైడింగ్ చేస్తున్నాం' అంటూ కొందరు పోలీసు కానిస్టేబుళ్లు ఆ ఇంటిపై పడ్డారు. దీంతో భయపడిపోయిన ఆ కుటుంబ సభ్యులను బెదిరించి, వారి ఇద్దరు కూతుళ్లను స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. తమ కూతుళ్లను తీసుకెళ్తోంది పోలీసులు కావడంతో ఆ కుటుంబం మిన్నకుండిపోయింది. తాము వచ్చిన వాహనంలోనే ఆ అక్కచెల్లెళ్లను ఎక్కించుకొన్నారా కానిస్టేబుళ్లు. కొంత దూరం వెళ్లగానే కారును పక్కకు తిప్పి దగ్గరలోని ఓ అటవీప్రాంతంలో ఆపారు. కారులోంచి ఆ అక్కాచెల్లెళ్లను బలవంతంగా బయటకు లాగారు. ఒకరి తర్వాత ఒకరుగా వారిద్దరిపై కానిస్టేబుళ్లందరూ అత్యాచారాలకు పాల్పడ్డారు. ఈ అమానుష ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బెహజోయ్ ప్రాంతంలో జరిగింది. యువతులపై అత్యాచారం చేసిన తర్వాత వారిని అక్కడే వదిలేసి ఆ కానిస్టేబుళ్లు పరారయ్యారు. అక్కడి నుంచి ఎలాగో కష్టపడి ఇంటికి చేరుకున్న సదరు యువతులు తల్లిదండ్రులకు విషయం చెప్పారు. దీంతో వెంటనే బెహజోయ్ ప్రాంత పోలీస్ స్టేషన్‌కు వెళ్లారా కుటుంబసభ్యులు. అక్కడ వారికి పెద్ద షాకే తగిలింది. తాము ఏ కానిస్టేబుల్‌నూ వారి ఇంటికి పంపించలేదని పోలీసు అధికారులు స్పష్టంచేశారు. దీంతో తమ ఇంటికి వచ్చిన వారు నకిలీ పోలీసులని, తమ బిడ్డలపై అత్యాచారం చేయడానికే వారు వచ్చారని ఆ తల్లిదండ్రులు గ్రహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## షహీన్‌బాగ్‌ను రాజకీయం చేస్తారా?: బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** పౌరసత్వ సవరణ చట్టం వ్యతిరేక నిరసనలకు వేదకగా మారిన షహీన్‌బాగ్‌పై ఢిల్లీలోని అధికార, ప్రతిపక్ష పార్టీల మాటల యుద్ధం పెరుగుతోంది. నెలరోజులుగా షహీన్‌బాగ్‌లో శాంతియుత నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నిరసనల వెనుక 'టుకడే టుకడే' గ్యాంగ్ ఉందని, వీరికి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బాసటగా నిలుస్తారని బీజేపీ ఆరోపిస్తోంది.

www.readwhere.com


స్నేహ



## 7లక్షల మందికి దారి చూపారు!

అనుకోని పరిస్థితుల్లో కొందరు చదువు మధ్యలో ఆపేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు కూలీనాలీ చేసి బతుకుతుంటారు. అలా కాకుండా మంచి ఉద్యోగంలో స్థిరపడేలా చేస్తున్నారు ముంబైకి చెందిన ఈ దంపతులు. ప్రతీ సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. మనం పట్టుదలగా ముందడుగు వేస్తే విజయం వరిస్తుంది. ఇలా ఒక్కొక్కరినీ చైతన్య పరిచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా చేస్తున్నారు.. ముంబైకి చెందిన కిషోర్ కేర్, మ ృణాళిని. ఈ దంపతులు గ్రామాల్లో, స్లమ్ ఏరియాల్లో తిరిగే అమ్మాయిలను/ అబ్బాయిలను ఒకచోట చేరి ఒకేషనల్ కోర్స్‌ల్లో జాయిన్ చేస్తారు. దాంతో పాటు జీవిత పాఠాలు కూడా నేర్పిస్తారు. మురికివాడల్లో నుంచి పడిన అడుగులు వ్యాపార ప్రపంచంలో ఎలా ఎదుగాలో చెప్పేలా వీరు వాళ్లని ట్రయిన్ చేస్తారు. వలంటీర్ల ద్వారా ఈ పనులు చేయిస్తున్నారు. 1946లో కేర్ స్నేహితుడితో కలిపి చాందేవాలా కే వాడీ పేరుతో ఒక ఎన్జీవో మొదలు పెట్టారు. ఆ తర్వాత దాన్ని తానే స్వయంగా కేర్‌వాడీగా పేరు మార్చి సేవా పనులు చేసేవారు. కానీ 90వ దశకం వచ్చేసరికి ఆ పనులను మరింత విస్తరించాలనుకున్నారు. దానికి భార్య మ ృణాళిని ఆలోచనలూ తోడయ్యాయి. ఆమె చెప్పిన ప్రకారం.. పేద మహిళలకు కుట్లు, అల్లికల పనులు, పేద విద్యార్థులకు మొబైల్ రిపేరింగ్, ఇతర పనులూ నేర్పించేలా ప్రణాళికలు రూపొందించారు. కొన్ని హొటల్స్ కూడా ఇండస్ట్రీ పార్ట్‌నర్‌లుగా చేరి వీరికి సహాయం అందించడం మొదలుపెట్టాయి. దీంతో 18 రాష్ట్రాల్లో 70 సెంటర్లను ప్రారంభించారు. సంవత్సరానికి దాదాపు లక్షమంది వరకూ ఆయా వ ృత్తుల్లో నిష్ణాతులై బయటకి వస్తున్నారు. ఇప్పటిదాకా వీరి వల్ల ఉపాధి పొందిన వారిలో దాదాపు 7లక్షల మంది ఉన్నారు. వాళ్లందరూ ఈ దంపతులకు రుణపడి ఉన్నామని ముక్తకంఠంతో చెబుతున్నారు.

## జిడ్డుగారే జుట్టుకు..



జుట్టు కుదుళ్ల నుంచి నూనె కారడం మామూలే. ఈ ఎండాకాలంలో జిడ్డు మరి ఎక్కువగా కారుతుంది. అందుకే సరైన రీతిలో జుట్టు సంరక్షణ చేయకపోతే జుట్టు ఊడిపోతుంది.

తరుచుగా తలంటుకోమని ఎవరూ చెప్పరు. కానీ జిడ్డు ఎక్కువగా ఉన్న జుట్టు ఉంటే మాత్రం రోజు విడిచి రోజు తలస్నానం చేయాలి. ఇలా చేస్తే అదనంగా కారే జిడ్డు తగ్గిపోతుంది. అయితే మైల్డ్ షాంపూలతో మాత్రమే తలస్నానం చేయాల్సి ఉంటుంది.

జిడ్డు కారుతున్నప్పుడు తలస్నానం చేసే సమయం లేకపోతే.. జుట్టు పైన బేబీ పౌడర్ చల్లుకోండి. ఓ రెండు నిమిషాల తర్వాత జుట్టును చక్కగా దువ్వుకోవాలి. ఇలా చేయడం వల్ల జిడ్డు తొలిగిపోవడమే కాదు.. జుట్టు నుంచి మంచి వాసన కూడా వస్తుంది.

రెండు నిమ్మకాయల రసాన్ని రెండు కప్పుల నీటితో కలిపి నిల్వ చేయండి. ప్రతీసారి తలంటుకున్నప్పుడు జుట్టును ఆరబెట్టాక ఈ రసంతో మసాజ్ చేసి కాసేపటి తర్వాత మామూలు నీటితో కడిగేయాలి.

గుడ్డులోని తెల్లసొనలో, టీ ట్రీ ఆయిల్ లేదా ఆలివ్ నూనె కలిపి పొడి జుట్టుకి పట్టించాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ చిట్కాను వారానికోసారి ప్రయత్నిస్తే మంచి ఫలితం ఉంటుంది.

## రాజ్మా, చిక్కుడు గింజల సూప్



కావల్సినవి: రాజ్మా - కప్పు, చిక్కుడు గింజలు - కప్పు, టొమాటోలు- రెండు, ఎండుమిర్చి - రెండు, ఉల్లిపాయ- ఒకటి, నిమ్మరసం - రెండు చెంచాలు, వేయించిన జీలకర్ర పొడి - చెంచా, కొత్తిమీర తరుగు - రెండు చెంచాలు, నూనె- రెండు చెంచాలు, ఉప్పు-తగినంత.

తయారీ: రాజ్మా గింజల్ని పన్నెండు గంటలపాటు నానబెట్టుకోవాలి. తరవాత ఉప్పు వేసి కుక్కర్‌లో చిక్కుడు గింజలతో సహా ఐదారు కూతలు వచ్చేవరకూ ఉడికించుకుని తీసుకోవాలి. చల్లారాక ఆ రెండింటినీ ముద్దలా చేసుకోవాలి. అడుగు మందంగా ఉన్న గిన్నెను పొయ్యిమీద పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక ఎండుమిర్చి, ఉల్లిపాయ, టొమాటో ముక్కలు వేసి వేయించాలి. అన్నీ బాగా వేగాక రాజ్మా ముద్ద, రెండు కప్పుల నీళ్లు పోసి చిక్కగా అయ్యేవరకూ ఉడికించుకోవాలి. తరవాత జీలకర్రపొడీ, నిమ్మరసం, మరికొంచెం ఉప్పు వేయాలి. ఇది కాస్త చిక్కగా అవుతున్నప్పుడు కొత్తిమీర తరుగు వేసి దింపేయాలి.

## మంచినీళ్లు తాగడం లేదా?




ఎండలు పెరుగుతుంటే... మనం తీసుకోవాల్సిన నీటి పరిమాణం కూడా పెంచాల్సిందే. అవసరమైనన్ని నీళ్లు తాగకపోతే డీహ్రైడ్రేషన్ సమస్యా సహజమే. ఈ రోజు నుంచి ఎక్కువ నీళ్లు తాగాలనుకుంటాం... కానీ పనిలో పడి ఆ విషయమే మర్చిపోతాం. అలాకాకుండా ఉండాలంటే వాటర్ డ్రింక్ రిమైండర్, హైడ్రో కోచ్ లాంటి యాప్‌లను ప్రయత్నించి చూడండి. వీటిలో రోజుకు ఎన్ని నీళ్లు తాగాలనుకున్నామో నమోదు చేసుకుంటే సమయమైనప్పుడల్లా ఒక అలారం మోగిస్తుంది. బరువు తగ్గించడంలోనూ నీళ్ల పాత్ర కీలకమైందే. అందుకే వీటిలో మన బరువును ఎప్పటికప్పుడు బేరీజు వేసుకునే వెసులుబాటు కూడా ఉంది. మన బరువు చెబితే ఎన్ని నీళ్లు తాగాలో కూడా ఆ యాప్‌లు చెప్పేస్తాయి. మనం తీసుకున్న నీళ్లూ, బరువు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటే ఒక గ్రాఫ్ కూడా తయారు చేస్తాయా యాప్‌లు.

# ఇప్పుడు వాళ్లే అప్పులిస్తున్నారు..!





తెలుగు రాష్ట్రాల్లోని అన్ని గ్రామాల పరిస్థితే అక్కడ కూడా! ఎక్కువగా మధ్య, దిగువ తరగతి కుటుంబాలే. వ్యవసాయంపై ఆధార పడ్డవాళ్లే. ఏటా పంటకోసమే కాకుండా.. పిల్లల చదువులూ, అనారోగ్యాలూ, అవసరమైతే పెళ్లిళ్లు వంటివాటికి భారీగానే అప్పులు చేస్తుండేవారు. వందకి పది రూపాయల వంతున అప్పులు తెచ్చుకునేవారు. ఇందుకోసం కుదువపెట్టిన ఒంటిపై నగలూ, భూమి పత్రాలూ అన్నీ కోల్పోయేవారు. కేవలం ఐదేళ్లలో ఆ పరిస్థితి తలకిందులైంది! ఇప్పుడు దేశ, విదేశీ సంస్థలకి పొదుపూ, పెట్టుబడులపై పాఠాలు చెప్పగలుగుతున్నారు.

ఒకప్పుడు అప్పులతో ఇబ్బందిపడ్డ మహిళలు ఇప్పుడు వ్యాపారస్తులయ్యారు. ఇదంతా ఎలా సాధ్యమైంది!

పొదుపు.. ఇదొక్కటే ఆ మహిళల జీవితాన్నీ, ఆలోచనాధోరణిని మార్చేసిందని చెప్పాలి! సమష్టి ఆర్థిక క్రమశిక్షణతో సాధించిన పొదుపు.. సమైక్యంగా చేసిన పెట్టుబడులే వాళ్లని ఇప్పుడు ఈస్థాయికి తీసుకొచ్చాయి. వరంగల్ పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది ఎలుకుర్తి గ్రామం. 2013లో ఈ గ్రామంలోని మహిళలకి ఓ వరంలా అందివచ్చింది స్వయం సహాయక సంఘం ఏర్పాటు! ముందుగా వీరిని అనంతపురం జిల్లాకు పంపించి అక్కడ సంఘాల పని తీరుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఆ చ్కైతన్యంతో మొదట్లో వీరు కష్టపడి సంపాదించిన దాంట్లో ఖర్చులన్నీపోనూ నెలకు రూ.50 చొప్పున పొదుపుచేయడం ప్రారంభించారు. అందరూ కలిసి వేలాది రూపాయలు పొదుపుచేశాక.. ఆ సొమ్ముని చిరువ్యాపారాల కోసం వినియోగించడం మొదలుపెట్టారు. దీనికితోడు ఐకేపీ, లింకు రుణాలు, బ్యాంకుల ద్వారా రుణాలు, స్త్రీనిధి వంటివి వాళ్లకెంతో ఉపయోగపడ్డాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఏదోక వ్యాపారం చేసుకుంటున్న మహిళలే కనిపిస్తారు. కిరాణా, వస్త్రాలూ, బేకరీ, గాజులు, ఫోటోస్టూడియో ఇలా ఏదోక వ్యాపారంతో తమ కాళ్లపై తాము నిలబడ్డారు. తమలాంటి మరికొంత మందికి ఆసరాగా నిలుస్తున్నారు. వీరి ఉత్పత్తులను వరంగల్, మహబూబాబాద్, కాజీపేట, హైదరాబాదు తదితర మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. అప్పులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ పిల్లలకు మంచి భవిష్యత్తునిస్తున్నారు. ఇప్పుడు గ్రామంలో సుమారు 98 గ్రామ సహాయక సంఘాలుండగా.. ప్రస్తుతం ఒక్కో సంఘం వద్ద పొదుపు చేసిన మొత్తం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నిల్వ ఉంది. ఫలితంగా వారు అప్పులు తీసుకోవాల్సిన అవసరం తగ్గడంతో పాటు అప్పులిచ్చే స్థాయికి చేరుకున్నారు!

**ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా...**

రుణాలు సకాలంలో చెల్లించడంలో ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తున్నారు. నగదురికార్డులను పక్కాగా నిర్వహిస్తున్నారు. అందుకే ఈ సంఘాల పనితీరును అధ్యయనం చేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 39 స్వచ్ఛంద సంస్థలు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు వచ్చారు. గతేడాది కేంద్ర గ్రామీణాభివ ృద్ధిసంస్థ నుంచి లక్షరూపాయల అవార్డూ, ప్రశంసాపత్రం అందుకున్నారు. అంతేకాకుండా, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ ద్వారా జాతీయ ఉత్తమ స్వయం సహాయక పురస్కారం కూడా అందుకున్నారు.

– మహమ్మద్ అతహర్

# అభాగ్య పిల్లలే... ఆమెకు అతిథులు

ఇరవై సంవత్సరాల కిందట ఏదో పనిమీద హైదరాబాద్ వచ్చిన సుజాతకు ఎప్పటికీ మరిచిపోలేని దుర్ఘటన ఎదురైంది. అప్పటివరకు ఆడిస్తున్న ఏడాదిన్నర వయసున్న కూతురు ఒక్కసారిగా తన కళ్లముందు నుంచి మాయమైంది. అది కూడా రద్దీగా ఉన్న రైల్వేస్టేషన్లో. ఎంత వెతికినా కనిపించలేదు. ఆ తరువాత బిడ్డ కోసం వెతికిన ఊర్లకు లెక్కలేదు. చివరిసారిగా చూసిన ఆ చిన్నారి నవ్వే ఆమె మదిలో మెదిలి కలవరపెట్టేది.

ఇప్పుడా చిన్నారి నవ్వే యాభై మంది దివ్యాంగుల జీవితాల్లో నవ్వులు పూయించడానికి కారణమైంది.

ఏళ్లు గడుస్తూనే ఉన్నా బిడ్డ ఆచూకీ దొరకలేదు. దాంతో ఆదరణా, అవసరం ఉన్న చిన్నారులూ, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు సేవ చేసి వారి చిరునవ్వుల్లోనే తన చిట్టితల్లిని చూసుకోవాలని నిర్ణయించుకుంది సుజాత. ఆ ఆలోచనకు రూపమే 2008లో ప్రారంభించిన 'అతిథి మానసిక వికలాంగుల కేంద్రం'. వరంగల్ జిల్లా హన్మకొండలో ఉందిది. అయిదుగురితో మొదలుపెట్టిన ఆ కేంద్రంలో ఇప్పుడు యాభై మందికి పైగా పిల్లలున్నారు. అక్కడుండే చిన్నారులెవ్వరూ సొంతంగా పనులు చేసుకోలేరు. ఎవరో ఒకరి సాయం కావాల్సిందే. కనీసం వారికున్న అవసరమేంటో చెప్పగలిగేలా చెయ్యాలనుకుంది. వేరే శిక్షకులతో కాకుండా ఆ పని తనే చేస్తే సంత ృప్తి దొరుకుతుందనిపించి వాళ్లకు శిక్షణిచ్చేలా అవసరమైన కోర్సులూ పూర్తిచేసింది. ఇప్పుడు స్పష్టంగా మాట్లాడలేని పిల్లలకు నెమ్మదిగా కొన్ని మాటలు పలికేలా తనే శిక్షణ ఇవ్వగలుగుతోంది. ఆశ్రమంలో ఉన్నవాళ్లకే కాదు... ఇతర పిల్లలకు కూడా చేయూతగా నిలుస్తోంది. ఇప్పుడు 'మా మాటలు వినని పిల్లలు కూడా సుజాత చెప్తే వెంటనే ఏమైనా నేర్చుకుంటారు' అంటారు పిల్లల తల్లిదండ్రులు. ఆ ఆశ్రమం నిర్వహణ మొదట్లో కాస్త ఖర్చుతోనే పూర్తయిపోయేది. ఇప్పుడా వ్యయం పెరగడంతో ఇద్దరు కూతుళ్లూ, భర్త సంపాదన కూడా దాని కోసమే వెచ్చించడం ఆదర్శనీయం.



**ఉపాధి కూడా!**

పదిహేను సంవత్సరాలు పైబడిన పిల్లలను సొంతంగా ఉపాధి సంపాదించుకునేలా కుట్లూ, అల్లికలూ, కొవ్వొత్తులు తయారు చేయడంలో అక్కడే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అక్కడిచ్చే తర్ఫీదూ, మనోధైర్యంతో మిమిక్రీ, న ృత్యం, క్రీడల్లోనూ ఆ పిల్లలు ప్రతిభ కనబరుస్తున్నారు. దివ్యాంగుల కోసం నిర్వహించే పోటీల్లో పాల్గొంటూ అనేక పతకాలు సాధిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లో 11 బంగారు, 17 వెండి, 12 కాంస్య పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సేవల్ని గుర్తించిన కేంద్రప్రభుత్వం అతిథి సంస్థను పురస్కరించింది. 2016లో సావిత్రీబాయి పూలే ఫెల్లోషిప్ జాతీయ అవార్డుకు కూడా సుజాత ఎంపికయ్యారు.

# నూనె పదార్థాలు ఎందుకు?



వేసవి వచ్చేసింది. ఈ కాలంలో తీసుకునే ఆహారం శరీరానికి చల్లదనాన్ని ఇవ్వాలి. అదే సమయంలో మనం ఏది తీసుకున్నా తేలిగ్గా జీర్ణం కావాలి. ముఖ్యంగా నూనె పదార్థాలను తగ్గిస్తూనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటంటే...

- వేసవిలో మంచినీటికి మించిన ఔషధం లేదు. ఎండవేడి వల్ల చెమట రూపంలో శరీరంలోని నీరంతా బయటకు పోతుంది. దాంతో డీహైడ్రేషన్ సమస్య ఎదురవుతుంది. అందుకే దాహం వేసినా, వేయకున్నా ప్రతి గంటకోసారి నీళ్లు తాగుతుండాలి.
- ఈ కాలంలో చాలామంది చేసే పని శీతలపానీయాలు ఎక్కువగా తీసుకోవడం. కానీ వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. వాటిల్లోని రసాయనాల వల్ల బరువు పెరగడంతోపాటూ జీర్ణ సంబంధ సమస్యలూ ఎదురుకావచ్చు.
- నీటిశాతం ఎక్కువగా ఉండే కూరగాయలు తింటే మంచిది. ఆకుకూరలూ, బీట్‌రూట్, బీరకాయ, సొరకాయ, టొమాటో, దోసకాయ... ఎక్కువగా తీసుకోవాలి. అలాగే పుచ్చకాయ, ద్రాక్ష, పైనాపిల్, తర్బూజా వంటివి బాగా తినాలి. ఇంట్లో తయారుచేసుకునే ప్రతీ పానీయంలోనూ సబ్జా గింజలను నానబెట్టి వాడితే మంచిది. శరీరానికి చల్లదనం అందుతుంది.
- నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ, పుదీనా రసం, పల్చని మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకుంటే శరీరానికి తేమ అందుతుంది. డీహైడ్రేషన్ సమస్య కూడా ఎదురుకాదు.
- నూనెలో వేయించి తీసే గారెలూ, సమోసాలూ, చిప్స్, బజ్జీలు వంటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండటమే కాదు, కుదిరితే ఈ కాలంలో పూర్తిగా మానేయడం మంచిది. కడుపు ఉబ్బరం సమస్యకు దారితీస్తాయివి.

www.readwhere.com

# కార్నివాల్ ఉత్పత్తి షురూ



**ఆలస్యమవుతున్న ఎలక్ట్రిక్ కార్ల తయారీ యూనిట్**

**అనంతపురం-ప్రజాపాలన:** కియా ప్లాంట్ విస్తరణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క ృషితో ఏపీలోని అనంతపురం జిల్లా పెనుకొండ మండలంలో ఏర్పాటైన కంపెనీ యూనిట్‌లో కార్ల తయారీ అంచనా మేరకు సాగుతున్నా ఎలక్ట్రిక్ కార్ల యూనిట్ ఊసే లేకపోవడంతో పరిశ్రమ విస్తరణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సందర్భంలో ఏయూఆర్ఐసీ (ఔరంగాబాద్ ఇండస్ట్రియల్ సిటీ) ఢిల్లీ-ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాంతంలో కియా ఉత్పత్తులను ప్రారంభించే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అనంతపురం పరిశ్రమలో ఎలక్ట్రిక్ కార్ల తయారీ ప్లాంట్ ఆలస్యంకావడం సందేహాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. కార్ల ఉత్పత్తి చేపట్టి ఏడాది గడిచినా ఎగుమతికి సంబంధించిన ప్రా?థమిక పనుల్లో జాప్యం జరుగుతోందని సమాచారం. ప్రస్తుతం కంపెనీ యూనిట్‌లో రెండు షిఫ్టులు 16 గంటల పాటు పనిచేస్తుండగా గంటకు 450 కార్ల ఉత్పత్తి జరుగుతోంది. మరో షిఫ్టును ప్రారంభించి ఏడాదికి మూడు లక్షల కార్లను తయారు చేయాలని కంపెనీ యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ సెల్టోస్ కారును మార్కెట్లో విక్రయిస్తోంది. మరో మోడల్ కార్నివాల్‌ను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని బుకింగ్స్ ప్రారంభించింది. ఇక కియాకు అనుబంధంగా భవిష్యత్తులో ఎలక్ట్రిక్ హైబ్రిడ్ వాహనాల ఉత్పత్తి చేసేందుకు గత ఏడాదే ప్లాంటులో అనువుగా కెఎంఐ కేంద్రంలో ప్రొడక్షన్ లైన్లన్లు డిజైనింగ్ చేశారు.ఇందుకోసం 650 ఎకరాలకుపైగా భూమి అవసరమని కియా.. ఏపీఐఐసీని కోరింది. గత ప్రభుత్వం అవసరమైన భూమిని ఇచ్చేందుకు ఎర్రమంచి, అమ్మవారుపల్లి, చిన్నపరెడ్డిపల్లి, మునిమడుగు గ్రామాల పరిధిలో వేయి ఎకరాల వరకు భూములను గుర్తించింది. కియా ప్రధాన ప్లాంటు వెనకే ఎలక్ట్రికల్ కార్ల యూనిట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఏపీఐఐసీ భూమిని సిద్ధంగా ఉంచింది. ఇటీవల కాలంలో కియా విస్తరణకు తగినంత సహకారం లభించడం లేదనే విమర్శలున్నాయి. భారత్‌కు కియా వస్తున్న నేపథ్యంలో అప్పట్లో పోటీపడిన ఔరంగాబాద్ ఇండస్ట్రియల్ సిటీ కియా ఉత్పత్తుల కోసం ఆరాటపడుతున్నట్టు సమాచారం. ఎలక్ట్రికల్ కార్ల ఉత్పత్తికి అవసర మైన భూముల సేకరణ పూర్తయినా పనులు ప్రారం భం కాకపోవడంతో ఆ ప్లాంటు ఏర్పాటవుతుందా లేక తరలిపోతుందా అన్న చర్చ జరుగుతోంది.


## ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | |
|---|---|---|---|
| విజయవాడ | అప్పాజీ | 9000621111 | విజయవాడ (సెంట్రల్) |
| పొన్నూరు | సువర్ణరాజు | 8639813580 | పొన్నూరు అసెంబ్లీ |
| నందిగామ | రత్నరాజు | 7207707727 | నందిగామ అసెంబ్లీ |
| బాపట్ల | సిహెచ్ సురేష్ | 9849129115 | బాపట్ల అసెంబ్లీ |
| నల్లగొండ | రామకృష్ణ | 9849751515 | మిర్యాలగూడ అసెంబ్లీ |
| ఒంగోలు | అప్పాజీ | 9000621111 | ఒంగోలు అసెంబ్లీ |
| చేవెళ్ల | నారాయణదాసు | 9849526878 | చేవెళ్ల అసెంబ్లీ |
| కూకట్‌పల్లి | కళ్యాణ్ సి.ఎం | 7842672389 | కూకట్‌పల్లి అసెంబ్లీ |
| మేడ్చల్ జిల్లా | ఒరుసు లింగస్వామి | 9640000892 | మేడ్చల్ అసెంబ్లీ |
| తెల్లాపూర్ | డి.ప్రసాదరావు | 9553999990 | పటన్ చెరు అసెంబ్లీ |
| మచిలీపట్నం | సూర్యరాజేశ్వరరావు | 7660807089 | మచిలీపట్నం అసెంబ్లీ |
| శేరి లింగంపల్లి | జి. సాయి శైలజ | 8919627871 | శేరిలింగంపల్లి అసెంబ్లీ |
| కుత్బుల్లాపూర్(ని) | షేక్ అన్వర్ భాష | 7993047109 | కుత్బుల్లాపూర్ అసెంబ్లీ |
| కడప | కల్లూరు మనోహర్‌రెడ్డి | 9866135188 | కడప అసెంబ్లీ |
| రామగుండం | ఎ. భారత్ | 8500881891 | రామగుండం అసెంబ్లీ |
| ఉప్పల్ | కె. నరోత్తమ్‌రెడ్డి | 9346970159 | ఉప్పల్ అసెంబ్లీ |



## 'స్నేహ' మ్యారేజ్‌బ్యూరో

### వరుడు కావలెను

1.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 29 ఎత్తు 5 .4 ఎంఏ చదివిన ప్రైవేట్ టీచర్ వధువు కి వరుడు కావలెను (0894 )

2.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 29 ఎత్తు 5 .0 ఎం .టెక్ చేసి సివిల్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వధువు కి వరుడు కావలెను (1020 )

3.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 28 ఎత్తు 5 .2 బి టెక్ చదివిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వధువుకి వరుడు కావలెను (అ0846 )

4.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 27 ఎత్తు 5 .3 ఎం సి ఏ చేసిన వధువు కి వరుడు కావలెను (0871 )

5.ఎస్సి మాదిగ హిందూ(33) ఎత్తు 5 .6 బిఎస్సి నర్సింగ్ -నర్సుగా వర్క్‌గా చేస్తున్న వధువుకి వరుడు కావలెను (0986 )

6.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 34 ఎత్తు 5 .4 ఎంబి.బి.ఎస్ చేసిన వధువుకి వరుడు కావలెను (0737 )

7.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 36 ఎత్తు 5.6 ఎం.బి ఏ చదివినఅసోసియేట్ గా వర్క్ చేస్తున్న వధువుకి వరుడు కావలెను (0799)

8.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 27 ఎత్తు 5 .5 బి టెక్ చదివిన వధువుకి వరుడు కావలెను (అ0963 )

### వధువు కావలెను

1.ఎస్సి మాల హిందూ వయస్సు 33 ఎత్తు 5 .7 ఎం టెక్ చేసిన ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వరుడు కి వధువు కావలెను (0710)

2.ఎస్సి మాల హిందూ వయస్సు 31 ఎత్తు 5 .5 బి టెక్ చేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను

3.ఎస్సి మాల హిందూ (30) ఎత్తు 5 .8 బిటెక్ చేసిన ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను(0929 )

4.ఎస్సి మాదిగ క్రిస్టియన్ (36) ఎత్తు 5.6 10 చదివిన కార్పెంటర్‌గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను (1033 )

5.ఎస్సి మాదిగ హిందూ వయస్సు 29 ఎత్తు 5 .6 ఎం కాం చేసిన ప్రైవేట్ జాబ్ చేస్తున్న వరుడు కి వధువు కావలెను (1036 )

6.ఎస్సి మాల హిందూ వయస్సు 30 ఎత్తు 5 .8 బి టెక్ చదివిన ప్రైవేట్ జాబ్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను (0958 )

7.ఎస్సి మాదిగ హిందూ (33) ఎత్తు 5 .6 ఎంబిబియస్ చదివిన డాక్టర్ గా వర్క్ చేస్తున్న వరుడుకి వధువు కావలెను(0547 )

8.ఎస్సి మాల హిందూ వయస్సు 27 ఎత్తు 5 .9 బి టెక్ చదివిన పంచాయతీ సెక్రెటరీ గా గవర్నమెంట్ జాబ్ చేస్తున్న వరుడు కి వధువు కావలెను (0872 )

***వివరాలకై సంప్రదించండి: హైదరాబాద్:7660027684,9133312134, గుంటూరు : 7660027672 వైజాగ్ : 7660027665***


# కొత్త ఫీచర్లతో పోకో ఎక్స్2 స్మార్ట్‌ఫోన్..

**న్యూదిల్లీ-ప్రజాపాలన:** చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమి తమ వినియోగదారులకు శుభవార్త చెప్పింది. భారత మార్కెట్‌లో పోకో ఎక్స్2 స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ పేర్కొంది. ఫిబ్రవరి నెల 4వ తేదీన పోకో ఎక్స్2 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పోకో ఫోన్ ఫీచర్స్ ఇలా ఉన్నాయి. స్నాప్‌డ్రాగన్ 730జీ, ఆండ్రాయిడ్ 10, యూఎస్‌బీ టైప్-సీ పోర్టు, 3.5ఎంఎం హెడ్‌ఫోన్ జాక్ ఉంటుంది. ఫోన్ ధర ఎంత ఉంటుందనేది కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు.

## ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే సర్వే..!



**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** దేశంలో వినియోగదారుల డిమాండ్ ఏమాత్రం తగ్గలేదని ఐహెచ్‌డీఎస్ సర్వే తెలిపింది. ఇటీవల కాలంలో భారత్‌లో వినియోగదారల డిమాండ్ క్షీణించిందని జాతీయ నమూనా సర్వే (ఎన్ఎస్ఎస్) వివరాల ఆధారంగా పలు సర్వేలు వెల్లడించినప్పటికీ.. తాజా సర్వే ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే అంశమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐహెచ్‌డీఎస్ నేత ృత్వంలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సిఎఇఆర్), మేరీల్యాండ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వినియోగదారుల డిమాండ్‌పై అధ్యయనం చేశారు. రాజస్థాన్‌లో 2,706 , బీహార్‌లో 1,643, ఉత్తరాఖండ్ 479 కుటుంబాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేశామని ఐహెచ్‌డీఎస్ సర్వే తెలిపింది.ఎన్ఎస్ఎస్ సర్వేకు భిన్నంగా 2011-17 మధ్య కాలంలో ప్రజల వినియోగం పెరిగిందని సర్వే అభిప్రాయపడింది. మరోవైపు తలసరి ఆదాయంలో వ ృద్ధి 2004-05, 2011-12 మధ్యకాలంలో గణనీయంగా తగ్గిందని తెలిపింది. 2011-17 మధ్య కాలంలో తలసరి ఆదాయం, తలసరి వినియోగం వరుసగా 3.5, 2.7 శాతం పెరిగిందని సర్వే పేర్కొంది. 2004-05, 2011-12 సంవత్సరాలలో కుటుంబాలకు చెందిన తలసరి ఆదాయ వృద్ధి 7.2 శాతంగా ఉండగా, తలసరి వినియోగ వ ృద్ధి 4 శాతంగా నమోదైనట్టు సర్వే తెలిపింది.2004-05, 2011-12 మధ్య కాలంలో వాహనాల కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో జరిగాయని, కార్లు, మోటారు వాహనాల కొనుగోళ్లు 22 శాతానికి పెరిగాయని, 2017 నాటికి మరో పది పాయింట్లు పెరిగినట్లు సర్వే ప్రకటించింది. ఆర్థిక విధానాల రూపకల్పనలో వినియోగ డిమాండ్ కీలక పాత్ర పోషిస్తుందని ఎన్ఎస్ఎస్ పేర్కొన్న విషయం తెలిసిందే. స్పష్టమైన డాటా లేకపోవడం వల్లే ఆర్థిక విధానాలను రూపకల్పన చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

## ఎయిర్‌ఇండియా దక్కేది వీరికే..?

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:**నష్టాలతో సతమతమవుతున్న ఎయిర్‌ఇండియాలో నూరు శాతం వాటా విక్రయానికి ఇన్వెస్టర్ల నుంచి ప్రభుత్వం సోమవారం ప్రిలిమినరీ బిడ్లను ఆహ్వానిస్తుండటంతో ఎయిర్‌లైన్‌ను ఎవరు దక్కించుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఎయిర్‌ఇండియాను కొనుగోలుకు మొగ్గుచూపే బయ్యర్లు ఈ ఏడాది మార్చి 17 నాటికి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)కు స్పందించాల్సి ఉంటుంది. ఎయిర్‌ఇండియాను చేజిక్కించుకునేందుకు టాటా గ్రూప్, హిందూజాలు, ఇండిగో, స్పైస్‌జెట్ సహా కొన్ని ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు పోటీ పడవచ్చని భావిస్తున్నారు. మరోవైపు దేశీ విమానయాన సంస్థలతో కలిసి కొన్ని విదేశీ ఎయిర్‌లైన్స్ కూడా సంయుక్త బిడ్ల ద్వారా బిడ్డింగ్ ప్రక్రియలో పాలుపంచుకునే అవకాశం ఉంది.ఎయిర్‌ఇండియా పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోవడంతో పాటు ఆర్థిక మందగమనం వంటి ప్రతికూల పరిస్థితులున్నా ఎయిర్‌ఇండియాకు విస్త ృతంగా ఉన్న దేశీ, విదేశీ నెట్‌వర్క్..లండన్, దుబాయ్ వంటి కీలక విదేశీ విమానాశ్రయాల్లో ట్రాఫిక్ రైట్స్, స్లాట్‌లు, సాంకేతిక సిబ్బంది కలిగి ఉండటం, పెద్ద సంఖ్యలో విమానాలు ఉండటంతో కొనుగోలుదారులు టేకోవర్‌కు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎయిర్‌లైన్ వ్యాపారం నుంచి పూర్తిగా తప్పుకోవాలని భావిస్తుండటంతో కొనుగోలుదారులు లేవనెత్తే డిమాండ్లను అంగీకరించి విక్రయ ప్రక్రియను పూర్తిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలు పంపుతోందని ఖతార్ ఎయిర్‌వేస్ ఇండియా మాజీ చీఫ్ రాజన్ మెహ్రా పేర్కొన్నారు. కాగా ఎయిర్‌ఇండియా ప్రస్తుతం రోజుకు సగటును రూ 20-25 కోట్ల నష్టంతో నడుస్తోంది.

## ఎయిర్ ఇండియా విక్రయంపై కోర్టుకెళ్తా'

ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ ఎయిర్‌లైనర్ ఎయిర్ ఇండియా విక్రయంపై విపక్షాలకు తోడు బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సైతం మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఎయిర్ ఇండియాలో నూరు శాతం వాటా విక్రయానికి పూనుకుంటే తాను న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి హెచ్చరించారు. ఎయిర్ ఇండియా అమ్మకం ప్రక్రియపై స్వామి స్పందిస్తూ ఇది జాతి వ్యతిరేక నిర్ణయమని ట్వీట్ చేశారు. మరోవైపు ఈ నిర్ణయంపై విపక్ష కాంగ్రెస్ మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడింది. (ఎయిర్ ఇండియా దక్కేది వీరికే..?)
'ప్రభుత్వం వద్ద డబ్బు లేకుంటేనే ఇలాంటివి చేస్తుంటారు..భారత ప్రభుత్వం దగ్గర డబ్బులేవ్..వ ృద్ధి 5 శాతానికి దిగజారింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ కోట్లు బకాయిలు పేరుకుపోయాయి..ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ఆస్తులన్నీ అమ్మకానికి పెట్టా'రని కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ఎద్దేవా చేశారు. కాగా నష్టాల్లో కూరుకుపోయిన ఎయిర్‌ఇండియా అమ్మకానికి సంబంధించి ప్రభుత్వం సోమవారం ప్రిలిమనరీ బిడ్లను ఆహ్వానించింది. మార్చి 17లోగా ఆసక్తి వ్యక్తీకరణను తెలపాలని ఈ ప్రకటనలో ప్రభుత్వం బిడ్డర్లను కోరింది.





## రూ. 3 లక్షల కోట్లతో 22 ఎక్స్‌ప్రెస్‌వేలు

**వచ్చే మూడేళ్లలో మూడు పూర్తి: గడ్కరీ**

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** దేశవ్యాప్తంగా నిర్మించ తలపెట్టిన 22 ఎక్స్‌ప్రెస్‌వేలలో ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే, ట్రాన్స్-రాజస్థాన్, ట్రాన్స్-హరియాణా మూడింటిని వచ్చే మూడేళ్లలో పూర్తి చేస్తామని రహదారుల శాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. సుమారు 7,500 కిలోమీటర్ల పొడవు కలిగిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెసవేలు, కారిడార్లను 2025కల్లా రూ.3.10 లక్షల కోట్ల వ్యయంతో పూర్తి చేయనున్నామని వెల్లడించారు. 1320 కిలోమీటర్ల పొడవుతో దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెసవేగా నిలవనున్న ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ హైవే పని ఇప్పటికే మొదలైందని గడ్కరీ గుర్తుచేశారు.దీని నిర్మాణం కారణంగా రెండు నగరాల మధ్య ప్రయాణ దూరం 24 గంటల నుంచి 13 గంటలకు తగ్గుతుందని పేర్కొన్నారు. మొత్తం ప్రాజెక్టుల్లో ఆరు ఎక్స్‌ప్రెసవేలకే రూ.1.45 లక్షల కోట్ల వ్యయం అవుతుండగా, మిగిలిన 16 గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లకు రూ.1.65 లక్షల కోట్లు ఖర్చుపెట్టనున్నట్లు వెల్లడించారు. అత్యంత కీలకమైన ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెసవేను 51 ప్యాకేజీల్లో నిర్మిస్తామని.. భూ సమీకరణతోనే రూ.16 వేల కోట్లను ఆదా చేశామని తెలిపారు.

## రిలయన్స్ 'ఇంధన' వ్యాపారానికి ఢోకా లేదు.. కేజీ బేసిన్ నుంచి మరింత గ్యాస్

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఇంధన వ్యాపార రంగానికి స్వస్థి చెప్పి డిజిటల్ టెక్నాలజీలపై ద ృష్టి పెట్టే అవకాశం ఉందన్న వార్తల్ని మార్కెట్ విశ్లేషకులు తోసిపుచ్చుతున్నారు. 'బెర్న్‌స్టీన్' అనే మార్కెట్ విశ్లేషణ సంస్థ అయితే అసలు ఆ అవకాశమే లేదని పేర్కొంది. ఆంధ్ర ప్రదేశ్ తీరంలోని కేజీ బేసిన్ కొత్త బావుల నుంచి రిలయన్స్ ఈ సంవత్సరం గ్యాస్ ఉత్పత్తి ప్రారంభించే అవకాశం ఉందని కూడా తెలిపింది. పెట్రో రసాయనాల వ్యాపారంలో సౌది ఆరామ్‌కో కంపెనీకి 20 శాతం వాటా అమ్మేందుకు రిలయన్స్ ఇప్పటికే సంప్రదింపులు జరుపుతోంది.ఈ చర్చలు ఈ ఏడాది మార్చికల్లా పూర్తవుతాయని, గత ఏడాది ఆగస్టులో చైర్మన్ ముకేశ్ అంబానీ ప్రకటించారు. దీనికి తోడు పెట్రోల్, డీజిల్ రిటైల్ మార్కెట్‌లో ప్రవేశించేందుకు బ్రిటిష్ పెట్రోలియం (బీపీ) కంపెనీతో కలిసి రిలయన్స్ ఒక జాయింట్ వెంచర్ (జేవీ) కంపెనీని ఏర్పాటు చేసింది. ఈ జేవీ ఈక్విటీలో రిలయన్స్‌కు 51 శాతం, బీపీకి 49 శాతం వాటా ఉంటాయి. దీంతో ఆర్ఐఎల్ ఇంధన వ్యాపారం నుంచి తప్పుకుంటున్నట్టు మార్కెట్‌లో వార్తలు వినిపిస్తున్నాయి.

**వృద్ధికి మరింత అవకాశం..**ఈ రెండు చర్యలను రిలయన్స్ ఇంధన వ్యాపారానికి మరింత ఊతం ఇచ్చే చర్యలుగా చూడాలే తప్ప ఆ రంగం నుంచి రిలయన్స్ తప్పుకునేవిగా చూడకూడదని 'బెర్న్‌స్టీన్' పేర్కొంది. ఇందులో అరామ్కోతో ఒప్పందం ఖరారైతే జామ్‌నగర్‌లోని రిలయన్స్ రిఫైనరీకి రోజూ అవసరమైన 12.4 లక్షల పీపాల ముడి చమురులో 40 శాతం (5 లక్షల పీపాలు) ముడి చమురు, రాయితీ ధరతో లభిస్తుందని అంచనా వేసింది. బీపీతో ఒప్పందంతో, ఆ కంపెనీకి పెట్రోల్, డీజిల్ రిటైల్ మార్కెటింగ్‌లో ఉన్న నైపుణ్యాలు రిలయన్స్‌కు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది.

## విదేశాల్లో భారత కంపెనీల లిస్టింగ్


**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** విదేశీ మార్కెట్లలో భారత కంపెనీలు తమ ఈక్విటీ షేర్లను నమోదు చేయడానికి ప్రభుత్వం అనుమతించే ఆలోచన చేస్తోంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖతోపాటు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కూడా భారత కంపెనీలు విదేశాల్లో తమ ఈక్విటీ షేర్లను నమోదు చేయడానికి అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది.

## గిడ్డంగుల భారీ విస్తరణ

**ఈ ఏడాది కొత్తగా 4 కోట్ల చదరపు అడుగుల స్థలం: సవిల్స్ కన్సల్టెన్సీ**

**ముంబై-ప్రజాపాలన:** పెరుగుతున్న సాంకేతికత, ప్రభుత్వం అనుసరిస్తున్న సంస్కరణ విధానాల కారణంగా గిడ్డంగుల రంగానికి (వేర్‌హౌసింగ్) మరింతగా డిమాండ్ పెరుగుతోందని, ఈ ఏడాది దాదాపు 4 కోట్ల చదరపు అడుగుల స్థలం వేర్‌హౌసింగ్ రంగంలోకి కొత్తగా రాబోతోందని సవిల్స్ కన్సల్టెన్సీ చేసిన అధ్యయనంలో తేలింది. ఈ మేరకు.. ముంబై, పుణె, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, ఢిల్లీ, కొల్‌కతా నగరాల్లో గిడ్డంగుల రంగం విస్తరించనుందంటూ సవిల్స్ ఒక నివేదికను విడుదల చేసింది. 2019లో గిడ్డంగులకు సుమారు 3.8 కోట్ల చదరపు అడుగుల చోటు అందుబాటులో ఉండగా.. దీనిలో 3.3 కోట్ల చదరపు అడుగుల స్థలం ఉపయోగంలో ఉంది. ఈ వినియోగ స్థలం ఈ ఏడాది చివరికి 3.5 కోట్లకు చేరనుందని ఆ నివేదిక అంచనా వేసింది.

## బ్యాంకింగ్, ఆటోలకు కష్టకాలం: అభిజిత్ బెనర్జీ



**జైపూర్-ప్రజాపాలన:** దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. కార్లు, బైకులకు డిమాండ్ తగ్గడాన్ని ఆయన ప్రస్తావించారు. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందనేందుకు ఇది ఉదాహరణ అన్నారు. బ్యాంకింగ్ రంగం మరిన్ని కష్టాల్లో ఉందన్నారు. ప్రభుత్వం కూడా ఈ రంగాన్ని కష్టాల నుంచి బయట పడేయలేదన్నారు. జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు వచ్చిన బెనర్జీ... విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలు చెప్పారు. 'ప్రస్తుతం ఆర్థిక రంగమే అత్యంత ఆందోళన కలిగించే అంశం. బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒత్తిడిలో ఉంది. ప్రభుత్వం కూడా ఈ రంగాన్ని ఆదుకునే స్థితిలో లేదు' అన్నారు.

**పేదరికంపై పోరుకూ దెబ్బే..**జీడీపీ వ ృద్ధి రేటు మందగించడంపైనా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పేదరిక నిర్మూలన ప్రయత్నాలనూ దెబ్బతీస్తుందన్నారు. పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయన్నారు. ఆర్థిక మందగమనంతో పట్టణాల్లో తక్కువ నైపుణ్యాలు ఉన్న పనుల్లో పని చేసే గ్రామీణ ప్రజలు ఇళ్లకు పంపే నిధులు బాగా పడిపోతాయన్నారు. దీని ప్రభావం గ్రామీణ పేదరిక నిర్మూలనపైనా కనిపిస్తుందన్నారు.

**డేటా విశ్వసనీయతా ముఖ్యమే..**ప్రభుత్వ ఆర్థిక గణాంకాలపై నమ్మకంపోతే ఆర్థిక వి?ధానాలు పని చేయడమూ కష్టమవుతుందని బెనర్జీ చెప్పారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఆందోళన చెందాలన్నారు. విశ్వసనీయ గణాంకాలు లేకపోతే విదేశీ పెట్టుబడిదారులూ వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# వేతన జీవులకు తాయిలాలు డౌటే!

**పన్ను వసూళ్లలో తగ్గుదల ప్రభావం**

**న్యూఢిల్లీ-ప్రజాపాలన:** కేంద్ర బడ్జెట్ సమీపిస్తోంది. దీంతో వచ్చే బడ్జెట్‌లో మాకేంటి? అని వేతన జీవులు, ముఖ్యంగా వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) చెల్లింపుదారులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరి ఆశలకు తగ్గట్టే కార్పొరేట్ టాక్స్ తగ్గించినట్టు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు తగ్గించడమో లేదా పన్ను మినహాయింపులు పెంచడమో చేస్తారని నిన్న మొన్నటి వరకు జోరుగా వార్తలు వినిపించాయి. అయితే ఆర్థిక మందగమనంతో ఈ ఆర్థిక సంవత్సరం పన్ను వసూళ్లు రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.2.5 లక్షల కోట్ల వరకు తగ్గే అవకాశం ఉందని అధికారవర్గాల అంచనా. గత ఏడాది సెప్టెంబరులో ప్రకటించిన కార్పొరేట్ టాక్స్ తగ్గింపుతో ప్రభుత్వ ఖజానాకు రూ.1.5 లక్షల కోట్ల వరకు గండి పడనుంది. జీఎస్‌టీ వసూళ్లు మందగించడంతో మరో రూ.50,000 కోట్లకు ప్రభావం పడుతుందని అంచనా. దీంతో వచ్చే బడ్జెట్‌పై వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు పెద్దగా ఆశలు పెట్టుకోకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**మందగమన దెబ్బ**

ఆర్థిక మందగమనం దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఏ రంగం చూసినా డిమాండ్ లేక ఉసూరుమంటోంది. కంపెనీల ఉత్పాదక సామర్థ్య వినియోగం 70 శాతానికి మించి లేదు. వినియోగదారుల పొదుపుతో ఉత్పత్తి అయిన సరుకులూ అమ్ముడుపోవడం లేదు. దీంతో కీలకమైన ప్రైవేట్ పెట్టుబడులూ అడుగంటాయి. ఈ కష్టాల నుంచి గట్టెక్కేందుకు ఆర్థిక మంత్రి సీతారామన్ గత ఏడాది సెప్టెంబరులో కార్పొరేట్ టాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. గత ఏడాది అక్టోబరు తర్వాత నమోదై 2023 మార్చిలోపు ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలపై పన్ను భారాన్ని మరింత తగ్గించి 15 శాతంగా ఫిక్స్ చేశారు. అయినా ఆర్థిక వ్యవస్థ ఇంకా ఆపసోపాలు పడుతోంది. ఈ పరిస్థితుల్లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు తగ్గించేందుకు ఆర్థిక మంత్రి సీతారామన్ పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చన్నది మార్కెట్‌వర్గాల అంచనా.



**ఆటో ఎల్‌పీజీపై పన్ను పోటు తగ్గించాలి**

వచ్చే బడ్జెట్‌లో తమపైనా పన్నుల భారం తగ్గించాలని ఇండియన్ ఆటో ఎల్‌పీజీ కొయిలిషన్ (ఐఏసీ) ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం ఆటో ఎల్‌పీజీపై 18 శాతం, ఎల్‌పీజీ/సీఎన్‌జీ కన్వర్షన్ కిట్లపై 28 శాతం చొప్పున జీఎస్‌టీ విధిస్తున్నారు. పర్యావరణకు ఏ మాత్రం హాని చేయని ఆటో ఎల్‌పీజీపై ఈ స్థాయిలో పన్ను భారం మోపడం ఏ మాత్రం సమర్థనీయంకాదని పరిశ్రమ పేర్కొంది. 'ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు పర్యావరణానికి హాని చేయని ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నాయి. మన దేశంలో మాత్రం ఇందుకు దోహదం చేసే ఆటో ఎల్‌పీజీ/సీఎన్‌జీపై 18 శాతం, కన్వర్షన్ కిట్లపై 28 శాతం చొప్పున జీఎస్‌టీ విధిస్తున్నారు. దీనిపై ద ృష్టి పెట్టాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరుతున్నాం' అని ఐఏసీ డైరెక్టర్ జనరల్ సుయాష్ గుప్తా కోరారు.

www.readwhere.com

# రేటు పెంచేసిన ఇస్మార్ట్ లేడీ!



హీరోలు రేటు విషయంలో స్లోగా వెళ్లినా నష్టం లేదు. ఎందుకంటే, హీరోయిన్స్ తో పోలిస్తే వారి కెరీర్ ఎక్కువ కాలం కొనసాగుతుంది. కానీ, అందగత్తెల ఆర్భాటం అంతా సునామీలా ఉంటుంది. అమాంతం తెర మీదకొస్తారు. అంతే వేగంగా వెనుదిరుగుతుంటారు. కాబట్టే, నభా నటేశ్ లాంటి ఇంటలిజెంట్ బేబ్స్ తమ డిమాండ్ పొంగుతోన్నప్పుడే ఛార్జీలు కూడా చకచకా పెంచేస్తారు. 'డిస్కోరాజా' సినిమాలో జనాల్ని అలరిస్తోంది నభా నటేశ్. అయితే, ఈమె తెలుగులో ఇప్పటి దాకా చేసింది మూడు సినిమాలే. 'నన్నుదోచుకుందువటే' మూవీతో ఎంట్రీ ఇవ్వగా, తరువాత 'ఇస్మార్ట్ శంకర్'తో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పుడు 'డిస్కోరాజా' సరసన తళుక్కుమంది. కానీ, ఒకే ఒక్క సూపర్ హిట్ ఖాతాలో ఉన్న మన యంగ్ లేడీ ఫీజు మాత్రం నిర్మాతలకి ఫీవర్ వచ్చేసేలా పెంచేసిందట. పాతికేళ్లు నిండని ఈ శాండల్ వుడ్ పాప కన్నడంలోనూ మంచి గుర్తింపునే పొందింది. అయితే, తెలుగులో హాట్ లుక్స్ తో ఆకట్టుకోవటంతో యూత్ లో క్రేజ్ అయితే వచ్చింది. కానీ, నభా ఇప్పుడు ఏకంగా 80 లక్షలు అడుగుతుండటంతో కొందరు దర్శకనిర్మాతలు వెనక్కు తగ్గుతున్నారట. అంతే కాదు, నభా యంగ్ హీరోస్ కంటే స్టార్ హీరోల సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కూడా టాక్ వినిపిస్తోంది. ఇవన్నీ ఎంత వరకూ నిజమో కానీ... ప్రస్తుతానికి సాయితేజ్ తో ఒక మూవీ, బెల్లంకొండ సాయితో మరో మూవీ చేస్తోంది నభా. అవి కూడా హిట్టైతే ఈ బెంగుళూరు బ్యూటీ వన్ క్రోర్ మార్క్ ను కూడా తొందరగానే దాటేయవచ్చు.

## రజనీ కొత్త మూవీ టైటిల్ 'అన్నాత్త'



ఒక వైపున తమిళనాట 'దర్బార్' వసూళ్ల జోరును కొనసాగిస్తూ ఉండగానే, మరో వైపున తదుపరి సినిమాకి సంబంధించిన పనులతో రజనీ బిజీగా వున్నారు. ఆయన 168వ సినిమాకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. అజిత్ కి వరుస విజయాలు ఇచ్చిన శివపై రజనీ అభిమానులు గట్టి నమ్మకాన్నే పెట్టుకున్నారు. ఈ సినిమాకి 'అన్నాత్త' అనే టైటిల్ ను ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది. అధికారికంగా ఈ విషయాన్ని ధ్రువీకరించవలసి వుంది. రజనీకాంత్ సరసన ఖుష్బూ .. మీనా నటిస్తుండగా, ఒక కీలకమైన పాత్రలో కీర్తి సురేశ్ కనిపించనుందని అంటున్నారు. సన్ పిక్చర్స్ వారు నిర్మిస్తున్న ఈ సినిమాలో రజనీకాంత్ డిఫరెంట్ లుక్ తో కనిపించనున్నారనీ, కెరియర్లో చెప్పుకోదగిన పాత్రల్లో ఒకటి ఆయన ఈ సినిమాలో చేస్తున్నారని అంటున్నారు.

## భారీగా అంచనాలు పెంచేస్తున్న 'మరక్కర్' టీజర్



మోహన్ లాల్ .. ప్రియదర్శన్ కాంబినేషన్ అనగానే 'కాలాపాని' సినిమా గుర్తుకు వస్తుంది. ఆంగ్లేయుల అరాచకాలు .. భారతీయుల దేశభక్తిని ఆ సినిమా కళ్లకు కట్టింది. అలాంటి దేశభక్తి చిత్రమే ఈ కాంబినేషన్లో మరోసారి రూపొందుతోంది .. ఆ సినిమా పేరే 'మరక్కర్'. నిన్న విడుదల చేసిన ఈ సినిమా టీజర్ కి అనూహ్యమైన రెస్పాన్స్ వస్తోంది

పోర్చుగీసు వారు కేరళ వైపుకు వచ్చినప్పుడు, వాళ్లను ధైర్యంగా ఎదుర్కున్న యోధుడే 'మరక్కర్' అని కేరళ చరిత్ర చెబుతోంది. పోర్చుగీసువారితో పోరాడిన నావికాదళానికి మరక్కర్ నాయకత్వం వహించాడని అంటారు. ఆయన జీవితచరిత్ర ఆధారంగానే ఈ సినిమా నిర్మితమవుతోంది. భారీ బడ్జెట్ తో రూపొందుతోన్న ఈ సినిమాను మార్చి 26వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ విడుదల తేదీ కోసం మోహన్ లాల్ అభిమానులంతా వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## సీటీమార్' అంటున్న గోపీచంద్

గోపీచంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కబడ్డీ ఆట నేపథ్యంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. తమన్నా, దిగంగనా సూర్యవంశీ కథానాయికలుగా నటిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుటున్న ఈ చిత్ర టైటిల్ను, ఫస్ట్ లుక్ పోస్టర్ చిత్ర బృందం కాసేపటి క్రితం విడుదల చేసింది. ముందుగా సోషల్మీడియాలో లీకువీరులు చెప్పినట్టుగానే ఈ సినిమాకు 'సీటీమార్'అనే టైటిల్నే ఫిక్స్ చేశారు. ఇక ఫస్ట్లుక్ పోస్టర్ కూడా ఆకట్టుకునే విధంగా ఉంది. ఈ చిత్రంతో కోచ్ అవతారం ఎత్తనున్న గోపిచంద్ అందుకు తగ్గట్టు మారారు. నెత్తిన టోపీ ధరించి, విజిల్ చేత పట్టుకొని ఆటగాళ్లను కూతకు సిద్ధం చేస్తున్నట్లుగా పోస్టర్లో గోపిచంద్ కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది.తన 28వ సినిమాలో గోపీచంద్ ఆంధ్రాజట్టు కబడ్డీ టీమ్ కోచ్గా కనిపించనున్నారు. అంతేకాకుండా మిల్క్బ్యూటీ తమన్నా తెలంగాణ జట్టు కబడ్డీ టీమ్ కోచ్గా కనిపిస్తారని తెలుస్తోంది. ఇక వరుస ఫెయిల్యూర్తో సతమతమవుతున్న గోపిచంద్ ఈ సినిమాపై భారీ అంచనాలే పెట్టుకున్నాడు. అయితే 'గౌతమ్నంద'తో తనకు ఫెయిల్యూర్ ఇచ్చిన డైరెక్టర్ సంపత్ నందిపై మరోసారి నమ్మకంతో ఈ ప్రాజెక్ట్కు ఒప్పుకున్నాడు. దీంతో సంపత్ నంది గోపిచంద్కు హిట్టు అందిస్తాడో లేదో చూడాలి. భూమిక, రావురమేష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాను ఈ వేసవిలో విడుదల చేయాలనుకుంటున్నారు.

## అవి లేకుండా ఇంటికి రావొద్దు.. రణ్వీర్కు దీపిక వార్నింగ్

బాలీవుడ్ స్టార్స్ రణ్వీర్ సింగ్, దీపిక పదుకొనె రీల్పైనే రియల్ లైఫ్లోనూ భార్యభర్తలుగా మారిన సంగతి తెలిసిందే. భర్త రణ్వీర్కు దీపికా పదుకొనె వార్నింగ్ ఇచ్చింది. ఇంతకు ఆమె వార్నింగ్ ఎందుకు ఇచ్చిందనే వివరాల్లోకెళ్తే.. రణ్వీర్, దీపిక పెళ్లి అయిన తర్వాత వీరిద్దరూ 83 చిత్రంలో తొలిసారి దంపతులుగా కనపడుతున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 10న విడుదలవుతుంది. సినిమా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. అందులో భాగంగా రణ్వీర్ చెన్నై చేరుకుని తన సినిమాకు సంబంధించిన ఫొటోను ఇన్స్టాలో పోస్ట్ చేశారు. దానికి దీపిక స్పందిస్తూ ..వచ్చేటప్పుడు కిలో మైసూర్పాక్.. అరకిలో ఆలు చిప్స్ పట్టుకురండి.. ఇవి లేకుండా మాత్రం ఇంటికి రావొద్దు అంటూ సరదాగా ఓ షాపింగ్ లిస్టును ఇచ్చింది. దీపిక ఇన్స్టాలోనే భర్తకు ఆర్డర్ వేయడం చూసిన డైరెక్టర్ కబీర్ఖాన్ భార్య కూడా దీపిక చెప్పిన లిస్టులోని వస్తువులనే ఇంటికి తీసుకు రమ్మంటూ ఆర్డర్ వేసింది. ఇప్పుడు వీరిద్దరి మెసేజ్లు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

## ఇండియన్ 2లో నాని హీరోయిన్!

సంచలన దర్శకుడు శంకర్, గ్రేట్ యాక్టర్ కమల్ హాసన్ ల కాంబినేషన్ లో 1996లో వచ్చిన 'ఇండియన్' చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాకి సీక్వెల్ గా 'ఇండియన్ 2' మూవీ తెరకెక్కుతోంది. 'ఇండియన్ 2' చిత్రం పై పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన బజ్ ఉంది. అయితే ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో 'గ్యాంగ్ లీడర్' బ్యూటీ ప్రియాంకా అరుళ్ అవకాశాన్ని దక్కించుకున్నట్టు తెలుస్తోంది. నిజానికి 'ఇండియన్ 2' మూవీ ప్రీ ప్రొడక్షన్ దశలోనే కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంది. దీనితో ఈ చిత్రం షూటింగ్ కొంత వరకు ఆలస్యం అయ్యింది. అయితే ఈ కారణంగానే టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్ ఇప్పుడు 'ఇండియన్ 2' మూవీ నుండి తప్పుకుందట. నిజానికి ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్ ది కీలక పాత్ర. అందుకే ఆమె స్థానంలో మరో టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంకా అరుళ్ మోహన్ ని చిత్ర యూనిట్ ఎంపిక చేసుకున్నట్టు సమాచారం.%కొంతకాలంగా శంకర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా కొడుతున్నాయి. దీనితో డైరెక్టర్ గా శంకర్ రేసులో బాగా వెనుకపడిపోయాడు. ఈ కారణంగానే 'ఇండియన్ 2' విజయం సంచలన దర్శకుడికి కీలకంగా మారింది. ఇక ఈ సీక్వెల్ లో కమల్ తో పాటు కాజల్ ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో 'చందమామ' బ్యూటీ 85 ఏళ్ల భామ పాత్రలో కనిపించబోతోంది. మరి ఇంత మందికి కీలకంగా మారిన 'ఇండియన్ 2' ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## ఎన్టీఆర్తో మహేశ్ హీరోయిన్..?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో ఆర్ఆర్ఆర్ సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ సినిమా ఎవరితో చేయబోతున్నారనే దానిపై పలు వార్తలు వినపడుతున్నాయి. అయితే ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబినేషన్లో సినిమా ఉండబోతుందట. ఈ సినిమాలో హీరోయిన్గా రష్మిక మందన్న నటిస్తుందట. సరిలేరు నీకెవ్వరుతో సక్సెస్ అందుకున్న రష్మిక.. బన్నీ,సుకుమార్ సినిమాలోనూ హీరోయిన్గా నటిస్తుంది. అంతా ఓకే అయితే ఎన్టీఆర్ జోడిగానూ నటించనుంది. ఈ కాంబినేషన్లో మూవీ ఓకే అయితే అరవింద సమేత వీరరాఘవ తర్వాత ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కే చిత్రమిదే అవుతుంది.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakhapatnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com

www.readwhere.com

## 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్( ప్రజాపాలన ) 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాల లో పలు కుండలు లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు శాసన సభ్యులు అధికారులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు

## ఎలక్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంస పత్రాలు



కుత్బుల్లాపూర్( ప్రజాపాలన ) 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ ఏం మంగతాయారు మరియు గాజులారామారం సర్కి ల్ ఉపకమిషనర్ పి రవీందర్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని . సర్కిల్ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు అనంతరం ఎలక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఈ ఈ కృష్ణ చైతన్య .ఈ ఈ మహేశ్వర్ రెడ్డి . ఏ ఏం సి శ్రీనివాస్ రావు .ఎలక్షన్ సూపెర్డేంట్ స్వామి . శ్రీనివాస్ .మరియు సిబ్బంది పాల్గొన్నారు

## దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

దుండిగల్ గండిమైసమ్మ ( ప్రజాపాలన ) దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . మున్సిపల్ కమీషనర్ ఏ. సురేష్.పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికి మరియు సిబ్బందికి గణతంత్ర శుభాకంక్షాలు తెలియచేస్తూ యావత్ దేశ ప్రజలు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారు ఈ శుభ సమయంలో మన దేశ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుందాం అన్ని అన్నారు .

## సుభాష్ నగర్ డివిజన్‌లో ఘనంగా 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్ ( ప్రజాపాలన ) కుత్బుల్లాపూర్ నియూజికవర్గం పరిధిలోని సుభాష్ నగర్ డివిజన్ లోని ఆటో స్టాండ్ వద్ద నిర్వహించిన 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస అధ్యక్షులు దేవగిరి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . అంనతరం ఆటో యోనియాన్ సభ్యులకు దుస్తులు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి . అనిల్ కుమార్ . నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు

## 71వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ జి సురేష్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ( ప్రజాపాలన ) కుత్బుల్లాపూర్ నియూజికవర్గం పరిధిలో సుభాష్ నగర్ డివిజన్ లోని మాజీ కార్పొరేటర్ జి సురేష్ రెడ్డి 71వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు కాలనీ బస్తీలలో ముఖ్య అతిధిగా జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలో నాయకులు శివాజీ . ఆర్. జి. కె. ప్రెసిడెంట్ శివ గౌడ్ .ఇన్నా రెడ్డి . విజయ్ .పద్మ . తిరుపతి .ప్రభాకర్ .జహంగీర్ తదితరులు పాల్గొన్నారు . 26 %నేతీ% 5 దుండిగల్ గండిమైసమ్మ ( ప్రజాపాలన ) దుండిగల్ గండిమైసమ్మ మండల్ తహసీల్ కార్యాలయం లోని ఏం ఆర్ ఓ భూపాల్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని 71వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు .అనంతరం బాల బాలికలకు మిఠాయిలు పంచారు ..

## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హన్మకొండ:వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల వెంకట్,సీనియర్ జర్నలిస్టు దాసరి కృష్ణారెడ్డి,గాడి పెల్లి మధు,రవీందర్ రెడ్డి,ఎన్ ఎస్ రావు,కంచె అశోక్, ప్రసాద్, బొడిగె శ్రీను,సదానందం,శ్రీనివాస్, శ్రీహరి,దిలీప్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గోకారపు సుధీర్, సంయుక్త కార్యదర్శి కేశవపల్లి రంజిత్ కుమార్,కార్యవర్గ సభ్యులు సంపెట సుధాకర్,గూడెం శ్యామ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు



సారంగాపూర్, జనవరి 26 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ ఎంపీడీఓ పోలీసు స్టేషన్ తదితర ఉన్నత అధికారులు జెండాలను ఎగరేసి వందనం స్వీకరించారు. ఎంపీపీ కోల జమున జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో పుల్లయ్య ఎస్ఐ శీలం రాజయ్య సురేందర్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల హక్కుల మాటేది...!?







కొమురం భీం జిల్లా ప్రజా పాలన: దేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పైబడిన అభివృద్ధికి నోచుకోని అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయి.ఆదివాసి గిరిజన గ్రామాల్లో ఉన్న సమస్యలతో పాటు మరిన్ని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.చిన్న వర్షం పడితే రాకపోకలు బంద్ రోడ్లు లేకపోవడంతో విష జ్వరాల బారిన పడి వైద్య సదుపాయాలు లేక అనేక మంది ఆదివాసీలు ప్రాణాలను సైతం కోల్పోతున్నారు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది లేక పీహెచ్సీలు మూతపడుతున్నాయి .జిల్లాలో రెబ్బెన మండలం తిర్యాని,వాంకిడి,కెరమెరి,లింగాపూర్ మండలాల్లో ఆదివాసి ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది రెబ్బెన మండలంలోని అత్యంత ప్రాచుర్యం కలిగిన సింగరేణి బొగ్గు గనులు ఉన్నప్పటికీ అట్టి భూభాగంలో ఉన్న సోనాపూర్ కొల్ల%శీ%గూడ గోండుగూడ చోపిడీ గిరిజన గ్రామాలు బొగ్గు బావులకు ముంపుకు గురైన అప్పటికీ వారికి మౌలిక సౌకర్యాల కల్పనలో సింగరేణి నిర్లక్ష్యం వహించడం వల్లే తమ గ్రామాల్లో ఉండాల్సిన కనీస సౌకర్యాలు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. సింగరేణి బొగ్గు బావులకు తమ వ్యవసాయ భూములు నివాస గృహాలను అప్ప చెప్పినప్పటికీ పునరా నివాసం కల్పించి అక్కడ కావలసిన సౌకర్యాలు కల్పించక పోవడంతో పిల్లల నుంచి వృద్ధుల వరకు అనేక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.కనీసం తాగునీరు విద్య వైద్యం మౌలిక సదుపాయాలు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని తమను పట్టించుకునే వారే లేరని చెప్పుకొస్తున్నారు. సింగరేణి సంస్థ కొత్త బావులను తెరిసినప్పటికీ అమాయక గిరిజనుల భూములు ఆవాసాలు తీసుకొని పునరావాసం కల్పించిన అట్టి పునరావాస కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం పై అమాయక గిరిజన ప్రజలు కన్నెర్ర చేస్తున్నారు.ఆదివాసుల అభివృద్ధిని పట్టించుకోకపోతే స్వాతంత్రం వచ్చినప్పటికి భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు హరించుకుపోయినట్లేనని అడవి బిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు కానరాని కొలంగూడ : గ్రామ పటేల్ ఆత్రం జంగు.బెల్లంపల్లి సింగరేణి ఏరియాలోని బొగ్గు గనులకు ముంపుకు గురైన మా గ్రామంలో సుమారు 20 కి పైగా ఆవాస గృహాలతో ఉండేది అట్టి గ్రామం సింగరేణి ముంపు గురవడంతో పునరావాసం కల్పించడానికి వేరే ప్రాంతానికి తరలించి నప్పటికీ గిరిజనులకు కనీసం రోడ్డు సౌకర్యం త్రాగునీరు పాఠశాలలు కమిటీ హాళ్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన సింగరేణి అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నాం.

మౌలిక సదుపాయాల లేమి : మాజీ సర్పంచ్ పగ్గు.

గిరిజన గ్రామాల్లో మాత్రం నేటికీ రోడ్లు, నీళ్లు, వైద్యం లాంటి కనీస సౌకర్యాల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. అందుకే ఇక్కడి ప్రజలు అభివృద్ధిని నోచుకోవడంలేదు. చోపిడి గ్రామం సింగరేణి ముంపుకి గురై ఏళ్ళు గడుస్తున్నా అధికారులు మాత్రం పునరావాస అవసాల్లో మంచినీటి కుళాయిల ఎరుపాటు వైద్య సదుపాయాలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి.

# జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలి

### జిల్లా కలెక్టర్ భారతి హొళి కేరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ప్రజా పాలన: బంగారు తెలంగాణ సాధనలో జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ భారతి హొళీ కేరి అన్నారు. భారత 71 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా పరిషత్ పాఠశాల మైదానం లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎందరో మహానుభావులు కృషి, పోరాటాల, త్యాగాల ఫలితంగా 1947వ సంవత్సరంలో దేశానికి స్వాతంత్రం సిద్ధించింది అని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం, శాంతి, అహింసల ప్రాతిపదికపై లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకొని అదే సంవత్సరంలో గణతంత్ర రాజ్యంగా మన దేశం అవతరించిందని అన్నారు. భారత స్వతంత్ర పోరాట సమరయోధులకు జోహార్లు అర్పించారు. భారత రాజ్యాంగ రూపశిల్ప డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి భారతీయుడు నడుం బిగించాలని కోరారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని , నెహ్రూ ఆశించినంత నవ భారతాన్ని నిర్మాణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమం లో కోటి యాభై నాలుగు లక్షల మొక్కలు పెంచి 92 లక్షల మొక్కలు నాటడం జరిగింది అన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని, బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఆసరా పింఛన్




ద్వారా 27 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు చేసి 90,800 మంది లబ్ధిదారులకు పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో దారులు నిర్మాణం, సిసి రోడ్లు, గ్రావెల్, రోడ్లు మరియు గ్రామీణ రోడ్ల మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ఏడు పురపాలక సంఘాల ప్రజలకు సేవలు అందించే నిమిత్తం 6 కోట్ల నిధులు విడుదల చేసి 146 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ శాఖల పనితీరును, సాధించిన అభివృద్ధిని వివరించారు. ఆకట్టుకున్న ప్రదర్శనలుజాతీయ జెండా పండుగ లో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రదర్శించిన శకటాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పురపాలక శాఖ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలంటూ శకటాలను ప్రదర్శించారు. అదేవిధంగా జన్నారం కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు జంతు సంరక్షణ , చెట్ల ప్రాధాన్యత వివరిస్తూ శకటాన్ని ప్రదర్శించారు. ఫైర్ అధికారులు, 108



సిబ్బంది, రోడ్ రవాణా శాఖ అధికారులు తమ శాఖలు చేపడుతున్న అభివృద్ధిని వివరిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని శకటాల ప్రదర్శన ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారు. వ్యవసాయ శాఖ, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పశువు సంవర్ధక శాఖ లు శకటాలు ప్రదర్శించారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

గుండె నిండా జాతీయ భావాన్ని నింపుకొని భారత్ మాతాకీ జై అంటూ పెద్దలు , పిల్లలు జాతీయ జెండా పండుగ లో పాల్గొనగా పెరేడ్ గ్రౌండ్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు చేస్తూ వీక్షకులను ఆకట్టుకున్నారు. మేరే భారత్ మహాన్ అంటూ చిన్న పిల్లలు చేసిన నృత్యాలు అలరించాయి. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత..

- ప్రభుత్వ ఛీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- శ్రీహితకు సిఆర్ఎఫ్ చెక్కు అందజేత

హన్మకొండ:తెలంగాణ లో విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఛీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.కాజిపేట్ ప్రాంతానికి చెందిన శ్రీహిత కు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరు అయిన 5 లక్షల చెక్కును సామాజిక వేత్త చిలువేరు శంకర్ తో కలిసి శ్రీహిత తల్లిదండ్రులు మాధవి శ్రీమన్నారాయణ లకు వినయ్ భాస్కర్ అందించారు.ఈ ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో సామాజికవేత్త చిలువేరు శంకర్,టిఆర్ఎస్ నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు శ్రీహిత ఇంటికి వెళ్లి ఆమె పరిస్థితి చూసి చలించి విషయాన్ని మంత్రి కేటీఆర్,ముఖ్యమంత్రి



కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లను కానీ ఎన్నికల కోడ్ ఉండటం వల్ల ఎలాంటి సహాయం అందించలేక పోయాం అన్నారు. దానిలో భాగంగా నేడు శ్రీహిత వైద్య ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5 లక్షల చెక్కును అందించం అన్నారు.సామజిక వేత్త చిలువేరు శంకర్ మాట్లాడుతూ శ్రీహిత పరిస్థితి తెలుసుకొని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ దృష్టికి తీసుకొని వెళ్ళాను దానికి వెంటనే స్పందించిన వినయ్ భాస్కర్ వారి ఇంటికి వచ్చి శ్రీహిత ను పరామర్శించి ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా కల్పించారని ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రోజు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.వినయ్ భాస్కర్ చేసిన సహాయాన్ని ఈ కుటుంబం ఎప్పటికి మర్చిపోరు అన్నారు.అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన సిల్వర్ స్పూన్ రెస్టారెంట్ ను ప్రారంభించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

వలిగొండ ప్రజాపాలన :- మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన బాలరాజు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్థం ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరు అయిన 12 వేల రూపాయల చెక్కును టి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దేగల పాండు యాదవ్ ఆదివారం లబ్దిదారునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగదారి రాములు,యూత్ అధ్యక్షుడు ఎమ్మె లింగ స్వామి,యస్ సి సెల్ మండల అధ్యక్షుడు శాంతికుమార్, ఐటిపాముల సత్యనారాయణ, సురేష్,భిక్షపతి,ఎమ్మె లక్ష్మయ్య,సత్యనారాయణ, ఈతాప నర్సింహా,పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పిది

నిర్మల్ : పురపోరులో పట్టణ ప్రజలు అఖండ మెజార్టీతో టిఆర్ఎస్‌ను గెలిపించారు.. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పిదని రాష్ట్ర అటవీ శాఖ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఈ సం దర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధే.. అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలే టిఆర్ఎస్‌ను గెలిపించాయన్నారు. ప్రతీక్షణం తె లంగాణ ప్రజల కోసం పనిచేసిన కేసీఆర్‌పై ప్రజలు అ భిమానం చూపారన్నారు. కేసీఆర్, కేటీఆర్ కఠోర శ్రమే టీఆర్ఎస్ విజయమన్నారు. ఇంతటి విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ ప్రజలకు ఆయన కృతజతలు తెలిపారు.

ఎన్నికలు ఏవైనా గెలుపు టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీ ఆర్ చేసిన పనితీరుకు పట్టణ ప్రజలు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్, బీజేపీ లాంటి జాతీయ పార్టీల అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ఆ రెండు పార్టీలు వాపును చూసి బలుపు అనుకున్నాయన్నారు. ప్రజలు వారికి కర్ర కాల్చి వాత పెట్టారన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు నేతలకు ఏం చేయాలో తెలియక టీఆర్ఎస్ నాయకత్వంపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నా రు. ఇకనైనా విపక్షాలు బుద్ధి తెచ్చుకొని ప్రజలకు మే లు చేసే అంశాలపై దృష్టి పెడితే మంచిదని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నా యకులు తదితరులు పాల్గొన్నారు.

www.readwhere.com

# అర్హులైన వారు ఓటరుగా నమోదు కావాలి

భువనగిరి రూరల్, జనవరి 25: ఓటు వజ్రాయుధంలాంటిదని, నీతి నిజాయితీకి కట్టుబడి వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక రావిభద్రారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. రాబోయే కాలంలో విద్యార్థులే ఓటర్లు కానున్నందున ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ముఖ్య భూమిక వహించనుందన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య సుస్థిరతకు నిదర్శనమన్నారు. జిల్లాలో ఎన్నికల విధుల్లో భాగంగా బీఎల్ఓలు, డీఎల్‌ఎంటీలు ఈవీపీలో 100శాతం చేసినందున వారిని కలెక్టర్ అభినందించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు ప్రదానంచేశారు. అదేవిధంగా వయోవ ృద్ధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.వెంకట్ రెడ్డి, భువనగిరి తహసీల్దార్ ఎం.జనార్ధన్‌రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాజు, డిప్యూటీ తహసీల్దార్లు పి.రవికుమార్, డి.భగత్, నీలిమ, సీనియర్ అసిస్టెంట్లు నర్సింహారెడ్డి, సైదిరెడ్డి, శ్రీలత, డీఎల్‌ఎంటీలు నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు











మధిర, జనవరి 26 (ప్రజాపాలన): 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మధిర పట్టణం, మండలంలో ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీల కార్యాలయాలు, తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిఫ్‌కోర్టులో మెజిస్ట్రేట్ శ్రీకాంత్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డి.సైదులు, మధిర పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ వేణుమాధవ్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఎం.దేవేందర్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ నాగేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెండెం లలితలు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా భరత్ విద్యాసంస్థల్లో అధినేత శీలం వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుశీల విద్యాసంస్థల్లో అధినేత కరివేద వెంకటేశ్వరరావు, మోడరన్ విద్యాసంస్థల్లో అమరనేని అప్పారావులు జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిచారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాలను ఎగురవేసి 71 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ విశిష్టతను, ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. ఈ కార్యక్రమాల్లో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# వారే కీలకం..చైర్‌పర్సన్ పీఠం మాదేనంటున్న..టీఆర్ఎస్, కాంగ్రెస్



జనగామ : : మునిసిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో చైర్‌పర్సన్ పీఠం కైవసానికి స్పష్టమైన మెజారిటీ ఏ పార్టీకి రాలేదు. దీంతో హంగ్ పరిస్థితులు నెలకొన్నాయి. మొత్తం 30 వార్డులలో 13 స్థానాలను గెలుచుకున్న అధికార టీఆర్ఎస్ పీఠాన్ని దక్కించుకోవాలంటే మ్యాజిక్ ఫిగర్ 16 స్థానాలు అవసరం. కాంగ్రెస్ 10 స్థానాలను చేజిక్కించుకోగా, మరో ఆరుగురి మద్దతు అవసరం ఉంది ఈ క్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి నాలుగు స్థానాల్లో గెలుపొందిన బీజేపీ అభ్యర్థులతో మంతనాలు సాగిస్తున్నారు. కాగా మిగతా రెండు ఓట్ల కోసం యాదాద్రి భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా జనగామలో పేరు నమోదు చేసుకుంటే, మ్యాజిక్ ఫిగర్‌కు అవసరమైన మరో స్థానం కోసం ఇండిపెండెంట్ల మద్దతును కూడగట్టకునే పనిలో ఉన్నారు.

13 స్థానాలను కైవసం చేసుకున్న టీఆర్ఎసకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు ఓట్లు కూడా తోడు కానున్నాయి. కాగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి కూడా ఎక్స్‌అఫీషి యో సభ్యుడిగా జనగామలోనే పేరును నమోదు చేసుకునే అవకాశాలున్నాయి. ఒకవేళ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా నమోదు కాకుంటే ఇం డిపెండెంట్‌గా గెలిచిన నీల శ్రీజ మద్దతుతో పాటుగా మరో ఇద్దరు టీఆర్ఎస్ టికెట్ ఆశించి ఇండిపెండెంట్లుగా గెలుపొందిన వారి మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు ఇండిపెండెంట్ల అభ్యర్థుల ఓట్లు చైర్మన్‌పీఠం కైవసం చేసుకునేందుకు కీలకం కానున్నా యి.

కాగా ఇండిపెండెంట్ అభ్యర్థి దేవరాయ నాగరాజు, ముస్త్యాల దయాకర్‌ను సాయంత్రం కాంగ్రెస్ పార్టీ తన శిబిరానికి తరలించింది. 5వ వార్డునుంచి గెలుపొందిన దేవరాయ నాగరాజు 29 వార్డు నుంచి గెలుఒందిన ముస్త్యాల దయాకర్‌తో పాటు 10 వార్డు నుంచి గెలుపొందిన నీల శ్రీజ కూడా తమ శిబిరంలోనే ఉన్నారని అలవోకగా చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామ ని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ డాక్టర్ గుజ్జ సంపత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అవసరమైన ఇండిపెండెంట్ల మ ద్దతు తమకే ఉందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

ఈ మేరకు ఇరు పార్టీలు గెలుపొందిన అభ్యర్థులను ఎన్నికల ఫలితాల అనంతరం ప్రత్యేక శిబిరాలకు తరలించారు. మెజార్టీ లేనప్పటికీ ఇరుపార్టీలు ఇండిపెండెంట్ల మద్దతుతో చైర్మన్ స్థానాన్ని తామే కైవసం చేసుకుంటామని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తుండడం చర్చనీయంశంగా మారింది. కాగా, చైర్‌పర్సన్ పీఠం కోసం స్వతంత్రుల మద్దతు కీలకం కానున్న నేపథ్యంలో ముగ్గరు కూడా టీఆర్ఎస్ రెబల్ కావడంతో వారి మద్దతు టీఆర్ఎసకు ఉం

# పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నారాయణపేట క్రైం: పదోతరగతి ఫలితాల్లో జిల్లాలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హల్‌లో విద్యాధికారులతో కలెక్టర్ వెంకట్రావు పదోతరగతి పరీక్షల ఫలితాలు, ఇతర అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు అత్యధిక గ్రేడ్‌పాయింట్లు వచ్చేలా ప్రత్యేకచొరవ తీసుకోవా లన్నారు. అనంతరం పలుఅంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ సూచనలు, సలహాలు అందించారు. సమా వేశంలో డీఈఓ రవీందర్‌తో పాటు జిల్లాలోని ఆయా మండలాల విద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 27న మునిసిపల్ కౌన్సిల్‌కు ఎంపికైన వారి ప్రమాణ స్వీకారం

నారాయణపేట క్రైం: నారాయణపేట మునిసిపల్ కౌన్సిల్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 27న స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఉదయం11 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంతో పాటు చైర్‌పర్సన్, వైస్ చెర్మన్‌లను ఎంపిక ప్రక్రియను చేపడుతున్నట్లు ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ కౌన్సి ల్‌కు ఎంపికైన అభ్యర్థులు ఈవిషయాన్ని ద ృష్టిలో ఉంచుకోవాలని ఆయన తెలిపారు.

# మాక్ ఓట్ల లెక్కింపు నిర్వహించిన కలెక్టర్

నారాయణపేటటౌన్, జనవరి 24: 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ వెంకట్రావు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్ట రేట్ కార్యాలయం ఆవరణలో జాతీయ ఓటరు దినోత్స వాన్ని పురస్కరించుకొని బైక్‌ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో కలెక్టర్, ఆర్డీఓతో పాటు జిల్లా అధికారులు బైక్ ర్యాలీలో పాల్గొని అంబేడ్కర్, సత్యనారాయణ, వీర సావర్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీఓ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కుపైన, ప్రజాస్వామ్య వ్యవస్థపైన విద్యార్థులు అవగాహన కల్గిఉండాలన్నారు. జనవరి25, 2011లో కమిషన్ ఫౌండేషన్ రోజు గుర్తించడం ప్రారంభమైంది ఈచట్టం అమలుకు ఆమోదం లభించిందన్నారు. అర్హత గల ఓటర్లు సమయానికి నమోదుచేసి ప్రతిసంవత్సరం 25న ఎన్నికల ఫొటో గుర్తింపు కార్డు అంద జేయా లన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఏడీ శ్రీరాం, జైపాల్‌రెడ్డి, క ృష్ణమ చారీ, జిల్లా అధికారులు జాన్ సుధాకర్, పాల్గొన్నారు.

మాక్ ఓట్ల లెక్కింపు నిర్వహించిన కలెక్టర్..నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మక్తల్, కోస్గి, నారాయణపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. శుక్రవారం కలెక్టర్ వెంక ట్రావు గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపుకు సంబం? దించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాక్ కౌంటింగ్ సైతం నిర్వహించారు. నారాయణపేట పట్టణంలోని 24వార్డులకు గాను 48పోలింగ్ కేంద్రాల్లో 60బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశారు. మక్తల్‌లో 16 వార్డులకు గాను 32పోలింగ్ కేంద్రాలకు 36బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేయగా కోస్గిలో 15వార్డులకు గాను 32పోలింగ్ కేంద్రాలకు 45బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేశారు.నారాయణపేటలో 32,289మంది ఓటర్లకు గాను 24,194మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకు న్నారు.

# నోటులేని ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ

ములుగు కలెక్టరేట్, జనవరి 25 : నోటులేని ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమవుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి అన్నారు. 11వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధన ప్రాబల్యం కారణంగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సామాన్యులు జంకుతున్నారన్నారు. ప్రజలకు నిజాయతీగా సేవ చేసే ద ృక్పథంతో నాయకులు ఉన్ననాడే అభివ ృద్ధి సాధ్యమవుతుందన్నారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటుహక్కు పొంది వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు గురికాకుండా సమర్థుడైన, నిస్వార్థ నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. అంతకుముందు ఓటరు దినోత్సవ ర్యాలీని జడ్పీటీసీ సకినాల భవాని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా అభివ ృద్ధి అధికారి మల్లీశ్వరి, తహసీల్దార్ సత్యనారాయణస్వామి జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగి మానవహారం నిర్వహించారు. అనంతరం ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వ్యాసరచన, ఉపన్యాసం, రంగోలి పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్లు షేక్‌మహబూబ్, బి.నారాయణ, సీహెచ్.రాయమల్లు, ఎమ్డీ.రాజమహ్మద్, జె.లక్ష్మీనారాయణ, ఎస్. సలయ్య, డి.కొమురయ్యను అధికారులు సన్మానించారు. డిప్యూటీ తహసీల్దార్ పద్మావతిదేవి, ఎంఈవోలు శ్రీనివాసులు, ఐలయ్య, వివిధశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటే ఆధారం

మహబూబ్‌నగర్ : ఎన్నికలు వచ్చినప్పుడు మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటే ఆధారమని ఇన్‌చార్జి జేసీ కె.స్వర్ణలత అన్నారు. కానీ ఓటింగ్ శాతం తగ్గుతుందని చెప్పారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఆమె జెండా ఊపి, ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి గడియారం చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం చౌరస్తాలో ఉద్యోగులు, విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మునిసిపల్ టౌన్‌హాలులో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో మాట్లాడారు. మంచి పాలనకు ఓటు ఒక వజ్రాయుధమని అన్నారు. ఎన్నికల్లో తక్కువ ఓట్లు నమోదవుతున్నాయన్నారు. పట్టణాల్లో పోలింగ్ కొంత మెరుగైనప్పటికీ పల్లెల్లో మరింత తగ్గుతుందని, పెంచాలని సూచించారు. మనలో ఉన్న బద్ధకాన్ని తొలగించుకుని, ఓటరు తనకు తానే బాధ్యతను తెలుసుకోవాలని సూచించారు.

కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. వంద శాతం పోలింగ్ నమోదు కావాలన్నారు. డీఈఓ ఉషారాణి, డీఈఓ మధుసూదన్‌గౌడ్, అర్బన్ తహసీల్దార్ పార్థసారథి ఓటు వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఉపన్యాసం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు ప్రశంస పత్రాలను అందించారు. కార్యక్రమంలో మైనారిటీ శాఖ సూపరింటెండెంట్ బక్క శ్రీను, అర్బన్ డీటీ రాజగోపాల్, ఎలక్షన్ డీటీలు రాజేష్, మురళి, ఆబ్కారి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోలాట బృందానికి చీరలు,గజ్జెలు పంపిణీ



వలిగొండ ప్రజాపాలన :-మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో టి ఆర్ ఎస్ మండల నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఇటీవల కోలాటం నేర్చుకున్న మహిళలకు చీరలు,కోలలు, గజ్జలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి,ఉపసర్పంచ్ నర్సింహ,టి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బిక్షపతి,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్, రవీందర్,వార్డ్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీరుపూర్‌లో గణతంత్ర దినోత్సవ సంబరాలు



బీరుపూర్, జనవరి 26 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఎంపీడీవో పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాలలో జెండాలను ఆవిష్కరించి వందనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ తహశీల్దార్ నాగార్జున ఎంపీడీవో మల్లారెడ్డి ఎస్ఐ మనోహర్ రావు ఉన్నత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలలో భారతమాతగా అబ్బురపరిచిన అలకనంద




హన్మకొండ:దామెరా గ్రామంలో గల ఏకశిలా స్కూల్లో జరిగిన గణతంత్ర వేడుకలకు ఏకశిలా సంస్థల చైర్మెన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించిన అనంతరం గాంధీ విగ్రహానికి,అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం పిల్లలు వేశధారణలకు, ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశార. వేషధారణలో అలకనంద కు మొదటి బహుమతి తిరుపతి రెడ్డి అందజేశారు. అలకనంద భారత మాత వేషధారణ చూపురాలకు అబ్బుర పరిచిందని స్థానిక ఏకశిలా పాఠశాల ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి అలకనంద కి ప్రత్యేక బహుమతి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏకశిలా గ్రూప్ సంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి తో పాటు ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ



వలిగొండ ప్రజాపాలన:- మండల పరిదిలోని దుప్పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకల సందర్భముగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన మద్దెల రాములు జ్ఞాపకార్థము అతని కుమారుడు గోపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదగోని శోభారాణి వెంకటయ్య గౌడ్, ఎంపీటీసీ పల్సం అండాలు నర్సయ్య గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికారం కోసం పోరాటం చే యాలి: ఆర్.క ృష్ణయ్య

రాంనగర్: బీసీలు రాయితీల కోసం కాకుండా రాజ్యాధికారం కోసం పోరాటం చేయవల్సిన అవసరం ఏర్పడిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.క ృష్ణయ్య పిలుపునిచ్చారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర బీసీ సోషల్ మీడియా విభాగం సమావేశం జరిగింది. సోషల్‌మీడియా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సమావేశంలో అతిథిగా పాల్గొన్న ఆర్.క ృష్ణయ్య ఆవిష్కరించారు. సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులు డాక్టర్ అరుణ్, నీలావెంకటేష్, రాంకోటి, సురేషకుమార్, మున్వర్, క్యాత రాకేష్, లక్ష్మణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తాడూరి తిరుపతి, శ్రీశైలం, మధు, గోటి వీరేష్, విజయక ృష్ణ, అనంతయ్య, సుచిత్‌కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

# 2న ఓపెన్ బౌల్డరింగ్ పోటీలు

హైదరాబాద్ :రాక్ క్లైం బింగ్ గురించి అందరికీ తెలుసు. కానీ స్పోర్ట్స్ క్లైంబింగ్ గురించి మా త్రం చాలా తక్కువ మందికి తెలిసి ఉంటుంది. ఐమ్యాక్స్‌లాంటి ఒకట్రెండు చోట్ల సరదాగా యువత ట్రై చేసే స్పోర్ట్స్ క్లైంబింగ్‌కు ఇప్పుడు మహర్దశ పట్టింది. త్వరలో జరగనున్న టోక్యో ఒలింపిక్స్‌లో ఈ క్రీడకూ స్థానం కల్పించారు. ఔత్సాహిక యువతీయువకుల ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో తెలంగాణ స్పోర్ట్ క్లైంబింగ్ అసోసియేషన్‌తో కలిసి క్రాగ్ స్టూడియో ఓపెన్ బౌల్డరింగ్ పోటీలను ఫిబ్రవరి 2న గచ్చిబౌలిలోని క్రాగ్ స్టూడియోలో నిర్వహించబోతోంది. ఈ విశేషాలను తెలియజేయడానికి సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఓ సమావేశాన్ని క్రాగ్ స్టూడి యో ప్రతినిధి హారిక ృష్ణ, తెలంగాణ స్పోర్ట్ క్లైంబింగ్ సభ్యుడు శశాంక్ జైన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హారిక ృష్ణ మాట్లాడుతూ ఐఎఫఎస్‌సీ, ఐఎంఎఫ్ మార్గదర్శకాలకనుగుణంగా పోటీలను నిర్వహించనున్న ట్లు చెప్పారు. అనంతరం శశాంక్ మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొనేందుకు రూ.250 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

www.readwhere.com

# ఘనంగా 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





వలిగొండ ప్రజాపాలనబీ- మండల వ్యాప్తంగా 71 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా జరుపుకుంటామని ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించెందుకు 1950 జనవరి 26 లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎమ్మె వెంకటేశం, పాల సంఘం చైర్మన్లు కందకట్ల సత్తిరెడ్డి,చిన్నం రాములు కందాడి భూపాల్ రెడ్డి, అచ్చిరెడ్డి,సత్య రాములు, పంచాయతీ కార్యదర్శి వి నరేష్,మద్దెల రవి,సోమయ్య, విజయ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల, జనవరి 26 (ప్రజాపాలన): జగిత్యాల కేంద్రంలోని ఖిల్లాలో జిల్లా కలెక్టర్ డా. ఏ.శరత్ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.కలెక్టర్ శరత్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివ ృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడానికి అధికార యంత్రాంగం అహర్నిశలు క ృషి చేస్తుందని అన్నారు.రైతుబంధు రైతు భీమా కళ్యాణలక్ష్మీ షాది ముభారాక్ మిషన్ భగీరథ మిషన్ కాకతీయ హరితహారం మరియు అనేక సంక్షేమ పథకాలు అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు మండలాల వారిగా వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత ఎస్పి సింధు శర్మ జెసి రాజేశం ఆర్డీవో నరేందర్ ఏఎస్పీ డిఎస్పీ లు సిఐలు ఎస్ఐలు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల ప్రోత్సాహం మరువలేనిది



వలిగొండ ప్రజాపాలనబీ- 71 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అన్నారు. మండలంలోని సంగెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల అంగన్వాడీ పాఠశాలలకు సంగెం చారిటబుల్ చైర్మన్ బద్దం రాఘవేందర్ రెడ్డి సౌజన్యంతో 50 వేల విలువగల సీలింగ్ ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు వెల్దుర్తి శంకరాచారి జ్ఞాపకార్థం కొడుకు పెంటచారి పాఠశాలకు జిరాక్స్ కం ప్రింటర్స్ బహూకరించారు గంగాపురం మహేష్ 10వ తరగతి విద్యార్థులకు చిన్ను పెన్సిల్ స్కేల్ బాక్స్ లు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల నరసింహ,ఉపాధ్యాయులు సుజాత,పరమేష్,పార్థసారథి, వెంకటస్వామి,శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి,సంగెం చారిటబుల్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన): పల్లెప్రగతిలో భాగంగా ఉత్తమ అవార్డును కలెక్టర్ శరత్ నుండి స్వీకరిస్తున్న నరసింహుల కండినకుంట గ్రామాల సర్పంచ్ లు రిక్కల ప్రభాకర్, ఆసునూరి బిమక్క

# భారత రాజ్యాంగాన్ని కాపాడాలి: మంద కృష్ణ మాదిగ పిలుపు





రామగుండం, గోదావరిఖని: గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మంద క ృష్ణ మాదిగ సందేశం ?? సామాజిక,ఆర్థిక, రాజకీయ అసమానతలు తొలిగి రాజ్యాంగ లక్ష్యం నెరవేరాలి.. ??రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన పాలకులే ధ్వంసం చేస్తున్నారు , రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ప్రతిజ్ఞ పునూదాం.. సికింద్రాబాద్ పార్శీగుట్టలోని %వీ్రూ% జాతీయ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతీయ జెండాను ఆవిష్కరించి అంబేద్కర్ ,గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాం.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు రాజ్యాంగ నిర్మాతలు ప్రధానంగా బి.ఆర్. అంబేద్కర్. గారు అకుంతిత దీక్షతో అహర్నిశలు శ్రమించి దేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించారు.సామాజిక, ఆర్థిక,రాజకీయ అసమానతలను తొలగించడానికి, పౌర హక్కులు, ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి, దేశ పౌరుల మధ్య ఎలాంటి వివక్షత,అసమానతలు చోటు చేసుకోకుండా ఉండడానికి మానవ విలువల్ని కాపాడుకునే దిశగా రాజ్యాంగం రాయబడింది.అయితే దేశ, రాష్ట్ర పాలకులు రాజ్యాంగాన్ని చిత్తుకాగితంలా మార్చి రాజ్యాంగం పౌరులకు అందించిన హక్కులను అమలు చేయకుండా హరించివేస్తునే ఉన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన పాలకులు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ రాజ్యాంగ మౌళిక సూత్రాలైన పౌర హక్కులు,ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమనత్వ భావనలను తొక్కివేస్తున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశ పౌరులంతా కులమతాలకతీతంగా ఏక త్రాటి పైకి వచ్చి రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కుల్ని పరిరక్షించుకోవడానికి ప్రతిజ్ఞ పునాలి. రాజ్యాంగబద్ధమైన కుల,మత,వర్గ లింగ,ప్రాంత బేధాలు లేని సమసమాజ స్థాపన దిశగా ప్రజలంతా ముందుకు నడవాలి...అని సామాజిక ఉద్యమ నమస్కారాలతో %వీ్రూ% వ్యవస్థాపక అధ్యక్షులు మంద క ృష్ణ మాదిగ తెలిపారు.

# పెద్దపెల్లి జిల్లాలో భారత రాజ్యాంగం రథయాత్ర





రామగుండం, గోదావరిఖని,: దళిత శక్తి ప్రోగ్రాం డి.ఎస్.పి దళిత శక్తి ప్రోగ్రాం %సతీ%, విశారదన్ మహారాజ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో జనవరి 26 ను పురస్కరించుకొని భారత రాజ్యాంగ ఈ రథయాత్రను పెద్దపెల్లి జిల్లా అన్ని విధుల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారత రాజ్యాంగ ఈ రథయాత్రను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ మాద్గుల సదానందం మహారాజ్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన తర్వాతనే ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మరియు బిసి మైనారిటీ 85% ఉన్న ప్రజలు జనవరి 26, 1950 స్వాతంత్రం వచ్చిందన్నారు అందుకే ఈ జనవరి గారు 1950 తేదీని మనం గణతంత్ర రాజ్యాంగ దినోత్సవం అన్నాము, గణ అంటే లెక్కించడం సరి చేయడం అని అర్థం అంటే దేశంలో ఉన్న మనిషిగా పుట్టిన ప్రతి మనిషి కి సమాన హక్కు అవకాశాలను కల్పించిన రోజు జనవరి 26 రోజున ఒక పండుగల కొత్త బట్టలు ధరించి పిండి వంటలు చేసుకుని ఘనంగా నిర్వహించుకోవాలని పూజించారు కావున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన హక్కులను చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్ మండలాల కన్వీనర్లు అడ్డ కాపురం చంద్రమౌళి మహారాజ్, ఆకునూరి రాజయ్య మహారాజ్ బోలా అంకుష్ మహారాజ్, కిష్టయ్య మహారాజ్, రవీందర్ మహారాజ్, మహేందర్ మహారాజ్, అనిల్ మహారాజ్, శివ మహారాజ్, సతీష్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, నరసయ్య మహారాజ్, రమేష్ మహారాజ్, శేఖర్ మహారాజ్, రఘుమహారాజు మరియు డి.ఎస్.పి దళిత శక్తి ప్రోగ్రాం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



రామగుండం, గోదావరిఖని: ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గోదావరిఖని, జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ రోడ్డు సంపత్ మరియు జూనియర్ ఇన్ స్పెక్టర్ రామ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ రోజున మనం జరుపుకునే ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం కాబట్టి ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి ప్రజలందరికీ కల్పించిన హక్కులు కాపాడాలని రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని తెలియజేశారు, 71 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ సెక్యూరిటీ గార్డ్ పి, శంకరయ్య గారిచే జెండా ఆవిష్కరించి అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పి దేవేందర్ రెడ్డి, జి కరుణాకర్, బి రామ్ చందర్ ఎం రాధాక ృష్ణ, మంద మహేందర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇంటికి పైకప్పు ఎంత ముఖ్యమో వాహనదారులకు హెల్మెట్ అంత ముఖ్యం

రామగుండం గోదావరిఖని: పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ పోలీస్ వారి ముఖ్య విజ్ఞప్తి ట్రాఫిక్ నియమ నిబంధనలపై మరియు రహదారి భద్రత పై మేము చాలా సార్లు అవగాహనా సదస్సులు నిర్వహించాము. నిర్వహిస్తూనే ఉన్నాం.అయినప్పటికీ చాలా మంది వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తూనే వున్నారు. ప్రమాదాలకు గురి అయి చనిపోతున్నరు లేదా వికలాంగులుగా మారి వారి కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని నింపుతున్నారు. పదివేల రూపాయల మొబైల్ తీసుకొని దాని రక్షణ కోసం స్క్రీన్ గార్డ్ వేసుకుంటున్నాం. కానీ విలువైన మన ప్రాణానికి సంబంధించి కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు దాని పర్యవసానం ఆ కుటుంబానికి తీవ్ర విషాదం. నిన్న గోదావరిఖని పట్టణంలో జరిగిన బైక్ ప్రమాదంలో హెల్మెట్ పెట్టుకోకపోవడం తలకు తీవ్ర గాయాలయి మనోజ్ అనే యువకుడు దుర్మరణం చెందాడు.ఆ యువకుడు హెల్మెట్ పెట్టుకొని ఉంటే చిన్న చిన్న గాయాలు మాత్రమే అయ్యేవి.మేము తరచు చెబుతూనే ఉన్నాం జరిమానాలు విధించడమే ట్రాఫిక్ పోలీస్ వారి విధి కాదు. మా ప్రధాన లక్ష్యం ప్రమాదాలను నివారించడమే.కావున ప్రజలు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.మన ఇంటికి పైకప్పు ఎంత ముఖ్యమో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ అంత ముఖ్యం. కావున ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రామగుండం ట్రాఫిక్ ఏసీపీ రాంరెడ్డి ఉత్తర్వుల మేరకు రేపటి నుండి హెల్మెట్ పెట్టుకోకుండా ద్విచక్రవాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, ప్రమాదకరమైన డ్రైవింగ్ క్రింద పరిగణనలోకి తీసుకొని వారి బండిని సీజ్ చేయడమే కాకుండా వారికి మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 129/177,184 క్రింద వారికి 1100/- రూపాయల జరిమాన విధిస్తాం కావున వాహనదారులు గమనించ వలసిందిగా కోరుచున్నాం.

# ఘనంగా 71 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రామగుండం గోదావరిఖని: పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా 71 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మెరుగైన సేవలతో ప్రజలకు అందుబాటులో రామగుండం కమిషనరేట్ పోలీసులు ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.పోలీస్ అధికారులు, సిబ్బందికి మరియు కమిషనరేట్ పరిధి ప్రజలకు, మీడియా మిత్రులకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ వి,సత్యనారాయణ మరియు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ తరపున అడిషనల్ డిసిపి అడ్మిన్ ఏన్. అశోక్ కుమార్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రూపేష్ , అడిషనల్ డిసిపి ఏఅర్ సంజీవ్ ,ఏసీపీ గొదావరిఖని ఉమేందర్, ఏసీపీ ట్రాఫిక్ రాంరెడ్డి, సీఐ లు ఎస్ ఐ లు , సిబ్బంది పాల్గోన్నారు

# పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన కొడిమ్యాల రాజేందర్‌కు ఘనా సన్మానం



మల్లాపూర్, జనవరి 26 (ప్రజాపాలన): మల్లాపూర్ మండలం గొర్రెపల్లి ప్రాథమికోన్నత పాఠశాల అభివ ృద్ధికి అహర్నిశలు క ృషిచేస్తున్న విద్యాభిమాని, శ్రేయోభిలాషి కొడిమ్యాల రాజేందర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. ఎల్లయ్య, సర్పంచ్ కొంపల్లి సరోజన రాజవిష్ణు, ఉపసర్పంచ్ కదుర్క గంగానర్సయ్య మరియు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.

# ప్రజాస్వామ్యానికి ఓటరే కీలకం : కలెక్టర్

నిర్మల్ టౌన్, జనవరి 25 : ప్రజాస్వామ్య ప్రతిష్టతకు ఓటరే కీలకమని నిర్మల్ కలెక్టర్ ప్రశాంతి అన్నారు. శనివారం జిల్లా కేం ద్రంలో పదో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువ ఓటరు కార్యక్రమాలు నిర్వహించామని, పాఠశాలలో విద్యార్థుల ఓటర్ల కోసం ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నా రు.18 ఏళ్లు దాటిన యువత తప్పకుండా వారి పేర్లను ఓటర్ల జా బితాలో నమోదు చేసుకోవాలన్నారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క లెక్టర్ కార్యాలయ ఏవో కరీం, జిల్లా సైన్స్ అ?ధికారి వినోద్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి కలీమ్, కవి బి.వెంకట్, ఆర్ఐ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జయహెూ.. నాగోబా



ఉట్నూర్: గిరిజ నుల ఆరాధ్య దైవమైన నాగోబా జాతరకు భక్తులు త రలివస్తున్నారు. శుక్రవారం రాత్రి మెస్రం గిరిజనులు నాగోబాకు మహాపూజ నిర్వహించగా ఆదిలాబాద్ కలెక్టర్ దివ్య, ఎస్పీ విష్ణు ఎస్ వారియర్, ఐటీడీఏ పీవో క ృష్ణఆదిత్య, ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, ఆ సిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు పూజలు చేశారు. వారి వెంటా ఏఎస్పీ శబరీష్, ట్రైనీ ఐపీఎస్ అధికారి, అసిస్టెంట్ కలెక్టర్‌లు హాజరయ్యారు. మెస్రం గిరిజను లు సంప్రదాయ బద్ధంగా ఆలయ శుద్ధి చేసి పవిత్ర గంగాజలాలతో అభిషేకం నిర్వహించిన అనంతరం నా గోబా దర్శనం చేసుకున్నారు. అనంతరం ఇతరులను ఆహ్వానించడంతో కలెక్టర్‌తో పాటు ఎస్పీ, పీవో, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు ఆలయంలోకి ప్రవేశించి పూ జలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాగోబా జాతరను రా ష్ట్ర పండుగగా ప్రకటించి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించడంతో జిల్లా అధికారులు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రల నుంచి భక్తులు వస్తున్నారు.

**సంప్రదాయ పద్ధతుల్లో బేటింగ్**

నాగోబా మహాపూజ సందర్భంగా మెస్రం వంశీయులతో పెండ్లీలు చేసుకున్న కొత్తకోడళ్లు 69 మంది జాతరలో మొదటి సారిగా బేటింగ్‌కు హాజరు అయ్యారు. పెళ్లిళ్లు చేసుకున్న కోడళ్లు నాగోబా దేవుని సన్నిధిలో మొదట పూజలు చేసిన తర్వాతే ఇతర మెస్రం కుల పెద్దలను కలిసి పాదాభివందనాలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. ఈ నూతన వధువులు ఇళ్ల నుంచి ఎడ్లబండ్ల వెనుక వెదురు గుల్లలు పట్టుకొని కాలినడకన బయలుదేరి వచ్చారు.

పరిచయం కావాల్సిన కోడళ్లను గోండులు బేటింగ్‌కోరియాడ్ అని అం టారు. ఇద్దరేసి చొప్పున జతలుగా చేసి మొఖం నిండ తెల్లటి దుస్తులతో ముసుగు వేసి, పూజ సమయంలో నే వీరిని నాగోబా దగ్గరకు తీసుక వచ్చి నాగోబా దేవతను చూయించి మొక్కించారు. దీనినే మెస్రం గిరిజనులు నాగోబా బేటింగ్ అని అంటారు. బేటింగ్ జరగని వారు నాగోబాకు ఎట్టి పరిస్థితుల్లోను పూజలు చే యరని, బేటింగ్ తరువాతే దేవున్ని చూసి పూజలు చే స్తారని మెస్రం గిరిజనులు పేర్కొన్నారు.

**జాతరను పరిశీలించిన కలెక్టర్, పీవోలు**

నాగోబా మహాపూజ కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ దివ్యదేవరాజన్ ముందుగా గోవ్వాడ్‌లోని మెస్రం గిరిజ న కుటుంబాలను మర్యాద పూర్వకంగా కలిసి రాం రాం చెబుతూ పలుకరించారు. మహాపూజ సందర్భంగా మెస్రం వంశీయులు పూజలు నిర్వహిస్తుండగా రాత్రి సమయంలో కలెక్టర్ జాతరలో వెలసిన దుకాణాలను, స్టాల్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 27న తలపెట్టిన దర్బార్ ను మున్సిపాల్ ఎన్నికల ఫలితంగా 29కి మార్చడం జరిగిందన్నారు. ఈ నెల 31 వరకు జాతర కొనసాగుతుందని తెలిపారు.

**వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు**

జిల్లా పోలీసు అధికారులు నాగోబా జాతరలో బం దోబస్తును పెంచారు. జాతరలో నాగోబా పూజల అ నంతరం ఎస్పీ విష్ణుఎస్‌వారియర్ విలేకరులతో మా ట్లాడుతూ.. నాగోబా జాతరకు వెయ్యిమంది పోలీసుల తో బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మూడు సార్లు జాతరలో ఏర్పాట్లు చూశాన న్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఏర్పాట్లు బాగా చే స్తున్నారని ప్రశంసించారు. అనంతరం శుక్రవారం రా త్రి జాతరలో పోలీసు అధికారులతో సమావేశమై శాం తి భద్రతలను సమీక్షించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

**నిధులు ఇవ్వాలి : ఎంపీ**

సీఎం కేసీఆర్ ఆదివాసి దేవుళ్లకు నిధులు మంజూ రు చేయడం లేదని, తమ దేవుళ్లపై వివక్ష చూపించ డం సరికాదని ఎంపీ సోయంబాపురావు అన్నారు. కే స్లాపూర్ నాగోబా జాతరను సాంకేతికంగా అభివ ృద్ధి చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు చే పట్టడం లేదని, ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుతూ తమ దేవుళ్లకు నిధులు ఇవ్వాలని కోరారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ.. ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి ఆదివా సీ దేవుళ్లకు నిధులు మంజూరు చేసి సంస్కృతి, సం ప్రదాయాలను కాపాడుతున్నారని కొనియాడారు. నా గోబా ఆలయ నిర్మాణానికి రూ.5 కోట్లతో టెండర్లు పి ల్వడం జరిగిందని, అవసరమైతే ముఖ్యమంత్రిని కలి సి మరిన్ని నిధులను అడుగుతామని తెలిపారు. ఇది ఇలా ఉండగా శనివారం ఆలయం సమీపంలోని పురాతన విశ్రాంతి గ ృహం వద్ద బండరాళ్ల మధ్య నాగుపా ము కనిపించడంతో భక్తులు తిలకించి సంతోషం వ్య క్తం చేశారు.

www.readwhere.com

# సోఫీ.. రోబో చేప!



చిత్రంలో చేపపిల్లను చూసి.. అబ్బా... డింగు డింగు మని బుజ్జి చేప తోక తిప్పుకుంటూ..నీళ్లలో భలే తిరిగేస్తుందే అనుకొని ముచ్చటపడుతున్నారా? అయితే అది మీ భ్రమే. ఎందుకంటే ఇది నిజమైన చేప కాదు. చేపలాంటి చేప. రోబో చేపపిల్ల... దానిపేరు సోఫీ.. అమెరికాకు చెందిన ఎంఐటీ సీఎసఎఐఎల్ (ఎంఐటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాబొరేటరి) సోఫీ అనే రోబో చేపను రూపొందించింది. దీని గొప్పతనం ఏంటంటే.. ఇది నీటిలో తోటి చేపలు, సముద్ర జీవులతో కలిసి స్వతంత్రంగా ఈదుతుంది. తోక సహాయంతో ఈదే దిశను మార్చుకుంటుంది. నీటిలో ఎంత లోతులో ఈదాలనేది కూడా నిర్ణయించుకుంటుంది. ఎంతటి లోతులకైనా, పగడపు దిబ్బలు కిందకు కూడా చొచ్చుకు పోయి ఈదగల సామర్థ్యం దీని సొంతం. గూఢచారి చేప..దీని అవసరం ఎందుకొచ్చిందంటారా..? పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, ఉష్ణోగ్రతలు, విచ్చలవిడి వేట సముద్ర జీవులపైన పెను ప్రభావం చూపుతోంది. వాటి మనుగడ సంక్షోభంలో పడింది. ఈ పరిణామాలను గురించి అధ్యయనం చేసేందుకు పరిశోధకులకు సముద్ర జీవజాలాన్ని చాలా దగ్గరగా పరిశీలించటం అవసరం. అయితే వాటి సమీపంలో మనుషులు సంచరిస్తే అవి బెదిరి దూరం పారిపోతాయి. దీన్ని అధిగమించేందుకు శాస్త్రవేత్తలు సోఫీ అనే రోబో చేపపిల్లను రూపొందించారు. ఇది రిమోట్ కంట్రోల్‌తో పనిచేస్తుంది. దీనికి రెండు రెక్కలు, ఒక తోక ఉంటాయి. తోకను అటూ ఇటూ ఊపటం ద్వారా నీటిలో ముందుకెళుతుంది. మనుషులు సముద్రం లోతుల్లో ఈదుతుంటే చేపలు బయపడి దూరంగా పోతాయి. కానీ సోఫీ ఈదుతుంటే మాత్రం వాటికి ఎలాంటి భయం ఉండదు. ఎంచక్కా దాంతో కలిసి అవి కూడా ఈదుతుంటాయి. కేవలం సముద్ర జంతువుల మీద కన్నేయటం మాత్రమే కాదు.. శతాబ్దాలుగా వెలుగులోకి రాని సముద్ర రహస్యాలను ఇది వెలుగులోకి తె స్తుందని భావిస్తున్నారు. రోబో చేప నిర్మాణంలోనే పైకి కనిపించకుండా పంకాలు ఏర్పాటు చేశారు. లిథియం పాలిమర్ బ్యాటరీ ద్వారా రోబో చేపకు అవసరమైన విద్యుత్ అందుతుంది. దీన్ని బయటకు తీసి విడి భాగాలను ముక్కల కింద వేరుచేయవచ్చు. మళ్లీ కూర్చవచ్చు. ఇటీవలె ఫిజీ సముద్రజలాల్లో 40 అడుగుల లోతులో 40 నిమిషాల పాటు ఈదులాడింది. హైరిజల్యూషన్ చిత్రాలు, వీడియోలు తీసి పంపింది. ఈ పనులన్నీ సముద్ర జీవులకు ఎలాంటి భంగం కలిగించకుండానే.. పూర్తి

# కథ

# పరివర్తన



నాన్నా! రేపు మా తరగతిలోని పిల్లలంతా పరీక్ష ఫీజు చెల్లించాలని హెడ్మాస్టారు చెప్పారు.' ఇంట్లోకి అడుగు పెడుతూనే అన్నాడు రఘు.

అప్పుడే కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చిన కేశవులు కొడుకు మాటలు విని 'అలాగా! ఫీజు ఎంతేమిటి?' అని అడిగాడు.

రెండు వందలని మెల్లగా చెప్పాడు రఘు.

'అవునా! రెండు వందలా? ఈ సారి బాగా పెంచేశారే! సర్లే. రేపు బడికి వెళ్లేప్పుడు ఇస్తాలే' అంటూ పెరట్లోకి నడిచాడు కేశవులు.

మరుసటి రోజు ఉదయం రఘు బడికి వెళ్లేందుకు తయారవుతుండగా కేశవులు అతని వద్దకి వచ్చి 'ఇదిగోరా రెండు వందలు. జాగ్రత్త మరి. వెళ్లగానే టీచరుకి ఇవ్వు'. అంటూ జేబులో డబ్బులు పెట్టాడు. 'సరే నాన్నా!' అంటూ బయటకు నడిచాడు రఘు. రఘు కాస్తంత దూరం నడవగానే అతని స్నేహితుడు అమర్ ఎదురయ్యాడు.'ఏరా మీ నాన్న ఫీజు డబ్బులిచ్చారా?' ఆత్రుతగా అడిగాడు అమర్.'ఇచ్చార్రా. మరి మీ నాన్నా?' అమర్ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగాడు రఘు.'నేను ఫీజు రెండు వందల యాభై రూపాయలని చెబితే మారు మాట్లాడకుండా ఇచ్చేశార్రా మానాన్న' గొప్పగా చెప్పాడు అమర్.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే వాళ్లు చెల్లించవలసిన ఫీజు వంద రూపాయలే. తమ తల్లిదండ్రుల నుంచి ఎక్కువ డబ్బు తీసుకుని, వాటితో సినిమాకి వెళ్లాలని పథకం వేసుకున్నారు రఘు, అమర్. ఇద్దరిదీ ఒకే తరగతి. ఒకే బెంచీలో కూర్చుంటారు. కలసి తిరుగుతుంటారు. తల్లిదండ్రుల్ని నమ్మించి భలేగా డబ్బులు తీసుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు. చెరో వంద వారి తరగతి ఉపాధ్యాయుడికి ఫీజు చెల్లించారు.

మరునాడు ఆదివారం కావడంతో ఇద్దరూ ఆడుకోవడానికి వెళుతున్నామని చెప్పి టౌనుకు బయలు దేరారు. సినిమా చూసి, ఆ తర్వాత మిఠాయి దుకాణానికి వెళ్లి తమకు ఇష్టమైన తినుబండారాలెన్నో కొనుక్కుని తిన్నారు. ఆనందంగా గడిపారు. చీకటి పడే వేళకు ఇంటికి చేరుకున్నారు. రఘు ఆట నుంచి ఇంటికి వస్తున్నట్లుగా నమ్మించేందుకు ఒక క్రికెట్ బ్యాటు చేతిలో పట్టుకుని మెల్లగా ఇంట్లోకి అడుగు పెట్టాడు. అదే సమయంలో పక్క గదిలో తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్న మాటలు విని ఆగిపోయాడు. కిటికీలోంచి లోపలికి చూశాడు. మంచం మీద కేశవులు జ్వరంతో వణికిపోతూ ఉన్నాడు. అతని భార్య సపర్యలు చేస్తూ 'వచ్చిన కూలి డబ్బులన్నీ పిల్లాడి ఫీజు కోసం ఇచ్చేశావు. మందులు తెద్దామంటే ఇంట్లో రూపాయి కూడా లేదు' అంది. అందుకు కేశవులు 'సమయానికి ఫీజు కట్టకపోతే రఘును పరీక్షలకు అనుమతించరు. నాకు మామూలు జ్వరమేగా వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలే' అన్నాడు మూలుగుతూ.

'అలా అంటే ఎలా? నేను పక్కింటి వాళ్ల దగ్గరకెళ్లి ఓ యాభై రూపాయలు అడిగి మందులు కొని తెస్తాను' అంటూ లేవబోయిన ప్రమీల చేయి పట్టుకుని ఆపి 'నా మాట విను రేపు చూద్దాంలే. ఇప్పుడు అప్పు చేయడం ఎందుకు?' అన్నాడు కేశవులు.

అదంతా చూస్తున్న రఘుకు బాధగా అనిపించింది. తన విలాసాల కోసం ఖర్చు చేసిన ఆ వంద రూపాయలు ఎంత విలువైనవో తెలిసి వచ్చింది. అదీగాక రోజు వారీ కూలికి వెళ్లి డబ్బు సంపాదించే తన తండ్రి శ్రమ విలువను అర్థం చేసుకోలేకపోయానని బాధ పడ్డాడు. తన ఫీజు కోసం ఉన్న డబ్బులన్నీ ఇచ్చిన తండ్రి మంచితనాన్ని తలుచుకోగానే దుఃఖం తన్నుకు వచ్చింది. గదిలోకి పరుగున వెళ్లి తండ్రిని అమాంతం కౌగిలించుకున్నాడు. వెక్కివెక్కి ఏడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. తన తప్పును క్షమించమని విలపించాడు. వాస్తవాన్ని చెప్పినందుకు రఘును తల్లిదండ్రులు కోపగించుకోలేదు. పైగా 'చూడు రఘూ! నువ్వే మా సర్వస్వం. నీ కోసం, నీ చదువు కోసం ఏమైనా చేస్తాం. నువ్వు మాలా కూలి బతుకు బతక కూడదన్నదే మా కోరిక. జరిగింది మరిచిపో. చేసిన తప్పు తెలుసుకున్నావు కదా. అదే చాలు. ఇక మీదట నీకేం కావాలన్నా సంకోచం లేకుండా మమ్మల్ని అడుగు. మేం తెచ్చిపెడతాం. మళ్లీ ఇలాంటి పొరపాటు చేయకు' అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ ఘటన రఘులో గొప్ప మార్పు తెచ్చింది. ఎప్పుడూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, తన మిత్రుడిలోనూ అలాంటి పరివర్తన తీసుకొచ్చాడు.

## దారి కనుక్కోండి




## రంగులు వేయండి



# చిన్ని

## ఈ వంతెన పొడవెంతో తెలుసా!

**ఈ వంతెనపై నడుచుకుంటూ వెళితే గాల్లో తేలిపోతున్నట్టుగా ఉంటుంది. ఇక్కడి నుంచి బంగీజంప్ చేయాలంటే గుండె నిండా ధైర్యం ఉండాల్సిందే. ప్రపంచంలో అతి పొడవైన పాదచారుల వంతెనగా దీనికి గుర్తింపు ఉంది. ఇంకా ఈ వంతెన నిర్మాణంలో అనేక ప్రత్యేకతలున్నాయి.**



ఎత్తైన ప్రదేశాలంటే భయం లేదా? ప్రకృతి సోయగాలను ఎత్తైన ప్రదేశాల నుంచి చూడాలని ఆసక్తిగా ఉందా? అయితే ఈ వంతెనపై మీరు నడవాల్సిందే! రష్యాలోని సోచి నేషనల్ పార్కు సమీపంలో ఉందీ వంతెన. 'సోచీ స్కైపార్క్ బ్రిడ్జ్'గా పిలిచే ఈ వంతెనకు ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా పేరుంది. దీని పొడవు 548 మీటర్లు. 650 అడుగుల ఎత్తులో ఉంటుంది.



ఈ వంతెనపై నుంచి చూస్తే కింద వంకలు తిరుగుతూ ప్రవహిస్తున్న నది అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఈ వంతెనపై నుంచి బంగీ జంప్ కూడా చేయవచ్చు. బంగీ జంప్ కోసం వంతెనపై చాలా చోట్ల పాయింట్స్ ఏర్పాటు చేశారు.

వంతెన నిర్మాణం కోసం 740 టన్నుల ఇనుము, 2వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను ఉపయోగించారు. ఈ వంతెన ప్రత్యేకత ఏంటో తెలుసా? రిక్టర్‌స్కేల్‌పై భూకంపం 9 నమోదయినా ఈ వంతెన చెక్కు చెదరకుండా ఉంటుందట. అంతేకాకుండా ఒకేసారి 3వేల మంది దీనిపై నిలుచోవచ్చు. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ వంతెనను న్యూజిలాండ్ సహకారంతో రెండేళ్లలో నిర్మించారు.

# 'ఎయిర్ అంబులెన్స్'



రహదారిలో వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. వాటి రణగొణధ్వనుల మధ్యలో సైరన్ మోత మోగిస్తూ అంబులెన్స్ వస్తోంది. దానికి దారి ఇవ్వడానికి అందరూ ప్రయత్నిస్తున్నా లాభం లేకపోయింది. సెంటీమీటర్ కూడా సందు ఇవ్వలేని దుస్థితి. పేషెంట్ పరిస్థితి విషమించేలోపే ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే మెట్రో నగరాల్లో కుదరని పని. దీనికి పరిష్కారంగానే 'ఎయిర్ అంబులెన్స్' సర్వీస్ వచ్చే సంవత్సరం అందుబాటులోకి రానుంది. ఎమర్జెన్సీ కాల్ ..అత్యవసర పరిస్థితుల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలంటే.. ఈ నంబర్‌కు ఫోన్ చేయాలి.

155350..చిన్న చిన్న ప్రమాదాలు జరిగిన పరిస్థితుల్లో ప్రథమ చికిత్స సరిపోతుంది. కానీ రోడ్డు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు.. అత్యవసర చికిత్స అవసరమవుతుంది. అలాంటి వేళ.. అంబులెన్స్‌లో తీసుకెళ్లడం ఉత్తమమే. కానీ హైద్రాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాల్లో.. ట్రాఫిక్ స్తంభించిన వేళల్లో పేషెంట్‌ను ఆసుపత్రి దాకా తీసుకెళ్లడం ఎంతో కష్టం. అది లైఫ్ అండ్ డెత్ సమస్యే. దీనికి మరో ప్రత్యామ్నాయమే 'ఎయిర్ అంబులెన్స్'. బెంగళూరుకు చెందిన 'ఏవియేటర్ ఎయిర్ రెస్క్యూ' అనే ఓ ప్రైవేట్ సంస్థ హెలీకాప్టర్‌లను సమకూర్చుడానికి ముందుకొచ్చింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 'హెలీకాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్'(హెమ్స్)లను ఇటీవలే లాంఛనంగా ప్రారంభించారు. జనవరి నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి.

ఏయే రాష్ట్రాల్లో.. దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడుల్లో అత్యవసర సమయాల్లో వీటి సేవలు వినియోగించుకోవచ్చు.

తొలిసారిగా ..హెచ్-130 పేరుతో ఎయిర్‌బస్‌లు సిద్ధమయ్యాయి. తొలిసారిగా హైద్రాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో ఎయిర్ అంబులెన్స్‌లు ప్రారంభమవుతాయి. '2018కి దేశవ్యాప్తంగా 17 ఎయిర్ అంబులెన్స్ సర్వీసులు తీసుకొస్తాం. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రపంచంలో ఉత్తమమైన ఎయిర్ అంబులెన్స్ సేవలు అందిస్తాం' అని ఏవియేటర్స్ ఎయిర్ రెస్క్యూ సంస్థ ఎండీ అరుణ్ అంటున్నారు.

టై అప్ ..ఆయా ప్రభుత్వాలతో పాటు రెస్క్యూ గ్రూప్స్, ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు, మెడికల్ గ్రూప్స్‌తో ఏవియేటర్ సంస్థ టై అప్ అయింది.ఇప్పటికే ఎన్నో దేశాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే మన దేశంలో మాత్రం దాదాపు ఏ అసుపత్రులకు హెలీప్యాడ్ సదుపాయం లేదు. అదో కారణమైతే.. రోడ్లపై, జనావాసాలున్న ప్రాంతాల్లో హెలీకాప్టర్ ల్యాండ్ కావాలంటే.. డైరెక్టోరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ), ఆర్మీ, పోలీసుల అనుమతి తప్పనిసరి. ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తే.. మన దేశంలోనూ ఎయిర్ అంబులెన్స్ సేవలు పొందవచ్చు. ఎయిర్ అంబులెన్స్.. అత్యవసర సమయాల్లో పేషెంట్‌కు చికిత్స అందించడంతో పాటు, సరైన సమయంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాపాయం తప్పించడానికి ఉపయోగపడుతుంది. రెస్క్యూ ఆపరేషన్లలో వీటి సేవలను వినియోగించుకోవచ్చు. ఇక అవయవాలను ఓచోటు నుంచి మరోచోటుకు తరలించడం కాస్త రిస్కుతో కూడుకున్న పని. సమయానికి చేరుకోకపోతే పేషెంట్ ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుంది. అటువంటి సమయాల్లో ఎయిర్ అంబులెన్స్ సరైన మార్గం. దీని ద్వారా మందులు కూడా తరలించవచ్చు.

# కాకి కోరిక



ఒక అడవిలోని చెట్లకు దట్టంగా లతలు అల్లుకుని ఉన్నాయి. వాటిపైన అక్కడక్కడా గొంగళిపురుగులు. ఆకులోని సారాన్ని తింటూ బతుకుతున్నాయి. అందవికారంగా ఉన్న ఆ పురుగులు కొన్ని రోజులకు గూడు కట్టడం ప్రారంభించాయి.గూడులో దూరి కదలకుండా బయటకు రాకుండా రోజుల తరబడి ఉండి పోవటం ఆశ్చర్యంగా గమనించిందో కాకి. తిండి లేకుండా ఇన్నాళ్లెలా బతుకుతాయో అని అబ్బుర పడుతున్న కాకి ఓరోజు కళ్లు చెదిరే దృశ్యం చూసింది.ఓ గూడు నుంచి రెక్కలల్లార్చుకుంటూ బయటపడింది రంగు రంగుల సీతాకోక చిలుక. ఎంతందంగా ఉందో! హాయిగా ఎగురుతోంది.

కాకి పట్టలేని సంభ్రమంతో వెళ్లి ఈ సంగతిని మిత్రుల చెవిలో వేసింది. కాకీ, ఎలుగుబంటీ, కోయిలా నల్లని తమ ఒంటిని విచారంగా చూసుకున్నాయి.

'మనమూ ఒక గూటిని కట్టుకుని అందులో కొన్ని రోజులుండిపోదామా? వికారంగా ఉన్న పురుగు ఆకర్షణీయమైన సీతాకోక చిలుక అయినట్లు మనమూ అందంగా మారతామేమో' ఆశగా, ఆలోచనగా అన్నది కాకి.

'అంత గూటిని నేను ఎలా కట్టగలను? అది జరిగే పనే కాదు'. పెదవి విరిచింది ఎలుగుబంటి.'అన్నిరోజులు ఏం తినకుండా ఎలా ఉండగలం? అయినా మన జన్మ ఇంతే. చిలుక ఏ గూడు కట్టిందని? ఆకుపచ్చని ఒళ్లు, ఎర్రెర్రటి ముక్కుతో అంత బాగుంటుంది?' నిరాశపడింది కోయిల.కాకికి పంతం పెరిగింది. పుల్లా, పుడకా ఏరింది. కొన్ని కొమ్మపై పరిచింది. వాటిపై కూర్చుని మిగతా పుల్లలను తనకు కవచంలా కప్పమని మిత్రులను కోరింది.ఆకలితో మాడితే ఒక్క రోజులో అదే బయటకొస్తుంది అనుకున్నాయి ఎలుగూ, కోయిలా. పూటకాదు కదా! గంట కూడా కుదురుగా ఉండలేకపోయింది కాకి. ఉక్కిరి బిక్కిరౌతూ బయటపడి వూపిరి పీల్చుకుంది.తానిక సీతాకోకచిలుకలా మారలేను కదా! అనే వూహకి దానికి దుఃఖం ముంచుకొచ్చింది.ఆ సీతాకోకచిలుకలు వనమంతా విహరిస్తున్నాయి. తియ్యని మకరందాన్ని తాగుతున్నాయి. తమ తిండేమో జంతు కళేబరాలు పీక్కుతినడం, వూళ్లలో కాకులైతే ఎంగిలిమెతుకులూ, అడ్డమైన చెత్తాను.ఇలా అనుకుంటున్న కొద్దీ బాధ, అసహనం పెరిగి అది కన్నీరుమున్నీరుగా విలపించసాగింది కాకి.మిత్రుని బాధకు కారణమైన సీతాకోక చిలుకలను ఎలుగు, కోయిల నిందించాయి.ఆ బాధను తొలగించే బాధ్యత తనదేనని సీతాకోక చిలుక భావించింది. ఎగురుతూ వెళ్లి కాకి ముందు వాలింది.'నీ ఆహారం ఉత్తమమైనది కాదు. నీ రూపం అందవికారమైనది. అదేనా నీ బాధా?' అని అడిగింది.కాకి ముభావంగా మొహం తిప్పుకుంది.

కోయిల, ఎలుగు కుతూహలంగా వింటుండగా ఆ కీటకం ఇలా చెప్పింది. 'చూడు.. కమ్మని పండ్లు, గింజలు తినే అందమైన చిలుకలు, పావురాళ్లను వేటగాళ్లు వలవేసి పట్టుకుంటారు. నన్ను పిల్లలు చూస్తే రెండువేళ్లతో రెక్కలు పట్టి బంధించి కాసేపు వినోదిస్తారు. మీకా బెడదే లేదు. రూపం, ఆహారపు అలవాట్లు ప్రకృతి ఏర్పరిచినవి. ఎవరి అందం వారిదే. ఎవరి గొప్ప వారేకే ఉంటుంది. నిజానికి మీరు పండ్లు తిని గింజలు వ్యాప్తి చేస్తున్నారు. ప్రకృతికి సహాయకారిగా ఉంటున్నారు. పర్యావరణానికి మేలు చేస్తూ... కనీసం హాని చేయకుండా బతికేస్తే చాలు. అదే గొప్ప' అంటూ ఎగిరిపోయింది. దాని మాటలకు కాకి మనసు తేటపడింది.

# బతుకు చక్రం ఆమె చేతిలో!



ప్రయాణంలో ఎత్తు పల్లాలు, ముళ్లబాటలు ఉంటాయి. వాటిని దాటుకుంటూ ముందుకు వెళ్లాల్సిందే. కష్టాల స్పీడుబ్రేకర్లు తన జీవితానికి అడ్డుగా నిలిచినా వాటిని ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తూ స్టీరింగ్ తిప్పారు తమిళనాడుకు చెందిన 36 ఏళ్ల సుమిజ. డ్రైవర్‌గా పనిచేస్తూ తన కుటుంబానికి ఆసరాగా నిలబడుతున్నారు. దాంతో అవమానాలు, అవహేళనలు ఆమె బాటలో నుంచి తప్పుకున్నాయి. ఆమె పట్టుదలకు గెలుపు దోవ చూపాయి.

సుమిజ పుట్టి పెరిగింది చెన్నైలో. అక్కడే ఇంటర్ వరకూ చదివారు. తరువాత ఆమె కుటుంబం కోయంబత్తూరుకు వలస వెళ్లింది. అయితే అక్కడకు వెళ్లాక కుటుంబ పరిస్థితి బాగోకపోవడంతో తన చదువు కొనసాగించలేకపోయారామె. కొన్నాళ్లు దుస్తుల తయారీ పరిశ్రమలో పనిచేశారు. ఆ తరువాత కంప్యూటర్ కోర్సు పూర్తి చేశారు. ఆ అర్హతతో ఒక డ్రైవింగ్ స్కూల్లో క్లర్క్‌గా చిన్న ఉద్యోగం సంపాదించుకున్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న సుమిజ కొద్ది కాలంలోనే డ్రైవింగ్ నేర్చుకొని పాఠాలు చెప్పడం ప్రారంభించారు. అక్కడ ఉన్నప్పుడే డ్రైవింగ్ స్కూల్లో మహిళా శిక్షకురాలి అవసరం ఉండడంతో ఐదేళ్లు పనిచేశారు. కానీ కూతురు పుట్టాక ఆ ఉద్యోగాన్ని వదిలి ఇంటిపట్టునే ఉండడం ప్రారంభించారు. ఆ తరువాత స్నేహితురాళ్లు అందరూ ఉద్యోగాల కోసం ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీలో పేర్లు నమోదు చేసుకుంటున్నారని తెలిసి ఆమె కూడా వెళ్లారు. అయితే అక్కడ ఎలాంటి అద్భుతాలూ జరగలేదు. సుమిజకు ఉద్యోగం రాలేదు. ఆ విషయాన్ని ఆమె అక్కడితోనే మర్చిపోయి తన పనిలో పడిపోయారు.

**సందేహించి నిరుత్సాహపరిచినా...**

రెండున్నరేళ్ల తరువాత కథ కొత్త మలుపు తిరిగింది. తిరుప్పూరు కలెక్టరేట్‌లో డ్రైవర్ పోస్ట్ కోసం ఇంటర్వ్యూకు రావాలని సుమిజకు పిలుపొచ్చింది. అయితే మరోసారి దురదృష్టం వెక్కిరించింది. ఆ తర్వాత కొంతకాలానికి తిరిగి పిలుపు రావడంతో సుల్తాన్‌పూర్‌లో ప్రభుత్వ అధికారి కారుకు డ్రైవర్‌గా చేరారు. అక్కడ మహీంద్రా బొలేరో వాహనాన్ని సుమిజ నడిపారు. కానీ కారు డ్రైవర్ అంటే కష్టంతో కూడుకుని ఉంటుందని, దానికి రాటుదేలిన శరరీమే సరిపోతుందని, అది మగవాళ్లలోనే ఉంటుందని ఆమెను చాలామంది నిరుత్సాహపరిచారు. కుటుంబ సభ్యులు కూడా ఆమె కారు డ్రైవర్‌గా పనిచేయడాన్ని ఇష్టపడలేదు. కానీ సుమిజ అత్తగారు మాత్రం ఆమెకు అండగా నిలిచారు. దాంతో సుమిజ ఉద్యోగంలో చేరారు. తొలిరోజే సుమిజ డ్రైవింగ్ నైపుణ్యాన్ని ఆ అధికారి సందేహించారు. మరో మగ డ్రైవర్‌ను వెంట రమ్మన్నాడు. కానీ సుమిజ ఆ అధికారికి నచ్చజెప్పి, తనే కారు డ్రైవ్ చేశారు. అరగంట డ్రైవింగ్‌లోనే ఆ అధికారికి సుమిజ డ్రైవింగ్‌పై నమ్మకం కుదిరింది. అక్కడ మూడున్నరేళ్ల పాటు ఆమె కారు డ్రైవర్‌గా పనిచేశారు.

**సొంత కారు కొనుక్కోవాలి!**

కొన్నాళ్లకు సుమిజను మదుక్కరైకు బదిలీ చేశారు. అక్కడ పనిచేసిన తరువాత, ఇటీవలే కోయంబత్తూరు కలెక్టరేట్‌లో డ్రైవర్‌గా ఉద్యోగబాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏకైక మహిళా డ్రైవర్ ఆమే! ప్రస్తుతం ఆమె డిస్ట్రిక్ట్ ప్లానింగ్ ఆఫీసర్ కారు నడుపుతున్నారు. వివిధ సమావేశాలు, తనిఖీలకు హాజరవ్వడానికి ఊటీ, వాల్పరాయ్ వరకూ వెళ్లొస్తుంటారు. రోజూ 80 కిలోమీటర్ల దూరం సుమిజ కారు నడుపుతున్నారు. "నేనెప్పుడూ కారు డ్రైవర్‌ను అవుతానని అనుకోలేదు. ఇన్నేళ్ల ప్రయాణం తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే నాకే ఆశ్చర్యంగా ఉంది. గత ఎనిమిదేళ్లుగా నేను కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాను. ఒక మహిళ ఇన్నేళ్లపాటు ఈ రంగంలో కొనసాగడం అంటే ఆషామాషీ కాదు. అధికారులకు నాపై ఉన్న నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. సొంత కారు కొనుక్కోవడానికి డబ్బు దాస్తున్నాను. నా కూతురు పెరిగి పెద్దయ్యాక ఐఏఎస్ కావాలి. అప్పుడు నా కూతురు కారుకు నేను డ్రైవర్‌గా పనిచేయాలి" అని తన కోరికను చెబుతున్నారు సుమిజ. మొత్తానికి మనసుపెట్టాలేగానీ ఏ రంగంలోనైనా చక్రం తిప్పగల సామర్థ్యం మహిళలకు ఉందని నిరూపించారు డ్రైవర్ సుమిజ.

## వరంగల్ నగర అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం
## -ప్రజా వేదిక కన్వీనర్ డాక్టర్ తిరునాహరి శేషు



హన్మకొండ,ప్రజాపాలన: వరంగల్ నగర అభివృద్ధిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నగర కార్పొరేషన్ విస్మరించిందని ప్రజా వేదిక కన్వీనర్ డాక్టర్ తిరునాహరి శేషు అన్నారు. సోమవారం నయిమ్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో శేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ప్రకటించక పోవడం, ప్రకటించిన నిధులను విడుదల చేయకపోవడం వలన నగర అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రస్తుత నగర పాలక మండలి ప్రజలకి పౌర సేవలు అందించడంలో విఫలం అయిందని విమర్శించారు.నగర కార్పొరేషన్ ప్రజలపై అనేక రకాల పన్నుల భారం మోపడంమే కాకుండా మరలా ఆస్తిపన్ను ఇంటిపనులు పెంచాలని తీర్మానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇప్పటికైనా నగర కార్పొరేషన్ ప్రజా సమస్యల పరిష్కారంపై నగర అభివృద్ధిపై చొరవ చూపించకపోతే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ప్రస్తుత పాలకమండలి కి వ్యతిరేకంగా తీర్పు చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, శ్రీకాంత్, అజయ్, రమేష్, సిద్ధూ ,రాకేష్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దీనబంధు కాలనిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



కూకట్ పల్లి :(ప్రజాపాలన)దీనబంధు కాలని లోని కమ్యూనిటీ హాల్ దగ్గర గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా దీనబంధు కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ నాయక్, మాట్లాడుతూ కాలనీ వెల్ఫేర్ ఎలక్షన్స్ లో నేను గెలిచిన మొదటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరమైన రోజు అని, నా మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కాలనీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీనబంధు కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ నాయక్, జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, కోశాధికారి ఆవుల రాజు, వైస్ ప్రెసిడెంట్ సుహాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు, మోహన్ రావు, వార్డు సభ్యులు ఎల్లం నాయుడు, వెంకటయ్య, నాయకులు నాగన్న , రామారావు, వెంకటేశ్వర శెట్టి, మహేష్, సుదపల్లి సుధాకర్, జి ఎస్ ఆర్ ఆంజనేయులు, కొండల్ రావు, దశరత్, వీరేశం, చిరంజీవి, బసవరాజ్, కె వి రావు, శివ రావు, కైసర్, శ్రీహరి,బొట్టురవి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీల విజేతలలో వరంగల్ వాసులు



హన్మకొండ, ప్రజా పాలన: 2019 నవంబర్ 24న హంటర్ రోడ్ లోని కోడెం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మిస్ అండ్ మిసెస్-2019 పోటీలలో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి కె. సుమ మిస్ అండ్ మిసెస్ టైటిల్ ను దక్కించుకున్నారని వీరిని డైరెక్ట్ చేసిన మిస్ లైలా భవాని తెలిపారు.సోమవారం బాలసముద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లైలా భవాని మాట్లాడుతూ 2019 నవంబర్ 24న హంటర్ రోడ్ లో నిర్వహించిన మిస్ అండ్ మిస్టర్ పోటీలలో కె. సుమ టైటిల్ సాధించగా, వరంగల్ జిల్లాకు చెందిన స్పందన మిస్ వరంగల్ ఈవెంట్ లో సెలెక్ట్ అయి కేరళ లో నిర్వహించిన మిస్ సౌత్ ఇండియా పోటీలలో పాల్గొని మిస్ క్వీన్ తెలంగాణ టైటిల్ ను దక్కించుకుందని ఆమె తెలిపారు. ఈ టైటిల్ ని సాధించడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిస్ అండ్ మిస్టర్ టైటిల్ విన్నర్ కె. సుమ,మిస్ క్వీన్ తెలంగాణ టైటిల్ విన్నర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తా: మేయర్ జక్క వెంకట్ రెడ్డి



ఉప్పల్, ప్రజాపాలన : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా తాను కృషి చేస్తానని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బండి గార్డెన్ లో నిర్వహించిన కృతజ్ఞత సభలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించినందుకు కార్పొరేషన్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పీర్జాదిగూడ నగర పాలక సంస్థ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మంత్రివర్యులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ పీర్జాదిగూడ కార్పొరేషన్ ను చక్కటి ప్రణాళికతో తన తోటి కార్పొరేటర్ల తో కలిసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ విజయానికి అహర్నిశలు కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, స్నేహితులకు, బంధుమిత్రులకు, ప్రజలకు పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యాచార బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

**- అత్యాచారాలకు మూలం మద్యమే**

**- నిరసన దీక్షలో కె.వి.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు**

హన్మకొండ,ప్రజాపాలన: తెలంగాణలో అత్యాచారాల పరంపర కొనసాగుతోంది కట్టడి చేయాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తూ ఉన్నాయని కుల వివక్ష పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. సోమవారం బాలసముద్రం లోని ఏకశిలా పార్కులో కుల వివక్ష పోరాట సంఘం అర్బన్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు హాజరై బాధిత కుటుంబాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటికి 17 అత్యాచారాలు జరిగాయని అత్యాచారాలను నివారించేందుకు ఎన్కౌంటర్లు పరిష్కారం కాదని అన్నారు. ముఖ్యంగా తెలంగాణలో వాడకు ఒక్క బ్రాందీ షాపు చొప్పున పర్మిషన్ ఇస్తూ తెలంగాణలో మద్యాన్ని ఏరులై పారిస్తు తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ లో ఇన్ని అత్యాచారాలు జరుగుతుంటే అధికారులు ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు.మానస కుటుంబానికి 50 వేల రూపాయల డమ్మీ చెక్కును మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చి మీడియాను సైతం పక్కతోవ పట్టించారని అన్నారు. అత్యాచార బాధితులకు ప్రజా ప్రతినిధులు ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటుగా ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి కుటుంబంలో వారికి పెన్షన్ సౌకర్యం కల్పించి, 25 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే త్వరలో హైదరాబాద్లో బాధిత కుటుంబాలతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష నిర్వహిస్తామని హెచ్చరించారు. వివిధ ప్రజా సంఘాలు ఈ దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హారతి కుటుంబ సభ్యులు, మానస కుటుంబ సభ్యులు, వెన్నెల కుటుంబ సభ్యులు, కెవిపిఎస్

# మధిర మున్సిపాల్టీ చైర్పర్సన్గా మొండితోక లత

**- వైస్చైర్పర్సన్గా శీలం విద్యాలత**

**- నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన మున్సిపాల్టీ పాలకమండలి**

**- అభినందనలు తెలిపిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





మధిర, జనవరి 27 (ప్రజాపాలన): మధిర మున్సిపాల్టీ చైర్పర్సన్గా టిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయాకర్ సతీమణి మొండితోక లతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక మున్సిపాల్టీ కార్యాలయంలో నూతన పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో చైర్పర్సన్గా మొండితోక లత, వైస్చైర్పర్సన్గా భరత్ విద్యాసంస్థ అధినేత శీలం వెంకటరెడ్డి భార్య శీలం విద్యాలత ఎన్నుకున్నారు. ముందుగా 22వార్డుల్లో గెల్చిన టిఆర్ఎస్, కూటమి కౌన్సిలర్లను డిఆర్ఓ శిరీష ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జరిగిన చైర్పర్సన్, వైస్చైర్పర్సన్ ప్రక్రియలో మొండితోక లత, యరమల విద్యాలతను ఎన్నుకున్నారు. అందరూ అనుకున్నట్టుగానే చైర్పర్సన్ పదవి మొండితోక లతకు దక్కటం గమనార్హం. వైస్చైర్పర్సన్ ఎంపికలో యన్నంశెట్టి అప్పారావు, యరమల విద్యాలత, అరిగె రజిని పేర్లు విన్పించినప్పటికీ వైస్చైర్పర్సన్గా యరమల విద్యాలతను ఎన్నుకున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన మధిర మున్సిపాల్టీ ఎన్నికల్లో మొత్తం 22వార్డుకు గాను 13వార్డులు అధికార టిఆర్ఎస్, కూటమి 8, ఇండిపెండెంట్1 గెల్చుకోవటం జరిగింది. దీంతో అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు లాంఛనప్రాయంగా చైర్పర్సన్, వైస్పర్సన్ పదవులను దక్కించుకున్నారు. గతంలో మధిర మున్సిపాల్టీ చైర్పర్సన్ ఎంపికలో చోటుచేసుకున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని సిఎం కేసిఆర్, మున్సిపల్శాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు అలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా అభ్యర్థుల ఎంపికలో దిశానిర్దేశం చేసి కట్టుదిట్టమైన చర్యలుతీసుకుంటున్నట్లు సమాచారం. దీంతో మధిర మున్సిపాల్టీ చైర్పర్సన్, వైస్చైర్పర్సన్ ఎంపిక ప్రశాంతంగా సాగినట్లు తెలుస్తోంది. నూతనంగా బాధ్యతలను చేపట్టిన మధిర మున్సిపాల్టీ చైర్పర్సన్ మొండితోక లత, వైస్చైర్పర్సన్ శీలం విద్యాలత, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్చైర్మన్ లింగాల కమల్రాజు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా పేలుస్తూ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగుండా ఉండేందుకు మధిర సిఐ వేణుమాధవ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు ఐడిడిఏ పిఓ గౌతమ్, కమీషనర్ దేవేందర్, టౌన్ఎస్ఐ ఉదయ్కుమార్, రూరల్ లవన్కుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొండితోక జయాకర్, శీలం వెంకటరెడ్డి, రంగిశెట్టి కోటేశ్వరరావు, దేవిశెట్టి రంగారావు, రావూరి శ్రీనివాసరావు, కోఠారి రాఘవరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, తేళ్ల వాసు, కేవిఆర్, బివిఆర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు ప్రారంభించిన కలెక్టర్









ఆసిఫాబాద్ : (ప్రజా పాలన): రోడ్డు నిబంధనలు పాటిస్తూ రహదారుల ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్ లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 31వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద నుండి పట్టణంలోని పలు వీధుల గుండా విద్యార్థులు డ్రైవర్ల తో కలిసి నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులచే రహదారి ప్రమాదాలు పై పలు సూచనలను చేయించారు. అనంతరం స్థానిక రోజ్ గార్డెన్ లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మనసులో ఎటువంటి ఆలోచనలు లేకుండా, ప్రశాంతంగా, వాహనాలు నడపాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏవి చెప్పి రావ నీ, సొంత, ఇతర తప్పిదాలతో నీ ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా అతి వేగంగా నడపడంతో నే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడప రాదని సూచించారు. రోడ్డుపై వెళుతున్న సమయాల్లో వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పోలీసులను సహకరించాలని తెలిపారు. ఫోర్ వీలర్ వాహనాలను నడిపే సమయాల్లో సీటు బెల్టు విధిగా ఉపయోగించాలని సూచించారు. ఎస్పీ మల్లారెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి వాహనాలు నడిపేవారు తప్పనిసరి లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలన్నారు. పరిమితికి మించిన వేగం, డ్రైవింగ్ చేసే సమయాల్లో సెల్ ఫోన్ లో మాట్లాడడం డ్రైవర్ తో పాటు వాహనంలో ఉన్న ప్రయాణీకులకు, ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. గత మూడు సంవత్సరాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల సంఖ్య కొంతమేరకు తగ్గినట్టు. తెలిపారు. డి టి ఓ శ్యా%శీ% నాయక్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన ద్రా పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా రోడ్డు భద్రతా వారోత్సవావలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. తెలంగాణ సాంస్కృతిక కళా సారధి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాటల రూపంలో తెలియపరిచారు. రోడ్డు ప్రమాదాలపై డిఎస్పి సత్యనారాయణ, పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ రాములు, డి ఎం కృష్ణమూర్తి, పలువురు డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై తగు సూచనలు ఇచ్చారు.

ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

గత 25 సంవత్సరాలుగా ఆర్టీసీలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తు, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విధులు నిర్వహిస్తున్న, గౌస్ ఖాన్, ఖలీల్, మహబూబ్ లను, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వారిని అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈ ఈ రాములు, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్టీసీ డిఎం కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ కోర్ కమిటీ సభ్యులు పీచు వెంకటరమణారెడ్డి, విద్యార్థులు, డ్రైవర్లు, ఎం బి ఐ లు ఉమా మహేశ్వర రావు, సిబ్బంది శోభన్బాబు, లింగమూర్తి, హరిందర్ కుమార్, మహమ్మద్ సంధాని, చంద్రశేఖర్, కవిత, ఏవో అరుణ భాయి, విద్యార్థులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ దే మున్సిపల్ పీఠం



సంగారెడ్డి బ్యూరో(ప్రజాపాలన):సంగారెడ్డి పురపాలక సంఘం పీఠాన్ని టీఆర్ఎస్ కైవసం చేసుకుంది. సోమవారం సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక పూర్తయ్యింది. ఎన్నికల అధికారి, సంగారెడ్డి ఆర్డీవో మెంచు నగేష్ చైర్ పర్సన్ గా విజయలక్ష్మి రవి, వైస్ చైర్ పర్సన్ గా శంకరి లత విజయేందర్ రెడ్డి లను ప్రకటించారు. విజయలక్ష్మిరవి ముచ్చటగా మూడోసారి చైర్ పర్సన్ గా ఎన్నిక అయ్యారు. లత విజయేందర్ రెడ్డి గతంలో పోతిరెడ్డి పల్లి సర్పంచ్ గా పనిచేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



వలిగొండ ప్రజాపాలనబీ-మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో సోమవారం స్పార్క్ ఆసుపత్రి మలక్ పేట వారి సౌజన్యంతో శ్రీ కృష్ణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు గుండు కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరం ద్వారా 62 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 31 మందికి ఉచితంగా మందులు అందజేశారు.మిగతా 31 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య,ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య నాయకులు ఆకుల వెంకన్న,మంటిపెల్లి రమేష్,వలమల్ల నర్సింహా,సూదగాని మౌనిక,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు..ఉత్తమ సేవా పురస్కారం

కులకచర్ల: మండల పరిధిలోని చౌడాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కరుణాకర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ పోలీస్ సేవా పతకాన్ని అందుకున్నాడు. 2012లో పోలీస్ శాఖలో చేరాడు. ప్రస్తుతం సీఎంవో ప్రగతిభవన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అడీషనల్ ఎస్పీ(పీటీవో)అమరేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ సేవా పతకం పొందాడు. కరుణాకర్ ఉత్తమ సేవా పతకం పొందడం పట్ల జిల్లా స్వేరోస్ సర్కిల్ అధ్యక్షుడు టి.అశోక్‌కుమార్ హర్షం వ్యక్తం చేశాడు.

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

చేవెళ్ల: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎం చుకొని దాన్ని సాధించేందుకు క ృషిచేయాల ని ప్రముఖ సైకాలజిస్ట్ సీహెచ్.బాలక ృష్ణ అన్నారు. ఆదివారం కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్ గ ృహంలో విద్యార్థినులకు అవగాహ న కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని, పెద్ద లక్ష్యాన్ని ఏ ర్పర్చుకుని సాధించే వరకు చదవాలని సూ చించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులకు అ న్ని రకాలుగా అవకాశాలున్నాయన్నారు. 1950 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చి మ నందరికీ స్వేచ్ఛా, సమానత్వం హక్కులు క ల్పించారని తెలిపారు. కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, ఎం పీటీసీ వసంతం, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బి.రాములు, కోర్టు యాద య్య, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత, వార్డెన్ మా ధవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం



కందుకూరు: దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని అన్ని మతాల వారు సమానంగా జరుపుకుంటున్న తరుణంలో రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలంలోని నేదునూరు సెంట్‌జోసఫ్ స్కూల్‌లో దానికి భిన్నంగా జరిగింది. దీంతో గ్రామ పంచాయతీ పాలకవర్గంతో పాటు వైస్ ఎంపీపీ, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన విద్యార్థి సంఘాలు ఆ పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలంటు డిమాండ్ చేశారు. సంఘటన వివరాలిలా ఉన్నాయి. కందుకూరు మండల పరిధి నేదునూరులో ఆదివార సెంట్ జోసఫ్ స్కూల్ యజమాన్యం సిలువ ఉన్న స్థంభంపై జాతీయ జెండాను ఎగురవేసింది.దీంతో గ్రామ సర్పంచ్ కాసుల రామక్రిష్ణారెడ్డి, స్థానిక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ గంగుల శమంత సమాచారం తెలుసుకొని మధ్యాహ్నం ఆ పాఠశాలకు వెళ్లి చూడగా జాతీయ జెండా స్థంభానికి సిలువ ఉండడంతో నివ్వెర పోయారు. విషయా న్ని తెలుసుకున్న టిఎన్ఎసఎఫ్, ఏబీవీపీ మండల స్థాయి నేతలు ఆక్కడకు చేరుకొని జరిగిన సంఘటనపై ఆ గ్రామస్తులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు యజమాన్యాన్ని నిలదీశా రు. చేసేది లేక యజమాన్యం తాము తప్పు చేశామని వారితో ప్రాధేయ పడ్డారు. అయినా జాతీయ జెండాను అగౌరవపర్చారంటు వారి పై కేసు నమేదు చేయాలని కందుకూరు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ జంగయ్య పాఠశాల యజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## త్రివర్ణ అలంకరణలో శివలింగం

మొయినాబాద్ రూరల్ : 71వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చిలుకూరు బాలాజీ ఆలయంలోని సుందరేశ్వరాలయంలోని శివలింగాన్ని త్రివర్ణపతక అలంకరణలో అర్చకుడు రాజేష్ పంతులు ఆధ్వర్యంలో అలంకరించారు. తెలుపు, ఆకుపచ్చ, నారింజరంగుల పూలతో ప్రత్యేకంగా శివలింగాన్ని అలంకరించారు. శివలింగం వెనక వైపున జాతీయ జెండాను ఏర్పాటు చేసి శివలింగానికి హారతిని సమర్పించి భక్తులకు దర్శనాన్ని కల్పించారు.

## ఫార్మాసిటీతో వ్యవసాయరంగానికి నష్టం

యాచారం: ఫార్మాసిటీ ఏర్పాటుతో రంగారెడ్డి జిల్లా తూర్పు భాగం పూర్తిగా అంధకారం అవుతుందని.. ఈ ప్రాంతంలోని వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టమని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్‌సెల్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ప్రముఖ పర్యావరణ వేత్తలు కవుల సరస్వతి, డాక్టర్ నర్సింహారెడ్డితో కలిసి యాచారం మండలంలోని కుర్మిద్ద, తాడిపర్తిలో ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కోందండరెడ్డి రైతులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోదండరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయరంగానికి పెట్టింది పేరుగా ఉన్న ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో కాలుష్యం వెదజల్లే పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పూనుకోవడం దారుణమన్నారు. రెండు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు రైతుల విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసగిస్తుందన్నారు. శనివారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు టీఆర్ఎసకు తగిన గుణపాఠం చెప్పిందన్నారు. టీఆర్ఎసను మట్టికరిపించిన ఓటర్లకు ధన్యవాదాలన్నారు. ఎకరం అసైన్డ్ భూమిని రూ. 8లక్షలకు, పట్టాభూమిని రూ. 12.50 లక్షలకు కొని రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి యాభై లక్షలకు అమ్ముకుంటుందని ఆరోపించారు. ఫార్మాసిటి కారణంగా మరో ఐదేళ్ల తరువాత పాడిపరిశ్రమ, పౌల్ట్రీ పరిశ్రమలు కనుమరుగు కావడం ఖాయమన్నారు. భూగర్భ జలం కూడా కాలుష్యం అయ్యి తాగునీరు కూడా దొరకని పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఐటి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాది క ల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే సహకార సంఘం ఎన్నికల్లో కూ డా టీఆర్ఎస్ చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. వారి వెంట కుర్మిద్ధ, తాడిపర్తి గ్రామాల సర్పంచులు బందెరాజశేఖర్ రెడ్డి, దూసరమేష్ ఉన్నారు.

## మేడారం జాతరలో అసౌకర్యాలకు తావీయొద్దు

హైదరాబాద్:మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఇతర సీనియర్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించడానికి మేడారం వెళ్లిరావడానికి ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు హైదరాబాద్‌లో రెండు హెలికాప్టర్లను..అందుబాటులో ఉంచుతామన్నారు. వచ్చే నెలలో జరిగే మేడారం జాతర ఆహ్వాన పత్రికను మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందించారు. మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత తదితరులు ముఖ్యమంత్రిని కలిసి మేడారం జాతరకు రావాలని ఆహ్వానించారు. మేడారం జాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు లక్షల సంఖ్యలో వస్తారు. మంచినీరు పారిశుద్ధ్యం తదితర విషయాల్లో ఏ మాత్రం ఏమరపాటు మంచిది కాదని సీఎం అన్నారు. క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాల్లో సరైన వ్యూహం అనుసరించాలన్నారు. గతంలో వరంగల్ జిల్లాల్లో పనిచేసి మేడారం జాతర నిర్వహించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అక్కడికి పంపాలన్నారు. అన్ని శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండి సమన్వయంతో వ్యవహరించి జాతరను విజయవంతం చేయాలని ఆయన అధికారులను కోరారు.

## ఏప్రిల్ 2నుండి భద్రాద్రి బ్రహ్మోత్సవాలు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వైదిక పెద్దలు ఈ ఏడాది బ్రహ్మోత్సవాల తేదీలను ఆదివారం ఖరారు చేశారు. దేవస్థానం వైదిక కమిటీ అనేక సమాలోచనలు చేసి బ్రహ్మ ముహూర్తాన్ని నిర్ణయించింది. భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న శ్రీరామనవమిని నిర్వహించనున్నారు. మరుసటి రోజు 3న శ్రీరామ మహా పట్టాభిషేకం జరుగుతుందని తెలిపారు. స్వస్తిశ్రీ చాంద్రమాన 'శార్వరి' నామ సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమి మార్చి 25 నుంచి చైత్రశుద్ధ పూర్ణిమ ఏప్రిల్ 8వరకు భద్రాచలం క్షేత్రంలో వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ఉగాది రోజు అంటే మార్చి 24న రామయ్యను పెళ్లికొడుకును చేయనున్నారు. అదేరోజు పంచాంగ శ్రవణం నిర్వహించి తిరువీధి సేవలు ప్రారంభిస్తారు. ఏప్రిల్ 29న స్వామికి ఉత్సవాంగ స్నపనం నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేస్తారు. 30న భద్రకమండల లేఖనం, గరుడాధివాసం, 31న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, దేవతాహ్వానం, ఏప్రిల్ 1న ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 2న అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు శ్రీరామనవమిని పురస్కరించుకొని భద్రాద్రి దేవదేవుడి కల్యాణ మహోత్సవం నిర్వహించడానికి నిర్ణయించారు. ఏప్రిల్ 3న మహా పట్టాభిషేకం జరపతలపెట్టారు. కాగా బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భద్రాచలం దేవస్థానంలో మార్చి 25నుంచి ఏప్రిల్ 8వరకు నిత్యకల్యాణాలను రద్దుచేసినట్లు ఆలయ ఈఓ నర్సింహులు తెలిపారు.

# పీఠం ఎవరికో..?



రంగారెడ్డి : మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడంతో మేయర్, చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. వ్యూహ ప్రతివ్యూహాలతో పావులు కదుపుతున్నాయి. హంగ్ ఏర్పడిన నాలుగు చోట్ల రాజకీయం ఆసక్తిగా మారింది. హంగు లేని మున్సిపాలిటీల్లో చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు శత విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. పీఠం దక్కేందుకు ఒకరిద్దరు అభ్యర్థులు అవసరమున్న చోట రాజకీయ పరిస్థితులు వేడెక్కాయి. కొన్ని చోట్ల స్వతంత్రులు, ఎక్స్ అఫీషియో ఓట్లు కీలకంగా మారనున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ ఓటు అవసరమైన మున్సిపాలిటీల్లో సభ్యులుగా చేరారు.

జిల్లాలో మూడు కార్పొరేషన్లు.. 12 మున్సిపాలిటీలు

జిల్లాలో మూడు మున్సిపల్ కార్పొరేషన్లు, 12 మున్సిపాలిటీలున్నాయి. వాటికి ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఇక అందరి చూపు మేయర్, చైర్మన్ పీఠం వైపు మళ్లింది. ఫలితాల్లో టీఆర్ఎస్ 153 వార్డులను కైవసం చేసుకోగా బీజేపీ 63 వార్డులను దక్కించుకొంది. కాంగ్రెస్ 82 వార్డులు, ఎంఐఎం 17 వార్డులు, స్వతంత్రులు 26 వార్డుల్లో గెలుపొందారు. టీఆర్ఎస్ బండ్లగూడ, ఇబ్రహీంపట్నం, శంషాబాద్, శంకర్‌పల్లి చైర్మన్ స్థానాలు పదిలం చేసుకుంది. కాంగ్రెస్ తుర్కయాంజాల్, పెద్ద అంబర్ పేట్, ఆదిభట్ల చైర్మన్ పీఠాలను దక్కించుకునేందుకు మెజారిటీ వార్డులను గెలుపొందింది. బీజేపీ ఆమన గల్లు, తుక్కుగూడ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకునేందుకు కావాల్సిన మెజార్టీని కైవసం చేసుకుంది. బండగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది.

బడంగ్‌పేట టీఆర్ఎసకే..

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో 32 వార్డులు ఉండగా. టీఆర్ఎస్ 13 వార్డులు, బీజేపీ 10 వార్డులు దక్కించుకున్నాయి. మేయర్ పదవి బీజేపీకి దక్కకుండా.. టీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ నుంచి గెలుపొందిన అభ్యర్థి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డికి మేయర్ పదవి ఇస్తామనే హామీతో టీఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకున్నారు. మేయర్ అభ్యర్థిగా టీఆర్ఎస్ పార్టీ ఆ మెను నిర్ణయించింది. దీంతో ఇక్కడ బీజేపీ చేసిన ప్రయ త్నాలన్నీ విఫలమయ్యాయి. మీర్‌పేట్ కార్పొ రేషన్‌లో పరిధిలో 46 వార్డులు ఉన్నాయి.

టీఆర్ఎస్ 19 వార్డులను కైవసం చేసుకుంది. బీజేపీ 16 వార్డులను దక్కించుకుంది. ఇండిపెండెంట్‌గా విజయం సాధించిన ఆరు మంది అభ్యర్థులను టీఆర్ఎసలో చేర్చుకోవడంతో ఆ పార్టీ బలం 25కు చేరుకుంది. ఇక్కడ కూడా టీఆర్ఎసకు మేయర్ పదవి దక్కనుంది. ప్రస్తుతం టీఆర్ఎస్ నుంచి మేయర్ పదవి కోసం ఇద్దరు పోటీ పడుతున్నారు. వారిద్దరిలో అద ృష్టం ఎవరిని వరించనుందోన్న విషయంపై ఆసక్తి నెలకొంది.

ఆదిభట్లపై టీఆర్ఎస్ కన్ను..

ఆదిభట్ల మున్సిపాలిటీలో టీఆర్ఎస్ మెజారిటీ అం తగా లేనప్పటికీ.. ఎలాగైనా ఈ స్థానాన్ని దక్కించు కోవాలని ఆరాట పడుతోంది. ఈ మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా.. 8 వార్డులు కాంగ్రెస్ గెలుచుకుంది. టీఆర్ఎస్ 6 వార్డులను కైవసం చేసుకుంది. ప్రస్తుతం 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కనిపించడం లేదు. ఈ అభ్యర్థిని టీఆర్ఎస్ క్యాంపునకు తరలించినట్లు సమాచారం. 8 వార్డులు గెలుపొందిన టీఆర్ఎస్.. కాంగ్రెస్ అభ్యర్థిని తన ఖాతాలో వేసుకుంది. టీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థికి ఓ ఎమ్మెల్యే, ఇద్దరు ఎ మ్మెల్సీలు ఎక్స్ అఫీషియో ఓటు వేయనున్నారు.

దీంతో టీఆర్ఎస్ బలం 12కు చేరుకుంటుంది. కాంగ్రెస్ నుంచి టీఆర్ ఎస్‌లోకి చేరిన అభ్యర్థికి చైర్మన్ పదవిని కట్టబెట్టేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం బీజేపీ తటస్థంగా ఉంది. బీజేపీ అభ్యర్థులను టీఆర్ఎసలోకి చేర్చుకునేందుకు పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ 8 వార్డులు కైవసం చేసుకున్నా.. ప్రయోజనం లేకుండా పోతుంది. భు వనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాం గ్రెస్ చైర్మన్ అభ్యర్థికి ఓటు వేయనున్నారు.

ప్రత్యేకాధికారులు వీరే..

జిల్లాలోని మున్సిపాలిటీలకు ఈనెల 27న జరిగే మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ల ఎన్నికల పర్యవేక్షించేందుకు జిల్లాలో సీనియర్ అధికారులను నియమించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ల్యాండ్ పొటెక్షన్ డిప్యూటీ కలెక్టర్ ఎం. క్రిష్ణ, మీర్‌పేట్ కార్పొరేషన్‌కు కందుకూరు ఆర్డీవో సీహెచ్ రవీందర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రాజేంద్రనగర్ ఆర్డీవో చంద్రకళను నియమించారు.

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీకి జిల్లా పరిషత్ సీఈవో జితేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నంకు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అమరేందర్, జల్‌పల్లికి జిల్లా కోఆపరేటీవ్ అధికారి కె. జనార్ధన్‌రెడ్డి, షాద్‌నగర్‌కు ఆర్డీవో రాజేశ్వరి, శంషాబాద్‌కు యూఎల్‌సీ ఎస్‌డీసీ బి. హరిప్రియ, తుర్కయాంజాల్‌కు డిప్యూటీ రిజిస్ట్రార్ కె. అనితను నియమించారు. మణికొండకు సీపీవో ఓం ప్రకాక్, నార్సింగి మున్సిపల్‌కు డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్‌కుమార్, ఆదిభట్లకు హార్టికల్చర్ అధికారి సునంద, శంకర్‌పల్లికి చేవెళ్ల ఆర్డీవో హన్మంత్‌రావు, తుక్కుగూడకు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజే శ్వర్‌రెడ్డి, ఆమనగల్లుకు జడ్పీ డిప్యూటీ సీఈవో జానకిరెడ్డిని నియమించారు.

# ఖమ్మంలో పెరుగుతున్న వాయు కాలుష్యం



ఖమ్మం): ఖమ్మం నగరం కాలుష్య ముప్పును ఎదుర్కోబోతోందా? అంటే అవుననే సమాధానాలే ఇస్తున్నాయి నివేదికలు. నగర విస్తరణతోపాటు వాహనాల సంఖ్య వేగంగా పెరుగుతుండడంతో వాయు కాలుష్య అంతకంతకూ పెరుగుతోంది. జనాభా, భవన నిర్మాణాలు, వ్యక్తిగత వాహనాలు, పరిశ్రమలు సైతం పెరుగుతున్న తరుణంలో కాలుష్య ముప్పుపై 'గ్రీన్‌పీస్ ఇండియా' సంస్థ తాజాగా ఇచ్చిన నివేదికలో హెచ్చరించింది. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో వాయుకాలుష్యం ప్రమాణాలస్థాయి లిస్టును విడుదల చేసిన సదరు సంస్థ.. అందులో ఖమ్మం నగరానికి 'ఎల్లో మార్క్' వేసింది.

167వ స్థానం..దేశరాజధాని ఢిల్లీ కాలుష్యంతో అతలాకుతలమవుతోంది. బయట తిరిగితే ప్రాణాలకే ప్రమాదం అన్న రీతిలో కాలుష్యం పెరిగిపోయిన విషయం విదితమే. అలాంటి పరిస్థితులు మున్ముందు ఖమ్మంలో కూడా తలెత్తుతాయా? అనే సందేహం వ్యక్తమవుతోంది. దేశవ్యాప్తంగా 287 నగరాల్లో సర్వే నిర్వహించిన గ్రీన్‌పీస్ సంస్థ.. వాయుకాలుష్యం ప్రమాణాలస్థాయిపై విడుదల చేసిన నివేదికలో ఖమ్మం నగరాన్ని ప్రస్తావించింది. 287 నగరాల్లో ఖమ్మం 167వ స్థానంలో ఉందని పేర్కొంది. పరిశ్రమల నుంచి వచ్చే రసాయనాలు.. యేటికేడు పెరుగుతున్న వాహనాలతో నగరంలో కాలుష్యం పెరుగుతోందని సూచించింది.

నగరానికి ఎల్లో మార్క్..!

కేంద్రం నిర్ధేశించిన జాతీయ పరిసరాల వాయు కాలుష్య ప్రమాణాల (ఎన్ఏఏక్యూఎస్) ప్రకారం నగరాల్లో కాలుష్య తీవ్రతను గుర్తించిన సదరు సంస్థ.. ఏడు కేటగిరీలుగా విభజించింది. వాటి స్థాయిలను బట్టి ఆయా కేటగిరీలకు పలు రంగులను కేటాయించి, వాటిని పర్టికులేట్ మ్యాటర్ (పీఎం10)ప్రకారం నివేదిక విడుదల చేసింది. పర్టికులేట్ మ్యాటర్ (పీఎం) అంటే నలుసు పదార్థం. గాలిలో నాణ్యతను పరిశీలించి దీనిని నమోదు చేస్తారు. పీఎం 2.5 కణాలు చాలా తక్కువ సైజులో (సూక్ష్మ దూళి కణాలు) ఉంటాయి. వాటిని ఒక ఎలక్ట్రాన్ సూక్ష్మదర్శినితోనే గుర్తించవచ్చు. అదేవిధంగా మరింత తక్కువ సైజులో నలుసు పదార్థాన్ని పీఎం 10 అతి సూక్ష్మ ధూళి కణాలుగా గుర్తిస్తారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం వార్షిక సగటుకుగాను చదరపు మీటరు వాతావరణంలో 60 మైక్రోగ్రాములకు పీఎం మించితే ప్రమాదపు అంచుల్లో ఉన్నట్టుగా భావిస్తారు. ప్రమాదస్థాయికి మించి (180కంటే ఎక్కువ) ఉన్న నగరాలను బ్రౌన్ కలర్, ప్రమాదస్థాయిలో(150–180) ఉన్న నగరాలకు రెడ్, ప్రమాద స్థాయికి దగ్గరలో (121–150) ఉన్నవాటికి లైట్ రెడ్, 91–120 ఉన్న వాటికి పారట్ గ్రీన్, 61–90 ఉన్న నగరాలకు ఎల్లో, అంతకంటే తక్కువ ఉన్నవాటికి గ్రీన్ మార్క్ వేస్తూ జాబితాను విడుదల చేసింది. కాగా.. రాష్ట్రంలో తొమ్మిది నగరాలు, పట్టణాలను జాబితాలో చేర్చగా.. అందులో ఖమ్మానికి ఎల్లో మార్క్ వేసింది.

రెండేళ్లలో పెరిగిన తీవ్రత..నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పీఎం స్థాయి వార్షిక సగటుకుగానూ చదరపు మీటరు వాతావరణంలో 60 మైక్రోగ్రాములకు మించరాదు. ఇది ఖమ్మం జిల్లాలో ఇలా ఉంది. 2013లో 63 మైక్రో గ్రాములుగా నమోదైంది. 2014లో 67 ఉండగా.. 2015లో 60కి తగ్గింది. 2016–17లోనూ 55 నమోదైంది. కానీ.. 2018 కి వచ్చేసరికి ఒకేసారి 83 చేరడం గమనార్హం. గ్రీన్‌పీస్ నివేదికలో రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, హైద్రాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం ఉన్నాయి. ఆ నివేదిక ప్రకారం ఖమ్మంలో వెలువడే వాయుకాలుష్యంలో పీఎం10 చూస్తే వాహనాల నుంచి 22 శాతం, పరిశ్రమల నుంచి 9 శాతం, ఇతర దస్ట్‌నుంచి 40 శాతం కాలుష్యం ఉత్పత్తి అవుతున్నట్టు గుర్తించారు. పీఎం2.5 చూస్తే వాహనాల నుంచి 31 శాతం, పరిశ్రమల నుంచి 7శాతం, ఇతర దస్ట్ నుంచి 26 శాతం మేర వాయుకాలుష్యం జరుగుతున్నట్టు గుర్తించారు. అయితే.. పరిశ్రమల కన్నా వాహనాల నుంచి వెదజల్లే కాలుష్యమే అధికమని గ్రీన్‌పీస్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..వాహనాలు విడుదల చేసే కాలుష్యంలో ఆర్సెనిక్, సీసం, నికెల్ వంటి భారలోహ ధాతువులు గాలిలో కలిసి మనుషుల శరీరాల్లోకి చేరుతున్నాయి. రక్తంలో కలిసి నాడీ మండలం, కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం చూపుతాయి. గాలి, నీరు, ఆహారం కలుషితమవుతున్నాయి. రోడ్లమీద పొగను వదులుతూ ధూళి, దుమ్ము రేపుతూ వాహనాలు వేగంగా వెళుతుంటాయి. ఈ వాహనాల కాలుష్యం ఆయా తినుబండారాలపై పడి ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది.

ఇంకా.. శ్వాస తీసుకున్నప్పుడు కాలుష్య ఉద్గారాలు గాలిలో కలిసి దేహంలోకి వెళ్తాయి. అత్యంత సూక్ష్మ దూళికణాలు (పీఎం 2.5) ఊపిరితిత్తుల్లోకి చేరతాయి. అంతకంటే చిన్న రేణువులు (పీఎం 0.1) ఏకంగా రక్తప్రసరణలోకి వెళ్లి స్థిరపడతాయి. గాలిలో కంటికి కనిపించనంత చిన్నవిగా ఉంటాయి. ఉదాహరణకు పీఎం 2.5 పరిమాణం ఉన్నవి ఒక వెంట్రుక మందంలో 30వ వంతుగా ఉంటాయి. ఈ పొల్యూషన్ వల్ల కళ్ల మంటలు, జుట్టు ఊడిపోవడం, అస్తమా వంటి సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేయాల్సిన అవసరాన్ని గ్రీన్‌పీస్ ఇండియా సంస్థ నొక్కి చెబుతోంది.

# శంబరకు జాతర శోభ



మక్కువ: శంబర గ్రామం ఉత్సవ శోభ సంతరించుకుంది. ఏ ఇల్లు చూసినా జాతర సందడితో కళకళలాడుతోంది. పోలమాంబ అమ్మవారి ఆల య పరిసరాల్లో ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఉత్సవానికి సూచికగా సోమవారం తొలేళ్ల సంబరం మొదలవుతుంది. మంగళవారం సిరిమానోత్సవం జరగనుంది. ఈ జాతరకు ఇతర జిల్లాలతోపాటు, ఒడిశా, చత్తిస్‌గఢ్ రాష్ట్రాలతోపాటు, జిల్లా నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందు కు వచ్చే అవకాశముంది. జాతరకు వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓఎస్‌డీ రామ్మోహన్, బొబ్బిలి ఏఎస్పీ గౌతమిశాలీ, సబ్‌కలెక్టర్ టి.ఎస్.చేతన్ పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లు వేగవంతంగా జరిపించారు. సోమవా రం తెల్లవారుజాము నుంచి వేలాది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులుతీరేఅవకాశమున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈవో బి.ఎల్.నగేష్ ఆధ్వర్యంలో జాతరకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఆదివారం ఎంపీడీవో సీహెచ్.సూర్యనారాయణ, తహసీల్దార్ డి.వీరభద్రరరావు, దేవ దాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ జె.వినోధ్‌కుమార్, పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ జా న్‌సుందరం జాతర ఏర్పాట్లు పరిశీలించారు.

జాతరకు పటిష్ట నిఘా

జాతరను ఈ ఏడాది మూడుడ్రోన్ కెమెరాలను నిఘాకోసం వినియోగిస్తున్నారు. 10 స్టాట్యూ ట్ కెమెరాలతో ఒకే కంట్రోల్‌రూమ్‌నుంచి మానిటరింగ్ చేసేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జాతరలో ఓఎస్‌డీ, ఏఎస్పీతో పా టు, ఐదుగురు డీఎస్పీలు, 50మంది సీఐలు, 30మంది ఎస్సైలు, ఏఎస్సైలు, హెచ్‌సీలు, పీసీలు, హోంగార్డులు, ఏపీఎస్పీ, క్లూస్‌టీం, క్రైంపార్టీ, రోప్‌పార్టీ, సేవాదళ్(పోలీస్‌మిత్ర) సభ్యులు మొత్తంగా జాతరలో 850మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

25వేలు లడ్డూ ప్రసాదం తయారీ

భక్తులకు ప్రసాదాన్ని అందించేందుకు ఆలయ ఈవో బి.ఎల్.నగేష్ ఆద్వర్యంలో 25వేలు లడ్డూప్రసాదాన్ని తయారు చేశారు. భక్తులకు అవసరమైన మేరకు పులిహోర ప్రసాదాన్ని తయారుచేశారు. దేవదాయశాఖకు చెందిన 114మంది విధులు నిర్వర్తించనున్నారు. వనంగుడి, ప్రధానాలయం వద్ద రూ. 50, రూ. 10, ఉచిత దర్శన క్యూలైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎండ తగలకుండా క్యూలైన్లు పై పెండల్స్ ఏర్పాటు చేశారు. చంటిపిల్లలకు పాలు అందించేందుకు చర్యలు చేపట్టారు. భక్తులకు అవసరమైన మరుగుదొడ్లు నిర్మించారు.

నాలుగుచోట్ల పార్కింగ్ స్థలాలు

గ్రామం నలువైపులా నాలుగుచోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మక్కువ నుంచి కవిరిపల్లి మీదుగా శంబర చేరుకునే వాహనాలను జడ్పీహెచ్ఎస్ సమీపంలో, చెముడు మీదుగా వచ్చే వాహనాలు గోముఖీబ్రిడ్జ్ వద్ద, మామిడిపల్లి మీదుగా వచ్చే వాహనాలు వీఆర్ఎస్ ప్రాజెక్ట్ వద్ద, మావుడి నుంచి ఎస్.పెద్దవలస మీదుగా వచ్చే వాహనాలు గ్రామం శివార్లో నిలుపుదల చేయాల్సి ఉంది.

సీసీ కెమెరాల ఏర్పాటు

జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటణలు జరగకుండా 8సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. గ్రామంలోని వనంగుడి వద్ద, చదురుగుడి క్యూలైన్లు, అంగన్వాడీ కార్యాలయం, పీహెచ్‌సీ వద్ద నాలుగు వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని 124మంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు జరిపిస్తున్నారు. చదురుగుడి వద్ద అయిదు కంట్రోల్‌రూమ్‌లు, రామమందిరం వద్ద ఒక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. చదురుగుడి క్యూలైన్‌వద్ద పోలీస్, రెవెన్యూ, ట్రాన్స్‌కో, మెడికల్, దేవదాయశాఖ అధికారులు ఉండగా, రామమందిరం వద్ద పంచాయతీ అధికారులు విధులు నిర్వర్తించనున్నారు.

జాతరకు 230 బస్సులు

శంబర జాతర సందర్భంగా ఆదివారం నుంచి బుధవారం వరకు సుమారు 230 బస్సులు నడపనున్నట్లు పార్వతీపురం డిపో మేనేజర్ జాన్‌సుందరం తెలిపారు. ఆదివారం ఆయన ఆర్టీసీబస్సులు నిలుపదల చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. పార్వతీపురం డిపోనుంచి 60బస్సులు రాకపోకలు సాగిస్తాయన్నారు.

గ్రామానికి చేరుకున్న సిరిమాను కర్ర

మండలంలోని నందబొడ్డవలస గ్రామానికి చెందిన రైతు అప్పారావు పొలంలో సేకరించిన సిరిమాను కర్ర, గుజ్జుమాను కర్రను గ్రామానికి చెందిన రైతులు ఆదివారం పశువులేర్లతో తీసుకువచ్చారు. సుమారు 40అడుగుల వరకు ఉంటుందని రైతులు చెబుతున్నారు.

www.readwhere.com

# ప్రమాణాలు చేసిన మున్సిపల్ పీఠాధిపతులు

## 6 చైర్మన్ లను కైవసం చేసుకున్న టిఆర్ఎస్








మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ప్రజా పాలన.: జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటిన తెలంగాణ రాష్ట్ర సమితి సోమవారం జిల్లాలోని 6 మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంది. జిల్లాలోని నూతనంగా ఆవిర్భవించిన నస్పూర్ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు వ్యూహాత్మకంగా వ్యవహరించి నలుగురు స్వతంత్ర అభ్యర్థులను తమ వైపు తిప్పుకున్నారు. అదేవిధంగా

ఎక్సాఫీషియో మెంబెర్ గా తన ఓటును వేసుకొని నస్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల పక్రియ ముగియడంతో ప్రమాణ స్వీకారం చేసిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే...

–బెల్లంపల్లి మున్సిపాలిటీ...

జిల్లాలోని బెల్లంపెల్లి మున్సిపాలిటీ లో 34 ఈ స్థానాలకు ఎన్నికలు జరగగా టిఆర్ఎస్ 25, కాంగ్రెస్ 2, బిజెపి 1, స్వతంత్రులు 6 మంది గెలుపొందారు. అయితే టిఆర్ఎస్ పార్టీకి చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పూర్తిస్థాయిలో మెజారిటీ ఉన్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థి మద్దతివ్వడం, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఎక్సాఫీషియో మెంబెర్ గా వ్యవహరించిన తన ఓటును వినియోగించుకోవడం తో సునాయాసంగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా జక్కుల శ్వేత ను అదేవిధంగా వైస్ చైర్మన్ గా బత్తుల సుదర్శన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

–చెన్నూర్ మున్సిపాలిటీ.

చెన్నూర్ మున్సిపాలిటీలో 18 ఈ స్థానాలకు ఎన్నికలు జరగగా టిఆర్ఎస్ పార్టీ 16 స్థానాలు గెలుపొంది. మిగిలిన రెండు స్థానాలను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. అయితే అధిక స్థానాలు సాధించిన టిఆర్ఎస్ పార్టీ ఎలాంటి బలనిరూపణ లేకుండానే మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను సునాయాసంగా దక్కించుకుంది. ఈ మునిసిపాలిటీకి చైర్మన్ గా అర్చన గిల్డా ను, వైస్ చైర్మన్ గా నవాజోద్దిన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

–క్యాతన్ పల్లి మున్సిపాలిటీ

నూతనంగా ఏర్పాటైన క్యాతంపల్లి మున్సిపాలిటీలో ఇరవై రెండు స్థానాలకు గాను తెలంగాణ రాష్ట్ర సమితి 19 స్థానాలలో గెలుపొంది. కాంగ్రెస్ 1, సిపిఐ 1, స్వతంత్ర అభ్యర్థి ఒకరు గెలుపొందారు. దీంతో మున్సిపాలిటీ చైర్మన్ పదవికి పూర్తిస్థాయిలో టిఆర్ఎస్ పార్టీకి మెజారిటీ ఉండడంతో ఈ మున్సిపాలిటీని టిఆర్ఎస్ తమ ఖాతాలో జమ చేసుకుంది. ఇక్కడ చైర్మన్ గా జంగం కళ , వైస్ చైర్మన్ గా ఎర్రం విద్యసాగర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

–లక్షేటిపేట మున్సిపాలిటీ

లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 స్థానాలకు ఎన్నికలు జరగగా టి ఆర్ ఎస్ 10, కాంగ్రెస్ 4, ఒకరు స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. ఈ మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న టిఆర్ఎస్ పార్టీ ఎలాంటి పోటీ లేకుండానే చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంది. నూతనంగా ఏర్పడిన ఈ లక్షెట్టిపేట మున్సిపాలిటీ కి చైర్మన్ గా నలుమాసు కాంతయ్య , వైస్ చైర్మన్ గా పోడేటి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

–నస్పూర్ మున్సిపాలిటీ

నస్పూర్ మున్సిపాలిటీలో ఇరవై ఐదు స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా టి ఆర్ ఎస్ 10, కాంగ్రెస్ 6, బి జె పి 3, సిపిఐ 2, స్వతంత్రులు 4 స్థానాల్లో గెలుపొందారు. అయితే చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలలో పూర్తిస్థాయిలో కోరం లేనందున ఇక్కడ ఎన్నికపై జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. అయితే స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు వ్యూహాత్మకంగా వ్యవహరించి స్వతంత్ర అభ్యర్థులు గా గెలుపొందిన నలుగురిని తమ వైపు తిప్పుకున్నారు. అదేవిధంగా తన ఓటు హక్కును వినియోగించుకుని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్నారు. ఈ మున్సిపాలిటీలో చైర్మన్ గా ప్రభాకర్ , వైస్ చైర్మన్ – తోట శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

–మంచిర్యాల మునిసిపాలిటీ.

మంచిర్యాల మున్సిపాలిటీ లో 36 స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా టిఆర్ఎస్ 21, కాంగ్రెస్ 14, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. టిఆర్ఎస్ పార్టీకి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను సునాయసంగా దక్కించుకుంది. అయితే అధికార పార్టీలో చైర్మన్ పదవికి అభ్యర్థులు పోటీ పడడంతో రాష్ట్ర నాయకత్వం సంత ృప్తి పరులను బుజ్జగించి ఎన్నికల్లో ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండా వ్యవహరించింది. దీంతో సభ్యుల్లో కొంత అసంత ృప్తి ఉన్నప్పటికీ పార్టీ నాయకత్వం చెప్పిన వారిని చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ చైర్మెన్ గా పెంట రాజయ్య ,వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

–సంబరాల్లో మునిగి పోయిన కౌన్సిలర్లు

జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో విజేతలను ఈనెల 22న ప్రకటించినప్పటికీ మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ కీలక పదవుల ఎన్నిక నేపథ్యంలో ప్రధాన పార్టీలు ఎంపికైన అభ్యర్థులను క్యాంపు లకు తరలించారు. దీంతో కౌన్సిలర్ గా గెలుపొందిన అభ్యర్థులు కనీసం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకునే పరిస్థితి లేకపోయింది. చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక, అభ్యర్థులు ప్రమాణ స్వీకారోత్సవానికి సరాసరిగా క్యాంప్ లో నుండి ఆయా మున్సిపాలిటీల కార్యాలయాలకు తరలివచ్చారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ప్రమాణ స్వీకారం, చైర్ మెన్ ల ఎంపిక పూర్తి కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు క ృతజ్ఞతలు తెలుపుకున్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో విజయోత్సవ ర్యాలీ ల తో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు

## విద్యుత్ ఉద్యోగులకు సన్మానం



ఆసిఫాబాద్ : ప్రజా పాలన: ఆసిఫాబాద్ పరిధి లోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్ మెన్లు హరీష్, శ్రావణ్, లు విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన%శీ% దుకు సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ ఈ ఫిరోజ్ ఖాన్, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత అంకితభావంతో పని చేస్తున్నందుకు వారిని అభినందిస్తూన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఫోర్ మెన్ భూమన్న, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్మెన్ సురేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవ నాథ స్వామి ఆలయ ప్రతిష్టాపన గోడ ప్రతుల విడుదల



ఆసిఫాబాద్ : ప్రజా పాలన :జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడలో నూతనంగా నిర్మించిన శ్రీ కేశవ నాథ స్వామి ఆలయ ప్రతిష్టాపన కు సంబంధించిన గోడ పత్రికను సోమవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ కోవా లక్ష్మి, చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఫిబ్రవరి, 13, 14, 15, వ ఈ (మూడు రోజులు )తేదీలలో నిర్వహించే ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ కోవా లక్ష్మీ లను, ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి క ృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈ ఓ బాపిరెడ్డి కమిటీ గ్రంధాలయ చైర్మన్ కనక యాదవ్ సభ్యులు వైరా గాడే మనోజ్, వారణాసి లక్ష్మణరావు, నిమ్మ కంటి సుగ్ నాకర్, వెంకట్ రవీందర్, మసాదేప్రకాష్ చంద్ర, గుండి సర్పంచ్ రవీందర్, చిలువేరు వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగున్నరేళ్ల ఫీజునే వసూలు చేయాలి : సుధీర్‌కుమార్



బర్కత్‌పుర : హైకోర్టు ఆదేశాలకనుగుణంగా ప్రైవేటు మెడికల్ కళాశాలల ఆయజమాన్యాలు విద్యార్థుల నుంచి నాలుగున్నరేళ్లకు మాత్రమే ఫీజులను వసూలు చేయాలని ప్రైవేటు మెడికల్ కళాశాల విద్యార్థుల పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ డి.సుధీర్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, సీహెచ్ శ్యామ్‌సుందర్, ఎం.అనిత, డాక్టర్ రాజా మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు హైకోర్టు ఆదేశాల మేరకు ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థుల నుంచి నాలుగున్నరేళ్లకు మాత్రమే ఫీజులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ కోర్సు నాలుగున్నరేళ్లే అయినా.. ఐదేళ్ల ఫీజును వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతో రాష్ట్రంలో దంత, వైద్య కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రూ.432 కోట్ల మేర భారం తగ్గినట్లయిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్య విద్యార్థుల నుంచి ప్రైవేటు మెడికల్ కళాశాలలు ఎక్కువ ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అతి పొడవైన.. అతి ఎత్తైన అద్దాల వంతెన

**చైనా నిర్మాణాలు ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. అలాంటి వింతైన నిర్మాణాల్లో ఈ అద్దాల వంతెనను ఒకటిగా చెప్పవచ్చు. 430 మీటర్ల పొడవు, 6 మీటర్ల వెడల్పు ఉండే అద్దాల వంతెన నిర్మాణాన్ని రెండు శిఖరాగ్రాల మధ్య ఝూంగ్జియాజీ లోయ పైన నిర్మించారు. 984 అడుగుల ఎత్తులో ఈ అద్దాల వంతెన ఉంది. ప్రపంచంలోనే అతి పొడవైన, అతి ఎత్తైన అద్దాల వంతెన ఇదే కావడం విశేషం. చైనా ప్రభుత్వం అక్టోబర్ నెలలో అధికారకంగా అద్దాల వంతెనని ప్రారంభిస్తుంది. పర్యాటకులు ఎంతటి భయస్తులైనా ఎలాంటి భయం లేకుండా ఈ అద్దాల వంతెనపై నడవచ్చు.**



కింద నుంచి ఈ వంతెనను చూస్తే అసలు కనిపించదు. మేఘాల్లో కలిసిపోయినట్టు ఉంటుంది.

హేమ్ దోతన్ అనే ప్రముఖ ఇజ్రాయిలీ నిర్మాణసంస్థ ఈ అందాల వంతెన డిజైన్‌ను రూపొందించింది. వంతెన ప్రారంభోత్సవ సందర్భంగా మోడళ్లతో అద్దాల వంతెనపై క్యాట్‌వాక్ చేయించాలని ఈ సంస్థ భావిస్తుంది.

మీకు తెలుసా?

చైనాలో ఇలాంటి అద్దాల వంతెనల నిర్మాణాలు కొత్తేం కాదు. గతంలో కూడా ఇలాంటి వంతెనలు నిర్మించారు.

చైనాలోని లాంగ్యాంగ్ నేషనల్ జియోలాజికల్ పార్క్‌లో ఓ కొండ చివరన అద్దాలతో దారిని నిర్మించారు.. 1010 మీటర్ల పొడవుండే ఈ అద్దాల దారిని నిర్మించడానికి దాదాపు 35 కోట్లు ఖర్చయ్యాయి. కొండ అంచు వెంబడి నిర్మించిన దీనిపై నడవాలంటే చాలా ధైర్యముండాలి.

సముద్ర ఉపరితలం నుంచి 4700 ఎత్తులో 3 అడుగుల వెడల్పు, 2.5 అడుగుల మందముండే క్రిస్టల్ గ్లాస్ స్కై వాక్‌ను ఝూంగ్జియాజిలో గత సంవత్సరం నిర్మించారు.

అమెరికాలోని గ్రాండ్ కెనాన్ స్కై వాక్ కంటే ప్రస్తుత చైనా వంతెన అతి ఎత్తైనది, పొడవైనది. అమెరికాలోని గ్రాండ్ కెనాన్ స్కై వాక్ 69 అడుగులో పొడవుతో, 718 అడుగులో ఎత్తులో ఉంటుంది.

అందాల అద్దాల వంతెన మరో ప్రత్యేక ఎంటంటే..? దీనిపై నుంచి బంగీ జంప్ చేయవచ్చు. తాడును కాళ్లకు కట్టి, ఎత్తైన ప్రదేశం నుంచి కిందకు దూకే సాహస క్రీడనే బంగీజంప్ అంటారని తెలుసు కదా? దీనిపై నుంచి బంగీ జంప్ చేస్తే ప్రపంచంలోనే ఎత్తైన వంతెనపై నుంచే చేసే బంగీజంప్ ఇదే అవుతుంది.

ఈ వంతెనపై ఒకేసారి 800 వందల మంది వరకు నడిచినా ఎలాంటి సమస్య ఉండదు.

## మనకంటే గోల్డ్‌ఫిష్ మెరుగు!

**టెక్నాలజీ వినియోగం పెరిగాక మనిషి ఏకాగ్రతలోనూ మార్పు చోటు చేసుకుంది. ఆ మార్పు ఎంతగా ఉందంటే మనిషి అటెన్షన్ స్పాన్ గోల్డ్‌ఫిష్ కన్నా తక్కువేనని తేలింది. ఓ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో ఈ ఆశ్చర్య కరమైన విషయం వెల్లడయింది. ఆ విశేషాలు ఇవి.**



చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ఏకాగ్రత ఎలా ఉంటుంది? దశాబ్దం క్రితం 12 సెకండ్లు ఉన్న అటెన్షన్ స్పాన్ క్రమంగా 8 సెకండ్లకు తగ్గిపోయింది. టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్దీ ఇది తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు ఏ స్థాయిలో ఉందంటే మానవుని అటెన్షన్(ఏకాగ్రత) గోల్డ్‌ఫిష్ కన్నా తక్కువేనట. ఈ విషయం ఆషామాషీగా చెప్పింది కాదు. తాజా అధ్యయనంలో వెల్లడయింది. స్మార్ట్‌ఫోన్స్, టెక్నాలజీ వినియోగం పెరిగాక మానవుని అటెన్షన్ 12 నుంచి 8 సెకన్లకు తగ్గిపోయింది. అదే సమయంలో గోల్డ్‌ఫిష్ అటెన్షన్ విషయానికొస్తే 9 సెకండ్లుగా ఉంది. ఈ అధ్యయనాన్ని మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ నిర్వహించింది. అధ్యయనంలో భాగంగా 18 ఏళ్ల వయస్సున్న 2 వేల మంది కెనడియన్ల నుంచి డాటాను సేకరించారు. వీరందరూ పాకెట్ సైజ్ డివైజ్‌లలో ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం చేసే వాళ్లే. అంతేకాకుండా రోజు వారి జీవితంలో డిజిటల్ మీడియా సులభంగా అందుబాటులో ఉండే వారిని ఎంపిక చేసుకున్నారు. వీరిలో 100 మంది మెదడు పనితీరును శాస్త్రవేత్తలు ఈఈజీ (ఎలక్ట్రోఎన్‌సెఫలోగ్రామ్) సహాయంతో ల్యాబ్‌లో మానిటరింగ్ చేశారు. ఇందులో అనేక ఆసక్తికరమైన అంశాలు తెలిసాయి. వీరి అధ్యయనం ప్రకారం మానవుని అటెన్షన్ సమయం సరాసరి 12 సెకండ్ల నుంచి 8 సెకండ్లకు పడిపోయింది. 2000 సంవత్సరం నుంచి ఇది క్రమంగా పడిపోతూ వచ్చింది.

ప్రస్తుతం మనిషి అటెన్షన్ స్పాన్ గోల్డ్‌ఫిష్ కన్నా తక్కువగా ఉంది. ఈ తిరోగమనం అన్ని ఏజ్ గ్రూప్‌ల వారిలోనూ కనిపించింది. అలాగే స్త్రీలతో పోల్చితే పురుషుల్లో కాస్త బెటర్ అటెన్షన్ స్పాన్ కనిపించింది. పురుషుల్లో 33 శాతం ఉంటే స్త్రీలలో 31 శాతంగా ఉంది. అంతేకాకుండా యువతీయువకులు డివైజ్‌ను పట్టుకోగానే అడిక్షన్ తరహా బిహేవియర్‌ను ప్రదర్శిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. టెక్నాలజీ వినియోగం పెరిగాక మనుషుల్లో ఇంకెన్ని మార్పులు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

www.readwhere.com